18-01Pg1exHMNWJQE:Layout 1 1/18/23 11:37 PM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
18-1-2023 బుధవారం సంపుటి : 28 సంచిక : 348, పేజీలు : 10+6 వెల : 6.50

ఆర్టీసీకి లాభాల పండుగ 3లో
నకిలీ డాక్యుమెంట్లతో మోసం చేసే ముఠా గుట్టురట్టు 6లో



## నడ్డా సారథ్యంలోనే లోక్‌సభ ఎన్నికలకు..

**నడ్డా పదవీకాలం యేడాది పొడిగించిన బిజెపి జాతీయ కార్యవర్గం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం**

న్యూఢిల్లీ, జనవరి 17: భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడుగా జెపి నడ్డానే కొనసాగిస్తూ బిజెపి కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. 2024 జూన్‌వరకూ అధ్యక్షుడుగా జెపి నడ్డానే కొనసాగుతారని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. పార్టీ జాతీయ కార్యవర్గసమావేశం రెండోరోజుసందర్భంగా షా మాట్లాడుతూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈప్రతిపాదనను తీసుకురాగా నడ్డా పదవీకాలాన్ని పొడిగించేందుకు పార్టీ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. రానున్న తొమ్మిదిరాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, వచ్చే యేడాది రానున్న పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఇప్పటికిప్పుడు ≫2

# అన్ని గ్రామాలకు ఇంటర్నెట్

## పట్టణాలకు దీటుగా సాంకేతిక సదుపాయాలు

## దాదాపు 13 వేల పంచాయతీల్లో వైఎస్సార్ విలేజి డిజిటల్ లైబ్రరీలు: సిఎం జగన్



**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతనిధి:** రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్, పట్టణాలకు దీటుగా సాంకేతిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.సాంకేతికంశాలపై ఇకపై గ్రామాలు పట్ ్టణాలపై ఆధారపడే పరిస్దితి ఉండదన్నారు.అనుకున్న నిర్దేశిత వ్యవధిలో డిజిటల్ లైబ్రరీలను పూర్తి చేయాలని అధికారులకు సీఎం జగన్మో హనరెడ్డి ఆదేశించారు.అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశిం చారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోమ్ సాధ్యమగుతుందన్నారు.అవసరమైన చోట్ల డిజిటిల్ లైబ్రరీలను నిర్మించాలని సూచించారు.వైఎస్సాఆర డిజిటల్ లైబ్రరీలపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి వివరాలు తీసుకున్నారు. వివిధ.సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించడమే కాకుండా తరచు వారితో సీఎం జగన్ సమన్వయం అవుతారు.ఈ సందర్భంలో సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ సాంకేతికం ఇబ్బందులుంటే వాటిని వెంటనే సరి చేసుకోవాలన్నారు.డిజిటలక్ష లైబ్రరీల నిర్మాణ పనుల్లో పురోగతిని సీఎం ఆరా అనుసరించి అధికారుల గ్రామీణగ్రంథాలయాల్లో డిజిటలైజేషన్‌పై సమాచారం వివరించారు. ఫేజ్-1లో 4,530 గ్రామాల్లో లైబ్రరీల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు వెల్లడించారు. అంతవరకు బాగానే ఉందని వీటి ప్రగతి ఎంతవరకు వచ్చిందని అధికారులను సీఎం జగన్ కోరారు. తొలిదశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టవిటీ చివరి దశకు వస్తుందని అధికారుల నివేదికనే ఉటంకిస్తూ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు.తొలి దశలో నిర్మిస్తున్న లైబ్రరీలకు అవసరమైన నెట్ కనెక్టివిటీ ఫిబ్రవరి 2022 నాటికి పూర్తవుతుందన్నారు.ఈ ఏడాది జూన్ నాటి కల్లా తొలిదశ పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.డిజిటల్ లైబ్రరీల నిర్మాణంతో వర్క్ ఫ్రమ్ హోం సాధ్యమగుతుందన్నారు.ప్రతి డిజిటల్ లైబ్రరీలో డెస్క్‌టాప్.యూపీఎస్, ఇంటరె ్నట్ కనెక్షన్‌తో పాటుగా డెస్క్‌టాప్ టెబుల్స్,సిస్టం చెయిర్స్,ఫ్యాన్లు ,ట్యూబ్‌లైట్లు, ఐరన్ ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఫేజ్-1లో మిగిలిపోయిన డిజిటల్ లైబ్రరీలు నిర్మాణాలను పేజ్-2లో నిర్మిస్తారన్నారు,సీఎం జగన్మోహనరెడ్డి అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 12.979 పంచాయతీల్లో వైఎస్సార్ విలేజీ డిజిటల్ లైబ్రరీలు నిరా ్మణం చేపడుతున్నామన్నారు. తొలివిడతలో 4530 విలేజీ డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.వీటి ఏర్పాటు,నిర్మాణ ప్రగతి గురించి అధికారుల నుంచి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.విలేజీ డిజిటల్ లైబ్రరీకి బ్యాండ్ విడ్త్ ఇంటర్నెట్ వ్యవస్దను ఏర్పాటు చేయడం వలన తాజా వస్తున్న టెక్నాలాజీని వినియోగించవచ్చునన్నారు. అనంతపురం, చిత్తూరు, విశాఖపట్టణంతో పాటుగా తూర్పుగోదావరి జిల్లాలో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్ సూచనలు చేసారు.ఈ నాలుగు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. జనవరి ఆఖరు నాటికి తొలిదశ డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుకు నిర్మాణాలు పూర్తవుతాయనే నివేదికను ఇచ్చిన అధికారులుకు ఆయన పలు సూచనలు చేసారు.లైబ్రరీలు పూర్తయ్యే సమయంలో కంప్యూ టర్లు, ప్రింటర్లు,స్కానరులతో పాటుగా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు.ప్రతి డిజిటల్‌లైబ్రరీలో డెస్క్‌టాప్ కంప్యూటర్ పరికరాలతోను,సిస్టం,ప్లాస్టిక్ చైర్లు.ఫ్యాన్లు, ట్యూబులైట్లు,ఐరన్ రాక్స్,పుస్తకాలు, మేగజైన్లు తప్పని సరి అంశంగా ఉండాలన్నారు. గామీణ సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.సచివాలయ వ్యవస్థ ఉత్తమ సేవలందిస్తున్న ఇతర ఉద్యోగులను ప్రభుత్వం గుర్తించి తగిన రీతిలో ప్రోత్సహిస్తుందన్నారు.పల్లెల ప్రగతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు కచ్చితంగా అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోందన్నారు.ఇందులో భాగంగానే క్షేత్రస్ధాయి కార్యచరణ ప్రణాళికనుఅమలుచేస్తోంది. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిసంక్షేమ కార్యక్రమాలపై అమలు, ≫2

# 'షార్'లో ఏం జరుగుతోంది?

## ఒకవైపు ఎన్నెన్నో గ'ఘన' విజయాలు
## మరోవైపు అంతుచిక్కని ఆత్మహత్యలు
## భద్రతా దళాల్లో భయంభయం
## వరుస సంఘటనలతో పోలీసులకు సవాల్



**శ్రీహరికోట (తడ), జనవరి 17 ప్రభాతవార్త:** అంతరిక్ష ప్రయోగాలు, పరిశోధనలతో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన షార్ కేంద్రంలో అసలు ఏం జరుగుతోంది. షార్‌ను కంటికి రెప్పలా చూసుకునే కేంద్ర పారిశ్రామిక భద్రత దళాలలో వరుస ఆత్మహత్యలు పలు అనుమానాలు కలిగిస్తున్నాయి. శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ కేంద్రం ఏర్పడిన తర్వాత రెండురోజుల్లో ఇద్దరు జవాన్లు వేర్వేరు సంఘటనలలో ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరిలో ఒకరు చెట్టుకు ఉరేసుకోగా, మరొకరు సర్వీసు రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోయారు. ఈ రెండు సంఘటనలు షార్ నిషిద్ధ ప్రాంతంలో కాకుండా అంతో ఇంతో జనసంచారం ఉన్న చోటే జరగడం పలువురిని భయభ్రాంతులకు గురిచేస్తోంది. షార్‌లోని రద్దీ ప్రాంతం జీరోపాయింట్‌కు సమీపంలో చత్తీస్‌ఘడ్‌కు చెందిన చింతామణి అనే యువకుడు చెట్టుకు ఉరేసుకొని మృతిచెందాడు. ఆ శవాన్ని శ్రీహరికోట పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్టుమార్టంకు తరలించేలోగానే మరో సంఘటన దిగ్భ్రాంతి కలిగించింది. సిఐఎస్‌ఎఫ్ ఎస్ఐ వికాస్‌సింగ్ షార్ మెయిన్‌గేటు వద్ద రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోయాడు. ఈ సంఘటనలలో ఒకటి సంక్రాంతి పండగ రోజు జరగ్గా, మరొకటి కనుమ రోజు జరిగింది. మంగళవారం షార్‌తో పాటు సమీప గ్రామాలు, సూళ్లూరుపేట పట్టణంలో ఈ ఆత్మహత్యల సంఘటనలపై చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఆత్మహత్య చేసుకున్న వికాస్‌సింగ్ శవానికి ఇంకా పోస్టుమార్టం జరగలేదు. ఉత్తరప్రదేశ్ నుంచి ఆయన కుటుంబ సభ్యులు వచ్చిన తర్వాత పోస్టుమార్టం చేసి శవాన్ని అప్పగించే అవకాశం ఉంది. అంతకుముందు చెట్టుకు ఉరేసుకున్న సిఐఎస్‌ఎఫ్ జవాన్ చింతామణి కుటుంబ సమస్యలతోనే మరణించాడని కొందరు అంటున్నారు. ఈ జవాన్ తల్లిదండ్రులు గత నెలలోనే మృతిచెందారని, సోదరుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని సహచరులు అంటున్నారు. ఇటీవలే పెళ్లిసంబంధం కూడా కుదిరినట్లు చెపు ్నారు. కుటుంబ సభ్యులు క్రమేణా దూరమవడం, బాధలు ఎవరితోనూ పంచుకునే అవకాశం లేని కారణంగా చింతామణి మనోవ్యధతో ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని షార్‌లో కథనాలు వినిపించాయి. అయితే అదే సమయంలో ఎస్ఐ క్యాడర్‌లో కొంత ఉన్నత స్థితిలో ఉద్యోగం చేస్తున్న వికాస్‌సింగ్ మరణం అందరినోటా సస్పెన్స్‌గా ఉంది. కేవలం 33 ఏళ్ల వయస్సు ఉన్న ఈ ఎస్ఐ నవంబర్‌లోనే షార్‌కు బదిలీపై వచ్చారు. అంతకుముందు పనిచేసిన చోట కొన్ని సమస్యలు ఉన్నాయని, ఈ కారణంగానే షార్‌కు కుటుంబ సభ్యులు ఇప్పటిదాకా రాలేదని సమాచారం. భార్య, ముగ్గురు పిల్లలు ఉన్న వికాస్ సింగ్ సైతం కుటుంబ సమస్యలతోనే మృతి చెంది ఉంటారని కొందరు అంటున్నప్పటికీ దాన్ని ఖండిస్తున్న వారూ లేకపోలేదు.

**షార్ లోపల సకల సౌకర్యాలు:** శ్రీహరికోటలో కేంద్ర పారిశ్రామిక దళాలు గత ఆరు దశాబ్దాలుగా కాపలా కాస్తూనే ఉన్నారు. ఎంతో శిక్షణ పొంది ధైర్య సాహసాలతో ఇక్కడ విధులు నిర్వహించడానికి వస్తుంటారని అందరూ నమ్ముతున్నారు. శ్రీహరికోటలో వివిధ ప్రయోగ, పరిశోధన కేంద్రాలతో పాటు విశాలమైన షార్ అడవులు, అటు సముద్ర తీరం, ఇటు పులికాట్ తీరాలలో గస్తీ కాస్తుంటారు. ప్రత్యేకించి రాకెట్ ప్రయోగసమయాలలో మొదటి, రెండవ గేట్లలో కూడా నిశితంగా తనిఖీలు చేస్తారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ≫2



## విద్యుత్ ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

### 19నుంచి మూడు రోజుల పాటు వర్చువల్ పద్ధతిలో కార్యక్రమం

### ఎపిఇఆర్సీ చైర్మన్ జస్టిస్ సివి నాగార్జునరెడ్డి

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:** విద్యుత్తు ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 19 నుంచి ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్త్ నియంత్రణ మండలి (ఏపీ ఈఆర్సీ) వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవి నాగార్జునరెడ్డి తెలిపారు. ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ మూడు విద్యుత్తు పంపిణీ సంస్థలకు సంబంధించిన అధికారులు విశాఖపట్నం నుంచే పాల్గొంటారన్నారు. ఎపీఈఆర్సీ ఆధ్వర్యంలో మంగళవారం నమూనా ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిస్కమ్‌ల సిఎండిలకు సూచించారు. ఎక్కువ ≫2

# దావోస్‌పై చంద్రబాబు మాట్లాడడమా?

## సదస్సుకు ఆహ్వానం లేదంటూ తప్పుడు ప్రచారం
## జగన్మోహన్‌రెడ్డి కార్యదీక్ష, పట్టుదల చూసే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి
## రాష్ట్రపరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త:** దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం అందలేదంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ తిప్పికొట్టారు. మంగళవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ దావోస్ సదస్సులో పాల్గొనాలంటూ దావోస్ సదస్సుకి నవంబర్ 25వ తేదీనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వానం అందిందని అందుకు సంబంధించిన లేఖ ప్రతిని మీడియాముందుంచారు.గత ఏడాది దావోస్ సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వైద్య రంగంలో తీసుకువస్తున్న సంస్కరణలు గురించి ప్రపంచ దేశాలకు తెలిసేలా చేశారని అమర్నాధ్ అన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్, గ్రీన్ ఎనర్జీ గురించి కూడా వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివరించిన తీరును ప్రపంచదేశాల నుంచి వచ్చిన పలువురు పారిశ్రామిక వేత్తలు అభినందించారని ఆయన చెప్పారు. ఈ ఏడాది మార్చిలో విశాఖలో నిర్వహించనున్న



గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించాలన్న ఉద్దేశ్యంతో జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిన నేపథ్యంలోనే దావోస్ సదస్సుకు వెళ్లలేదని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. దావోస్ వెళ్లి తాను చాలా ఘనత సాధించానని చెప్పుకుంటున్న చంద్రబాబునాయుడు ఆ సదస్సులో మాట్లాడమని నిర్వాహకులు ఎప్పు డైనా ఆహ్వానించారు. అని అమర్నాధ్ ప్రశ్నించారు. మన రాష్ట్రం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి పక్క రాష్ట్రాలు,పక్కదేశాలు కూడా ≫2

# జిఒ-1పై 'సుప్రీం'కు సర్కార్

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** జీవో నెం1పై ఏపీ సుప్రీం కోర్టు ఈ నెల 23 వరకు ఇచ్చిన తాత్కాలిక స్టే పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్దానం(సుప్రీంకోర్టు)ను ఆశ్రయించింది. కందుకూరు, గుంటూరుల్లో ఓ రాజకీయ పార్టీ కార్యక్రమాల్లో జరిగిన తొక్కిసలాటలో 11మంది మృతి చెం దారు.ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం జీవో నెంబరు1నికి తీసుకుని వచ్చింది.ఈ జీవోను ≫2




విజయవాడ జంక్షన్‌లో వందేభారత్ రైలు ఆగిన దృశ్యం

# విజయవాడకు మరిన్ని వందేభారత్ రైళ్లు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, సికింద్రాబాద్, బెంగళూరు,తిరుపతిలకు మరిన్ని వందేభారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి.ఈ విషయాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్వయంగా వెల్లడించారు. ఇప్పటికే సంక్రాంతి పండుగనాటికి ప్రధాని నరేంద్రమోడీ ప్రారంభించిన వందేభారత్ సికింద్రాబాద్ -వైజాగ్ రైలు వచ్చి చేరింది.ఈ సందర్భంగా స్టేషన్‌లో సందడి వాతావరణ నెలకొంది.ఎంపీలు కేశినేని శ్రీనివాస్(నాని),జీవీఎల్ నరసింహారావు,ఎంఎల్ఎ మల్లాది విష్ణు, విజయవాడ డీఆర్ఎం తదితరులు వందేభారత్‌కు స్వాగతం పలికారు.పెద్ద సంఖ్యలో ఈ రైలు చూసేందుకు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో విజయవాడకు మరిన్ని రైళ్లను అందుబాటులో తెస్తున్నట్లు ట్విట్ చేసారు. మూడేళ్ళలో దేశంలో 475 వందే భారత్ రైళ్ళను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇప్పటికి 8 రైళ్లు పట్టాలపైకి వచ్చాయన్నారు.తొలి దశలో 75 నగరాలను అనుసంధానం చేయడం లక్ష్యమన్నారు. సికింద్రాబాద్-విశాఖ పట్టణం రైలు ఇప్పటికి 30 నగరాలకు అనుసంధానం చేయడం పూర్తయిందన్నారు.తమకు లభించిన సమాచారాన్ని అనుసరించి విజయవాడ నుంచి ఇటు సికింద్రాబాద్, అటు విశాఖలకు ≫2



18-01Pg2exHMNWJQE:Layout 1 1/18/23 11:39 PM Page 1





మంగళవారం న్యూఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో సైనిక ట్యాంక్‌లు రిపబ్లిక్‌డే రిహార్సల్ చేస్తున్న దృశ్యం

# దావోస్‌పై చంద్రబాబు మాట్లాడడమా?

>> మాట్లాడుకోవాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, మన గురించి మనమే మాట్లాడుకోవాలన్నది చంద్రబాబునాయుడు ఆలోచన. దావోస్ సదస్సులో మైక్రోసాఫ్ట్ అధినేతలు కలిశానని, ఆంధ్ర ప్రదేశ్‌కు మైక్రోసాఫ్ట్ కంపెనీని ఏర్పాటు చేయడంలేదని ఆసంస్థ అధినేతలు చెప్పటం ఎంత సిగ్గు చేటని అమర్నాథ్ ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా ఐటీ రంగంలో సంస్కరణలు తీసుకవచ్చింది రాజీవ్ గాంధీ, హైదరాబాదులో హైటెక్ సిటీకి జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారు. ఇవన్నీ మర్చిపోయిన చంద్రబాబునాయుడు తానే హైటెక్ సిటీ నిర్మించానని, కంప్యూటర్ కూడా తానే కనిపెట్టానని చెప్పుకోవడాన్ని చూసి రాష్ట్ర ప్రజలందరూ నవ్వుకుంటున్నారని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడుకి మ్యాటర్ వీక్ పబ్లిసిటీ పీక్.. అంటూ అమర్నాథ్ సెటైర్ వేశారు. చంద్రబాబునాయుడు పరిస్థితి ఇలా ఉంటే ఆయన క్యాబినెట్‌లో పనిచేసిన మరో మంత్రి దావోస్ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం రాలేదని రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరపడం లేదని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పందంగా ఉన్నాయని అన్నారు. దావోస్ సదస్సు గురించి విజయవాడ దావూద్ ఇబ్రహీం మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. అనేక రకాలు కేసులతో సంబంధం ఉన్న మాజీ మంత్రి తమ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కులేదని అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై లోకేష్ శ్వేతపత్రం కోరడం దూరంగా విడ్డూరంగా వుందని మంత్రి అన్నారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తన హాయంలో ఏడాదికి 11వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు మాత్రమే తీసుకువచ్చారని కరోనా పరిస్థితులను కూడా తట్టుకొని జగన్మోహన్‌రెడ్డి సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకు వస్తున్నారని ఆయన వివరించారు. జగన్మోహన్‌రెడ్డి కార్యదీక్ష పట్టుదల చూసి పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ముందే రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి చెప్పారు. జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ వారాహి వాహనాన్ని ప్రారంభిస్తున్న విషయమై విలేకరులు మంత్రి అమర్నాథ్‌ని ప్రశ్నించగా ఆ వాహనం మీద టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రచారాలు ప్రారంభిస్తే మంచిదని అన్నారు. ఇరు పార్టీలకు ఖర్చులు కలిసి వస్తాయి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ది భార్యభర్తల అనుబంధం అంటూ వ్యాఖ్యానించారు.

# జిఒ-1పై 'సుప్రీం'కు సర్కార్

>> అనుసరించి పార్టీల రోడ్‌షోలు, సభలపై ఆంక్షలు విధిస్తూ తెచ్చిన జీవో నెంబరు1ని తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు స్టే ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో ఫిల్‌దాఖలు చేసింది. రహదారులపై బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించకుండా ప్రభుత్వం తెచ్చిన జీవో సరికాదని, మృత్యుఘటనలను సాకుగా చూప డం సరికాదని కొందరు రాజకీయ నాయకులు వాధించారు. ఈ క్రమంలో సీపీఐ నాయకుడు కె.రామకృష్ణ హైకోర్టును జీవో నెంబరు1ను తప్పుపడుతూ హైకోర్టు ఆశ్రయించారు. హైకోర్టు ఈ నెల 20లోపు ప్రభుత్వాన్ని కౌంటర్ కోరింది. జీవోను ఈ నెల 23 వరకు నిలుపుదల చేసింది. దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది.

# అన్ని గ్రామాలకు ఇంటర్నెట్

>> వాటి ఫలితాలు, లబ్ధి తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు ప్రత్యేకాదేశాలు జారీ చేసారు. ఆయా విభాగాల వారిగా పలు సూచనలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారయంత్రాంగం ఇస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రాష్ట్రంలో ఎవ్వరికి అన్యాయం జరుగకూడదనే ఉద్దేశంతో సోషల్ ఆడిట్‌ను ఏర్పాటు చేసామన్నారు. ఏ సంక్షేమ పథకంమైనా ఆ పరిధిలోకి వచ్చే లబ్ధిదారుల జాబితాను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శిస్తున్నామన్నారు. తద్వారా సామాజిక తనిఖీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. అర్హత ఉండి ఈ సంక్షేమపథకం ప్రయోజనం లభించలేదనే వారు లేకుండా ఈ ప్రక్రియ ద్వారా అవకాశం కల్పిస్తున్నామన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తున్న క్రమంలో ఆ సదుపాయాలు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి కావాలన్నారు. ఈ పనులురాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్ళలో నాడు-నేడు అమలుచేసి, వాటి పరిస్థితులను పూర్తి స్థాయిలో మార్చాలనేది ప్రభుత్వ సంకల్పమ. అక్కడ విద్యార్ధులకు ఆత్మీయతతో కూడిన ఇంటి వాతావరణం ఉండాలన్నారు. సంక్షేమహస్టళ్ళ విషయంలో అధికార యంత్రాంగం కీలకంగా దృష్టి పెట్టాలన్నారు. ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్దితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు. ఆయా హస్టల్స్ పరిస్దితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడులో భాగంగా హాస్టళ్ళలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు. అన్ని హాస్టళ్ళలో నాణ్య మైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యా ర్ధులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మ రాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్ళలో 4,84,862 మంది విద్యార్ధులున్నారన్నారు, విద్యవ్యవస్దలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యవ్యవస్దను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటివెలుగు, చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు. గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ప్రతి జిల్లా. పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సంక్షేమ పథకాలన్నింటిని గ్రామాలకు వర్తింప చేస్తున్నామన్నారు. ఇవి పారదర్శకంగా అమలు కావడంతో పాటుగా వీటి ప్రయోజనాన్ని పొందటానికి వీలుగా గ్రామాల్లో సాంకేతిక వ్యవస్దలో కీలక మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు. గ్రామాల్లో వర్క్ ఫ్రం హోం కాన్సెప్టులో భాగంగా ఇంటర్నెట్, డిజిటల్ లైబ్రరీ వ్యవస్ద అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల నుంచి పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువతకు విలేజీ లైబ్రరీలు ఉపయోగపడాలన్నారు. వీటిని సక్రమంగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళిక యుతంగా చర్యలు చేపట్టాలన్నారు.

జనవరి నాటికి డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేసే భవనాల నిర్మాణం పూర్తయితే వచ్చే ఉగాది నాటికి ఫేజ్-1లో కంప్యూటర్, ప్రింటర్లు, కం ప్యూటర్లు ఇతర పరికరాలతో కూడిన పూర్తి స్దాయి డిజిటల్ లైబ్రరీలు అందుబాటులోకి వస్తాయన్నారు.

# 'షార్'లో ఏం జరుగుతోంది?

>> అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా మీడియా వారిని సైతం ప్రతి బ్యాగును శోధించి లోపలికి పంపుతారు. వీరితో పలు సందర్భాలలో విఐపిలు, మీడియా ప్రతినిధులు కూడా వాదులాటకు దిగిన సందర్భాలు ఉన్నాయి. ఒకహోదా కలిగిన బాధ్యతతో విధులు నిర్వహించే సిఐఎస్ఎఫ్ దళాలంటే డ్రస్‌కోడ్ అంటే అందరికీ హడలే. అయితే ఎక్కువమంది ఉత్తరాది వారే ఈ దళాలలో ఉన్న కారణంగా స్థానికులు సైతం వీరికి భయపడుతూనే ఉంటారు. ఇటీవల పలు ప్రైవేటు కంపెనీలు సైతం షార్‌లోపల వివిధ పనులు దక్కించుకోవడంతో అక్కడికి వెళ్లేకూలీలను కూడా సిఐఎస్ఎఫ్ దళాలు శోధించి పంపిస్తుంటారు. వీరందరికీ శ్రీహరికోటలో పలు చోట్ల బ్యారక్‌లు ఉన్నాయి. హాస్టల్‌లాంటి వసతి సౌకర్యం కూడా ఉంది. సుమారు 1300 మంది సిఐఎస్ఎఫ్ సిబ్బంది షిఫ్టులవారీగా విధులు నిర్వహిస్తుంటారు. అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ వారిలో ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నది ప్రస్తుత ప్రశ్న. ఇప్పటికే తిరుపతి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ వరుస సంఘటనలపై దృష్టిపెట్టారు. పలువురు పోలీసు అధికారులు షార్ పోలీసులతో మాట్లాడారు. అటు షార్ ఉన్నతాధికారులు సైతం ఈ సంఘటనల తర్వాత అప్రమత్తమైనట్లు తెలిసింది. సంఘటన స్థలాలకు వెళ్లి సిఐఎస్ఎఫ్ సిబ్బందితోనూ మాట్లాడారు. మొత్తం మీద ఈ వరుస సంఘటనలు కేవలం కుటుంబ సమస్యలేనా? అన్నదితేలాల్సి ఉంది. అప్పుడప్పుడు జరిగే సంఘటనలకు అంత ప్రాముఖ్యత ఉండదు కాని ఒకేసారి జరిగిన రెండు సంఘటనలతో విభిన్న అభిప్రాయాలు వినిపించడం సహజం. వీటికి పరిష్కారం అత్యవసరంగా చూపించాల్సిన అవసరం అటు షార్, ఇటు స్థానిక పోలీసు అధికారుల్లోనూ ఉంది.



హోషియార్‌పూర్‌లో జోడోయాత్ర సందర్భంగా అభిమానులద్దేశించి చేయి ఊపుతున్న రాహుల్

# నడ్డా సారథ్యంలోనే లోక్‌సభ ఎన్నికలకు..

>> నాయకత్వ మార్పు అనవసరం అని పార్టీ హైకమాండ్ భావించింది. మోడీ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అన్నిరంగాల్లోప్రగతిని సాధిస్తోందని రానున్న ఎన్నికల్లో కూడా పార్టీ విజయం మరింత మెరుగుపడుతుందని లోక్‌సభ ఎన్నికల్లోను పార్టీదే విజయమని అమిత్‌షా పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షుడిని గతంలో కూడా ఇదే విధానంలో పదవీకాలాన్ని పొడిగించిన సందర్భాలున్నాయి. అప్పటి అధ్యక్షుడు రాజ్‌నాథ్‌సింగ్ నుంచి అమిత్‌షాలకు కూడా ఇదేవిధంగా లోక్‌సభ ఎన్నికలు ముగిసేంతవరకూ పార్టీ అధ్యక్ష బాధ్యతలను పొడిగించారు. ఇపుడు జెపి నడ్డా పదవీకాలాన్ని కూడా ఇదేవిధంగా పొడిగించినట్లు స్పష్టమవుతోంది. 2020 జనవరిలోనే జెపి నడ్డా ఎలాంటి పోటీ లేకుండాపార్టీ జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఇప్పటి కేంద్ర హోం మంత్రి అమిత్‌షా నుంచి ఆయన పార్టీ పగ్గాలు చేపట్టారు.

# విద్యుత్ ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

>> మంది వినియోగదారులు పాల్గొనేలా విద్యుత్తు సిబ్బందితో ప్రచారం చేయాలన్నారు. సర్కిల్ డివిజన్ కారాక్యలయాల నుంచి వినియోగదారులు, అభ్యంతరదారులు తమ సలహాదాలు, సూచనలు అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గత రెండేళ్ల మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలోని సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం (ఎస్ఈఈఫీస్) లేదా డివిజన్ కార్యాలయాలు (ఈఈఆఫీస్) నుంచి ఎక్కడి నుంచైనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను తెలపొచ్చని సూచించారు. ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు వీలుగా హెచ్‌టిటిపిఎస్://ఎన్‌క్యూబెస్ట్రిరింగ్స్.కమ్/ఏపిఈఆర్‌సిప్రబ్లిక్‌హీరింగ్ వెబ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. నమూనా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఏపీ ఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డితో పాటు సభ్యులు ఠాకూర్ రాంసింగ్, సెక్రటరీ కె రాజబాపయ్య, సీపీడీసీఎల్ సిఎండి జె పద్మజనార్ధన్ రెడ్డి ఎస్పీడీసీఎల్, ఈపీడీసీఎల్ సిఎండి కె సంతోషరావు మూడు విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లు, సూపరింటెండెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# విజయవాడకు మరిన్ని వందేభారత్ రైళ్లు

>> 19వ తేదీ వరకు రిజర్వేషన్లు పూర్తయ్యాయన్నారు. విశాఖ కేంద్రంగా త్వరలో కొత్త రైల్ జోన్ అందుబాటులోకి వస్తుందన్నారు.

## వారం - వర్జ్యం

18-1-2023 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ

ఏకాదశి ఉ.11-26; అనూరాధ మ.01-32

వర్జ్యం సా.06-54 ల 8-26

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:17/01/23

DAY - SINGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 786534
2nd Prize Rs.7000/- 25013
3rd Prize Rs.3500/-
05267 06582 19176 19920 32983
55195 59994 78173 78470 88532
4th Prize Rs.200/-
0001 0772 1544 2196 2362 3628 4624
4663 8390 9559
5th Prize Rs.100/-
0164 0527 0589 3438 3683 4260 4412
7792 9439 9750
6th Prize Rs.50/-
0043 1328 3800 5452 6885 8062 9213
0242 1353 3838 5454 6990 8095 9232
0390 1436 3868 5695 7201 8161 9289
0411 1833 3903 5706 7234 8345 9337
0486 1938 4005 5761 7248 8438 9493
0508 1944 4073 5771 7276 8482 9602
0593 2113 4367 5832 7326 8573 9700
0806 2164 4592 6095 7343 8617 9765
0871 2505 4664 6115 7390 8777 9784
0912 2576 4691 6142 7502 8799 9935
1065 2880 4781 6404 7768 8920
1127 2893 4837 6428 7798 8922
1156 3084 5283 6451 7837 8962
1254 3222 5285 6543 7874 9006
1255 3568 5434 6549 8018 9141

DAY - KUIL SERIES Dr No:170
1st Prize Rs.100000/- 552483
2nd Prize Rs.7000/- 86326
3rd Prize Rs.3500/-
00871 12448 20229 29473 40726
43340 53094 56319 61864 86733
4th Prize Rs.200/-
1766 1892 3570 4668 5167 5633 6038
7355 9127 9842
5th Prize Rs.100/-
0515 0841 4196 5579 5689 6661 7147
7784 8117 8479
6th Prize Rs.50/-
0001 1344 2923 4507 5628 8091 9185
0081 1394 3062 4673 5646 8208 9200
0248 1583 3102 4691 6336 8238 9241
0420 1693 3297 4701 6376 8289 9280
0483 1942 3419 4792 6394 8351 9637
0514 1946 3476 4877 6742 8366 9668
0679 2224 3633 5017 6815 8409 9678
0709 2329 3667 5041 6920 8641 9781
0725 2339 3668 5155 7061 8669 9853
0894 2382 3682 5243 7115 8706 9973
0938 2547 3818 5311 7132 8770
0965 2659 3992 5316 7161 8954
1050 2805 4342 5412 7684 8987
1195 2807 4389 5449 7828 9146
1297 2901 4419 5570 8019 9175

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:17/01/23

DAY - ROSA SERIES Dr No:170
1st Prize Rs.100000/- 936827
2nd Prize Rs.7000/- 63677
3rd Prize Rs.3500/-
07386 11290 13989 22512 23910
41162 45241 66592 70048 77473
4th Prize Rs.200/-
0724 1622 3256 5570 5968 6836 7027
7397 9716 9918
5th Prize Rs.100/-
0837 0997 1331 3997 4885 5843 6264
6617 8100 9294
6th Prize Rs.50/-
0254 1481 2632 4167 5443 6781 8312
0379 1517 2664 4300 5520 6815 8372
0431 1534 2692 4352 5521 7047 8401
0498 1690 2974 4447 5555 7204 8410
0704 1766 3054 4601 5755 7210 8447
0730 1838 3307 4671 5839 7352 8565
0754 1853 3365 4799 5870 7447 8720
1032 1873 3384 4888 5873 7534 9205
1052 1910 3729 5034 5921 7550 9209
1302 1964 3777 5128 5950 7619 9937
1355 2065 3803 5176 5953 7641
1374 2110 3924 5301 6047 7760
1375 2259 3984 5328 6210 8056
1471 2450 4020 5411 6478 8064
1480 2523 4063 5432 6692 8122

DAY - DEER SERIES Dr No:170
1st Prize Rs.100000/- 253139
2nd Prize Rs.7000/- 30241
3rd Prize Rs.3500/-
11543 14981 22916 33321 36522
37780 56899 82714 85915 86975
4th Prize Rs.200/-
1082 3497 5747 5849 6333 6342 7504
8185 8264 9824
5th Prize Rs.100/-
0416 0899 2903 3020 3438 4352 5516
5528 6634 9700
6th Prize Rs.50/-
0116 1902 3466 4436 5782 8162 9391
0145 2088 3484 4537 5918 8194 9427
0285 2093 3493 4546 6142 8524 9562
0305 2301 3566 4552 6237 8539 9716
0762 2528 3620 4653 6283 8563 9754
0808 2533 3792 4973 6370 8719 9792
1053 2542 3817 5274 6444 8958 9865
1063 2579 3905 5281 6682 8969 9881
1190 2694 4076 5324 6844 9029 9951
1224 2874 4117 5349 6969 9053 9973
1444 2963 4138 5509 7082 9054
1606 3067 4293 5561 7098 9089
1683 3149 4314 5671 7167 9102
1725 3190 4382 5676 7874 9249
1830 3454 4400 5697 7981 9349

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:17/01/23

DAY - THANGAM SERIES Dr No:170
1st Prize Rs.100000/- 389576
2nd Prize Rs.7000/- 45765
3rd Prize Rs.3500/-
01504 09422 17452 40760 42176
48845 58883 59045 75145 93833
4th Prize Rs.200/-
0799 1177 2348 3302 4845 6487 6523
7211 8807 9881
5th Prize Rs.100/-
0396 0488 2308 3991 4500 4557 7374
7527 7665 9957
6th Prize Rs.50/-
0096 1502 2825 4295 5715 7670 8998
0206 1741 2897 4446 5764 7683 9024
0399 1856 3184 4448 5785 7692 9027
0415 2161 3187 4606 5867 7759 9041
0503 2190 3204 4725 6199 7962 9284
0541 2232 3379 4839 6224 8084 9368
0593 2282 3416 4920 6264 8210 9376
0756 2283 3556 5156 6390 8217 9438
0827 2310 3580 5161 6607 8256 9442
0861 2361 3732 5221 6763 8411 9993
0877 2399 3891 5310 6967 8439
0928 2523 3971 5337 7091 8716
1008 2582 4148 5457 7289 8748
1226 2771 4151 5508 7381 8909
1329 2776 4181 5654 7434 8985

DAY - VAIRAM SERIES Dr No:29
1st Prize Rs.50000/- 173245
2nd Prize Rs.7000/- 18007
3rd Prize Rs.3500/-
00973 08981 22951 25371 32158
34448 49633 89110 91401 97596
4th Prize Rs.200/-
2049 6173 6207 7517 7643 7798 7903
8843 9370 9952
5th Prize Rs.100/-
1375 2157 3412 4394 4962 5132 7166
8345 8532 8665
6th Prize Rs.50/-
0024 1424 3498 4607 5700 7309 8758
0185 1612 3590 4650 5934 7368 8761
0186 1752 3676 4835 5936 7434 9131
0330 1835 3677 4891 5954 7510 9172
0353 1852 3738 4977 6018 7519 9239
0454 1985 3822 5062 6133 7590 9364
0508 2165 4164 5115 6509 7695 9662
0548 2199 4201 5196 6538 7738 9698
0681 2291 4207 5400 6834 7853 9890
0809 2498 4343 5408 7027 7885 9951
0813 2529 4347 5518 7104 7930
0859 2770 4415 5553 7113 8053
1131 2968 4439 5561 7124 8129
1206 2984 4549 5659 7129 8143
1396 3252 4594 5668 7180 8393

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:17/01/23

DAY - NALLANERAM SERIES Dr No:170
1st Prize Rs.50000/- 514473
2nd Prize Rs.7000/- 52318
3rd Prize Rs.3500/-
05393 20735 46658 50367 62370
69965 71257 87464 88229 88298
4th Prize Rs.200/-
0344 1554 2055 2101 2276 4620 4820
4939 6753 7612
5th Prize Rs.100/-
0390 2248 3000 3510 4436 5460 6348
7177 7518 9707
6th Prize Rs.50/-
0059 1117 2890 4367 5672 7090 8581
0079 1321 3030 4379 5733 7169 8875
0110 1551 3425 4419 5796 7319 8943
0153 1827 3431 4582 6057 7355 9078
0166 1833 3462 4610 6075 7413 9324
0409 2049 3504 4826 6393 7448 9402
0418 2138 3608 4857 6438 7466 9474
0471 2157 3727 4893 6456 7577 9562
0704 2162 3794 5098 6501 7742 9595
0720 2363 3809 5172 6532 7932 9620
0783 2435 3883 5299 6691 7963
0786 2438 3955 5372 6695 8248
0869 2549 4074 5411 6894 8335
0937 2754 4220 5564 6900 8357
1031 2835 4324 5640 6911 8443

DAY - MANI SERIES Dr No:29
1st Prize Rs.50000/- 396965
2nd Prize Rs.7000/- 44548
3rd Prize Rs.3500/-
01495 04387 17602 27862 35835
50333 57828 68207 74178 93224
4th Prize Rs.200/-
0019 0351 2299 3748 5194 5915 6273
8803 9116 9194
5th Prize Rs.100/-
0006 1733 1774 2709 3910 4271 4736
6476 9245 9750
6th Prize Rs.50/-
0207 1206 2481 4110 5717 7341 9024
0293 1261 2507 4241 5808 7358 9033
0364 1338 2556 4247 5944 7448 9211
0436 1408 2717 4391 5977 7473 9361
0451 1749 2893 4392 6314 7554 9466
0459 1765 2908 4418 6352 7680 9484
0475 1769 3118 4434 6404 7743 9615
0605 1772 3158 4478 6490 7905 9669
0666 1773 3204 4801 6700 8003 9803
0704 2055 3249 4833 6748 8431 9946
0844 2173 3254 5061 6760 8565
0968 2176 3283 5283 6944 8686
1075 2196 3340 5355 7001 8765
1157 2283 3593 5472 7063 8821
1201 2324 3909 5497 7265 9012

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:17/01/23

DAY - KUMARAN SERIES Dr No:170
1st Prize Rs.50000/- 662515
2nd Prize Rs.7000/- 79103
3rd Prize Rs.3500/-
04178 15862 16967 31286 36890
48804 68442 69120 89259 99542
4th Prize Rs.200/-
1874 3232 3376 3416 3443 6947 7803
7963 8827 9521
5th Prize Rs.100/-
1598 1804 4502 4997 5476 5670 6075
6174 8674 9596
6th Prize Rs.50/-
0536 2843 3760 5444 6510 8288 9197
0752 2891 4024 5445 6580 8315 9335
0956 2914 4165 5522 6652 8334 9379
1013 2963 4292 5632 6903 8350 9446
1374 3023 4335 5678 7476 8376 9496
1456 3028 4495 5724 7501 8396 9503
1458 3040 4810 5749 7554 8397 9626
1585 3105 4874 5888 7671 8410 9645
1594 3127 4993 5989 7729 8562 9938
1830 3131 5129 6084 7738 8749 9957
2339 3147 5208 6188 7778 8908
2418 3224 5250 6224 7890 8917
2500 3292 5299 6242 7928 9056
2565 3563 5301 6251 8014 9098
2744 3735 5398 6508 8038 9142

DAY - VISHNU SERIES Dr No:170
1st Prize Rs.50000/- 237575
2nd Prize Rs.7000/- 46583
3rd Prize Rs.3500/-
00599 09821 21643 32673 39337
64467 71211 74770 81469 86142
4th Prize Rs.200/-
1796 4632 4883 4919 5731 7082 7243
7363 8538 9455
5th Prize Rs.100/-
0031 0668 2327 2557 3640 4276 4696
6636 6756 8305
6th Prize Rs.50/-
0033 1971 3930 5169 6079 7414 9259
0227 2142 3937 5254 6084 7419 9275
0476 2174 3945 5299 6144 7438 9351
0806 2177 4019 5385 6438 7638 9436
0807 2596 4043 5489 6482 7700 9489
0939 2727 4240 5556 6522 7747 9518
1090 2920 4296 5567 6549 7810 9549
1116 2922 4363 5590 6563 7882 9569
1177 2924 4426 5625 6632 8018 9777
1202 2961 4539 5890 6658 8302 9837
1298 2983 4592 5945 6724 8335
1374 3041 4621 5954 6824 8701
1603 3151 4771 6019 6855 8770
1692 3254 5012 6029 6926 8942
1819 3746 5013 6033 7202 9021

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:17/01/23

SWARNALAXMI SERIES Dr No:170
1st Prize Rs.50000/- 173405
2nd Prize Rs.7000/- 73107
3rd Prize Rs.3500/-
16529 27208 38349 38904 49239
51182 62419 73717 84839 95632
4th Prize Rs.200/-
0413 1031 2008 2075 2130 2276 3088
4457 8238 9685
5th Prize Rs.100/-
0084 1283 4612 6733 7537 7989 8255
8613 8849 9399
6th Prize Rs.50/-
0027 1454 3381 4798 6302 7457 8822
0355 1541 3430 4966 6402 7486 8830
0391 1574 3919 4969 6477 7547 8956
0526 1578 3924 5119 6485 7641 8997
0556 1603 3957 5165 6584 7675 9097
0565 1731 3966 5209 6633 7738 9136
0780 1874 3967 5252 6634 7874 9196
0822 2145 4064 5352 6653 7960 9349
0846 2239 4131 5358 6964 7976 9632
0893 2527 4170 5467 6969 8111 9957
0969 2661 4370 5664 7141 8221
1074 2762 4549 5797 7181 8341
1231 2839 4645 5919 7364 8392
1339 2964 4678 6063 7386 8719
1374 3201 4734 6195 7403 8817

DAY - LION SERIES Dr No:29
1st Prize Rs.50000/- 315971
2nd Prize Rs.7000/- 37873
3rd Prize Rs.3500/-
15702 26474 37193 48303 59835
61954 72970 83373 83970 94305
4th Prize Rs.200/-
0278 0521 1675 2863 3350 7377 7647
7735 9152 9253
5th Prize Rs.100/-
0479 1240 3817 5084 5512 6267 6468
7185 7812 9025
6th Prize Rs.50/-
0045 1711 2991 4441 5884 7670 9087
0091 1842 3016 4445 5951 7804 9166
0202 1854 3090 4452 6114 7837 9287
0211 1966 3156 4472 6199 7846 9291
0685 1967 3160 4478 6286 7854 9528
0745 1998 3512 4495 6293 8045 9657
0777 2128 3515 4597 6302 8146 9697
0854 2426 3525 4726 6470 8187 9726
0908 2479 3680 5037 6817 8199 9731
1000 2510 3788 5187 6848 8331 9931
1156 2534 3835 5349 7133 8679
1419 2641 4016 5384 7194 8773
1483 2667 4102 5672 7237 8856
1562 2946 4277 5720 7248 8899
1703 2956 4324 5776 7584 8909

# ఖమ్మంలో బిఆర్ఎస్ మహాసభకు అంతా సిద్ధం

## హాజరుకానున్న నలుగురు ముఖ్యమంత్రులు

## 5వేలమంది పోలీసులతో భారీ బందోబస్తు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం వేదికగా మారింది. టీఆర్ఎస్ ఆవిర్భావ సభకు కరీంనగర్ వేదికవగా నాటి సింహగర్జనను తలపించే రీతిలో బీఆర్ఎస్ ఆవిర్భావ సభ నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఖమ్మంలో జరగబోతున్న బహిరంగ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులతో పాటుగా జాతీయస్థాయిలో బీజేపీ యేతర పార్టీల నేతలు హాజరుకానున్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేరుగా ఖమ్మం సభా వేదికకు రానుండగా, ఢిల్లీ, పంజాబ్ సీఎంలు కేసీఆర్‌తో కలిసి యాదాద్రి దర్శనం అనంతరం ఖమ్మం చేరుకోనున్నారు. పార్టీ వర్గాల నుండి అందుతున్న సమాచారం ప్రకారం 2001మే 17న కరీంనగర్ సింహగర్జన సభ నుండి కేసీఆర్ చేసిన నీళ్లు, నిధులు, నియామకాలు నినాదాన్నే జాతీయ స్థాయిలో వినిపించబోతున్నట్లు తెలుస్తోంది. మరో వైపు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే అజెండాగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న తొలి సభలో దేశ ప్రజల ముందు పెట్టబోతున్నట్లు తెలుస్తోంది. ప్రకృతి వనరుల సద్వినియోగంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు విపక్ష పార్టీలపై జరుగుతున్న సిబిఐ, ఈడీ దాడులను ప్రధాన అంశంగా ముఖ్యమంత్రులు ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. అదలా ఉండగా బీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆపార్టీ నేతలు జన సమీకరణపై ప్రధానంగా దృష్టి సారించారు. ఖమ్మంకు చుట్టు ప్రక్కల ఉన్న నియోజకవర్గాలకు జన సమీకరణపై నేతలకు ఇప్పటికే టార్గెట్లు ఇచ్చిన నేతలు ఈ సభకు 4 లక్షల మంది వరకు హాజరవుతారని భావిస్తున్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు, ప్రజాప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆర్ధిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు చేశారు.

వంద ఎకరాలలో ఇప్పటికే బహిరంగ సభకు ఏర్పాట్లు జరిగినప్పటికి ముందు చూపుతో మంగళవారం ఆగమేఘాల మీద మరో 20 ఎకరాలను సభకు సిద్ధంగా ఉంచారు. సభా స్థలికి దగ్గరగా 480 ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్ ఏర్పాటు చేయడంతో పాటు జిల్లాల, నియోజకవర్గాల వారీగా స్థలం కేటాయిస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు. ఇటు పార్కింగ్ స్థలాల్లోనూ, అటు బహిరంగ సభ ప్రాంగణంలోనూ అందుబాటులో ఉండే విధంగా వెయ్యి మంది వాలంటీర్లకు ప్రత్యేకమైన డ్రెస్‌కోడ్‌తో పాటు శిక్షణ కూడా ఇచ్చారు. సభకు వచ్చిన వారందరికీ త్రాగునీరు అందేలా ఏర్పాట్లు చేశారు.

**ముఖ్యమంత్రుల పర్యటన ఇలా:** యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి దర్శనం అనంతరం 12.30 గంటలకు రెండు హెలికాప్టర్లలో తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్ సిఎంలతో పాటు అఃలేష్ యాదవ్‌లు ఖమ్మం రానున్నారు. ఖమ్మం నూతన కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభం అనంతరం కలెక్టర్ కార్యాలయంలోనే ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రులు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు కంటి వెలుగు ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను సీఎం కేసీఆర్ మిగిలన ముఖ్యమంత్రులకు వివరించనున్నారు. కంటి వెలుగు పరీక్షలకు గాను తొలుత ఆరుగురును ఎంచుకున్న అధికారులు వారికి ముఖ్యమంత్రుల చేతుల మీదుగా కళ్ళద్దాలు కూడా అందజేయనున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలోనే భోజనాల అనంతరం వెనుకనే ఉన్న బహిరంగ సభకు నేతలు చేరుకుంటారు. 2.30గంటలకు ప్రారంభం కానున్న ఈసభ 4.30 గంటలకు ముగియనుంది. తొలుత ఆహ్వానిత నేతలంతా ప్రసంగించిన అనంతరం చివరిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించనున్నారు.

**ఖమ్మంలోనే ఎందుకు ?:** బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఖమ్మంను వేదికగా ఎంచుకోవడం వెనుక ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా టీఆర్ఎస్ ఎదురులేని రాజకీయ శక్తిగా ఎదిగినప్పటికీ ఖమ్మంలో మాత్రం ఆది నుండే ఆ పార్టీ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేకపోయింది. గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైతం నాలుగు అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకునప్పటికీ టీఆర్ఎస్ ఆస్థాయిలో కూడా తన బలాన్ని నిరూపించుకోలేకపోయింది. గత శాసనసభ ఎన్నికల్లో కేవలం ఖమ్మం నియోజకవర్గంతోనే ఆపార్టీ సరిపెట్టుకోవాల్సి వచ్చింది. వివిధ పార్టీల నుండి వచ్చిన వలసలు తప్ప స్వతహాగా టీఆర్ఎస్‌కు ఎక్కడ బలం లేకపోవడంతో మిగిలిన పార్టీలు ఖమ్మం జిల్లాపై దృష్టి సారించాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీ ఖమ్మంలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా, వైఎస్ఆర్ టిపి అధ్యక్షురాలు పాలేరు నుండి పోటీ చేయబోతున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో 10 అసెంబ్లీ సీట్లున్న ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇప్పుడు బీఆర్ఎస్‌కు కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో ఖమ్మంలో సభ నిర్వహించడం ద్వారా ఖమ్మం కూడా మాదేనన్న స్పష్టమైన సంకేతాలిచ్చేలా ఇక్కడ ఎంచుకున్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఖమ్మం ఆంధ్రప్రదేశ్‌కు పక్కనే ఉండటం, ఈ సభకు ఏపీ నుండి కూడాజనాన్ని తరలిస్తుండటం వంటికారణాలతోపాటు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేడో రేపో బీజేపీలో చేరబోతుండటంవెరసి బీఆర్ఎస్ ఆవిర్భావసభకు ఖమ్మంనువేదికగా చేసుకున్నట్లు కనిపిస్తోంది.

**భారీ బందోబస్తు:** నేటి బీఆర్ఎస్ బహిరంగ సభకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 4198 మంది పోలీసు భద్రతా బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అడిషనల్ డిజి విజయ్‌కుమార్, ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ పోలీస్‌కమిషనర్ ఏవీ. రంగనాథ్, డీఐజీ కె.రమేష్ నాయుడు, డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణుయస్‌వారియర్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ వీనిత్, మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్రతో పాటు 10 మంది అడిషనల్ ఎస్పీలు, 39మంది ఏసీపీలు, 139మంది సీఐలు, 409మంది ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, 530మంది ఏఎస్ఐలు, హెడ్‌లు, 1772 మంది కానిస్టేబుల్‌లు, 169మంది మహిళా కానిస్టేబుళ్లు, 1005మంది హోంగార్డులు, 120 మంది స్పెషల్‌పార్టీలతోబందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

## వార్తాఫలం

**మేషం:** విందు, వినోదాల్లో పాల్గొంటారు. ప్రయాణం లాభిస్తుంది. ఖర్చులధికం.

**వృషభం:** గృహ రుణాలు తీరుస్తారు. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. క్రీడాకారులకు సన్మానం.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** సాహస నిర్ణయాలు అమలు. స్త్రీలకు శుభ యోగం. ధన వృద్ధి.

**కన్య:** కోర్టు తీర్పులు అనుకూలం. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**తుల:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు.

**వృశ్చికం:** స్త్రీలకు ఖర్చులధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. వాహన యోగం.


**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ముఖ్యమైన పనులు వాయిదా.

**కుంభం:** అనాథాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. అదనపు పని భారం.

**మీనం:** సాహస యాత్రలు చేస్తారు. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఒక కొలిక్కి వస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

ప్రపంచంలో

మొత్తం బాధితులు 67.17 కోట్లు

మరణాలు-67.32 లక్షలు

దేశంలో

తాజా కేసులు - 79

మరణాలు -0

తెలంగాణలో

తాజా కేసులు- 3

మృతులు -0

# ఏనుగుల దాడిలో వ్యక్తి మృతి!

**పార్వతీపురం, విజయనగరం, ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రజలు ఏనుగుల దాడుల పట్ల ఆందోళన చెందుతున్నారు. ఏనుగుల బెడద వల్ల ఒంటరిగా బయటకు రావాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఏనుగుల ఎప్పుడు దాడి చేస్తాయో తెలియటడం లేదని వాపోతున్నారు. అయితే ఇక్కడ ఏనుగుల దాడులు పెరుగుతూనే ఉన్నాయి. దాడులు పెరగడమే కాకుండా దాడులలో గాయపడి మృత్యువాత పడుతున్న వారి సంఖ్య అదేస్థాయిలో ఉంటోంది. తాజాగా ఏనుగుల దాడిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. బామిని మండలం తాలాడకు చెందిన చిన్నా రావు అనే రైతు ఏనుగులు దాడిలో మృత్యువాత పడ్డాడు. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం. చిన్నారావు పొలం వద్ద ఉన్న ధాన్యం కపలా కోసం ఆదివారం సాయంత్రం పొలం దగ్గరికి వెళ్ళాడు. దాన్యాన్ని ఏవైనా జంతువులు నాశనం చేస్తాయనే భయంతో అక్కడే ఉండిపోయాడు. ఈ




ఏనుగుల సమూహం , మృతి చెందిన చిన్నారావు (ఫైల్)

క్రమంలో ఏనుగుల గుంపు అక్కడికి వచ్చి అతనిపై దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన చిన్నారావును స్థానిక రైతులు శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతను మంగళవారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు. చిన్నారావు మృతితో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకుని ఏనుగుల బెడద నుంచి తమను కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. గతంలో కూడా ఇలాంటి దాడులు జరిగాయని, ఈ దాడులు వల్ల ప్రాణహాని ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం జరిగిన దాడివల్ల వారు మరింత ఆందోళన చెందుతున్నారు.

**ఏనుగులను తరలించాలని ఆందోళన :** ఏనుగుల దాడిలో గాయపడిన చిన్నారావు మృతితో పామిడి మండలంలోని ప్రజలు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఏనుగులను బందించి తరలించాలని పామిడి మండలం ఘనపర వద్ద రహదారిపై ఆందోళనకు దిగారు. ఏనుగుల సంచారం వల్ల ఆస్థి నష్టంతో పాటు, ప్రాణనష్టం జరుగుతుందన్నారు. తరుచూ ప్రాణ నష్టం జరుగుతుండటం వలన ఏనుగులను తరలించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులకు విన్నవించకున్నా పట్టించుకోవటం లేదని వాపోయారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఘటనా స్థలానికి పోలీసుల చేరుకుని నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. రహదారిపై ఆందోళన చేపట్టడం వల్ల ట్రాఫిక్ నిలిచి పోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## నేటి నుంచి నర్సాపూర్- యశ్వంతపూర్- నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 17 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వేశాఖ, నర్సాపూర్- యశ్వంతపూర్- నర్సాపూరుల మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 18న బుధవారం నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్‌కు బయలు దేరే నెంబర్ 07153 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు మధ్యాహ్నం 3:30 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి మరు సటి రోజు ఉదయం 10:50 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07154 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 19న గురువారం మధ్యాహ్నం 3:50గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. అలాగే నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్‌కు వెళ్లే నెంబర్ 07156 మరో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 20న శుక్రవారం మధ్యాహ్నం 2:20గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు యశ్వంతపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07157 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21న శనివారం సాయంత్రం 5:20 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది.

ఈ రైళ్లు మార్గ మధ్యంలో పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సారావుపేట, దొనకొండ, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, ద్రోణాచలం (డోన్), అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంకలలో నిలుస్తాయి.

## తప్పిన పెను ప్రమాదం

### కెకె లైన్లో పట్టాలు తప్పిన ప్యాసింజర్ రైలు

### ఇబ్బందులు పడ్డ ప్రయాణీకులు, పర్యాటకులు

### యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టిన రైల్వే సిబ్బంది

**అనంతగిరి, జనవరి 17 ప్రభాతవార్త :** కెకె లైన్లో ప్యాసింజర్ రైలులో ఒక బోగి పట్టాలు తప్పడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతగిరి మండలంలో కేకె లైన్ శివలింగపురం రైల్వేస్టేషన్ వద్ద విశాఖపట్నం నుంచి కిరండోల్ వెళ్తున్న ప్యాసింజర్ రైలు పట్టాలు క్రాస్ అవుతుండగా అందులో ఒక బోగి చక్రాలు తప్పిపోవడంతో పట్టాలు తప్పింది. లోకో పైలెట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణీకులకు పెను ప్రమాదం తప్పిపోయింది. దీంతో ప్రయాణీకులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్యాసింజర్ రైలు పట్టాలు క్రాస్ అవుతున్న సమయంలోని 10 స్పీడ్ వెళ్తుందని, రైల్వే సిబ్బంది తెలిపారు. రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ మ్మత్తు పనులు చేపట్టారు. సుమారు మూడు గంటలపాటు నిలిచిపోవడంతో ప్రయాణీకులు, పర్యా టకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టాలు



తప్పిన బోగిని తప్పించి మిగతా బోగీలతో ప్యాసింజర్ రైలును నడిపారు. కెకె లైన్ లోని 12 గంటల నుంచి యధావిధిగా రాకపోకలు కొనసాగాయి.

## కపిలేశ్వర ఆలయంలో నవగ్రహ హోమం

**తిరుమల,జనవరి 17ప్రభాతవార్తప్రతినిధి:**తిరు మలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరు పతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు నిర్వహిస్తున్న హోమహోత్స వాల్లో మంగళవారం నవగ్రహ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వర కు పుణ్యాహవచనం, కలశస్థాపన,నవగ్రహ ఆవా హనం, అగ్నిప్రతిష్ట, హోమం, లఘుపూర్ణాహుతి, నివేదన, హారతి సమర్పించారు. కాగా ఆలయంలో ఐదురోజులుపాటు వరుసగా గణపతిహోమం, సుబ్ర మణ్యస్వామిహోమం, దుర్గ,లక్ష్మి, సరస్వతి హోమం, నవగ్రహహోమం, దక్షిణామూర్తి హోమం, రుద్ర, మృత్యుంజయ హోమాలు జరగనున్నాయి. సోమవారం నుంచి మొదలైన ఈ హోమాల్లో బుధవారం ఉదయం దుర్గా,లక్ష్మి, సరస్వతి, సుబ్ర మణ్య స్వామిహోమం నిర్వహించనున్నారు.

## తానా ప్రపంచ స్థాయి కార్టూన్ల పోటీల ఫలితాలు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష-సంస్కృతిపై అమెరికాకు చెందిన తానా సంస్థ ఇటీవల నిర్వహించిన కార్టూన్ పోటీల ఫలితాలను వెల్లడించారు.ఈ ఫలితాల వివరాలను నిర్వహక కమిటీ సభ్యులు తానా ప్రపంచ తెలుగు సాహిత్య వేదిక అధ్యక్షులు ప్రసాద్ తోటకూర, తెలుగుకార్టునిస్టుల సంఘం నాయకులు కలిమిశ్రీ,కళాసాగర్‌లు మీడియాకు వివరించారు.ఈ కార్టన్‌లకు సంబంధించి విజేతలకు మొత్తంగా రూ.లక్ష వరకు బహుమతులను నగదుగా ప్రకటించారు.అత్యుత్తమ కార్టూన్ల విభాగంలో ధర్, నాగిశెట్టి(విజయవాడ),పైడి శ్రీనివాస్(వరంగల్), హైదారాబాద్‌కు చెందిన ప్రసిద్ధి. సముద్రాల, వర్చస్వీ, ఎస్‌వి రమణ, తోపల్లి ఆనంద్‌లకు, సుధాకర్(ఒడిశా),హరికృష్ణ(కలువపాముల), ప్రేమ్(విశాఖ),పిస్క వేణుగోపాల్(జగిత్యాల) నిలిచారు. వీరికి రూ.అయిదువేల నగదు బహుమతి అందిస్తామన్నారు.వీలైతే ప్రశంసా పత్రం ఇస్తామన్నారు. ఉత్తమ కార్టున్‌ల విభాగంలో బాల(విజయవాడ), కామేష్ లేపాక్షి(హైదారాబాద్), ఎం.ఎ.రవూఫ్, డి. శంకర్(కోరుట్ల), గోపాలకృష్ణ(పెనుగొండ), దొరశ్రీ(నెల్లూరు), శేఖర్(రాజమహేంద్రవరం), కశ్యం(విశాఖ), ఆనంద్ గడి( రాజుపాలెం), బొమ్మన్(కంకిపాడు),భూపతి(కరీంనగర్), అంతోటి ప్రభా కర్ లకు(కొత్తగూడెం) రూ.3వేల నగదు బహుమతి అందిస్తారు.అందుబాటులో ఉంటే ప్రశంసా పత్రాలు ఇస్తారు. విజేతలకు ఈ నెల 22న బహుమతులను అందిస్తారు. న్యాయనిర్ణేతలుగా కిరణ్‌ప్రభు (అమెరికా), అరవిందరావు(లండన్), ప్రశాంతి చోప్రా (దుబాయ్)లు వ్యవహరించారు.

## పర్యాటకరంగం అభివృద్ధికి కృషి: మంత్రి రోజా

### సహనం కోల్పోయిన వారే విషప్రచారం చేస్తారు

**విజయవాడ,జనవరి17,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యాటకరంగం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్కె రోజా తెలిపారు .రాజకీయాల్లో సహనం కొల్పోయిన వారే విషప్రచారంతో జనాన్ని రెచ్చగొట్టాలని ఆలోచన చేసే నాయకులకు ప్రజలు గట్టిగానే గుణపాఠం చెబుతారన్నారు.భవానీ ద్వీపంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు ముగిసాయి.ఈ సందర్భంగాను, వర్తమాన రాజకీయాంశాలపైన ఆమె మీడియాతో మాట్లాడుతూ చూస్తుండండి రాష్ట్రంలో రాబోయే రోజుల్లో పర్యాటక,సాంస్కృతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటాయన్నారు. దేశంలో పర్యాటకరంగంలో రాష్ట్రం మూడో స్ధానంలో ఉందన్నారు.మంత్రిగా తనకు మరో 18 నెలలు సమయం ఉందన్నారు.ఈ రంగాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. కళాసాంస్కృతిక ఉత్సవాలను నిర్వహించిన వృద్ధ కళాకారులకు అండగా నిలుస్తున్నామన్నారు.భవాని దీవంలో మంత్రి రోజా పిల్లలతో సందడి చేసారు. ఊయలు ఊగుతూ, కోలాటం ఆడుతూ కుండలను చేస్తూ సందడి చేసారు. అమ్మవారికి, గంగిరెద్దులకు పూజలు చేసారు. కళాకారులను సన్మానించి బహుమతులు అందజేసారు.స్టాళ్ళను పరిశీలించారు.చిలక జోస్యం చెప్పించుకున్నారు.రాజకీయాల్లో రెచ్చగొట్టేందుకు అనేక రకాలుగా వ్యవహరిస్తారన్నారు. విధాన పరంగా ఎదుర్కొలేక అసభ్య,అశ్లీల పదాలు వాడతారన్నారు.తనపై ఎవ్వరైనా అనుచితంగా మాట్లాడినా, సీఎం జగన్‌పై విష్ప్రచారం చేసినా ఊరుకొనన్నారు.అయినప్పటికి తాము సీఎం ఆదేశాలను అనుసరించి సహనంతో ఉంటామన్నారు.జబర్దస్త్ కళాకారులు చిన్న ఆర్టిస్టులని వాళ్ళు ఎదో అన్నారని తాను ఏమీ మాట్లాడాలన్నారు.హైపర్ ఆది విషయాన్ని ప్రస్తావిస్తూ అతనో పిల్ల పిత్తర కాయ అన్నారు.పెద్ద పిల్ల పిత్తర కాయ మెప్పుకోసం మాట్లాడారన్నారు.పవన్‌కే వ్యక్తిత్వం లేదు,ఉంటే ప్రజలు చీకొట్టినా,రాజకీయాల్లో వెన్నుపోటుతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు చంకలో ఎందుకు చేరతాడన్నారు.ప్యాకేజీ స్టార్,కన్నింగ్ స్టార్ వచ్చే ఎన్నికలే చివరివన్నారు.జగన్ ఎన్ని శక్తులు కలిసినా ఏమీ చేయలేరన్నారు.లోకేష్ పాదయాత్ర చేసుకుంటే చేసుకోమనండన్నారు.తమ పార్టీ విజయావకాశాలను ఎవ్వరు దెబ్బతీయలేరన్నారు. పవన్, చంద్రబాబు ఎన్నితప్పుడు ప్రచారాలు చేసినా వారి సభలకు జనం రావడం లేదన్నారు. అందుకే ఇరుకు స్థలాల్లో పెట్టి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు.జనం కోసం ఇంతగా శవ రాజకీయాలు చేయాలా ? అనిప్రశ్నించారు, ప్రజలు తమను నమ్మడంలేదని తెలిసినందునే పవన్ సహనం కోల్పోతున్నా రన్నారు. పవన్,చంద్రబాబుకు స్త్రీల పట్ల ఎంత గౌరవం ఉందో తనకు తెలుసునన్నారు. ఎన్నికల్లో టీడీపీ తరపున తాను శాసనసభకు పోటీ చేసి ఒడి పోయాననన్నారు.తాను దివంగత వైఎస్సార్ స్పూర్తి తోను,చంద్రబాబు కుట్ర రాజకీయాలకు విసిగి వైకాంగ్రెస్‌లో చేరానన్నారు. తన పట్ల ఆ సందర్భంలో టీడీపీ వాళ్లు తనను ఎంత దిగజారి అవమానపరిచారో జనం మర్చిపోలేదన్నారు. సీఎం జగన్ ఆశీస్సులతో రెండు సార్లు ఎంఎల్ఏగా గెలిచానన్నారు.ఇప్పుడు సీఎం జగన్ తనకు మంత్రి పదవి ఇచ్చారన్నారు.



పిల్లలతో కోలాటమాడుతున్న మంత్రి రోజా




కీ॥శే॥ ఆడారి తులసీ రావు గారు

చైర్మన్ : విశాఖ డెయిరి

జననం : 01.02.1939 స్వర్గప్రాప్తి : 04.01.2023

శ్రద్ధాంజలి

జాతస్య హి ధ్రువోమృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ !
తస్మాత్ అపరిహార్యే ర్థేన త్వం శోచితుమర్హసి !!

పాల డెయిరీ రంగంలో ఎన్నో మైలురాళ్ళను దాటి రైతులపాలిట దైవంగా
నిత్య కృషీవలునిగా, విద్యాదాతగా, ఆరోగ్యదాతగా, మృదుస్వభావిగా
అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలచిన మా పెద్దాయన, ఆంధ్రా కురియన్
శ్రీ ఆడారి తులసీ రావు గారి మరణం మాకు తీరనిలోటు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. శోకతప్తహృదయాలతో...

కుటుంబ సభ్యులు, డైరెక్టర్లు, పాల సంఘం అధ్యక్షులు, వేతన కార్యదర్శులు
పాల ఉత్పత్తిదారులు మరియు సిబ్బంది

VISAKHA DAIRY
...The Health of India

పెద్దకర్మ :
ది.18.01.2023 బుధవారం అనకాపల్లి జిల్లా, యలమంచిలి గ్రామంలో
వారి స్వగృహము నందు జరుపబడును.

18-1Pg4 :Layout 1 1/18/23 11:41 PM Page 1



వార్త


కొన్ని సందర్భాల్లో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.

-చార్లెస్ బక్స్టటన్

# పెరుగుతున్న పేదరికం

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశంలోనే కాదు ఈ పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా పరిశీలించినా స్పష్టమవుతున్నది. ప్రపంచంలోని ఒక్కశాతం లక్ష్మీపుత్రుల సంపాదన మిగతా జనాభా మొత్తం సంపాదన కంటే రెండింతలు ఎక్కువని హక్కుల సంఘం ఆక్స్ఫామ్ ఇంటర్నేషనల్ తన వార్షిక అసమానతల నివేదికలో తాజాగా వెల్లడించింది. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థికవేదిక వార్షిక సదస్సులో సోమవారం ఈ నివేదికను ఆక్స్ఫామ్ విడుదల చేసింది. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారని, కుబేరుల ఆదాయం అంతకంతకు పెరిగిపోతున్నదని పేద,ధనికుల మధ్యవ్యత్యాసం మరింతగా ఎక్కువ అవుతున్నదని అభిప్రాయపడింది.వస్తువులు, సేవల కోసం ధనికుడి కంటే పేదలే అధికమొత్తం పన్నులు చెల్లిస్తున్నారని ఆ నివేదికలో స్పష్టం చేసింది. భారతదేశంలో కూడా పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. దేశం మొత్తం సంపదలో నలభైశాతం కంటే అధిక సంపద కేవలం ఒకశాతం జనాభా ఉన్న లక్ష్మీపుత్రుల చేతుల్లో ఉంది. భారత్‌లోని అగ్రస్థానంలో ఉన్న పదిమంది కుబేరుల సంపదపై ఐదు శాతం పన్ను, లేక వందమంది కుబేరుల సంపదపై రెండువందల శాతం పన్ను విధిస్తే లభించే మొత్తంతో దేశంలోని విద్యకు దూరమైన కోట్లాది మంది పిల్లలందరిని పాఠశాలలకు పంపవచ్చునని అభిప్రాయపడింది. అంతేకాదు దేశంలోని కుబేరుల మొత్తం సంపదపై ఒక్కసారి రెండు శాతంపన్ను విధిస్తే వచ్చే మూడేళ్లపాటు దేశంలో పౌష్టికాహార లోపం లేకుండా చేయడానికి అవసరమైన నలభైవేల కోట్లకుపైగా నిధులు సమకూరుతాయని వెల్లడించింది. భారత్‌కు సంబంధించి ప్రస్తావిస్తూ 2021-22లో వసూలు అయిన మొత్తం 14.83 లక్షల కోట్ల జిఎస్టీలో ఏకంగా 62 శాతం ఆదాయసూచీలో దిగువనున్న యాభైశాతం మంది సామాన్య పౌరుల నుంచే వచ్చిందని స్పష్టం చేసింది. మొదటి పదిస్థానాల్లో ఉన్న కుబేరుల నుంచి కేవలం మూడుశాతమేనని ఆ నివేదికలో స్పష్టం చేశారు. ఇప్పటికైనా దీనిని మార్చాలని సంపద పన్ను,వారసత్వ పన్ను, తదితరాల ద్వారా సంపన్నులు కూడా తమ ఆదాయానికి తగ్గట్టుగా పన్ను చెల్లించేలా చూడాలని సలహాఇచ్చారు. ఈ లక్ష్మీపుత్రులపై మరింత పన్నులు విధించడం ద్వారానే అసమానతలు తగ్గించి ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోగలరని సూచించింది. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోనివేదికలు ఈవిషయంలో స్పష్టమైన అభిప్రాయాలు వెల్లడించాయి. పేదలు,ధనికుల మధ్య పెరుగుతున్న అంతరాయం సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది.ఇటీవల కరోనా సమయంలో పేదలుపడిన అవస్థలు అన్నీఇన్నీకావు. కరోనా ప్రభావంతో ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో పరిశ్రమలు మూతపడి ఎందరో కార్మికులు బజారునపడ్డారు.వారికి ఇప్పటికీ సరైన జీవనోపాధి లేదనే చెప్పొచ్చు. దేశంలో అర్ధాకలితో అల్లాడుతున్న కోట్లాది మందికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బియ్యం లాంటిపథకాలు కొంత చేయూతనిస్తున్నా వారి ఆదాయం మాత్రం పూర్తిగా తగ్గిపోవడంతో కోలుకోలేకపోతున్నారు. మరొకపక్క కొందరు సంపన్నుల ఆదాయం కరోనా సమయంలో కూడా వేలాది కోట్ల రూపాయలు పెరిగింది. దీంతో ఆర్థికఅసమానత గతంలో లేనంతగా పెరిగిపోయింది.మొత్తంమీద ఈ కరోనా సమయంలో కూడా సంపన్నుల సంపద మరింత పెరిగిపోగా,పేదల సంపాదన దారుణంగా పడిపోయింది. ఆకలితో అల్లాడిపోయే పరిస్థితులు దాపురిస్తున్నాయి.2030 నాటికి ఆకలి సమస్యను అధిగమించాలని నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి మరో ఏడేళ్లు మాత్రమే మిగిలి ఉండగా యేటా ఆకలితో అలమటించేవారి సంఖ్య తగ్గడం అటుంచి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. 2021లో ప్రపంచవ్యాప్తంగా 82.8కోట్ల మంది ఆకలిసమస్యను ఎదుర్కొన్నారు. దీనిని తీవ్రంగా పరిగణించి ఆకలి సమస్యను ప్రపంచం నుంచి తరిమివేయాలని 2015లో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్నది. కాగా ఇప్పుడు అది పద్దెనిమిదికోట్ల మంది ఎక్కువ అయ్యారు. 2019లో కరోనా వచ్చిన తర్వాత పదిహేను కోట్లమంది అధికమయ్యారు. దీనికితోడు పౌష్టికాహార లోపంతో అనారోగ్యంపాలవుతున్న వారిసంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. దక్షిణాసియా,కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానేఉన్నాయి.1990తోపోలిస్తే ఆ దేశాల్లో జనాభా ఎంత పెరిగిందో పేదలసంఖ్య కూడా అంతేస్థాయిలో పెరిగిపోతున్నది. భారతదేశానికి సంబంధించి పేదరికంపై అలుపెరగని పోరాటం చేస్తున్నా, లక్షలాది కోట్ల రూపాయలతో వివిధపథకాలు రూపొందించి అమలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. స్వల్ప వృద్ధి సాధించడమే తప్ప పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలి బాధలు లేకుండా చేయాలనేలక్ష్యంతో ఎన్నో సబ్సిడీ పథకాలు ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ప్రజాపంపిణీ వ్యవస్థ ఇందులో అతి ముఖ్యమైనది. ఎన్ని పథకాలు రూపొందించినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదనేది వాస్తవం. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య, తదితర అంశాలపై పాలకులు దృష్టి పెట్టాలి.

స్నేహితుని సంపాదించుకోవడానికి ఏకైక మార్గం స్నేహంగా ఉండడమే.



ఎమర్సన్

మార్పు అంటే ప్రపంచానికి గిట్టదు. కాని మార్పువల్లనే అభివృద్ధికి అవకాశం కలుగుతుంది.



శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు



### పాల కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించేఫార్మాల్డిహైడ్‌ను అందులోవాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రత అధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకునిదర్శనం.యాదాద్రిజిల్లా కొండమడుగులో అధికారుల తనిఖీల్లో బండారం బయటపడింది. ఇలాంటి కల్తీ ఘటనలు గతంలో వెలుగుచూశాయి.ఈ జిల్లాలోని పల్లెలనుంచి పట్నానికి అత్యధిక పాల సరఫరా జరుగుతుంది. ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతి పాలసేకరణ, శుద్ధికేంద్రాల్లో ఫుడ్‌సేఫ్టీ అధికారులు ఆకస్మికతనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దుచేసి భారీగా జరిమానా విధించాలి. నెలలో కనీసం రెండుసార్లు చేపట్టాలి. ఒక చోట నుంచి మరోచోటికి పాలు సరఫరా చేసే వాహనాలను దారుల్లో పోలీసులు, విజిలెన్స్ అధికారులు తనిఖీ నిర్వహించాలి. ప్రజలు నేరుగా పాడి రైతుల నుంచి పాలు సమకూర్చుకొని ఆరోగ్యం కాపాడుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### కేంద్ర సంస్థలు దర్యాప్తు జరపాలి!

రాష్ట్రమంత్రులు పలువురు, వారి కుటుంబ సభ్యులు అక్రమంగా వందల ఎకరాల భూముల కొనుగోలుచేస్తున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. అసలు వారికి అంత ధనం ఎలా సమకూరింది? చట్టవిరుద్ధంగా భూ పరిమితిని మించి భూములు కొనుగోలు చేయడంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు, ఆదాయ పన్నుశాఖ పూర్తిస్థాయి విచారణ జరపాలి. ఇలాంటి చట్టవ్యతిరేక లావాదేవీలు అధికార దుర్వినియోగంగానే భావించాలి. రాష్ట్రగవర్నర్ ఇవేమీ తనకు పట్టనట్లు చోద్యం చూడటం విచిత్రంగాఉంది. ఇలాంటి అక్రమలావాదేవీలపై అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పదోన్నతులు, బదలీల పట్ల హర్షం

రాష్ట్రవ్యాప్తంగా అన్ని మేనేజ్‌మెంట్‌లలో టీచర్లకు త్వరలోనే బదలీలు, పదోన్నతులు నిర్వహిస్తామని సంక్రాంతి పండగ కానుకగా విద్యాశాఖ మంత్రి ప్రకటించడం అభినందనీయం. ఏళ్ల నిరీక్షణ ఫలించింది. తక్షణమే విధి విధానాలు ప్రకటించి షెడ్యూల్‌ని విడుదలచేయాలి. బదలీలు, పదోన్నతుల గురించి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉధ్యాయులు ఈసారి అయిన నిరాశానిస్పృహలకులోనుకాకుండా,సంక్రాంతి కానుకగా ప్రకటించిన బదలీలు, పదోన్నతులను వెంటనే అమలు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### వైకాపాలో భయాందోళనలు!

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ప్రతిపక్షనేత చంద్రబాబుతో సమావేశమైన నాటినుంచి వైకాపా మంత్రులు ధూషణల పర్వం ప్రారంభించారు. వారి ప్రేలాపనలు చూస్తుంటే వారు పూర్తిగా నిరాశనిస్పృహలకు లోనయినట్లు సామాన్యుడికి సైతం అవగతమవుతుంది. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలు చేసు కోవచ్చు.కానీ వైకాపామంత్రులు సభ్యత, సంస్కారం మరిచి వ్యక్తిగతధూషణలకు దిగడంసరికాదు.అదివారికే నష్టం కలిగిస్తుంది. అధినేత మెప్పుకోసం అనుచిత వ్యాఖ్యలు చేస్తే భవిష్యత్తు పరిణామాలు ఎలా ఉంటాయో ఒకసారి ఈ మంత్రులు సమీక్షించుకోవాలి.మరోవైపు పవన్‌తో కలిసి ఎన్నికల బరిలోకి దిగుతామంటున్న బిజెపి నేతలు పవన్‌కళ్యాణ్‌పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలపై స్పందించకపోవడం ఆశ్చర్యంగా ఉంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### న్యాయం జరిగేనా?

దేశంలో హింసావాదం పెచ్చుమీరిపోతోంది. దానితో సమాజంలో భయం, వణుకు పుట్టుకొస్తున్నాయి. బతుకులకు భద్రత కరవైపోయింది.ఎప్పుడు ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో తెలియకుండాపోతోంది. ఒక మహిళను కారుతో ఢీకొట్టి హతమార్చి కొన్ని మీటర్ల దూరం ఈడ్చుకుపోవడం, ఒక పోలీసు అధికారినీ కారుతో ఢీకొట్టి ఈడ్చుకుంటూపోయి హతమార్చడం, వేరొకరిని కారు బానెట్‌కు కట్టేసి భయభ్రాంతుల్ని చేయడం,భయంకరంగా హత్యలుచేసి అమృతదేహాలను ముక్కలుముక్కలుగా చేసి వివిధ చోట్లలో విసిరివేస్తూ పైశాచికంగా వ్యవహరిస్తుండడం, నేరంచేయడానికికాని, శిక్షలు అనుభవించడానికి నెరవకపోవడం ఆందోళనకలిగిస్తుంది.క్రూరమైన నేరాలు చేసే నేరగాళ్లకు నిజంగా శిక్షలు పడతాయా? బాధితులకు న్యాయం జరుగుతుందా?

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వంద నగరాలలో ఢిల్లీ, పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలుస్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్య కారకాలుగా మారాయి. ఏళ్ల తరబడిగా పరిశ్రమలువెదజల్లే వాయు,రసాయనికకాలుష్యంతో ప్రజలకు అంతు చిక్కనివ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది.

-కె.శంకరయ్య, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అవినీతిని నియంత్రించలేమా?

**అవినీతి సమాజం, సామాజిక నైతిక నిర్మాణాన్ని దిగజార్చుతుంది. ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. దోపిడీ,ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుంది. ఇది ఉద్యోగాలను సృష్టించే ప్రైవేట్ పెట్టుబడులను అడ్డుకుంటుంది. భారతదేశం నుండి మేధోవలసకు దారితీసే ఆవిష్కరణలకు ఆటంకం కలిగిస్తుంది. అధిక పన్ను, నల్లధనానికి, పన్ను ఎగవేతకు దారితీస్తుంది. అవినీతి కారణంగా దేశం భారీ నష్టాలను భరిస్తూ ఉన్నది.అవినీతి ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. దీనిని అంతిమంగా వినియోగదారుడే భరించాలి. అవినీతి రహిత దేశంగా భారతదేశం ఇంకా చాలా దూరంలో ఉంది.**

డాక్టర్ పి. సుబ్రమణ్యచారి

ఆధునిక నాగరికత సామాజిక దురాచారాలలో అవినీతి ఒకటి. అవినీతి అనగా తమకు ఉన్న అధికారాన్ని ప్రైవేట్ (సొంత)లాభం కోసం దుర్వినియోగం చేయడమే. అవినీతి భారతదేశంలో ఎక్కువగా చర్చించే అంశం. ఇది మురికివాడల్లో నివసించే వ్యక్తి నుండి వ్యవస్థలోని అత్యున్నత స్థాయి వ్యక్తి వరకు ప్రతి మనిషిని స్పృశించినది.కౌటిల్య మాటల్లో చెప్పాలంటే 'నాలుక కొనలో దొరికే తేనెను రుచి చూడకుండా ఉండడం ఎలా అసాధ్యమో,అలాగే ప్రభుత్వ సహాయకుడు కనీసం రాజుగారి ఆదాయాన్ని కూడా తినకుండా ఉండడం అసాధ్యమే. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ మాటల్లో అవినీతి అనేది ప్రజాస్వామ్యంపై పౌరుని విశ్వాసాన్ని తినే కేన్సరే కాక సృజనాత్మకత, ఆవిష్కరణ ప్రవృత్తిని తగ్గిస్తుంది. దేశంలో ఎక్కువైనా, తక్కువైనా అవినీతి ప్రతిరంగంలోనూ, ప్రతిస్థాయిలోనూ ఉంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలోని వ్యక్తులు వివిధరకాల పెద్ద, చిన్న పనులను పూర్తి చేయడానికి అవినీతి పద్ధతులను, అన్యాయమైన పద్ధతులను అవలంబిస్తారు. ఎందుకంటే ఎక్కువ శ్రమలేకుండా డబ్బు సంపాదించాలని కోరుకుంటారు. అవినీతి విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. ఆర్థిక అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. అసమానత, పేదరికం, సామాజిక విభజన, పర్యావరణ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. అందుకే ఐక్యరాజ్యసమితి కొనసాగించగలిగే అభివృద్ధి 16వ లక్ష్యం అవినీతిని గణనీయంగా తగ్గించడంగా నిర్ణయించినది. ఈ అవినీతి వివిధ రూపాల్లో ఉంటుంది. సప్లయ్ వైపు అవినీతి అనేది అక్రమ చెల్లింపు లేదా అనవసర ప్రయోజనాన్ని అందించే చర్యను సూచించగా, డిమాండ్‌వైపు అవినీతి అక్రమ చెల్లింపు లేదా అనవసర ప్రయోజనం, అంగీకారం లేదా అభ్యర్థనకు సంబంధించినది. సంప్రదాయ అవినీతి ప్రభుత్వ అధికారులు, ఉన్నత లేదా తక్కువ ర్యాంకింగ్‌లో ఉన్నా, ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి, వారి సొంత వ్యక్తిగత ఉపయోగం కోసం అనధికారికంగా లాభం పొందుతున్నప్పుడు ఏర్పడుతుంది. సాంప్రదాయిక అవినీతిలో పరస్పరం ఒక అంశం ఉంది. లంచాల అభ్యర్థన, అంగీకరించడం, రెండూ సంప్రదాయ అవినీతి రూపాలుగా పరిగణించబడతాయి. సాంప్రదాయేతర అవినీతి అనేది ఒక ప్రభుత్వ అధికారి ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరించే చోట, నిర్దిష్టమైన, వ్యక్తిగత ప్రయోజనాలను సాధించడమే లక్ష్యంగా ఏర్పడే అవినీతి.భారీ,చిన్న అవినీతి రెండూ సంప్రదాయ అవినీతి ఉపవర్గాలు. భారీ అవినీతిలో ఉన్నతస్థాయి ప్రభుత్వం అధికారులు,ఎన్నికైన అధికారులు ప్రభుత్వ పని ద్వారా అందించబడే అవకాశాలను ఉపయోగించుకుంటారు. ఇది చాలా తరచుగా మౌలిక సదుపాయాలు, నిర్మాణ ప్రాజెక్టుల వంటి భారీ స్థాయి ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి లంచాలు అందించే లేదా చెల్లించిన ఫలితం. చిన్న అవినీతి కొన్నిసార్లు అధికారిక అవినీతితో సమానంగా ఉంటుంది. ఇది ప్రభుత్వ అధికారులు, ఎన్నుకోబడని అధికారుల ప్రమేయాన్ని సూచిస్తుంది. అవినీతిని పబ్లిక్ లేదా ప్రైవేట్ స్వభావం ద్వారా కూడా గుర్తించవచ్చు. చట్ట విరుద్ధ చర్యలో పాల్గొనేవారు నిర్వహించే రంగాలలో తేడా ఉంటుంది. ప్రభుత్వ అవినీతి అనేది అవినీతి చర్యకు ఒక పక్షంగా ప్రభుత్వ అధికారి ఉంటారు. అయితే ప్రైవేట్ అవినీతి అనేది ప్రైవేట్ రంగంలోని వ్యక్తులను మాత్రమే కలిగి ఉంటుంది. భారతదేశంలో అవినీతికి మితిమీరిన నిబంధనలు, సంక్లిష్టమైన పన్ను, లైసెన్సింగ్ వ్యవస్థలు, అపారదర్శక బ్యూరోక్రసీ, విచక్షణ అధికారాలు కలిగిన అనేక ప్రభుత్వవిభాగాలు, కొన్ని వస్తువులు సేవలు అందించడంపై ప్రభుత్వ నియంత్రిత సంస్థల గుత్తాధిపత్యం, పారదర్శక చట్టాలు, సరైన శిక్షలు లేకపోవడం మొదలైనవి



కారణాలు. వీటిలో రాజకీయ కారణాలుగా ఎన్నికల్లో నల్లధనాన్ని ఉపయోగించడం, రాజకీయాలను నేరపూరితం చేయడం, చట్టాన్ని ఉల్లంఘించేవారు చట్టాన్ని రూపొందించేవారుగా మారడం, రాజకీయ నాయకులు,వ్యాపారవేత్తల మధ్య అపవిత్ర బంధం ఏర్పడం లాంటివి చెప్పవచ్చు. అదే విధంగా ఆర్థిక కారణాలుగా భారతదేశంలో 80శాతం కంటే ఎక్కువ మంది శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉండిపన్ను, కార్మిక చట్టాల పరిధిలోకి రాకపోవడం, రెడ్ టాపిజమ్ ద్వారా సులభంగా చట్టపరమైన జవాబుదారీతనం లేని వ్యాపారాన్ని చేయడం, అధిక ఆర్థిక అసమానతలు, ఆశ్రిత పెట్టుబడి విధానం లాంటివి చెప్పవచ్చు. అవినీతి సమాజం, సామాజిక నైతిక నిర్మాణాన్ని దిగజార్చుతుంది. ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీస్తుంది. దోపిడీ,ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుంది. ఇది ఉద్యోగాలను సృష్టించే ప్రైవేట్ పెట్టుబడులను అడ్డుకుంటుంది. భారతదేశం నుండి మేధోవలసకు దారితీసే ఆవిష్కరణలకు ఆటంకం కలిగిస్తుంది. అధిక పన్ను, నల్లధనానికి, పన్ను ఎగవేతకు దారితీస్తుంది. అవినీతి కారణంగా దేశం భారీ నష్టాలను భరిస్తూ ఉన్నది.అవినీతి ఉత్పత్తి వ్యయాన్ని పెంచుతుంది. దీనిని అంతిమంగా వినియోగదారుడే భరించాలి. అవినీతి రహిత దేశంగా భారతదేశం ఇంకా చాలా దూరంలో ఉంది. బ్రిటిష్ సామ్రాజ్య హయాంలో కూడా భారతదేశం అవినీతితో నిండిపోయింది. రాజకీయ పార్టీలు అవినీతికి పేరు గాంచాయి. భారతదేశంలో ఎవరైనా రాజకీయాల్లోకి ప్రవేశించవచ్చు. రాజకీయ పార్టీని స్థాపించవచ్చు.ఒక వ్యక్తివిద్యార్హతలు, వ్యవస్థ ప్రమాణలలో భాగంకాదు. భారత రాజకీయ వ్యవస్థపై అంతగా అవగాహన లేని వారు మంత్రులు అవ్వొచ్చు. నేరానికి పాల్పడిన వారు కూడా ఉన్నారు. ఇలాంటి వ్యక్తులు ప్రభుత్వాధినేతలుగా ఉన్నప్పుడు అవినీతి తప్పదు. సుశిక్షితులైన వ్యక్తి నిస్సందేహంగా దేశాన్ని ఇతరుల కన్నా సమర్థవంతంగా నడిపించగలడు. 2005లో ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ నిర్వహించిన పరిశోధన ప్రకారం 62 శాతం మంది భారతీయులు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో ప్రభుత్వ అధికారికి లంచం చెల్లించారు. 2008లో వచ్చిన మరొక నివేదిక ప్రకారం దాదాపు సగం మంది భారతీయులు ప్రభుత్వ సంస్థల నుండి సేవలను పొందడానికి లంచాలు చెల్లించడం లేదా పరిచయాలను ఉపయోగించడం వంటి అనుభవాన్ని కలిగి ఉన్నారని కనుగొన్నారు. అయినప్పటికీ 2018లో కరప్షన్ పర్సెప్షన్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాలలో దేశానికి 78వ ర్యాంక్ ఇచ్చింది. ఇది అవినీతి పట్ల ప్రజల అవగాహనలో స్థిరమైన క్షీణతను సూచిస్తుంది. 2021లో వారి కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్ దేశాన్ని180లో 85వ స్థానంలో ఉంచింది. వివిధ దర్యాప్తు సంస్థలచే అవినీతికి పాల్పడినట్లు అభియోగాలు మోపబడిన మొత్తం వ్యక్తులలో గత 15 సంవత్సరాలలో 31 శాతం మాత్రమే కోర్టు నుండి శిక్షను పొందారు. 69 శాతం మందిని కోర్టులు నిర్దోషులుగా విడుదల చేశాయి. 2021లో అత్యధికంగా 773 అవినీతి కేసులు నమోదవుతున్న రాష్ట్రంగా మహారాష్ట్ర ఉంది. దీని తర్వాత రాజస్థాన్‌లో 501 అవినీతి కేసులు నమోదయ్యాయి. దేశంలోని అత్యంత అవినీతి నగరాల జాబితాలో భారత ఐటి రాజధాని బెంగళూరు అగ్రస్థానంలో ఉంది. మొత్తం 14,582 లంచాల నివేదికలలో 1,102 లక్షల లంచాలతో 3,994కేసులు ఒక్క బెంగళూరులోనే ఉన్నాయి. ఏసిబి 2022లో రికార్డుస్థాయిలో 708 కేసులలో ప్రాసిక్యూషన్ అనుమతులు పొందింది. 2021లో 518 కేసులు, 2020లో 264 కేసుల్లో ప్రాసిక్యూషన్ అనుమతులు వచ్చాయి. విద్యావంతులు ఉన్న సమాజంలో అవినీతి తక్కువ. భారత దేశాన్ని అవినీతి నుండి విముక్తి చేయాలి. లేకుంటే మనదేశం అభివృద్ధి చెందదు. అవినీతి కార్యకలాపాలలో నిమగ్నమైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి. అవినీతిని అరికట్టడానికి వివిధ పరిశ్రమలలో అవినీతిపరులను బహిర్గతం చేయడానికి మీడియా, ప్రభుత్వం కలిసి స్టింగ్ ఆపరేషన్లు నిర్వహించాలి. అవినీతిని తగ్గించడంలో సాంకేతికత కూడా తోడ్పడుతుంది. అవినీతి ఎంత లోతుగా ఉన్నప్పటికీ రాజకీయ సంకల్పం, ప్రజాజ్ఞానంతో విజయవంతంగా నిర్మూలించవచ్చు. ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలి. ●

# నానాటికి కుదేలవుతున్న పారిశ్రామిక రంగం

మోటె చిరంజీవి

రోజురోజుకు దేశంలో పారిశ్రామిక రంగం కుంటుపడుతుంటే, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎవరు ఊహించనంతగా అభివృద్ధిపథంలో దూసుకెళ్తుంది. గడిచిన ఎనిమిదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో 3.30లక్షల కోట్ల పెట్టుబడులు వస్తే, కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పనితీరువల్ల, ప్రధానమంత్రి మోడీ హయాంలో దేశంలో ఏడు లక్షల 84వేల 841 రిజిస్టర్డ్ కంపెనీలు మూతపడినట్లు గణాంకాలు చెబుతున్నాయి. అంటే రోజుకు సగటున 270కంపెనీలకు తాళాలు పడుతున్నాయి. ఈ సమాచారాన్ని కేంద్రప్రభుత్వంలో భాగమైన పెట్టుబడులు ప్రభుత్వ ఆస్తుల నిర్వహణశాఖ నివేదిక బయటపెట్టింది. తెలంగాణకు భారీగా పెట్టుబడులు తీసుకురావడంలో ప్రభుత్వ విప్లవాత్మక విధానాలు, పారదర్శక పాలనతోపాటు ముఖ్యమంత్రి ఆలోచనలకు, అనుకూలంగా కార్యరూపం దాల్చిన టిఎస్ఐపాస్, ఐటి, ఐటిఅనుబంధ రంగాలకు చెందినవి రాష్ట్రానికి భారీ పెట్టుబడులను తీసుకువచ్చాయి. ఇవేకాకుండా మైనింగ్, రియల్ ఎస్టేట్, లాజిస్టిక్స్, ఆతిథ్యరంగాల్లో మరిన్ని పెట్టుబడులు వచ్చాయి. మరికొన్ని పెట్టుబడులు పారిశ్రామిక కంపెనీలు రాష్ట్రానికి రానున్నాయి. కరోనా సంక్షోభం నుండి బయటపడి రెండేళ్లు అవుతున్నా దేశంలో పారిశ్రామిక రంగం మాత్రం పుంజుకోవడం లేదు. 2021 అక్టోబర్‌తో పోలిస్తే 2022 అక్టోబరులో పారిశ్రామిక ఉత్పత్తి సూచి మైనస్ నాలుగు శాతంలోకి పడిపోయింది. 2011 నుండి 2020 గడచిన పదేళ్లలో ఐఐటి సూచిక ప్రకారం వార్షిక పెరుగుదల సగటున 3.2శాతం ఉంది. ఇది గత సంవత్సరాలతో పోల్చితే చాలాతక్కువ. ఇటీవలకాలంలో పారిశ్రామిక వృద్ధిరేటు చాలా కుంటుపడింది. దీనికి కారణం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలు అని ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. ఒకపక్క దేశంలో పారిశ్రామిక రంగం కుదేలవుతుంటే రాష్ట్రంలో మాత్రం రాష్ట్రం ఏర్పడే నాటికి నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల పరిశ్రమల్లో స్థాపిత సామర్థ్యంలో 20శాతం మాత్రమే ఉత్పత్తులు జరిగేవి. నేడు 24గంటల విద్యుత్‌తో పుష్కలమైన కరెంటు ఉండడంతో మూడు షిఫ్టుల్లో పనులు



జరిగి వందశాతం ఉత్పత్తులు జరుగుతున్నాయి.కొత్త పరిశ్రమలు రావడమే కాకుండా పారిశ్రామిక రంగానికి కొత్త వెలుగులు తెచ్చి ఇతర దేశాలకు గడువులోగా ఎగుమతులు చేస్తూ, కార్మికులకు చేతినిండా పని దొరకడమే కాకుండా నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్నాయి. అంతేకాకుండా 3.30 లక్షలకోట్ల పెట్టుబడులతో పాటు 22.50లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధినిస్తున్న అతి పెద్ద రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమే. దేశంలో పారిశ్రామిక మందగమనానికి ఆదాయ పంపిణీలో పెరుగుతున్న అసమానత, చిన్న,మధ్యతరగతి తయారీ సంస్థల నిర్వీర్యం, ఎగుమతులు క్షీణించి, దిగుమతులు పెరగడం, పేద మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణించడం ముఖ్యకారణం. కేంద్రం ఎక్కువగా దిగుమతులపై ఆధారపడుతుండడం వల్ల నిర్మాణ, ఉత్పత్తి, సేవా రంగాలు మందగించడం వల్ల ఎంతో మంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. 2020 మార్చి నాటికి కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాల సంఖ్య సుమారు 40 లక్షలు ఉంటే అందులో ఎనిమిది లక్షల ఉద్యోగాలు ఖాళీలే. అంటే ప్రతి వెయ్యిమంది జనాభాకు 16 మంది మాత్రమే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రం ఎనిమిదేళ్లలో 16 కోట్ల ఉద్యోగాలకు బదులుగా 6.9 లక్షల ఖాళీలు మాత్రమే భర్తీ చేసింది. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఒక లక్ష 32వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీచేయడమే కాకుండా 91,142 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారు. వీటిలో 80,039 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుతలవారీగా విడుదల చేస్తున్నారు. ఇప్పటికే 61,804 పోస్టులకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చింది. వీటితోపాటు ప్రైవేట్ రంగంలో 22.50లక్షల ఉద్యోగాలు కల్పించి యువతకు చేయూతగా నిలిచింది.2016లో నోట్లరద్దు కూడా పారిశ్రామికరంగం బలహీనపడటానికి కారణం.నోట్లరద్దుతో చిన్న,మధ్యతరగతి వ్యాపారులు నష్టపోయారు.జిఎస్టీ కూడా నష్టపరిచింది. దేశంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం మేకింగ్ ఇండియా అంటూ అట్టహాసంగా ప్రకటించిన కేంద్రం తన లక్ష్యాలను మాత్రం చేరుకోలేకపోయింది. కేంద్రంలోని ప్రభుత్వాన్ని నడిపించడానికి లక్షలకోట్ల రూపాయల విలువైన జాతిసంపదను కేంద్రప్రభుత్వం అమ్మేస్తూ, దేశాన్ని పేదరికంలోకి నెడుతున్నారని విశ్లేషకులు అంటున్నారు. ●

# ఎల్ఐసిని ప్రైవేట్‌పరం చేయడం అనుచితం!

సి.హెచ్.ప్రతాప్

నిన్నటితరం నేతలైన జవహర్‌లాల్‌నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, పివి నరసింహారావు వంటి వారు తమ పరిపాలనలో దేశంలో వందల సంఖ్యలో ప్రభుత్వ రంగ సంస్థలు నెలకొల్పి, జాతి అభివృద్ధిలో తమవంతు కృషి చేసి దేశోన్నతికి బాటలు వేశారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగానే ఆ సంస్థలు ఇప్పుడు దేశాన్ని పోషిస్తున్నాయి. అప్పట్లో దేశాభివృద్ధి కోసం 17కీలకరంగాలు ప్రభుత్వ నియంత్రణలోనే ఉండాలని నాటి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ నిర్ణయంలో భాగంగానే దేశ వ్యాప్తంగా ఉన్న వందలాది ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలన్నింటిని కలిపేసి, కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రభుత్వరంగంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పేరుతో జీవిత బీమా సంస్థను ఏర్పాటు చేశారు. అప్పటి రోజులలో రాజ్యమేలుతున్న ప్రైవేట్‌ఇన్సూరెన్స్ కంపెనీలు తమదైన శైలిలో ప్రజాసేవను పక్కన పెట్టి, ధనార్జన, లాభాలను ఆర్జించడమే ధ్యేయంగా పనిచేస్తున్నందున, ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వ రంగంలోనే ఒక జీవిత బీమాకంపెనీ ఉండాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్ఐసి ఈ పేరు తెలియని భారతీయులు ఉండరేమో? లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనే పేరు భారతీయులకు ఎంత సెంటిమెంటో మాటల్లో చెప్పలేం. మన సంపాదన పదో,పరకోకావచ్చు. కానీ సంపాదించే ప్రతీ రూపాయి కొంతమేర పొదుపు చేసుకునేందుకు మన భద్రత కోసం మన బీమా కోసం ఎల్ఐసి కట్టేవాళ్లు కోట్లాది మంది ఉన్నారు మనదేశంలో. దేశంలోని సామాన్యులకు సామాజిక భద్రత, జీవిత బీమాను అందిస్తూనే దేశ ఆర్థిక వ్యవస్థకు, అభివృద్ధి ప్రాజెక్టులకు క్రమం తప్పకుండా పెట్టుబడులను అందిస్తున్న బంగారు బాతు ఎల్ఐసి అని చెప్పుకోవచ్చు. అయితే ఆనాటి పాలకుల స్ఫూర్తికి విరుద్ధంగా, ప్రభుత్వరంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే నూతన నయా ఉదార విధానానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మంచి లాభాల బాటలో నడుస్తున్న ఎన్నో ప్రభుత్వరంగ సంస్థలలో ప్రభుత్వ వాటాలను చౌకగా అమ్మే ప్రక్రియ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముఖ్య అజెండాగా మారింది. ఇందులో భాగంగా లక్షల కోట్ల విలువైన సంపదతో ప్రపంచంలోనే మూడో అతి గొప్పసంస్థగా వెలుగు వెలుగుతున్న ఎల్ఐసిలో 3.5 శాతం పబ్లిక్ వాటాగా కేంద్రప్రభుత్వం తొలుత విక్రయించింది. ఎల్ఐసిలో ప్రైవేట్ పెట్టుబడులు ప్రజల సంక్షేమానికి ప్రజల ఆకాంక్షలకు విఘాతమని ఎందరో ఆర్థికవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు మొత్తుకున్నా కేంద్ర ప్రభుత్వం వినలేదు. ఎల్ఐసి వంటి ప్రభుత్వరంగ బంగారు బాతును ఒక్కసారిగా అమ్మేయకుండా



దశలవారీగా అమ్మేందుకు నిర్ణయం చేస్తున్నది. షేర్లు విక్రయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనిద్వారా సుమారు లక్ష కోట్లు వస్తాయని కేంద్రప్రభుత్వం అంచనా వేస్తోంది. పైగా ఇందుకో 20 శాతంవరకు విదేశీపెట్టుబడిదారులు కొనేందుకు కూడా అనుమతివ్వబోతోంది. ఇదేజరిగితే ఇకపై ఎల్.ఐ.సి విధి విధానాలు కార్పొరేట్ సంస్థల కనుసన్నలలో సాగుతాయన్నది నిర్వివాదాంశం. మీ సంక్షేమం మా బాధ్యత అనే నినాదంతో 65 సంవత్సరాలుగా జీవిత బీమాసంస్థ దేశ ప్రజలలో మమేకమైపోయింది. దేశంలో ప్రస్తుతం 25కోట్ల మంది పాలసీదారుల విశ్వాసంతో, వారి పెట్టుబడులతో దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తోంది ఎల్ఐసి.ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు కుప్పలుతెప్పలుగా వస్తున్నా దేశంలోని మూడింట రెండొంతుల మంది పాలసీదారులు ఇప్పటికీ ఎల్ఐసితోనే ఉన్నారంటే అతిశయోక్తికాదు. నమ్మకంతో పాలసీలు తీసుకుంటున్న ప్రజల నమ్మకాన్ని పెంచుకునే విధంగా వారి పెట్టుబడులను సురక్షితంగా వృద్ధిచేస్తూ లాభాలను పంచుతోంది. తనకువచ్చే లాభాల్లో 95 శాతాన్ని పాలసీదారులకు, ఐదు శాతాన్ని యజమాని అయిన కేంద్ర ప్రభుత్వానికి ప్రతిసంవత్సరం చెల్లిస్తున్నది.వందలప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఎల్ఐసి పెట్టుబడి పెట్టింది.ముఖ్యంగా కీలకమైన ప్రభుత్వరంగ సంస్థల్లో, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దగ్గర ఎల్ఐసి పెట్టుబడులున్నాయి. ఎక్కడి నుంచి వస్తున్న ఆదాయాన్ని అక్కడే అన్నట్లుగా ఆయా రాష్ట్రాల అభివృద్ధికి రుణాల రూపంలో ఎల్ఐసి ఇస్తోంది. ప్రభుత్వరంగంలో ఎల్ఐసి పెట్టుబడులు ప్రతి సంవత్సరం కొంతశాతం పెరుగుతున్నది అన్నది తాజా గణాంకాలు అందిస్తున్న అంశం. ఇప్పటికీ అనేక మౌలిక రంగాల్లో మన పొరుగునే ఉన్న బంగ్లాదేశ్ కంటే వెనుకబడి ఉన్న భారత్‌లో దేశాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వరంగాన్ని తెగ నరకడం సమంజసమేనా అన్నది ఇప్పుడు భారతీయులను వేధిస్తున్నప్రశ్న. ఎల్ఐసి ద్వారా లక్ష కోట్లు సంపాదించి మూడింట రెండు వంతుల టార్గెట్ అయినా సాధించాలని కేంద్రప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుంది. ఆ దిశగా ఇప్పుడు వడివడిగా అడుగులు పడుతున్నాయి. భారత జీవిత బీమాసంస్థ అధికారులు,ఉద్యోగులు, ఏజెంట్లు దేశవ్యాప్తంగా ఉద్యమ బాట పట్టనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 12 లక్షల మంది ఈ మూడు కేటగిరిల సిబ్బంది చేపట్టనున్న ఉద్యమానికి హైదరాబాద్ వేదిక కానుంది. దీనికి వ్యతిరేకంగా ఎల్ఐసి అధికారులు, ఉద్యోగులు, ఏజెంట్లు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఈ దిశగా దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నారు. అందులో భాగంగానే ఈ నెల 29న హైదరాబాద్‌లో నిర్వహించనున్న దేశవ్యాప్త ప్రతినిధుల సమావేశంలో ఎల్ఐసి ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నారు.అయితే జీవితబీమా అన్నది లాభాపేక్ష లేకుండా కేవలం ప్రజాహితం, సమాజ శ్రేయస్సు దృష్ట్యా బీమా కంపెనీలు ఇవ్వాల్సి ఉంది. ఆ బాధ్యతను ఎల్ఐసి అతి సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న నేపథ్యంలో ఎల్ఐసి సంస్థ ప్రైవేటీకరణను ఆపాలని అశేష ప్రజానీకం కోరుతున్నారు. ●

# కరోనా బాధితులు 67 కోట్లకుపైనే
# 67.32 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా,జనవరి 17:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకొత్త వేరియంట్లు, ఉపవేరియంట్లతో ప్రజలను కలవరపెడుతున్నాయి. ఆసియాలో అతిపెద్ద దేశంగా ఉన్న చైనాలో నిత్యం పెరుగుతున్న వైరస్ మరణాలు మరోపక్క మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 67.17 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.32 లక్షలమందిచనిపోయారు. మరో 45,491 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.31 కోట్లకుపైగా ఉంటే మరో 2.19 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.40 కోట్లమంది వైరస్‌తో బాధపడుతుంటే వారిలో 19.95 లక్షలమంది చనిపోయారు. మరో 7235 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.92 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.06 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మ ఒత్తం 12.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.88 లక్షలమందిచినపోయారు. మరో 9637 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.73 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.13 లక్షలమంది ఇప్పటికీవైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.11 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.22 లక్షలమందిచనిపోయారు. మరో 17,335 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.75 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.44 లక్షలమందిచనిపోయారు. మరో 10,313 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.53 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.49 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

# 60యేళ్ల తర్వాత తగ్గిన చైనా జనాభా

**బీజింగ్, జనవరి 17:** చైనా జనాభాలో 2022లో క్షీణత నమోదైంది. 2021తో పోలిస్తే గత యేడాది జనాభా 8,50,000 తగ్గింది. ఇటీవలి సంవత్సరాల్లో చైనా ఇలా జనాభాలో తగ్గుదలను ప్రకటించడం ఇదే తొలిసారి. వృద్ధాప్యంలో ఉన్నవారి సంఖ్య పెరగడం, జననాల రేటు తగ్గుతున్న



నేపథ్యంలో తాజా గణాంకాలు అక్కడి ప్రభుత్వాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ మేరకు ఆ దేశ జాతీయ గణాంకాల బ్యూరో మంగళవారం వివరాలను వెల్లడించింది. జనాభాను గణించేటప్పుడు హాంకాంగ్, మకావూ ప్రజలను చైనా పరిగణనలోకి తీసుకోదు. అలాగే విదేశీయులను కూడా లెక్కించదు. కేవలం చైనా ప్రధాన భూభాగంగా పరిగణించే ప్రాంతంలోని 141. 75 కోట్ల జనాభా ఉన్నట్లు ప్రకటించింది. క్రితం యేడాది 95.6 లక్షల జననాలు, 1.04 కోట్ల మరణాలు సంభవించినట్లు తెలిపింది. ఒకే బిడ్డకు జన్మనివ్వాలన్న పాత విధానం, వారసత్వ కొనసాగిపు కోసం మగబిడ్డను మాత్రమే కనాలన్న ఆచారం వల్ల పురుష జనాభా ఇంకా మహిళల కంటే అధికంగా ఉన్నట్లు పేర్కొంది. 2016లో చైనా అధికారకంగా ఒకే బిడ్ల విధానానికి స్వస్తి పలికింది. ఇద్దరు, కావాలనుకుంటే ము గ్గురికి కూడా జన్మ నివ్వాలని ప్రోత్స హిస్తోంది. అయిన ప్పటికీ, ఇది పెద్దగా ఫలితాలివ్వడం లేదు. పోషణ భారంగా మారడంతో చైనా ప్రజలు ఇంకా వన్ చైల్డ్ పాలసీ వైపే మొగ్గ చూపు తు న్నారు. ఈ కారణం గానే గత కొన్నేళ్లుగా జనాభా వృద్ధిరేటులో భారీ క్షీణత నమోద వుతూ వస్తోంది. ప్రపం చంలో అత్య ధిక జనాభా కలిగిన దేశంగా చైనా సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోంది. త్వరలోనే భారత్ ఆ స్థానానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చైనా చివరి సారి 1950 దశకం చివర్లో జనాభాలో క్షీణతను ప్రకటించింది. అప్పటి చైనా అధినేత మావో జెడాంగ్ ప్రతిపాదించిన సామూహిక సాగు, పారిశ్రామికీకరణ విధానాలు విఫలమై పెద్ద కరవు ఏర్పడింది. దీంతో కోట్లాది మంది ఆకలితో మరణించారు. 16 నుంచి 59యేళ్ల మధ్య పనిచేసే వయసు గత చైనీయుల జనాభా 87.55 కోట్లుగా ఉన్నట్లు బ్యూరో తెలిపింది. ఇది మొత్తం జనాభాలో 62శాతానికి సమానం. అయితే 65యేళ్ల అంతకంటే ఎక్కువ వయసు ఉన్నవారు మొత్తం 20.97 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది. వీరి వాటా మొత్తం జనాభాలో 14.9 శాతం. అయితే పట్టణ జనాభా కూడా పెరుగుతున్నట్లు బ్యూరో తెలిపింది. 2022లో శాశ్వతంగా పట్టణాల్లో నివసిస్తున్న వారి సంఖ్య 64.6 లక్షలు పెరిగి 92.07 కోట్లకు చేరింది. ఇది మొత్తం జనాభాలో 65.22 శాతం. అదే సమయంలో గ్రామీణ ప్రాంతాల జనాభా 73.1 లక్షలు తగ్గింది. జనాభా పెరుగుదలపై కొవిడ్-19 ప్రభావం ఎలా ఉందనే అంశంపై మాత్రం చైనా ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. చైనా ప్రభుత్వ అధికారిక లెక్కల కంటే కొవిడ్ మరణాలు ఎక్కువ సంఖ్యలో ఉంటాయనే విమర్శలు వస్తున్న విషయం విదితమే.



# వ్యవస్థలపై బిజెపి, ఆరెస్సెస్‌ల ఒత్తిడి

## ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ

**హోషియార్‌పూర్(పంజాబ్), జనవరి 17:** దేశంలోని సంస్థలన్నింటినీ బిజెపి,ఆర్ఎస్ఎస్‌లు తమ గుప్పెట్లో పెట్టుకోవాలనిచూస్తున్నాయని ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థపైనా ఒత్తిడిని పెంచుతున్నాయని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. తన మెడపై కత్తి ఉంచినా తాను ఎప్పటికీ ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని సందర్శించబోనని రాహుల్‌పేర్కొన్నారు. బిజెపి ఎంపి వరుణ్‌గాంధీచేసిన వ్యాఖ్యలపై ఆయన మాట్లాడుతూ మా సిద్ధాంతాలు ఎప్పటికీ ఒక్కటిగా ఉండవన్నారు. ఆర్‌స్ఎస్ కార్యాలయానికి ఎప్పటికీ వెళ్ల నని, నాకంఠం కోసినాసరే నేను వెళ్లేదిలేదన్నారు. నా కుటుంబానికి ఒక సిద్ధాంతం ఉందని, ఒక ఆలోచనా వ్య వస్థ ఉందని ఆయన మీడియాతోమాట్లాడుతూ చెప్పా రు. భారత్‌జోడోయాత్రలోభాగంగా రాహుల్ హోషియా ర్‌పూర్‌లో విలేకరులతోమాట్లాడారు. ఆతనితో మాట్లాడ తాను, కలుసుకుంటాను, ఆలింగనంచేసుకుంటా కానీ ఆ సిద్ధాంతాలను మాత్రం ఆమోదించబోనని అది ఎంత మాత్రం సాధ్యమపడదని రాహుల్ అన్నారు. ప్రభుత్వ పరిధిలోని సంస్థలను నియంత్రించడం, శాసించేస్థాయికి ఆర్ఎస్ఎస్, బిజెపిలు వెళుతున్నాయని ఆందోళనకర మని ఆయన అననఆనరు. అన్ని సంస్థలపైనే ఈ రెండింటి ఒత్తిడి భారీగా ఉందని, పత్రికాస్వేచ్ఛపై ఒత్తిడి ఉందని, అధికార యంత్రాంగంపైనా ఉందని, ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి తీసుకువస్తోందని అన్నారు. మాపోరాటం రెండురాజకీయపార్టీలమధ్య జరుగుతున్న పోరాటం కాదని ప్రతిపక్షంపైనా జరుపు తున్న దాడులు, రాజ్యాంగపరిధిలోని సంస్థలపై పెరుగు తున్న ఒత్తిళ్లు వంటి వాటిపైనే తమ పోరాటమని వీటి లో ఒకటి ఎలక్ట్రానిక్ ఓటింగ్‌మెషిన్లని అన్నారు. ఇవిఎ ంలద్వారా సహజసిద్ధమైన ప్రజాస్వామ్య విధానాన్ని మనం మిస్ అవుతున్నామన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుతల,ఆర్థిక అస్థిరత వంటివి బిజెపికి ఈసారి గుణ పాఠం చెపుతాయన్నారు. వరుణగాంధీ బిజెపి వ్యక్తి అని ఆయన పాదయాత్రలో పాల్గొంటే పార్టీ అభ్యంతరాలు తెలుపుతుందని ఆయన అన్నారు. పంజాబ్‌లో కొనసాగుతున్న పాదయాత్రలో రాహుల్ అధికార ఆమ్ ఆద్మీపార్టీపైనా విమర్శలు గుప్పించారు. ఇక్కడిపాలన స్థానికంగా జరగడంలేదని ఢిల్లీనుంచి పాలన కొనసాగుతోందని అన్నారు. ఢిల్లీనుంచి పాలన కొనసాగితే పంజాబ్‌ప్రజలు ఎంతమాత్రం ఆమోదించరని ఆయన గుర్తుచేసారు. రిమోట్‌కంట్రోల్ ప్రభుత్వంగా సిఎం నడపకూడదని సిఎంతోపాటుగానే ఇపుడు ఢిల్లీకనుసన్నల్లో కొనసాగుతున్నారన్నారు. 1984 సిక్కు దాడులపట్ల రాహుల్‌క్షమాపణలుచెప్పాలని శిరోమణి అకాలిదళ్ డిమాండ్‌చేస్తోన్న అంశంపై మాట్లాడుతూ ఇప్పటికే మాజీ ప్రధాని ఇదేవిషయమై స్పష్టత ఇచ్చారని, ఆయనతోపాటే తాను కూడా స్పష్టంగా ఉన్నట్లు తెలిపారు. కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్ర ఈనెల 30వ తేదీ శ్రీనగర్‌లో ముగుస్తుంది. ఇప్పటివరకూ తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహార్హాష్ట, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా రాష్ట్రాలను రాహుల్ తన జోడోయాత్రలో కవర్‌చేసినట్లుపార్టీ ప్రకటించింది.




## లాటరీలో 10 వేల కోట్ల గెలుపు
## వాయిదా పద్ధతిలో తీసుకునేందుకు అంగీకారం

**వాషింగ్టన్, జనవరి17:** ఓ సామాన్యుడికి ఏ లాటరీ రూపంలోనో కోట్ల రూపాయలు వచ్చి పడ్డాయనుకోండి, అదృష్టం అంటే అతడితే. జాక్‌పాట్ కొట్టేసాడు అంటారు. సరిగ్గా అదే జరిగింది. ఓ సామాన్య వ్యక్తి ఏకంగా 10వేల కోట్ల రూపాయలు లాటరీలో గెలుచుకున్నాడు. దురదృష్టవంతుడిని బాగు చేసేవాడు లేదు. అదృష్టవంతుడిని పాడు చేసేవాడు లేదు అంటారు పెద్దలు. అంతేకాడు లక్ గురించి చెప్పాల్సి వస్తే ఏలినాటి అదృష్టం గురించి తెలుసా. అదృష్టం ధనం మూలం ఇదమ్ జగత్ అన్నారు. ఏ పనిచేయాలన్నా ముందు డబ్బు కావాలి. ఎంతో కష్టపడితే కానీ ఆ ధనం సమకూరదు. ఇక సామాన్యుల పరిస్థితి చెప్పనక్కరలేదు. అయితే ఓ సామాన్యుడికి ఏ లాటరీ రూపంలోనో కోట్ల రూపాయలు వచ్చి పడ్డాయనుకోండి. అదృష్టం అంటే వాడిదే అంటాం. ఓ సామాన్యమైన వ్యక్తి ఏకంగా 10వేల కోట్ల రూపాయలు లాటరీలో గెలుచుకున్నాడు. ఆ ధనాన్ని అతను వాయిదాల పద్ధతిలో పొందనున్నాడు. అమెరికాలోని మైన రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి మెగా మిలియన్స్ జాక్‌పాట్‌లో 10,973 కోట్లు గెలుచుకున్నాడు. సాధారణంగా విదేశాల్లో నెలలో ఎప్పుడైనా 13వ తేదీ శుక్రవారాన్ని అన్‌లక్కీగా భావిస్తారు. ఆ అన్‌లక్కీడేనే అతని పాలిట లక్కీడేగా మారింది. అదే రోజు అతడికి ఈ భారీ జాక్‌పాట్ తగిలింది. జనవరి 13న మెగా మిలియన్స్ జాక్‌పాట్ తీసిన డ్రాలో విన్నింగ్ టికెట్ నెంబర్‌తో అతడి నంబర్లు సరిపోలాయి. దీంతో అతడిని విజేతగా ప్రకటించింది మెగా మిలియన్స్ జాక్‌పాట్. అతడు గెలుచుకున్న మొత్తం సొమ్మును లాటరీ నిర్వాహకులు 29 ఏళ్లపాటు వాయిదాల పద్ధతిలో చెల్లిస్తారు. ఒకవేళ విన్నర్ మొత్తం ఒకేసారి కావాలంటే 7 వేల కోట్లు మాత్రమే ఇస్తారు. కానీ చాలా మంది వాయిదాల పద్ధతిలో కాకుండా ఒకేసారి తీసుకుంటటారు. 2018లో దక్షిణ కరోలినాకు చెందిన ఓ వ్యక్తి కూడా ఇలాగే 12,436 కోట్లు గెలుచుకున్నాడు.

# ప్రధాని మోడీని కీర్తించిన పాకిస్థాన్ మీడియా

**న్యూఢిల్లీ, జనవరి 17:** భారత ప్రధాని నరేంద్రమోడీని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ఎన్నో సందర్భాల్లో ప్రశంసించడం గుర్తుండే ఉంటుంది. ప్రధాని పదవిలో ఉన్నప్పుడు, పదవీచ్యుతుడు అయిన తర్వాత కూడా ఆయన బహిరంగ సభల్లో నరేంద్రమోడీ విదేశాంగ విధానాన్ని మెచ్చుకున్నారు. పాశ్చాత్య దేశాల ఒత్తిడికి తలొగ్గకుండా ధైర్యంగా రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేసి ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు పాకిస్థాన్‌కు చెందిన ప్రముఖ పత్రిక ద ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కూడా మోడీ పల్లవి ఎత్తుకుని ఆశ్చర్యపరిచింది. ఇతరులను ప్రభావితం చేసే స్థాయికి భారత్‌ను నిలబెట్టారని ప్రధాని నరేంద్రమోడీని ఎక్స్‌ప్రెస్



ట్రిబ్యూన్ ఓ కాలమ్ రూపంలో ప్రశంసించింది. ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా విస్తరిస్తున్న తీరును కాలమ్‌లో ప్రస్తావించింది.“ప్రధాన మంత్రి మోడీ సారథ్యంలో భారత విదేశాంగ విధానం ఎంతో నైపుణ్యవంతంగా ఉంది. భారత్ జిడిపి మూడు లక్షల కోట్ల డాలర్లకు చేరింది” అని పేర్కొంది. దీన్ని చిరస్మరణీయ అభివృద్ధిగా, రాజకీ, భద్రత, రక్షణ రంగ విశ్లేషకుడు అయిన షాజాద్ చౌదరి ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కాలమ్‌లో పేర్కొన్నారు. ఇన్వెస్టర్లకు భారత్ ప్రాధాన్య పెట్టుబడుల క్షేత్రంగా మారినట్లు చెప్పారు. విదేశాంగ విధానంలో భారత్ తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందన్నారు. వ్యవసాయంలో ఎకరా దిగుబడి ప్రపంచంలోనే అత్యుత్తమైన వాటిల్లో ఒకటిగా చౌదరి పేర్కొన్నారు. భారత దేశ పాలనా వ్యవస్థ కాల పరీక్షలను తట్టుకుని నిలబడినట్లు చెప్పుకొచ్చారు. దృఢమైన ప్రజాస్వామ్యానికి కావాల్సిన కనీస పునాదులు ఎంత బలంగా ఉన్నాయో నిరూపించుకున్నట్లు తెలిపారు. బ్రాండ్ ఇండియాకు ఇంతకుముందు మరెవరూ చేయలేని విధంగా మోడీ కృషి చేసినట్లు ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్ కాలమ్‌లో చౌదరి రాశారు.

# భారత సంతతి వైద్యుడికి యూఎస్ సిడిసిలో కీలక పదవి



**వాషింగ్టన్, జనవరి 17:** కొవిడ్ 19 మహమ్మారి సమయంలో కీలక సేవలు అందించడంతో పాటు వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడంలో ఎంతో కృషి చేసిన భారతీయ అమెరికన్ డాక్టర్ నీరవ్ డి.షా యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్‌లో ప్రిన్సిపల్ డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుతం మైనే సిడిసిలో డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన మార్చిలో తన నూతన బాధ్యతలు స్వీకరించనున్నారు. సిడిసి డైరెక్టర్ రోచెల్ వాలెన్స్కీకి ఆయన రిపోర్ట్ చేయనున్నారు. దీనిపై షా మాట్లాడుతూ ఇంతకాలం నాకెంతో సహకరించిన మైనే ప్రజలకు నా ధన్యవాదాలు, వారితో ప్రయాణం మరిచిపోలేనిదని పేర్కొన్నారు. ఏజెన్సీ, రాష్ట్ర ప్రజారోగ్య మౌలిక సదుపాయాలను పునర్నిర్మించే లక్ష్యంతో షా 2019లో మైనే సిడిసిలో బాధ్యతలు చేపట్టారు. మైనే గవర్నర్ జానెట్ మిల్స్ తన ట్వీట్‌లో డాక్టర్ షా నాకు నమ్మకమైన సలహాదారు మాత్రమే కాదు మైనే సిడిసిలో అసాధారణ నాయకుడు కూడా. ముఖ్యంగా కొవిడ్ విజృంభిస్తున్న సమయంలో ప్రజలకు ఆయన అందించిన సేవలు మరిచిపోలేనివని కొనియాడారు. భారత్ నుంచి వలస వెళ్లిన షా తల్లిదండ్రులు అమెరికాలో స్థిరపడ్డారు. షా విస్కాన్సిన్‌లో పెరిగాడు. లూయిస్‌విల్లే యూనివర్సిటీలో మనస్తత్వ శాస్త్రం, జీవశాస్త్రంలో ఆయన పట్టా పొందారు. అనంతరం ఆయన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్రాన్ని అభ్యసించారు.

# జరిగిన 3 యుద్ధాలతో గుణపాఠం నేర్చుకున్నాం
## భారత్‌తో శాంతి కోరుకుంటున్నాం
### పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్

**ఇస్లామాబాద్, జనవరి 17:** తన దేశం ఆర్థిక సంక్షోభంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నవేళ పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి వచనాలు పలికారు. భారత్ తమకు పొరుగు దేశమని, ఇప్పటికే ఇరు దేశాల మధ్య జరిగిన మూడు యుద్ధాల నుంచి గుణపాఠం నేర్చు కున్నామని షెహ బాజ్ అన్నారు.



పొరుగు దేశంతో తాము శాంతినే కోరుకుంటున్నామని ఆయన అన్నారు. కాశ్మీర్‌సహా ఇరు దేశాల మధ్య నెలకొన్న వివాదాలపై నిజాయితీగా చర్చలు జరగాలని భారత ప్రధాని మోడీకి ఆయన పిలుపునిచ్చారు. “భారత నాయకత్వం, ప్రధాని మోడీకి నా సందేశం ఏంటంటే..ఇరు దేశాల మధ్య ఎంతో కాలంగా నడుస్తోన్న కాశ్మీర్‌వంటి వివాదాలపై నిజాయితీగా నిబద్ధతతో చర్చలు జరుపుదాం. శాంతియుతంగా జీవనం సాగిస్తూ అభివృద్ధి సాధించడం లేదా ఒకరితో ఒకరు తగువులాడుతూ సమయం, వనరులు వృథా చేయడం అనేది మన చేతుల్లోనే ఉంద్ని అని భారత్‌ను ఉద్దేశిస్తూ షెహబాజ్ వ్యాఖ్యానించారు. దుబాయ్ కేంద్రంగా పని చేసే అల్ అరేబియా న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. “భారత్‌తో మేం మూడు యుద్ధాలు చేశాం. వాటితో ప్రజలకు చివరకు మిగిలింది పేదరికం, బాధలు, నిరుద్యోగం మాత్రమే. మేం గుణపాఠం నేర్చుకున్నాం. భారత్‌తో శాంతిని కోరుకుంటున్నాం. దాంతో, మా దేశంలో నెలకొన్న అసలు సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుంద్ని అని షెహబాజ్ అన్నారు. రెండు దేశాల్లో ఇంజినీర్లు, డాక్టర్లు, నైపుణ్యం కలిగిన కార్మికులున్నారు. దక్షిణాసియా కోసం ఈ వనరులను వినియోగించి ఇక్కడ శాంతిని నెలకొలపాలని కోరుకుం టున్నామని పాక్ ప్రధాని అన్నారు. బాంబులు, మందుగుండు సామగ్రిపై వనరులను వృథా చేసుకోకుండా రెండు దేశాలు అభివృద్ధి సాధించ వచ్చునని షెహబాజ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# బుడగాం వద్ద ఇద్దరు మిలిటెంట్ల హతం

శ్రీనగర్, జనవరి 17: జమ్ముకాశ్మీర్‌లోని బుడగాం జిల్లాలోని సరిహద్దు ప్రాంతంలో లష్కరేతాయిబాకు చెందిన ఇద్దరుఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుపెట్టాయి. ముగ్గురు ఎల్ఇటి ఉగ్రవాదులు గడచిన మేనెలలో రాహుల్‌భట్ అనే కాశ్మీరీపండిట్‌ను కాల్చివేసారని, వారిలో లతీఫ్ రాథర్ కూడా ఉన్నాడని, వారిని ఇపుడు పట్టుకున్నట్లు సిబ్బంది తెలిపారు. ఇప్పటివరకూ ఇద్దరు ఉగ్రవాదులు చనిపోయారని, ఆపరేషన్ ఇప్పటికీ కొనసాగుతోందని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఖానాసాహిబ్‌ప్రాంతంలో మిలిటెంట్స్ జాడ ఉన్నట్లు ఖచ్చితమైన సమాచారం రావడంతో ఆప్రాంతంలో గాలింపు చర్యలు ముమ్మరంచేసారు. నక్కిన మిలిటెంట్లు సెక్యూరిటీ సిబ్బందిపై కాల్పులుజరపడంతో ఎదురుకాల్పులు జరిపారని, ఈకాల్పుల్లోనే ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారని అదనపు డిజిపి కాశ్మీర్‌జోన్ విజయ్‌కుమార్ తెలిపారు. కాశ్మీరీ పండిట్ రాహుల్‌భత్‌కు ప్రత్యేక వలస ఉపాధి ప్యాకేజి కింద గుమస్తా ఉద్యో గం లభించింది. తహసీల్ కార్యాలయంలో ఉండగానేచాదూరా పట్టణంలో ఉగ్రవాదులు ఆతడిని కాల్చి చంపేసారు. కొన్నిరోజుల తర్వాత టివి కళాకారులు అమ్రీన్‌భత్‌ను కూడా ఎల్ఇటి ఉగ్రవాదులు ఆమె ఇంట్లోనే కాల్చిచంపారు.

# అమెరికాలో కాల్పుల కలకలం
## ఆరునెలల చిన్నారితో పాటు ఆరుగురి మృతి

**వాషింగ్టన్, జనవరి 17:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం రేపాయి. గుర్తు తెలియని వ్యక్తులు జరిపిన కాల్పుల్లో ఆరు నెలల శిశువుతో సహా ఆరుగురు మరణించారు. ఈ ఘటన కాలిఫోర్నియాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. సెంట్రల్ కాలిఫోర్నియాలోని విసాలియా నగరంలో ఓ ఇంట్లోకి చొరబడిన దుండగులు కుటుంబసభ్యులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఆరు నెలల చిన్నారి, ఆమె తల్లితో పాటు ఆరుగురు మృత్యువాత పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. ఇద్దరు వ్యక్తులు కాల్పులకు తెగబడినట్లు అను మానిస్తున్నారు. నిందితుల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. విసాలియాకు తూర్పున ఉన్న ఇన్‌కార్పొరేటెడ్ గోషెన్‌లో నివాసముంటున్న కుటుంబంపై ఉదయం 3.30 గంటలకు ఇద్దరు వ్యక్తులు అనేకసార్లు కాల్పులు జరిపినట్లు తమకు సమాచారం అందిందని తులారే కౌంటీ షెరీఫ్ కార్యాలయ అధికారులు తెలిపారు. ఇద్దరిని వీధిలో, మరో వ్యక్తి ఇంటి గుమ్మం వద్ద కాల్చి చంపినట్లు గుర్తించినట్లు పోలీసులు పేర్కొన్నారు. మరో ముగ్గురు బాధితులు ఇంటి




లోపల విగతజీవులుగా కనిపించారని తెలిపారు. వారిలో ఒకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతుండగా, ఆసుపత్రిలో చేర్చి వైద్యం అందిస్తుండగా, మరణించారని పేర్కొన్నారు. ఈ దారుణానికి పాల్పడిన ఇద్దరు అనుమానితుల కోసం గాలిస్తున్నామని వెల్లడించారు. అయితే ఈ హత్యలకు ముఠాలతో సంబంధం ఉన్నట్లు భావిస్తున్నట్లు, ఈ కాల్పులు యాధృచ్ఛికంగా జరిపినవి కాదని, కుటుంబాన్ని టార్గెట్ చేసి పక్కా ప్లాన్ ప్రకారం హత్యచేసి ఉండొచ్చని పోలీసులు తెలిపారు. అయితే మాదర ద్రవ్యాలు నిల్వ ఉన్న అనుమానంతో గతవారం క్రితం ఆ నివాసంలో షెరీఫ్ అధికారులు నార్కోటిక్స్ సంబంధిత తనిఖీలు చేశారు. తనిఖీలు జరిపిన వారం రోజుల తర్వాత ఆ ఇంటిపై గుర్తుతెలియని ముఠా సభ్యులు దాడి చేశారు. కాల్పుల సమయంలో మరో ఇద్దరు వారికంటపడకుండా జాగ్రత్తపడడంతో ప్రాణాలతో బయటపడ్డారు.

# జూన్ తర్వాత మాంద్యం అంటూ నోరు జారిన కేంద్రమంత్రి
## ప్రధాని ఎందుకు దాస్తున్నారని కాంగ్రెస్ ఎదురుదాడి

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రపంచంలోని చాలా దేశాల్లో ఈ యేడాది మాంద్యం పరిస్థితులు తలెత్తబోతున్నాయంటూ ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్‌వంటి సంస్థలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో భారత్‌లోనూ ప్రభావం ఉంటుందా..? అన్న అంశంపై చర్చ జరుగుతుండగా..కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల(ఎంఎస్ఎంఇ) మంత్రి నారాయణరాణె చేసిన వ్యాఖ్యలు మోడీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ఉన్నాయి. ఓవేళ మాంద్యం తలెత్తితే..ఈ యేడాది జూన్ తర్వాత ఆ అవకాశం ఉంటుందని, మాంద్యం ప్రభావం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాణె అన్నారు. సోమవారం పుణెలో రాణె ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రమంత్రిగా తనకు కొంత సమాచారం ఉందని కూడా ఆయన అన్నారు. ఇప్పటికే పెద్దపెద్ద దేశాలు మాంద్యం పరిస్థితిని చూస్తున్నాయన్నారు. భారత్‌పై ఆ ప్రభావం పడకుండా మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాణె అన్నారు. రాణె వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఘాటుగా స్పందించారు. రాబోయే ఆరు నెలల్లో మాంద్యం తలెత్తనున్నట్లు స్వయంగా ఎంఎస్ఎంఇశాఖ మంత్రే అన్నారని జైరామ్ రమేశ్ గుర్తు చేశారు. ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ఈ విషయాన్ని ఇంకా ఎందుకు దాస్తున్నారని ఆయన ప్రశ్నించారు. 2014 నుంచి ఎంఎస్ఎంఇ విధ్వంసానికి గురైందని విమర్శించారు.



# ఆ ఫైల్‌ను ఆపడానికి
## గవర్నర్ ఎవరు?: కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఢిల్లీ ఉపాధ్యాయులకు ఫిన్‌లాండ్‌లో శిక్షణా ప్రతిపాదిత పర్యటనకు సంబంధించిన ఫైల్‌ను పదే పదే వెనక్కి పంపడానికి లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఎవరు అని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అసెంబ్లీలో సంచనల వ్యాఖ్యలు చేశారు. ఎల్జీ తన హోం వర్క్‌ను తనిఖీ చేసినంతగా నేను విద్యార్థిగా ఉన్న సమయంలో తన ఉపాధ్యాయులు కూడా తనిఖీ చేసి ఉండరని ఉన్నారు. మంగళవారం ఢిల్లీ అసెంబ్లీలో మాట్లాడిన కేజ్రీవాల్ ఉపాధ్యాయుల ఫిన్‌లాండ్ పర్యటన ఫైల్‌ను గవర్నర్ వెనక్కి పంపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా యేళ్ల క్రితం పేదలకు మంచి విద్య అందకూడదనే ఫ్యూడల్ స్వభావం దేశంలో ఉండేదని ఇప్పుడు గవర్నర్ వైఖరి చూస్తుంటే అలానే ఉందన్నారు. ఎల్జీ పిల్లలకు మంచి విద్య అందాలి కానీ పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందకూడదా? అని ప్రశ్నించారు. ఢిల్లీ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఫిన్‌లాండ్‌లో శిక్షణా పర్యటనపై ఢిల్లీ ప్రభుత్వం మరియు లెఫ్టినెంట్ గవర్నర్ మధ్య విభేదాలు నెలకొన్న నేపథ్యంలో ఈ అంశంపై మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతూ అరవింద్ కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఉపాధ్యాయులకు వివిధ దేశాల్లోని యూనివర్సిటీలు, విద్యాసంస్థల్లో కేజ్రీవాల్ ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాల నిమిత్తం విదేశాలకు పంపిస్తోంది. ఇప్పటి వరకు ప్రభుత్వం 1,079 మంది ఉపాధ్యాయులను శిక్షణ కోసం విదేశాలకు పంపింది. ఈ క్రమంలో 60 మంది ప్రాథమిక పాఠశాల ఇన్‌ఛార్జ్‌లు, ఎస్సీఈఆర్టీ ఉపాధ్యాయకులకు ఐదు రోజుల శిక్షణ కోసం ఫిన్‌లాండ్‌లోని జివాస్కైలా విశ్వవిద్యాలయానికి పంపించాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రతిపాదించింది.


# వైవాహిక అత్యాచారంపై స్పందన తెలపాలని కేంద్రాన్ని ఆదేశించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జనవరి 17:** వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై ఫిబ్రవరి 15లోగా స్పందన తెలపాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దాంతోపాటు మేజర్ అయిన భార్యపై బలవంతంగా శృంగారానికి పాల్పడిన భర్తకు రక్షన కల్పించే ఐపిసి సెక్షన్ 375ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపైనా అఫిడవిట్ దాఖలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. వీటిపై మార్చి 21 నుంచి విచారణ చేపడ్తామని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ, జస్టిస్ జెబి పర్దివాలా ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్లపై విచారణకు నోడల్ న్యాయవాదులుగా పూజాధర్, జైకృతి జడేజాలను సుప్రీంకోర్టు నియమించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 79
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,81,233

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 79కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,936కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,983మంది కోలుకోగా 2227 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,726కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,945కి చేరగా,79,88,392 మంది వరకు కోలుకున్నారు.1,48,419మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,249కి చేరింది.అందులో 67,56,379మంది కోలుకున్నారు.71,570మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,536 చేరింది.అందులో 40,32,105మంది కోలుకున్నారు.40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,573కి చేరింది.అందులో 35,56,466 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# మిలిటెంట్లను అప్పగిస్తేనే నాటోలో చేరనిస్తాం - స్వీడన్, ఫిన్‌లాండ్లకు టర్కీ అధ్యక్షుడు అల్టిమేటమ్



**అంకారా, జనవరి 17:** స్వీడన్,ఫిన్లాండ్ దేశాలు నాటోకూటమిలో చేరాలంటే తమ దేశంలో ఆశ్రయం పొందుతున్న 130 మంది ఉగ్రవాదులను తమ దేశానికి అప్పగించాల్సిం దేనని, నేరస్తుల అప్పగింత ఒప్పందాలను గౌర వించాల్సిందేనని ఇటలీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగాన్ పేర్కొన్నారు. ఈ రెండు నార్డిక్ దేశాలు కూడా నాటోకూటమిలో చేరేందుకు దరఖాస్తుచేసాయి. వీటి చేరికను నాటోలోని 30 దేశాలు ఆమోదించాల్సి ఉంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు ప్రారంభించిన తర్వాత స్వీడన్, ఫిన్‌లాండ్‌దేశాలు నాటోలోచేరతామని ముందుకువచ్చాయి. అయితే వీటి చేరికను టర్కీ, హంగరీ దేశాలు అభ్యంతరాలుపెడుతున్నాయి. ముందు స్వీడన్ తన వైఖరిని స్పష్టంచేయాలని, కుర్దిష్ మిలిటెంట్లను తమ దేశంలో అనుమతిస్తోందని, 2016 తిరుగుబాటుకు కుర్దిష్ మిలిటెంట్లు కీలకమని తెలిపారు. మీ ఉగ్రవాదులను మీరు మాకు అప్పగించకపోతే నాటో దరఖాస్తును మేం ఆమోదించబోమని పార్లమెంటూమోదం ఎట్టిపరిస్థితుల్లోను ఉండదని ఎర్డోగాన్ స్పష్టంచేసారు. నాటో తీర్మానం ఆమోదించాలంటే ముందు మివద్ద ఉన్న 100మందికిపైగా ఉగ్రవాదులను మాకు అప్పగించాల్సి ఉంటుందని ఎర్డోగాన్ ఆంక్షలు విధించారు. అయితే ఫిన్‌లాండ్ రాజకీ యనేతలు మాత్రం ఎర్డోగాన్ డిమాండ్‌ను వ్యతిరేకించారు. ఇందుకు విరు ద్ధంగా స్టాక్‌హోం వీధుల్లో తీవ్ర నిరసనను వ్యక్తంచేసారు.

# ప్రగతిపథంలో రాష్ట్రం ముందంజ

## రాజమహేంద్రవరం ఎంపి భరత్‌రామ్



అంబాజీపేట ప్రభల తీర్థ మహోత్సవంలో పాల్గొన్న భరత్‌రామ్

**అంబాజీపేట,జనవరి 17,ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకువెళుతూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిసిందని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో గౌడ సంఘ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రభల తీర్థ మహోత్సవంకు మంగళవారం ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసారు.స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆవరణలో నిలిపి ఉంచిన మాచవరంనకు చెందిన శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి,కందుల మల్లేశ్వరస్వామి, యువ గణపతి స్వామివార్ల ఉత్సవ ప్రభలను పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబుతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహాశివుని చల్లని చూపులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని,రాష్ట్ర అభివృద్ధికి సహకరించేలా కేంద్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని కలుగజేయాలని ఆకాంక్షించారు. రాష్ట్రం అబివృద్దిలో అగ్రగామిగా ముందుకు దూసుకు వెళ్తుందని, ప్రత్యేక హోదా వస్తే మరింత అభివృద్ధి సాధిస్తుం దన్నారు. కోనసీమ ప్రాంతానికి వచ్చినప్పుడల్లా క్రొత్త అనుభూతిని పొందుతానని,ఈ తీర్థ మహోత్సవంకు ఆహ్వానించిన స్థానిక గౌడ సంఘీయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు వీరిన రాంబాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ కొండేటి వెంకటపతి,ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, టీటీడీ వేద ప్రచార పరిషత్ సభ్యులు పీకేరావు,రాష్ట్ర బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్,ఏఎంసీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు,మట్టా సత్తిబాబు,కుడుపూడి సూర్య నారాయణరావు కోమలి అనంతలక్ష్మి,దొమ్మేటి సత్యమోహన్, దాసరి చిన్నా, బొర్రా రమేష్,యాగనలు పాల్గొన్నారు.

# వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా రాజీనామా

**బుచ్చి(నెల్లూరు) జనవరి 17 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి బ్యాంకు చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పది సంవత్సరాలు బ్యాంకు చైర్మన్‌గా కొనసాగానని ప్రస్తుతం తనపై వస్తున్న కొన్ని ఆరోపణల నేపద్యంలో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. 2013లో వవ్వేరు బ్యాంకు చైర్మన్‌గా అయ్యేందుకు సహకరించిన అన్ని పార్టీల నాయకులకు, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పది సంవత్సరాలలో వవ్వేరు బ్యాంకును అన్ని విధాలా అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. 2013లో 70 లక్షల రూపాయాల ఆదాయంలో ఉన్న బ్యాంకు ప్రస్తుతం 4 కోట్ల రూపాయాల ఆదాయంలో ఉందని తెలిపారు. బ్యాంకుపైన కమ్యూనిటీహాల్, బ్యాంకు ఆవరణకు ప్రహారిగోడ, బ్యాంకు వెల్‌వేషన్,బ్యాంకులో ఎరువు గోదాములు ఏర్పాటు చేశాను. అప్పట్లో బ్యాంకు సెక్రటరీగా వున్న దొడ్లరమణయ్యయాదవ్, ప్రస్తుతం ఉన్న శీనన్న అందరు సహకరించారు.రైతులందరికి పార్టీలకు అతీతంగా రుణాలు మంజూరు చేశాం. ఎలక్టడ్ పర్సన్‌గా,త్రిసభ్య కమీటి చైర్మన్‌గా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహాకారంతో చేయడం జరిగింది. పది సంవత్సరాల బ్యాంకులో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.నేను పార్టీలకు అతీతంగా మొదటి నుండి కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితోనే ఉన్నాను. ప్రస్తుతం కూడా అలాగే కొనసాగతానని ఆయన తెలిపారు. నా రాజీనామ వెనుక ఎటువంటి ఒత్తిళ్ళు లేవని అన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్‌నాయకులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్షు, కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి,కోవూరు మురళీ,శ్రీహరి,కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,పెనుబల్లి సర్పంచ్ ఓడా పెంచలయ్య, నాగాయగుంట సర్పంచ్ రాజశేఖర్, నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, పంచేడు నాయకులు శాఖరన్న, మాలకొండారెడ్డి, సుబ్బారెడ్డి, పలువురు వైసిపి నాయకులు,సూరా అభిమానులు పాల్గోన్నారు.



రాజీనామా పత్రాన్ని సమర్పిస్తున్న దృశ్యం

# సంక్రాంతి సంబరాల్లో జరిగే వైఎస్సార్సీ నేతల దోపిడికి సెక్షన్ 30 వర్తించదా?

## గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**మంగళగిరి, జనవరి 17, ప్రభాతవార్త :** జీవో నెం.1,సెక్షన్ 30అమల్లో ఉంటే, సంక్రాంతి సంబరాల్లో దోపిడీ ఎలా జరిగిందో, వేలాదిమంది ఎలా గుమికూడారో డిజిపి చెప్పాలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు. పుంగనూరులో, పీలేరులో చంద్రబాబుని అడ్డుకోవడానికి మాత్రమే సెక్షన్ 30 అమలుచేసా ్తరా? చీకటి జీవోలు,బ్రిటిష్ చట్టాలతో ప్రతిపక్ష నేతల గొంతునొక్కడం మాత్రమే బుద్ధి,జ్ఞానం లేని ముఖ్యమంత్రికి తెలుసు, కోడిపందాలు, పేకాట, గుండాట లాంటి వాటిని ఈ ముఖ్యమంత్రి రాయలసీమకు కూడా పాకించాడు. గన్నవరంలో ఎమ్మెల్యే సారథ్యంలో తెల్లారేవరకు నగ్న నృత్యాలు జరిగినా పోలీసులకు కనిపించలేదా? గోవా నుండి ప్రవీణ్ చికోటి వచ్చి గుడివాడలో కేసినో పెడితే పోలీసులేం చేస్తున్నారు? టిడిపి ప్రభుత్వం ముగ్గుల పోటీలు, సాంస్కృతిక ప్రదర ్శనలు, కళారూపాల ప్రదర్శన, ఎడ్లపోటీలు నిర్వహిస్తే, పేదలు సంతోషంగా పండుగ చేసుకోవాలని ఉచితంగా సంక్రాంతి కానుక పేరుతో అన్ని రకాల సరుకులు అందించాము.జగన్ రెడ్డేమో సంక్రా ంతి పేరుతో జూదాలు, నగ్ననృత్యాలు, గుండా ట, కోడిపందాలు నిర్వహించాడు.ఎవడబ్బ సొమ్మ ని వైసీపీ నేతలు రూ.300కోట్లు దోచు కున్నారు? జగన్ సుందర ముఖా రవిం దంతో కూడిన ఫ్లెక్సీలు,బ్యానర్లు కట్టిపోటీలు నిర్వహించారు. పోర్న్ స్టార్లు లోకేష్ పాదయాత్ర అడ్డుకుంటారా? సంబరాల రాంబాబు చట్టవిరుద్ధంగా లాటరీ పేరుతో ప్రజ ల్ని దోచేస్తుంటే,ముఖ్యమంత్రికి తెలియదా? అనపర్తి, కొత్తపల్లిలో ఎమ్మెల్యేలే దగ్గరుండి ఆడిం చారు. హోంమంత్రే ఎవర్ని ఆపొద్దని చెప్పడ మేంటి? ప్రజలు ఎలా పోయినా పర్లేదా అన్నారు.

# నకిలీ డాక్యుమెంట్లతో స్థలాలు కాజేసే ముఠా గుట్టు రట్టు

## - సూత్రధారితోపాటు 8 మంది అరెస్టు

**అనంతపురం క్రైం, జనవరి 17 ప్రభాతవార్త:** నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి విలువైన ఇంటి ప్లాటును కాజేసేందుకు యత్నించిన ముఠా గుట్టు రట్టు చేశామని, సూత్రదారితోపాటు 8 మందిని అరెస్టు చేసినట్లు అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్ సిఐ విజయ్‌భాస్కర్ గౌడ్ తెలిపారు. మంగళవారం నగరంలోని అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ ఇందుకు సంబంధజంచిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఉరవకొండకు చెందిన ప్రైవేట్ సర్వేయర్ ఎస్.మహ్మద్ రఫి అలియాజ్ రఫి అనునతడు భూముల సర్వేల కొరకు వెళ్లినప్పుడు, చుట్టుపక్కల వున్న విలువైన భూములు, ఇంటి ప్లాట్లు గురించి వాకబు చేసి, నకిలీ పత్రాలు సృష్టించి ఆ భూములు/ప్లాట్లు కాజేయడంలో సిద్ధహస్తుడు. ఆ క్రమంలో గత సంవత్సరం మహ్మద్ రఫీ ప్లాట్ల సర్వే కొరకు రాదాపల్లి గ్రామ పొలాల్లోని సైట్ నెంబబర్ 133-3కి వెళ్ల అక్కడి పాత లే ఔట్ నందలి ఇంటిప్లాట్లు సర్వే చేస్తూ, పక్కన ఉన్న 6 సెంట్ల విస్తీర్ణం కలిగిన ఇంటిప్లాటు గురించి వివరాలు సేకరించి, సదరు ప్లాటు ఓనరు జి.శివయ్య, అతని కుటుంబీకులెవరూ ప్లాట్ గురించి పట్టించుకోలేదని తెలుసుకుని, నకలు ద్వారా ప్లాటు రిజిస్టర్ డాక్యుమెంటు తీసుకుని, నకిలీ పత్రాలు, నకిలీ ఓనటర్లను చూపి ఎవరికైనా ప్లాటు అమ్మి లక్షల్లో డబ్బు సంపాదించాలని, తనకు పరిచయం ఉన్న అనంతపురంకు చెందిన పార్వతమ్మను కలిసి, తన ప్లాన్ చెప్పి, తనకూ భాగం ఇస్తానని, ఆమె ద్వారా అనంతపురంకు చెందిన సుల్తాన్, గంగమ్మ, కవిత అను వారిని ఒరిజినల్ ఓనరు శివయ్య ఫ్యామిలీ సర్టిఫికెట్, శివయ్య కూతురు సుజాత డెట్ సర్టిఫికెట్‌లను కూడా తన ల్యాప్‌టాప్‌లో ఫోటో షాప్ ఎడిటింగ్ ద్వారా తయారు చేసి, రఫికి తెలిసిన రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఉరవకొండ మండలం వెలిగొండకు చెందిన బో య శేఖర్, ఎర్లస్వామి, వడ్డే శివలకు విషయం చెప్పి, వారితో పథకం వేసి వారి ద్వారా ప్లాటు కొనుగోలు దారుడైన అనంతపురం, తారకరామారావు నగర్‌కు చెందిన లక్ష్మినారాయణకు నకిలీ ఇంటి పత్రాలు చూపి గత సంవత్సరం అక్టోబర్ 22న అనంతపురంలో కలిసి, నకిలీ ఓనర్లను కారులో తీసుకుని వచ్చి ప్రవేశ పెట్టి, కలరు జెరాక్స్ డాక్యుమెంట్లు చూపి ఒక సెంటు 10లక్షల చొప్పున 6 సెంట్లు ప్లాటును అతనితో అగ్రిమెంట్ అడ్వాన్స్‌గా 15లక్షల డబ్బులు తీసుకుంటున్నట్లు అగ్రిమెంట్ రాసుకుని నకిలీ ఓనర్లు చేసి సంతకాలు చేయించి, డబ్బు తీసుకుని అడ్వాన్స్ మరో 10 లక్షలు కావాలని అడగగా, లక్ష్మినారాయణ ప్లాటు ఒరిజినల్ డాక్యుమెంట్ తెస్తే ఇస్తానన్నాడు. దాంతో సదరు రఫి ప్లాట్ ఒరిజినల్ డాక్యుమెంట్లు తయారు చేయుటకు, పార్వతమ్మ తనకు తెలిసిన ప్రతాప్‌రెడ్డి ద్వారా పాత స్టాంప్ పేపర్లు, రబ్బరు సీల్లు అనంతపురంలో తయారు చేయించి, రాసి స్వయంగా పార్వతమ్మ ఇంటికి వచ్చి, పార్వతమ్మ మనువరాలు హారిక భవాని చేత పాత స్టాంప్ పేపర్లపై కలరు జెరాక్స్ డాక్యుమెంట్‌లో ఉన్న మేటర్ అంతా సంతకాలతో సహా బాల్ పాయింట్ పెన్‌తో హారిక భవాని చేత రాయించి, సీల్లు వేసి ఆ తర్వాత సదరు డాక్యుమెంట్‌ను ఒరిజినల్ డాక్యుమెర్‌గా చెబుతూ నకిలీ ఒనరు ముత్తుమారన్ అలియాజ్ సుల్తాన్ చేత లక్ష్మినారాయణకు ఇప్పించగా, వాటిని నకిలీవిగా గుర్తించిన బాధితుడు లక్ష్మినారాయణ తనకు ప్లాటు వద్దు, తన డబ్బు వెనుకకు ఇవ్వమని గొడవపడటంతో, త్వరలో ఇస్తామని పై వారందరూ వెళ్లిపోయారు. ఆ డబ్బు ఇవ్వకపోవడతంం, ఫిర్యాది జనవరి 12న అనంతపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో పై వారి మోసం గురించి ఫిర్యాదు చేయడంతో కేసు సిఆర్ నెం.6/2023 యు/ఎస్ 416, 417, 420, 464, 465, 467, 468, 471, 471 1/డబ్ల్యు 34 ఐపిసి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేడమైందన్నారు. మంగళవారం ఉదయం రాబడిన సమాచారం మేరకు పై తెలిపిన ముద్దాయిలను సత్యదేవ నగర్, అనంతపురంలో ముద్దాయి పార్వతమ్మ ఇంటి ముందు పెద్ద మనుషుల సమక్షంలో అదుపులోకి తీసుకుని, వారి నేర ఒప్పుదల మేరకు కేసులో ముద్దాయిలుగా గుర్తించి, అరెస్టుకు గల కారణాలు తెలిపి 11 ఎఎం గంటలకు అరెస్టు చేయడమైందని తెలిపారు. అనంతపురం జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి డిఎస్పీ పర్యవేక్షణలో రూరల్ ఇన్స్‌పెక్టర్ కె.విజయభాస్కర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఫోర్జరీ, చీటింగ్ కేసును ఛేదించి, ముద్దాయిలను అరెస్టు చేసిన ఎస్ఐలు నబీ రసూల్, చలపతి, సిబ్బందిని జిల్లా టిఎస్‌పి ప్రశంసించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిఐ విజయభాస్కర్‌గౌడ్

# తండ్రి చేతిలో తీవ్రంగా గాయపడిన అభితేష్‌రెడ్డి బ్రెయిన్‌డెడ్

- అవయవదానానికి ఎస్పీకి విజ్ఞప్తి
- తక్షణమే స్పందించిన ఎస్పీ అన్బురాజన్



**ప్రొద్దుటూరు క్రైం, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో ఈనెల 13న రాత్రి కన్నతండ్రి విచక్షణ రహితంగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డ బాసిరెడ్డి నరసింహా అభితేష్‌రెడ్డి(16) హైదరాబాదు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 16న రాత్రి 10.26 గంటలకు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ప్రకటించారు. భర్త కుమారుడిని కోల్పోయినా పుట్టెడు దు:ఖాన్ని దిగమింగి మరో అయిదుగురు అభాగ్యులకు పునర్జన్మనిచ్చేందుకు అవయవదానం చేయాలని తల్లి తులశమ్మ సంకల్పించారు. జీవన్ దాన్ ట్రస్ట్ నిర్వాహకులు అపోలో వైద్యులు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్‌కు ఫోన్ ద్వారా మాట్లాడి పోలీసు ప్రక్రియ ముగించి అవయవ దానానికి మార్గం సుగుమం చేయాలని కోరడంతో తక్షణం ఎస్పీ స్పందించారు. వెంటనే హైదరాబాదుకు వెళ్లి త్వరితగతిన పోలీసు ప్రక్రియను వేగవంతంగా ముగించి అవయవ దానానికి ఏర్పాట్లు పూర్తి చేయాని ప్రొద్దుటూరు రూరల్ ఇన్‌ఛార్జి సీఐ యుగంధర్‌ను ఆదేశించారు. రాత్రికి రాత్రి హైదరాబాదుకు బయలుదేరి తెల్లవారు జామున ఆసుపత్రికి చేరుకున్న సీఐ యుగంధర్ పోలీస్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారు. అభితేష్ పార్థివ దేహాన్ని జీవన్‌దాన్ ట్రస్ట్‌కు అప్పగించారు. తద్వారా గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు సేకరించి గ్రీన్ చానల్ ద్వారా గ్రహీతలకు అందించేందుకు జిల్లా పోలీసు శాఖ తరుపున పూర్తి సహకారం అందించారు. భర్తను, బిడ్డను కోల్పోయి ఆవేదనలో ఉన్నప్పటికీ సాటి వారికి సాయపడాలనే సంకల్పంతో తన బిడ్డ అవయవదానం చేసిన తల్లి తులశమ్మను ఎస్పీ అన్బురాజన్‌తో పాటు జీవన్ దాన్ ట్రస్ట్ నిర్వాహకులు, అపోలో వైద్యులు ప్రత్యేకంగా అభినందించారు.

అడిగిన వెంటనే స్పందించి పోలీసు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అవయవదానానికి సంపూర్ణ తోడ్పాటు అందించిన ఎస్పీ అన్బురాజన్‌ను జీవన్‌దాన్ ట్రస్ట్ నిర్వాహకులు, అపోలో వైద్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంక్షేమం కంటే పదవిపైనే వ్యామోహం

## - చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లపై అనంతపురం ఎమ్మెల్యే విమర్శ

**అనంతపురం, జనవరి 17 ప్రభాతవార్త బ్యూరో** ప్రజా సంక్షేమం కంటే పదవిపైనే చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లకు వ్యామోహం ఎక్కువైందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం నగరం 47వ డివిజన్‌లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కుర్చీ కోసం టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌లు పాకులాడుతున్నారని ఆరోపించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు పనిచేశారని, ఏనాడూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి గురించి ఆలోచించని పాపాన పోలేదన్నారు. అంతేకాకుండా రాష్ట్ర విభజన తర్వాత జనసేన, బిజెపిలు కలిసి పనిచేశాయని నాడు పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పట్ల ఎందుకు ప్రశ్నించ లేక పోయారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న ప్రజా సంక్షేమ పాలనతో వస్తున్న ఆదరణ చూసిఓర్వలేక కుట్రలు, కుతంత్రాలకు ప్రతిపక్ష నేతలు తెరలేపుతున్నారన్నారు. ప్రజా మద్దతు ఉన్నంత కాలం యత్నాలు ఫలించవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు పాల్గొన్నారు.



లబ్దిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

# సవాళ్లను ఎదుర్కొనేందుకు ధ్యానం సహాయపడుతుంది

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



ధ్యాన కేంద్ర నిర్మాణ పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యోగి సంపత సదానందగిరి మహారాజ్.

**జగ్గయ్యపేట, జనవరి 17, ప్రభాతవార్త :** నిత్యజీవితంలో ఎదురయ్యే సవాళ్ళను అధిగమించేందుకు ధ్యానం సహాయపడుతుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని చెవురు బజార్ బుద్ధవిహార్ పార్కులో మంగళవారం గౌతమ బుద్ధ ధ్యాన కేంద్ర నిర్మాణానికి హిమాలయ యోగి సంపత సదానందగిరి మహారాజ్ సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఏది సాధించాలన్నా మొదటి మంచి ఆరోగ్యం ఉండాలని, మంచి మనసుతో ఆత్మసాక్షా ్యత్కారం అనే అంతిమ లక్షా ్యన్ని మనుషులు పొందగలిగే అవకాశం లభిస్తుందని అన్నారు. జీవిధ్యాన కేంద్ర నిర్మాణ పనుల శంకుస్థాపనలో ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యోగి సంపత సదానందగిరి మహారాజ్.తంలో ప్రతి ఒక్కరికి సవాళ్ళు, సమస్యలు, ఒత్తిడులు వస్తుంటాయని, వాటిని అధిగమించేందుకు ధృడమైన మనసు కలిగివుండాలని అందుకు ధ్యానం ఎంతగానో ఉపకరిస్తుందని వివరించారు. తాను కూడా ధ్యాన సాధన మొదలుపెడుతునట్లు సభలో ప్రకటించారు. బుద్ధవిహార్ పరిసరాల్లోని చెరువును దాదాపు రూ.5 కోట్ల నిధులతో ఆధునీకరిస్తున్నామని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, విద్యుదీకరణ ఏర్పాట్ల ద్వారా పర్యాటక కేంద్రంగా మార్చుతున్నట్లు తెలిపారు. కాగా కార్యక్రమంలో కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, వైసిపి కౌన్సిలర్లు వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రామయ్య, ఖాదర్‌బాబు, తిరుమలగిరి ట్రస్టు చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాది పి సత్యశ్రీనివాసరావు, ధ్యానరత్న వెలగపూడి లక్ష ్మణరావు, తొమ్మండ్రు నాగేశ్వరరావు, మీసాల బాలాజీ, మల్లిఖార్జునరావు, చిన్నంప్రసాదు, వాసవీక్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని పోస్టుఆఫీసు వద్ద నూతనంగా నిర్మించిన షాపింగ్‌కాంప్లెక్స్ ఆవరణలో పట్టణ ముస్లిం మైనార్టీ సెల్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ముస్లింలను ఓటుబా ్యంక్‌గా ఉపయోగించుకుని వారి సంక్షేమాన్ని మరిచిపోయాయన్నారు. దివంగత సిఎం వైఎస్ఆర్ ముస్లింలకు వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేశారన్నారు. ఆయన బాటలోనే నేడు సిఎం జగన్మోహనరెడ్డి కూడా ముస్లింల అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. కాగా కార్యక్రమంలో పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మొహిద్దిన్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు రన్ హుస్సేన్, షాదీఖానా చైర్మన్‌గా నియమితులైన ఎక్సైడ్ బాషా, నాయకులు బాల సైదా, ఫిరోజ్‌ఖాన్, అక్బర్‌ఖాన్, ఖాసిం సైదా, ఖాదర్‌బాబు, షాబుద్దీన్, నాగులు, హుస్సేన్, హాసద్ అబ్దుల్ రజాక్ తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# హాస్టల్ సిబ్బందికి జిఒ 60 వర్తింపు చేయాలి

## పాఠశాల డైరెక్టరేట్ ముందు ధర్నా

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మోడల్ స్కూల్ తరహాలోనే హాస్టల్ సిబ్బందికి కూడా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అమలు చేస్తున్న జీవో నంబర్ 60 వర్తింప చేయాలని తెలంగాణ మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు హాస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్వర్యంలో హాస్టల్ సిబ్బంది మంగళ వారం పాఠశాల విద్య డైరక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాలో తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె వెంకటేష్, మోడల్ స్కూల్ హాస్టల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎడ్ల రమేష్, నాయకులు సంతోష, సుజాత, రజిత, సునీత, సరోజన, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జె వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్ మరియు హాస్టల్స్ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ఉద్యోగులు అతి తక్కువ వేతనాలతో గత 9 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. మోడల్ స్కూల్స్ లో పనిచేస్తున్న వారికి జీవో 60 అమలు చేస్తున్నారని .. కానీ హాస్టల్ సిబ్బందికి జీవో 60 అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. సర్వశిక్ష అభయాన్ పథకంలో ఉద్యోగులకు వర్తింప చేస్తున్న ప్రతి జీవో, సర్క్యూలర్‌లను వీరికి కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీలో అమలు చేస్తున్న జాబ్ చార్ట్, సెలవులను అమలు చేయాలని కోరారు. జీవో 60 ప్రకారం హాస్టల్ కేర్ టేకర్‌కి రూ. 22,750, ఏఎన్ఎంలకు రూ. 19,500.. వాచ్‌మెన్, హెడ్‌కుక్, అసిస్టెంట్ కుక్, స్కావెంజర్‌లకు రూ. 15,600 ఇవ్వాలన్నారు.

24 గంటల వనివిధానం రద్దు చేయాలన్నారు. జీవో నంబర్ 117 ప్రకారం 2022 ఏప్రిల్ నుంచి 2023 జనవరి వరకు 10 నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఛలో హైదరాబాద్ నిర్వహింస్తామని హెచ్చరించారు.

# ప్రపంచ ప్రఖ్యాత హెల్త్‌కేర్ కంపెనీల అధిపతులతో మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాత హెల్త్‌కేర్ కంపెనీల అధిపతు లతో జరిగిన సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు నేపథ్యంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రి కెటిఆర్ మాట్లాడారు. భారతదేశ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణను పరిచయం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన ప్రభుత్వ విధానాల వలన, పారిశ్రామిక విధానాల వల్ల కేవలం ఎనిమిది సంవత్సరాలలోనే సుమారు 47 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాష్ట్రంలోకి వచ్చాయని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్న టిఎస్ఐపాస్ పారిశ్రామిక విధానం అనుమతుల ప్రక్రియ గురించి ప్రత్యేకంగా కెటిఆర్ ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను, ప్రాధాన్యతను గుర్తించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం నాలుగవ పారిశ్రామిక విప్లవానికి సంబంధించిన ప్రత్యేక కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయబోతున్నాదన్నారు. ఈ కేంద్రం ముఖ్యంగా హెల్త్ కేర్, లైఫ్ సైన్సెన్ రంగం పురోగతి కోసం పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1000కి పైగా లైఫ్ సైన్సెస్ కంపెనీలు ఉన్నాయని, ఇందులో నోవార్టిస్, మెడ్రానిక్, బేయర్, సనోఫి, రోషే, జాన్సన్ అండ్ జాన్సన్ వంటి తదితర అంతర్జాతీయ ప్రముఖ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయన్నారు. ప్రపంచంలో తయారయ్యే వ్యాక్సినేషలో 35శాతం కేవలం తెలంగాణ నుంచే తయారు అవుతున్నాయన్నారు. 200కు పైగా ఎఫ్‌డిఎ అనుమతులున్న తయారీ యూనిట్లు కలిగిన రాష్ట్రంలో ప్రపంచంలోనే తెలంగాణ అగ్ర స్థానంలో ఉన్నదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లైఫ్‌సైన్సెస్, ఫార్మా రంగంలో కేవలం తయారీ యూనిట్లు మాత్రమే కాకుండా పెద్ద ఎత్తున పరిశోదన, అభివృద్ధి కేంద్రాలను కూడా అనే కంపెనీలు కలిగి ఉన్నాయన్నారు. ఫార్మాలైఫ్ సైన్సెస్‌తో పాటు ఐటి, ఐటి అనుబంధం రంగంలోనూ తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధిస్తుందన్నారు. అమెజాన్, యాపిల్, గుగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ వంటి కంపెనీలు తమ రెండవ అతిపెద్ద క్యాంపస్‌లను హైదరాబాద్‌లో కలిగి ఉన్న విషయాన్ని సమావేశానికి హాజరైన ప్రముఖులను కెటిఆర్ తెలియజేశారు.



# అంగరంగ వైభవంగా గరుడాద్రి వాసుని గిరిప్రదక్షిణ

## పోటెత్తిన భక్తులు - తెల్లవార్లు కొనసాగిన తీర్థం





9లో

## విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు

# బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయాలి

### -ఎస్సీసబ్ ప్లాన్ అమలులో దేశంలో ఏపీ టాప్ : ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులకు రానున్న బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయాలని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. ట్విట్టర్ వేదికగా మంగళవారం పలు అంశాలు వెల్లడించారు. విశాఖపట్నం సిటీతో పాటు సిటీకి అనుకోని ఉన్న చుట్టుపక్కల ప్రాంతాలు కలిపి మొత్తం 41లక్షల మంది జనాభా జీవిస్తున్నారని తెలిపారు. పెరుగుతున్న జనాభా అవసరాలు దృష్టిలో పెట్టుకొని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ 76.9 కిలోమీటర్ల మేర మెట్రో రైలు ప్రాజెక్టు కొరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించిందని ఈ మేరకు 2017 మెట్రో రైలు పాలసీ అనుసరించి డీపీఆర్ (డీటెయిల్డ్ ప్రాజక్టు రిపోర్టు) సైతం సమర్పించింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆర్థిక రాజధాని ఆయిన విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరుకుతున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ అమలులో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలిచిందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ కింద దేశంలో 22రాష్ట్రాలల్లో మొత్తం 29.84 లక్షల మందికి లబ్ధి చేకూరగా ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 29.10లక్షల మంది లబ్ధిపొందారని వివరించారు. ఈ విషయాన్ని కేంద్ర గణాంకాలు కార్యక్రమాల అమలు శాఖ స్వయంగా వెల్లడించిందని అన్నారు. డిజిటల్ బాటలో ప్రభుత్వ పాఠశాలలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6511 ప్రభుత్వ పాఠశాలలు తొలివిడలతో డిజిటల్ విధానంలోకి మార్చినట్లు విజయసాయిరెడ్డి తెలిపారు. సీబీఎస్ఈ బోధనకు వీలుగా ఈ-కంటెంట్ సిద్ధం చేసినట్లు తెలిపారు. 13301 నాడు-నేడు స్కూల్లలో స్మార్ట్ టీవీలు 30213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానళ్లతో పాఠాలు బోధన మొదలగు సాంకేతిక మిగతా9లో

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో

# భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి

విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పర్యటనలో భాగంగా లబ్దిదారులు ప్రజలంతో భీమిలి శాషన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ గత పాలనలో సగటు మనిషి బ్రతుకు దుర్భరం అలాంటి సామాన్యుని గుండె చప్పుడు విన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టాక కోట్లాది మంది జీవితాల్లో సంక్షేమ పథకాలతో వెలుగులు నింపడం జరిగిందన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలలో శాసనసభ్యులు వెళుతుంటే ప్రజలు నుంచి లభిస్తున్న ఆదరణే నిదర్శనం అని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకోని పరిష్కరించడానికి ఇదోక చక్కటి అవకాశం అని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు 374ఇళ్లు గడపగడపకు తిరిగి జగనన్న 3ఏళ్ల పరిపాలనా కాలంలో వార్డులో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా ఆందాయని మహిళలు ముక్తకంఠంతో చెప్పడం జరిగిందన్నారు. వార్డులో ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను ముత్తంశెట్టి





అడుగుగా చినబజార్ సచివాలయంలో పరిధిలో గల బ్యాంక్ కాలనీ, రాయిపాలెంలో అవంతి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టిన దీర్ఘకాలిక సమస్యలు మాదిమి పాలెం లో అంబేద్కర్ సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, మామిడిపాలెంలో యస్సి కోలనీలో వాడ్ర ప్రసాద్ ఇంటి నుంచి ఊడుకుల చిన్నా ఇంటి వరకు డ్రెయినేజీకి అవుట్ లేట్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. తాగునీటి సౌకర్యార్థం వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం భూమి ఉంది స్థానికంగా ఉండే మాకు మా ప్రాంతంలోనే మాకు జగనన్న ఇళ్ళు పట్టాలు ఇవ్వాలని అన్నారు. రేఖవానిపాలెంవరకూ పిల్లలు అంగన్వాడీ కేంద్రంకి వెళ్ళలేకపోయానున్నారు. బ్యాంక్ కాలనీలో అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని తెలిపారు. సమస్యలు పి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చేయాలని అధికారులకు అవంతి శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. సమస్యల పరిష్కరంపై సంపూర్ణ హామీ ఇచ్చిన ఆయన ప్రజలు ఆనందంతో దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్‌లు వార్డు ఇంచార్జిలు వార్డు ప్రెసిడెంట్‌లు ఆయా పదవుల్లో ఉన్నవారుమండలం ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# కక్కా... ముక్కా... చుక్క...

### కోసం ఎగబడ్డ ప్రజలు

గోపాలపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

అసలు పండగ రానే వచ్చింది. సంక్రాంతి, కనుమ వెళ్ళిన మరునాడు మంగళవారం జనం తమ కోర్కెలు తీర్చుకునేందుకు ఎగబడ్డారు. వేకువ జామునే మాంసం దుకాణాలకు పరుగులు తీశారు. జిహ్వాచాపల్యాన్ని తీర్చుకునే క్రమంలో మందు షాపుల ముందు బారులు తీరారు. గంటల తరబడి చతుర్ముఖ పారాయణంలో మునిగి తేలారు. అసలే మంగళవారం ముక్కనుమ పండుగ రావడంతో సరదా సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యంగా మాంసం దుకాణాల వద్ద వందల సంఖ్యలో కొనుగోలు దారులు బారులు తీరి గంటల కొద్దీ వేచి వుండి మరీ కొనుగోలు చేశారు. గత రెండు రోజులుగా మూగబోయిన మాంసం దుకాణాలు నేడు కళకళలాడాయి. ఇంటికి వచ్చిన అతిథులకు మర్యాద చేసేందుకు గాను అధిక మొత్తంలో కొనుగోలు చేపట్టారు. అదేవిధంగా మందుబాబులు కూడా ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరి సురాపానాన్ని చేజిక్కించుకున్నారు. కొందరు తాగుబోతులు షాపు సమీపంలోనే పూటుగా మద్యం సేవించి అక్కడే పడిపోవడం అనేక చోట్ల కనిపించింది. అదేవిధంగా చతుర్ముఖ పారాయణంలో గత రెండు రోజులుగా మునిగి తేలిన జూదగాళ్ళు తమ ప్రావీణ్యానికి



మంగళవారం కూడా పరీక్ష పెట్టారు. వాస్తవానికి విధులకు హాజరు కావాల్సి వున్నా మంగళవారం కూడా సెలవు పెట్టి, లేదా ఎగ్గొట్టి చతుర్ముఖ పారాయణాన్ని కొనసాగించారు. ఇందుకోసం ప్రత్యేకంగా కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడంతో పాటు అవసరమైన సామాగ్రిని సమకూర్చుకునేందుకు ప్రయాసపడ్డారు. బంధు మిత్రులను వదిలి మరి స్నేహితులతో పేకాడేందుకు రోజుల తరబడి ఇళ్ళకు దూరంగా గడపడం విశేషం. ఏది ఏమైనా అసలు పండుగ మంగళవారమే జరిగిందన్న వ్యాఖ్యానాలు వినవచ్చాయి.

## దావోస్ గురించి

# విజయవాడ దావూద్ ఇబ్రహీం మాట్లాడడమా

### - దావోస్ సదస్సుకు ఆహ్వానం లేదంటూ తప్పుడు ప్రచారం - సదస్సుకు హాజరుకావాలని నవంబర్ 25నే ఆహ్వానం అందింది- విశాఖలో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుకు పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించాలనే మేము వెళ్ళలేదు - దావోస్ సదస్సుకు వెళ్లి చంద్రబాబు ఏం సాధించాడు - చంద్రబాబుకు మేటర్ వీక్...పబ్లిసిటీ పీక్ - జగన్మోహన్‌రెడ్డి కార్యదీక్ష, పట్టుదల చూసే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి - : రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం అందలేదంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తిప్పికొట్టారు. మంగళవారం స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ దావోస్ సదస్సులో పాల్గొనాలంటూ దావోస్ సదస్సుకి నవంబర్ 25వ తేదీనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆహ్వానం అందిందని అందుకు సంబంధించిన లేఖ ప్రతిని మీడియా ముందుంచారు. గత ఏడాది దావోస్ సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో వైద్య రంగంలో తీసుకువస్తున్న సంస్కరణలు గురించి ప్రపంచ దేశాలకు తెలిసేలా చేశారని అమర్నాథ్ అన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్, గ్రీన్ ఎనర్జీ గురించి కూడా వరల్డ్ ఎకానమిక్ ఫోరంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వివరించిన తీరును ప్రపంచ దేశాల నుంచి వచ్చిన పలువురు పారిశ్రామిక వేత్తలు మిగతా9లో



# సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, జెసిఎస్ మండల్ ఇన్‌చార్జిల సమావేశం



మాడుగుల, జనవరి 17, ప్రభాతవార్త

అనకాపల్లి వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన జగనన్న సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు జెసిఎస్ మండల్ ఇంచార్జిలు సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాడుగుల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మాడుగులకు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు కె కోటపాడుకు యేటుకూరి అప్పాలరాజు, దేవరాపల్లికి మిగతా9లో

# విద్యుత్ ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

### - 19 నుంచి మూడు రోజుల పాటు వర్చువల్ పద్ధతిలో కార్యక్రమం : ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి

విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

విద్యుత్తు ఛార్జీల ప్రతిపాదనలపై ఈనెల 19 నుంచి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణా మండలి (ఏపీఈఆర్సీ) వర్చువల్ పద్ధతిలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవి నాగార్జునరెడ్డి తెలిపారు. ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్, ఈపీడీసీఎల్ మూడు విద్యుత్తు పంపిణీ సంస్థలకు సంబంధించిన అధికారులు విశాఖపట్నం నుంచే పాల్గొంటారన్నారు. ఏపీఈఆర్సీ ఆధ్వర్యంలో మంగళవారం నమూనా ప్రజాభిప్రాయ సేకరణలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిస్కమ్‌ల సిఎండిలకు సూచించారు. ఎక్కువ మంది వినియోగదారులు పాల్గొనేలా విద్యుత్తు సిబ్బందితో ప్రచారం చేయాలన్నారు. సర్కిల్ డివిజన్ కారాక్యలయాల నుంచి వినియోగదారులు, అభ్యంతరదారులు తమ మిగతా9లో



# జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహి

### - దళితుల ఎస్‌సిఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారు. -జీవో నెంబర్ 77 తీసుకుని వచ్చి దళితలకు అన్యాయం చేస్తున్నారు. : మాజీ మంత్రి కొండ్రు మురళి

విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహి, దళితుల ఎస్‌సిఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని, జీవో నెంబర్ 77 తీసుకుని వచ్చి దళితులకు అన్యాయం చేస్తున్నారని మాజీ మంత్రి కొండ్రు మురళి ఆరోపించారు. ఎస్‌సిఎస్‌టి విద్యార్థులు ప్రవేట్ సంస్థలో చదివితే ఏ రకమైన సహాయం ప్రభుత్వం అందించదు అని బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లను తీసేశారు. ఎస్‌సిఎస్‌టి విద్యార్థులు విదేశీ విద్యకు దూరం చేశారని అన్నారు. ఎస్‌టిఎస్‌టిల కోసం ఉంచిన వాహనాలు ఇవ్వకుండా మూల మిగతా9లో



## కెకె లైన్లో పట్టాలు తప్పిన

# ప్యాసింజర్ రైలు

### - తప్పిన పెను ప్రమాదం - ఇబ్బందులు పడ్డ ప్రయాణీకులు, పర్యాటకులు - యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టిన రైల్వే సిబ్బంది

అనంతగిరి, జనవరి 17 ప్రభాతవార్త



కెకె లైన్లో ప్యాసింజర్ రైలులో ఒక బోగి పట్టాలు తప్పడంతో పెను ప్రమాదం తప్పింది. అనంతగిరి మండలంలో కేకె లైన్ శివలింగపురం రైల్వేస్టేషన్ వద్ద విశాఖపట్నం నుంచి కిరండోల్ వెళ్తున్న ప్యాసింజర్ రైలు పట్టాలు క్రాస్ అవుతుండగా అందులో ఒక బోగి చక్రాలు తప్పిపోవడంతో పట్టాలు తప్పింది. లోకో పైలెట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణీకులకు పెను ప్రమాదం తప్పిపోయింది. దీంతో ప్రయాణీకులు అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్యాసింజర్ రైలు పట్టాలు క్రాస్ అవుతున్న సమయంలోని 10 స్పీడ్ వెళ్తుందని, రైల్వే సిబ్బంది తెలిపారు. రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు పనులు చేపట్టారు. సుమారు మూడు గంటల పాటు నిలిచిపోవడంతో ప్రయాణీకులు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పట్టాలు తప్పిన బోగిని తప్పించి మిగతా బోగీలతో ప్యాసింజర్ రైలును నడిపారు. కెకె లైన్ లోని 12 గంటల నుంచి యధావిధిగా రాకపోకలు కొనసాగాయి.

# వందే భారత్‌కు పెరుగుతున్న ఆదరణ

### - ఛార్జీలు అధికమైనా... సుఖప్రదమైన ప్రయాణం- ఏపిలో విజయవాడ, రాజమండ్రి.. తెలంగాణాలో వరంగల్, ఖమ్మంలలో నిలువనున్న వందే భారత్

జ్ఞానాపురం, జనవరి 17, ప్రభాతవార్త

వందే భారత్ రైలు (20833) విశాఖ నుంచి మంగళవారం సికింద్రాబాద్‌కు పయనమైంది. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య తిరిగే ఈ రైలు ప్రతాష్టాత్మకంగా ప్రధాని మోది ఈనెల 15వ తేదీన ప్రారంభించారు. ఈ రైలు విశాఖ నుంచి సికింద్రాబాద్, తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖకు నడుపనున్నారు. ఈ రైలు విశాఖ నుంచి ప్రారంభమై రాజమండ్రి, విజయవాడ, ఖమ్మం, వరంగల్‌లు నిలుస్తుంది. ఈ రైలు విశాఖకు వారంలో ఆరు రోజుల పాటు ప్రయాణించనుంది. టికెట్ ధరలు కాస్తా ఎక్కువైనప్పటికీ ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఎక్స్‌ప్రెస్ రైళ్ళు విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు సుమారు 12 గంటల సమయం తీసుకుంటుండగా వందేభారత్ రైలు సుమారు 8.30 గంటల సమయంలో గమ్యస్థానాన్ని చేరనుంది. ఈ రైలు సుమారు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించనుంది. దేశంలో అత్యంత వేగంగా నడిచే రైళ్ల జాబితాలో చేరింది. ప్రయాణికులకు రైలులోనే ఉదయం టీ, అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనాలు అందించనున్నట్టు తెలుస్తుంది. ఆహార పదార్థాలు అందించే క్రమంలో కొన్ని తేడాలు ఉండటంతో విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు, సికింద్రాబాద్ నుంచి విశాఖకు చార్జీల్లో చిన్నపాటి తేడాలు ఉన్నట్టు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. ఈ




రైలు అద్దాలతో ఏర్పాటు చేయడంతో ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరిలో రూపుదిద్దుకున్న వందేభారత్ రైలు భారత్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుపుతున్నారు. దేశంలోని మరికొన్ని రాష్ట్రాల్లో ఈ రైలును ఏర్పాటు చేసేందుకు రైల్వేశాఖ సన్నాహాలు ప్రారంభించింది. సువిశాలంగా ఉండే సీట్లు, సీట్ల ముందర భోజనం చేయడానికి, ల్యేప్‌టాప్ పెట్టుకుని పనులు నిర్వహించేందుకు అవకాశాలు కల్పించేలా చిన్నపాటి ట్రేను ఏర్పాటు చేశారు. ల్యాప్‌టాప్, సెల్ చార్జింగ్ చేసుకునేందుకు సీటు కిందనే విద్యుత్ సోకెట్‌లు ఏర్పాటు చేశారు. ఇది కొంత అసౌకర్యంగా ఉన్నప్పటికీ సాంకేతికంగా ఏర్పాటు చేసి ఉంటారని రైల్వేవర్గాలు చెబుతున్నాయి. రైలు ప్రారంభమవడానికి కొద్ది క్షణాల ముందు రైలు గేట్లు (ద్వారాలు) మూత పడతాయి. ఒకసారి గేట్లు మూతపడితే వచ్చే స్టేషన్ వరకు తెరుచుకోవడం జరగదు. అందుకే నిర్ణీత సమయాలకు ముందుగానే రైలు ఎక్కాల్సి ఉంది. సరదాగా ఎక్కి రైలు ప్రారంభమైన తర్వాత దిగిపోవచ్చన్న ఆలోచన ఎవరూ చేయరాదు. ఒకవేళ తలుపులు మూత పడితే పక్క స్టేషన్‌లో రైలు నిలిచే వరకు రైలులోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడనుంది. ఇదే పరిస్థితి మంగళవారం ఉదయం విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు మరలిన వందే భారత్‌లో ఒక వ్యక్తి ఫోటో తీసుకునేందుకు రాజమండ్రిలో రైలు ఎక్కారు, రైలు గేట్లు మూతపడటంతో చేసేది లేక ఆ వ్యక్తి విజయవాడకు వెళ్ళాల్సి వచ్చింది. ఆటోమెటిక్ లైట్లు కూడా ఏర్పాటు చేశారు. చేతితో తాకిన వెంటనే సెన్సార్స్ ఓపెన్ అవడంతో లైట్లు వెలుగుతాయి. మరోసారి తాకితే లైట్లు ఆగిపోతాయి. లగేజి ఏర్పాటు చేసేందుకు విమానం మాదిరిగానే లగేజి క్యారియర్‌ను ఏర్పాటు చేశారు. రైలు బోగీలోనే మైక్స్ ఏర్పాటు చేశారు. సిసి కెమెరాకు కూడా ఉన్నాయి. రైలు అకస్మాత్తుగా నిలిపేందుకు మిగతా 9లో

# కోడిపందాలపై పోలీసుల పంజా

**- సంక్రాంతి పండుగలో కోడిపందాలకు బ్రేక్ -రికార్డు సృష్టించిన పేట పోలీసులు - పందాలు అరికట్టడంలో పోలీసులు సక్సెస్**

పాయకరావుపేట, జనవరి 17 ప్రభాతవార్త



పాయకరావుపేటలో కోడిపందాలు జరగకుండా పోలీసులు పంజా విసరడంతో పందెంరాయుళ్ళ ఆటలు ముందుకు సాగలేదు. ప్రతిఏడాదిలాగే ఈ ఏడాది కూడా పోలీసులకళ్ళు కప్పి పందాలు ఆడేందుకు పందెంరాయుళ్ళు సిద్ధమయ్యారు. పోలీసులు ముందుగానే గతఅనుభవాలను దృష్టిలో ఉంచుకుని పందెంజరిగే ప్రాంతాలకు వెళ్ళి పందెంరాయుళ్ళకు వార్నింగ్ ఇచ్చి పందెంబరిలోనికి దిగితే కఠినశిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అయితే పందెంరాయుళ్ళు పోలీసుల మాటలను పెడచెవిన పెట్టి పందాలు యధావిదిగా ఆడేందుకు సిద్దంఅవుతున్న సమయంలో పోలీసులు పండుగమూడురోజులు మండలం అంతా చక్కర్లుకొట్టి పందాలజరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించారు. అక్కడక్కడ కోడిపందాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్న అనుమానాలు వచ్చిన చోట పోలీసులు ఆయాప్రాంతాల్లో కోడిపుంజులనుస్టషన్‌కు తీసుకువచ్చినట్లు తెలిసింది. సంక్రాంతిపండుగ వచ్చిందంటే పిఎల్‌పుంగ్రామంలో కోడిపందాలు పోలీసుల నిఘాలో సైతం పందాలు జరుగుతాయి. అదేవిధంఎంఎస్‌పేట, గుంటపల్లి, అరట్లకోట, మంగవరం, కుమారపురం, వెంకటనగరం తదితరగ్రామాల్లో కూడా పోలీసులను మభ్యపెట్టి కోడిపందాలు నిర్వహించేవారు. ఈ ఏడాదిఈ పందెంరాయుళ్ళ ఆటలను పోలీసులు సాగనివ్వలేదు. ఎక్కడికక్కడ వార్నింగ్‌లు ఇస్తూ పూర్తిస్థాయిలో కోడిపందాలు అరికట్టారు. పందాలు అరికట్టడంలో ఈసారి పోలీసులుసక్సెస్ అయ్యారనడంలో ఎటువంటి సందేహంలేదు. పందెంరాయుళ్ళు ఎమ్మెల్యేదగ్గరకుసైతం వెళ్ళి కోడిపందాలకు పర్మిషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిసింది. దీంతో ఎమ్మెల్యేపోలీసులతో మాట్లాడినప్పటికీ ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాలమేరకు తాము కోడిపందాలకు పర్మిషన్ ఇవ్వలేమని ఎమ్మెల్యేకు నిర్మొహమాటంగా పోలీసులు చెప్పడంతో ఎమ్మెల్యే సైతకోడిపందాలను ప్రోత్సహించనట్లు తెలిసింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా పోలీసులు గట్టినిఘాపెట్టి మండలం అంతా ఎడాపెడా తిరగడంతో కోడిపందాల రాయుళ్ళు సైలంట్ అయ్యారు. పండుగ తొలిరోజు కందిపూడిలో కొంతమంది పందెం ఆడేందుకు సిద్దంకాగా ఎస్ఐ జోగారావు రమేష్‌లు నిఘావేసి పట్టుకుని 9 కోడిపుంజులు 13 వేల 200 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదుచేసి ఆదిలోనే కోడిపందాలకు బ్రేక్‌వేసారు. ఇదిలాఉండగా పేకాట గుళ్ళాటలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా పండుగ సమయంలో ఇళ్ళువదిలి తాళాలు వేసి బైటకు వెళ్ళేవారు పోలీసులకు సమాచారంఅందించాలని పోలీసులు మైక్‌లద్వారా ప్రచారం చేశారు. పండుగకోస ం ఇతర ప్రాంతాలకు వెళ్ళిన కొంతమంది పోలీసుల మాటలను పెడచెవిన పెట్టారు. పోలీసులు కూడా దొంగతనాలు జరగకుండా రాత్రిసమయాల్లో పట్టణంలో అన్ని ప్రాంతాలకు దాదాపు తిరిగారు. పోలీసుల కదలికలు ఎప్పడికప్పుడు నిఘావేసి కొంతమంది దోపిడీ దొంగలు తాళాలు వేసిన పండరీపురం ప్రాంతంలో గతరోజు రాత్రి ఒక ఇంటికి తాళాలు పగలకొట్టి దొంగతనానికి పాల్పడ్డారు. సిఐ అప్పలరాజు దొంగతనానికి సంభందించిన సంఘటన స్థలానికి వెళ్ళి పూర్తివివరాలు సేకరిస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఏడాది పోలీసులు కోడిపందాలు అరికట్టడంతో పాటు పేకాటలు ఆడకుండా కఠినంగా వ్యవహరించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు బ్రేకులు వేశారు. సిఐ అప్పలరాజు ఆధ్వర ్యంలో ముగ్గురుఎస్‌లతో పాటు పోలీసులు పూర్తిస్థాయిలో మండలం అంతా తిరిగి కోడిపందాలు అరికట్టడంలో సక్సెస్ అయ్యారు.

# ఎంఎస్‌పేటలో స్థలం ఆక్రమణ

**తహాశీల్దార్ దృష్టికి తీసుకువెళ్తాం : ఇఓపిఆర్‌డి చంద్రశేఖర్**



పాయకరావుపేట రూరల్, జనవరి 17 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో మంగళవారం పెదరామభద్రపురం శివారు కొత్తూరు, ఎంఎస్‌పేట గ్రామాలలోఎస్‌డ్ల్యుపిసి షెడ్ల ల్యాండ్ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగంగా ఇఓపిఆర్‌డి చంద్రశేఖర్ సచివాలయ సిబ్బంది, సర్వేయర్‌లతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కొత్తూరులో ఉన్న 6 సెంట్ల స్థలం ఎస్‌డ్ల్యుపిసి షెడ్లకు లెవెల్‌చేస్తే సరిపోతుందని అయితే ఎంఎస్‌పేట గ్రామంలో స్థలం ఆక్రమణకు గురవ్వడంతో ఈ విషయంపై తహాశీల్ధార్ దృష్టికి సమస్య పరిష్కారం దిశగా తీసుకువెళ్ళనున్నట్టు ఇఓపిఆర్‌డి చంద్రశేఖర్ తెలియజేశారు.

# సీతంపాలెం గ్రామంలో కంటి వైద్యశిబిరం

నక్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త




డాక్టర్ వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి మండలం సీతంపాలెం గ్రామంలో మంగళవారం కంటివైద్యశిబిరం నిర్వహించారు. గొడ్డిచెర్లవైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వైద్యశిబిరంలో ఆప్తాల్మిక్ అధికారి మజ్జిగణతిరావు సుమారు 60మందికి కంటిపరీక్షలు నిర్వహించి వారిలో 12మందికి శస్త్రచికిత్సలు 48మందికి కళ్లజోళ్లు అవసరంగా గుర్తించారు. ఈ కంటివెలుగు శిబిరాల్లో శస్త్రచికిత్సలు అవసరమైన వారిని వచ్చేనెల 6వతేదీన ఆపరేషన్లుచేయుటకు విశాఖపట్నం ప్రాంతీయ నేత్రవైద్యశాలకు తరలిస్తామని డాక్టర్‌కిషోర్‌కుమార్ తెలియజేశారు.

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నక్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త

ఆర్‌బికె ద్వారా ధాన్యం కొనుగోలుకు వచ్చేనెల ఫిబ్రవరి 15 వరకే తేదీగా వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్ తెలియచేసారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మదలిచే రైతులుఅందరికీ విజ్ఞప్తిచేసారు. రైతులంతా మీ యొక్క కుప్పలు పెట్టిన వాటిని త్వరితగతిన నూర్పిళ్లుతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధర సదుపాయాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ఆర్‌బికే సిబ్బంది అందరికీ రైతులుఅందరికీ తెలియచెయ్యాలని తెలిపారు.

# కెజిహెచ్‌లో వైద్యానికి సహాయం చేస్తాం



నక్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త

ఎస్‌రాయవరం మండలం కర్రివానిపాలెంకకు చెందిన కర్రిస్వాతి తీవ్రఅనారోగ్యంతో ఉంటే విశాఖపట్నం కింగ్‌జార్జ్ హస్పటల్‌లో జాయినయ్యారు. గ్రామ మాజీ సర్పంచ్ కర్రి సూర్యనారాయణ డాక్టర్ బంగారయ్యకు సమాచారం అందించిన వెనువెంటనే సిఎస్ఆర్ బ్లాక్ ఐఆర్‌సియులో వైద్యం పొందుతున్న పేషెంట్ వద్దకు వెళ్లి డ్యూటీ డాక్టర్లతో వైద్యం వివరాలు తెలుసుకుని తగిన వైద్యం అందించాలని అవసరమైన వైద్యపరీక్షలు అన్నీ త్వరగా చేయించాలని డాక్టర్లకు చెప్పారు. పేషెంట్ బంధువులతో మాట్లాడి వారికి మనోధైర్యాన్ని కల్పించి ఏదైనా అవసరం అయితే ఫోన్‌చేస్తే అందుబాటులో ఉంటానని చెప్పారు. ఇప్పటికే అనేకమంది పేషెంట్లకు వైద్యసేవలు అందించామని ఎవరికైనా వైద్యసహాయం అవ సరమైతే 8333093121 నెంబర్‌కు ఫోన్‌చేస్తే మీకు కెజిహెచ్‌లో వైద్యసహాయం అందించేందుకు మే ము సహాయం చేస్తామని ఆయన వెంట వచ్చిన డాక్టర్ బిబిఆర్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు తెలిపారు.

# సృజనాత్మకతతోనే ఆవిష్కరణలు సాధ్యమవుతాయి

**- దర్శకుడు రాఘవేంద్రరావు**



గోపాలపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

ఏరంగా రంగంలో సృజనాత్మకతతో కూడిన పరిశో ధనలు శాశ్వతమైన ఆవిష్కరణలకు ఆదిమూలం అవు తాయని సినీ దర్శకుడు కె.రాఘవేంద్రరావు అన్నారు. స్థానిక నావికా సమర శాస్త్ర మరియు సాంకేతిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్)లోని మహాపాత్ర మానస ఆడిటోరియంలో మంగళవారం జరిగిన నాన్-కాంటాక్ట్ క్లాసిఫైడ్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగిస్తూ సినిమా ప్రేక్షకులను డిఆర్‌డిఓ లాబొరేటరీ అభివృద్ధి చేస్తున్న ఆయుధాల వినియోగాలతో పోల్చారు. దృఢమైన సాంకేతిక దృక్పథంతో డిఆర్‌డిఓ లేబొరేటరీస్ దేశానికి అత్యుత్తమ ఆధునాతన ఆయుధాలను సమకూరుస్తోందని కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు రాఘవేంద్రరావును సత్కరించారు. సదస్సులో సీనియర్ శాస్త్రవేత్తలు పివిఎస్ గణేష్ కుమార్, బివిఎస్ఎస్ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న ప్రతిభ పరీక్ష

చోడవరం, జనవరి 17, ప్రభాతవార్త

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా చోడవరం కనర్వ కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 22న ఉదయం పది నుంచి 12గంటల వరకు డాక్టర్ త్యాగరాజు చెల్లూరి మెమోరియల్ మేథ్స్ ప్రతిభా పరీక్ష పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు లెక్కలయందు తెలుగు, ఇంగ్లీషు మీడియంలో నిర్వహించనున్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులు వరుసగా రూ.5, రూ.3, రూ.2 వేలు మరియు మెమొంటోలను ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి చదువుతున్న మాత్రమే అర్హులని తెలియజేశారు. మరిన్ని వివరాలకు చెల్లూరి కృష్ణమూర్తి 9440940052 ఈ నెంబరులో సంప్రదించాలని కోరుతున్నారు.

# స్వీపర్లకు బట్టల పంపిణీ

చోడవరం, జనవరి 17, ప్రభాతవార్త



చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామ పంచా యతీలో సర్పంచ్ బొడ్డేడ రామునాయుడు సంక్రాంతి సందర్భంగా స్వీపర్లకు బట్టలు పంపిణీ చేశారు. అలాగే కనుమ రోజున స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామునాయుడు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు కష్టపడి పని చేస్తున్నారని తెలి పారు. జిల్లాలో పారిశుద్ధ్యంలో మొట్టమొదటి స్థానం మా పంచాయతీకి వచ్చే దిశగా కష్టపడి పని చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ.ప్రభాకరరావు, శ్రీను, బీబీవెంకట శివప్రసాద్, జి.గణేష్, బి.రాజుబాబు, కె.దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై గుంతలు కప్పకపోవడంతో తరుచు ప్రమాదాలు

**- రోడ్డు ప్రమాదాలకు బాధ్యత ఎవరిది- టిడిపి మండల అధ్యక్షులు చిన్నా**



పరవాడ, జనవరి17, ప్రభాతవార్త

రోడ్డులపై గుంతలు కారణంగా తరుచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటికి భాద్యులు ఎవరు అంటు మండల టిడిపి అద్యక్షులు వియ్యపు చిన్నా ప్రశ్నించారు. మంగళవారం రావాడ శివారు బొట్టవానిపాలెం వద్ద రోడ్డుపై గుంతలు పడడంతో అందులో నేవి పోలీసుకు చెందిన ఒక జీపు అచ్చుతాపురం నుండి గాజువాక వైపు వెళుతు రోడ్డుపై పడిన గుంతలో జీపు పడడంతో దాని స్టీరింగ్ విరిగి ఎదరుగా వస్తున్న ద్విచక్ర వాహణదారుని ఢీ కొనడంతో ద్విచక్ర వాహణంపై నుండి క్రింద పడిన వ్యక్తికి కాలు విరిగిందని క్షత గాత్రుడుగా మిగిలిపోయాడని అవేధన వ్యక్తం చేసారు. భాదితుడు కోలుకోవడానికి కనీసం 6నెలల సమయం పట్టనుందని అన్నారు. సంక్షేమ పధకాలతో ప్రజలను ఊరిస్తున్న ఈ ప్రభుత్వం రోడ్డులను పట్టించుకోవడం లేదని అన్నారు. రోడ్డుపై గుంతలు కప్పిఉంటే ఈ రోజు ఈ ప్రమాదం జరిగి ఉండదని అన్నారు. వెంటనే రోడ్డు రిపేర్లు చేసి రోడ్లపై గుంతలు లేకుండగా చూడాలని తాము సంభందిత అధికారులను కోరుతున్నామని అన్నారు.

# నిబంధనలను ఉల్లంఘించిన 7 బస్సులపై కేసులు నమోదు

**రూ.10వేలు వసూలు -ఈనెల 9 నుంచి 17 వరకు మొత్తం 132 కేసులు నమోదు-రూ.5.12 లక్షలు వసూలు -అధిక ఛార్జీ వసూలు చేసిన బస్సులపై కేసు నమోదు-అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు**

మాధవధార, జనవరి 17 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు కొనసాగింపుగా మంగళవారం తనిఖీ లు నిర్వహించి వివిధ రకాల నిబంధనలను ఉల్లం ఘించిన 7 బస్సులపై కేసులు నమోదు చేయడం జరి గిందని డిటిసీ రాజారత్నం తెలిపారు. నిబంధలను ఉల్లంఘించిన మొత్తం 132 బస్సులపై కేసులు నమోదు చేసి 3 బస్సులను సీజు చేయడం జరిగిందని అలాగే అధిక ఛార్జీలు వసూలు చేసిన బస్సు పై కేసు నమోదు చేశామని ఈ నెల 9 నుంచి 20 వరకు ప్రతీ రోజు కూడా ప్రైవేటు బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని దీని కోసం ప్ర త్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని అధిక ఛార్జీలు గాని ప్రైవేటు ఆపరేటర్లు వసూలు చేస్తే రవాణా శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని ఈ తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

# దివీస్ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్

భీమునిపట్నం, జనవరి 17 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాగరతీర స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా అడాప్ట్ ఏ పార ్షన్ ద్వారా భీమిలీ బీచ్‌ను దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ వారు దత్తత తీసుకుని ప్లాస్టిక్ రహిత బీచ్‌గా తీర్చి దిదుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీచ్‌లో ఏర్పాటు చేసిన సాగరమిత్రుని ద్వారా బీచ్‌లో ఉన్న ప్లాస్టిక్, గాజు వస్తువులను విడివిడిగా సేకరించి వాటిని జీవీఎంసీకి చెందిన పారిశుధ్య వాహనాలకు ఎంత మొత్తం సేకరించామో తూకం వేసి అందజేశామని గత 10 రోజులుగా సేకరించిన ప్లాస్టిక్ 52 కేజీలు, ఇతర వేస్ట్ వ్యర్థాలు 95 కేజీలు, గాజు 15 కేజీలు జీవీఎంసీ వాహనాలకు అందజేయడం జరిగిందని తెలిపారు. భీమిలీ బీచ్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు దివీస్ సంస్థ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సిబ్బంది, దివీస్ ప్రతినిధులు ఇ.నాగరాజు, పి.శేఖర్‌బాబులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో శాస్త్రీయ, జానపద నృత్యాలు

పీఎం పాలెం, జనవరి 17 ప్రభాతవార్త



శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు-2023లో భాగంగా మంగ ళవారం సాయంత్రం 6గం.కు కుశల డాన్స్ అకాడమి వారిచే ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శిం పబడినవని శిల్పారామం పరిపాలనాధికారి తెలిపారు.

# గణతంత్ర దినోత్సవం వేడుకలకు పక్కా ఏర్పాటు చేయండి




**ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ**

పాడేరు, జనవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 26వ తేదిన నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని ఐటిడిఏ పీఓ రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. ఐటిడిఏ కార్యాలయం డా.బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసుతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో స్థానిక తలారిసింగి గిరిజన సంక్షేమ ప్రభుత్వ బాలుర ఆశ్రమ పాఠశాలలో 74వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుపై శకటాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన సహకార సంస్థ, పౌర సరఫరాలు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, కాఫీ విభాగం, డిఆర్‌డిఏ, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రగతి శకటాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఐసిడిఎస్, గిరిజన సహకార సంస్థ, విడివికె, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖలు సంయుక్తంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి వివిఎస్. ప్రభాకర రావు, గిరిజన సంక్షేమ శాఖ డిడి ఐ.కొండలరావు, డిఇఓ డా.పి.రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బి ఎస్.నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్‌రావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాజవరంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు క్లినిక్

పాయకరావుపేటరూరల్, జనవరి 17 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం రాజవరం గ్రామంలో మం గళవారం గ్రామసచివాలయం వద్ద నిర్వహించిన ఫ్యా మిలీడాక్టర్ కాన్సెప్టుక్లినిక్‌లో వైద్యాధికారి పికావ్య, 104డాక్టర్ బత్తులరత్న శేఖంసంయుక్తంగా వైద్యసే వలు అందచేసారు. బిపి, షుగర్, పిట్సు, గుండెజ బ్బులు పక్షవాతం, లెప్రసీ, క్యాన్సర్, కిడ్నీ దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, జ్వరపీడితులకగర్భిణీమహిళలకు బాలింతలను పరీక్షించి రక్తపరీక్షలు నిర్వహించి మం దులు అందచేసినటుఆరోగ్యవిస్తరణాధికారి ఆర్‌జెబాలాజీసింగ్ తెలిపారు. మంచానపడిఉన్న దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తుఇండ్లకు వెళ్ళి డాక్టర్ల బృందం పరీక్షించి సూచనలు సలహాలు అందచేసినట్లు కాంట్రాక్టువాల్తు అసిస్టెంటు అలాగే మలేరియా ఇంచార్జు నోడల్ ఆఫీసర్ పిఎన్‌విఎస్ ప్రసాద్‌తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ గోసలఅమ్మాజీ, కమ్యూనిటీహెల్తు ఆఫీసర్ దుర్గారాణి, స్థానిక సచివాలయం హెల్తుసెక్ర టరీ నాగసత్యవతి, 104డిఈఓ శివలక్ష్మి, 104వాహన పైలెట్ ఎంబికెరాజు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం శరభవరం సచివాలయ పరిధిలో ఖాళీ అయిన రెండు వలంటీరు పోస్టుల భర్తీకి ఈనెల 20 తేదీ లోపు ఆన్‌లైన్‌లో అర్జీ చేసుకోవాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర తెలియజేస్తున్నారు.

# 20 తేదీ వరకు రేషన్ గడువు : ఏఎస్ఓ శ్రీహరి

రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో సంక్రాంతి సందర్భంగా ఇంటింటా వాహనాలు ద్వారా బియ్యం, కందిపప్పు, పంచదార తీసుకోని కార్డుదారులకు 20 తేదీ వరకూ గడువు పెంచినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ఆదేశాలను జారీ చేసారని రంపచోడవరం ఎయస్ఓశ్రీహరి తెలిపారు. కార్డుదారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడియస్ వారికి కూడా ఈఅవకాశం ఉందని అన్నారు.

# పేర్ల అప్పారావును పరామర్శించిన కెఎన్ఆర్

గాజువాక, జనవరి 17, ప్రభాతవార్త.



పెదగంట్యాడ నుండి గంగవరం ఆటోలో వెళ్తుండగా ప్రమాదానికి దురైన 64వ వార్డు బీజెపి మండల అధ్యక్షుడు, కల్చర్ ఫౌండేషన్ అధ్యక్షుడు పేర్ల అప్పారావును కిమ్స్ ఆసుపత్రిలో గాజువాక బీజెపి కన్వీనర్ కర్ణంరెడ్డి నర్సి ంగరావు పరామర్శించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ ఆటో ప్రమాదానికి కారణం డ్రైవర్ నిర్లక్ష్యము, అతి వేగంగా ఆటో నడపడమని అన్నారు. డ్రైవర్‌కి నెమ్మదిగా వెళ్లమని చెప్పినప్పటికీ వినకుండా అతివేగంగా వెళ్లి ఎదురుగా వస్తున్న ఆవును ఢీకొనడంతో అవు అక్కడిక్కడే మృతి చెందగా ఆటోలో ఉన్నవారంతా బయటకు తుళ్లిపోయారన్నారు. డ్రైవర్ కంటమంచ్చు కర్రయ్య, ఆటో నెంబరు ఏపీ 31టీఎఫ్ 3604గా గుర్తించారని పోలీసులు ఇతని పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# సాలాపువానిపాలెం సచివాలయంలో భీమా నగదు అందజేత



లంకెలపాలెం, జనవరి17, ప్రభాతవార్త

సాలాపువానిపాలెం సచివాలయంలో వైఎస్సార్ భీమా నగదు లబ్ధిదారులకు వైసీపీ నాయకులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ భీమా పేరిట వారి కుటుంభాలకు అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్లు సంతోష్, శ్రీను, నాయకులు అప్పలరాజు, దొరబాబు, కృష్ణ, రామకృష్ణ, నూకరాజు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# తుంగ్లాంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు



గాజువాక, జనవరి 17, ప్రభాతవార్త

ప్రతీ ఏటా సంక్రాంతిని పురస్కరించుకొని కీర్తిశేషులు కాకి కుంచారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తారు. ఈ ఏడాది కూడా గ్రామంలోని శ్రీ విజయరాఘవస్వామి ఆలయ ఆవరణ వద్ద మహిళలకు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. సుమారు 250మంది పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా సంక్రాంతి పండగను చూపే విధంగా ముగ్గులు వేశారు. మొదటి బహుమతిని నీలి సుశీలకు 10వేల రూపాయల చెక్కును అందజేశారు. రెండవ బహుమతి 5వేలు కాకి గౌరికి, మూడవ బహుమతి 2500 రూపాయలు నీలాపు యమునకు అతిధులు చేతుల మీదుగా అందజేశారు. మిగతా 15మందికి వెయ్యి రూపాయలు చొప్పున అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతీ మహిళలకు కాన్సలేషన్ బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో పప్పు రాజారావు, జి.గోపి, కె.అప్పలరెడ్డి, కె.కుంచారావు, ఎన్. సింహాచలం, కె.రామిరెడ్డి, దండు అప్పారావు, కెవి రెడ్డి, ఎన్ఎం రెడ్డి, ఎన్‌వీ అప్పారావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగ్గుల పోటీలు



గాజువాక, జనవరి 17, ప్రభాతవార్త

ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో భాగంగా జీవీఎంసీ 87వార్డు వడ్లపూడి రామాలయం వద్ద టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలో స్థానిక మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ముఖ్య అతిధిగా పాల్గొని ముగ్గులను వీక్షించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో రాజన్‌రాజు, భాగ్యలక్ష్మి, న్యాయనిర్ణేత లాయర్ జ్యోతి, గ్రామ పెద్దలు తాతనాయుడు, మడక రాజు, కె.సన్యాసిరావు, ముంది గోవింద, సుందరపు అప్పలరాజు, కృష్ణ, రాము, నూకరాజు, సూరిబాబు, రాజేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యంకు డబ్బులు ఇవ్వలేదని గడ్డి మందు తాగిన వ్యక్తి మృతి

రాజవొమ్మంగి, జనవరి 17, ప్రభాతవార్త



మద్యంకు డబ్బులు ఇవ్వలేదని గడ్డి మందు త్రాగిన వ్యక్తి వైద్యసేవలు పొందుతూ మృతి చెందాడని రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ అడిసినల్ ఎస్ఐ జాన్‌కుమార్ తెలిపారు. మృతుని కుమారుడు ఇచ్చిన పిర్యాదులో వివరాలను అడిషినల్ ఎస్ఐ వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కింద్ర గ్రామానికి చెందిన పప్పల సత్తిబాబు (57) సం. 16 తేదీ రాత్రి 10.30ని.లకు మద్యం త్రాగడానికి కుటుం బీకులను డబ్బులు అడిగాడని, ఇవ్వకపోవడంతో గడ్డి మందు త్రాగటంతో లాగరాయి పిహెచ్‌సికి తరలించారు. ప్రాధమిక చికిత్స చేసి ఏలేశ్వరం సిహెచ్‌సికి రిఫర్ చేసారు. అక్కడ నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యసేవలు పొందుతూ 17 తేదీ ఉదయం ఆరుగంటలకు మరణించినట్లు మృతుని కుమారుడు శివాజీ పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని కు టుం బీకు లకు అప్పగించామన్నారు. మృతునికి భార్య అమ్మాజీతో బాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈకా ర్యక్రమంలో అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ రాజబాబు కుటుంబీకులు పాల్గొన్నారు

# బంగారు ఆభరణాలు చోరీ



పాయకరావుపేట, జనవరి 17 ప్రభాతవార్త పాయకరావుపేట కురుమళ్ళ లేఅవుట్‌నందు నివశిస్తున్న అనసూయనూకరాజు ఇంట్లో గతరాత్రసమయంలో గుర్తుతెలియని చోరులు ఇంటి లోనికి తాళం పగలకొట్టి ప్రవేశించి బీరువాలో ఉన్నసుమారు 102గ్రాముల బంగారు ఆభరణాలు చోరీచేసినట్లు ఇచ్చిన పిర్యాదుమేరకు కేసునమోదుచేసినట్లు తెలిపారు. ఎడిషినల్ ఎస్‌పి సత్యనారాయణ ఆధ్వర్యంలో వేలిముద్రల నిపుణులచే దర్యాప్తు సాగిస్తున్నట్లు సిఐ అప్పలరాజు తెలిపారు.

# హెల్మెట్ ధారణ ప్రాణాలకు శ్రీరామరక్ష



మాధవధార, జనవరి 17 ప్రభాతవార్త

ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తలకు విధిగా హెల్మెట్ ధరించాలని అది ప్రమాద సమయాలలో ప్రాణాలను శ్రీరామరక్షలాగా కాపాడుతుందని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు అన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి విశాఖపట్నం సిటీ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేర నిరోధక అవగాహన ప్రచార కార్యక్రమం యొక్క దృశ్య శ్రవణ వాహనం ద్వారా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమాన్ని మంగళవారం ఎన్ఎడి జంక్షన్, బుచ్చిరాజుపాలెం, బాజీ జంక్షన్, ఎన్ఎస్‌టిఎల్ ఏరియాల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించే దృశ్యాలను ప్రదర్శిస్తూ ప్రజలను చైతన ం చేసే కార్యక్రమం కంచరపాలెం ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని అది ప్రమాద సమయాల్లో తలకు గాయాలు తగలకుండా చూసి ప్రాణాలను కాపాడుతుందని చెప్పారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు దిచక్ర వాహనాలు ద్వారానే అవుతున్నాయని సదరు ద్విచక్ర వాహన దారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాద సమయాల్లో తలకు గాయాలయ్యి అపస్మారక స్థితిలోనికి వెళ్లిపోయి ప్రాణాలను కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించిన వారు చాలా మంది చిన్న చిన్న గాయలతో బయట పడుతున్నారని చెప్పారు. చాలా మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తెచ్చిన వాటిని తలకు ధరించకుండా బండి హ్యాండిల్‌కి తగిలిస్తున్నారని దాని వల్ల మనకే నష్టమని అది ఆపద సమయాల్లో ఉపయోగం లేకుండా పోయి తలకు గాయాలు తగిలించుకుంటున్నారని చెప్పారు. అలాగే హెల్మెట్ ధరించినను హెల్మెట్ యొక్క క్లిప్ పెట్టుకోవడం లేదని ప్రమాద సమయంలో హెల్మెట్ తలనుంచి ఊడిపడి దూరంగా పడిపోతున్నాయని కాబట్టి తలకు హెల్మెట్‌ని విధిగా ధరించి క్లిప్పులు పెట్టుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి ఇంతకు ముందు జరిగిన ప్రమాద వీడియోలను ప్రదర్శించి వీక్షకులకు అవగాహన కలి ్పంచారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్లు విధిగా ధరించి ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలని సిఐ మళ్ల అప్పారావు, ఎయిర్‌పోర్టు ట్రాఫిక్ ఎస్ఐ జి.వాసుదేవరావులు హితబోధ చేశారు. ఈ కార్యమ్రంలో కానిస్టేబుల్ చిట్టి నాయుడు, హెచ్‌జి మోహనరావు పాల్గొన్నారు.

## గొర్లె ధర్మవరంలో ముగ్గుల పోటీలు

### కుర్చీ ఆటలు, స్లో సైకిల్ పోటీలు



విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలం గొర్లె ధర్మవరంలో గ్రామంలో మంగళవారం సీతారాముల తీర్థ మహోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొర్లె అశ్విని నూకరాజు ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీలు, కుర్చీ ఆటలు, యువకులకు స్లో సైకిల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని నూకరాజు గ్రామ పెద్దలు ప్రజలు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జగన్మోహన్‌రెడ్డి మాటల్లోనే...

### టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, జనవరి 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 98.5 శాతం నెరవేర్చామని ప్రజలను మోసం చేస్తున్నారని ముఖ్యంగా రైతులకు ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం చేయూతనందిస్తుందని ముఖ్యమంత్రి ప్రకటన మాటలకే పరిమితం అయిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. ఒకసారి ఎన్నికల వాగ్దాన పత్రాన్ని చూస్తే రైతులను ఏ విధంగా మోసం చేశారో అర్థం అవుతుందని మేనిఫెస్టోలో చెప్పింది. ఒకటి ప్రభుత్వం ఆచరిస్తుంది. మరొకటని ఆ రైతు భరోసా కింది ప్రతి రైతుకు సంవత్సరానికి 12,500అని చెప్పి రూ.7500కుదించారని రకరకాలు ఆకాంక్షలుతో 65లక్షల మంది రైతులు ఉంటే 45లక్షల మందికి రైతు భరోసా ఇస్తున్నారని ఇక కౌలు రైతులకు మొండి చెయ్యి చూపరని నాగజగదీష్ మండిపడ్డారు.ఎన్నికలలో రైతులకు సబ్సిడీగా నాలుగు రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఎగ్గొట్టి పాడి రైతులు ఉసురు తగలకు మానదని రైతులకు ఇవ్వవలసిన సబ్సిడీని కార్పొరేట్ సంస్థ అమూల్ సంస్థతో కుమ్మక్కయ్యారని ఇక వడ్డీ లేని రుణాలు వట్టి మాటే డ్రిప్ పరికరాలకు సబ్సిడీ లేదని వైయస్సార్ జలకల పేరుతో వేస్తామన్నా ప్రతి రైతు పోలంలో బోర్లు ప్రచారాలకే పరిమితమైందని వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి రైతులు మెడకు ఉరేస్తున్నారని రైతులు నుంచి ధ్యానం కొనుగోలు చేసి వారికి డబ్బులు చెల్లించడానికి చుక్కలు చూపిస్తున్నారని కొన్న ధాన్యానికి సకాలంలో చెల్లింపులు జరగడంలేదని పంటలకు కనీస మద్దతు ఇవ్వడానికి ధరల స్థిరీకరణ పేరుతో 3వేల కోట్లు నిధి ఏర్పాటు చేస్తామని జగన్‌రెడ్డి ఒక్క రూపాయి కూడా బడ్జెట్లో ఈ నాలుగు సంవత్సరాలు కేటాయించలేదనిప్రతి మండల కేంద్రంలో శీతల గిడ్డంగులు నిర్మిస్తామని చెప్పారని వ్యవసాయ ఉత్పత్తుల రవాణకు మార్కెటింగ్ సరైన రోడ్డులు లేని పరిస్థితి ఉందని అన్నారు.

## సచివాలయం కన్వీనర్లు, గృహ సారధులు, జెసిఎస్ మండల్ ఇన్‌చార్జిల సమావేశం

7వ పేజీ తరువాయి

కొట్నాన వెంకటరమణ, చీడికాడకు ఈర్లే చైతన్యను ఇన్‌చార్జిలుగా నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కరణం ధర్మశ్రీ, శాసనసభ్యులు పెట్లా ఉమాశంకర్, పెందుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అదీప్‌రాజ్, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు ఊరుకొటి అప్పారావు రీజనల్ కోఆర్డినేటర్ హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిఎంపాలెం సిఐ రామకృష్ణకు సత్కారం

విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త



పిఎంపాలెం సిఐ రామకృష్ణకు మాతృక కల్చరల్ ఆసోసియేషన్ అభినందన సత్కారం ఇచ్చి గౌరవించింది. కోవిడ్ విరామం తరువాత తమ కార్యక్రమాలను పున :ప్రారంభించిన సందర్భంగా సిఐ రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు. సిఐ రామకృష్ణ చిరు సత్కారం చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో శిల్పారామం (జాతర)లో జరిగే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేవా సంస్థ గౌరవాధ్యక్షుడు రంగస్థల కళాకారుడు గాయకుడు జెఎంఆర్ నెహ్రూ, మాతృక కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాతృక దేవి జాయింట్ సెక్రటరీ ప్రభా వెంకటరామకృష్ణ హాజరుకాగా అధ్యక్షుడు వర్రే నాంచారయ్య అమెరికా నుంచి వర్చువల్ పర్యవేక్షించారు.


## ద్విచక్ర వాహన దారులు...హెల్మెట్ ధారణ ప్రాణాలకు శ్రీరామరక్ష

మాధవధార, జనవరి 17 ప్రభాతవార్త



ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో తలకు విధిగా హెల్మెట్ ధరించాలని అది ప్రమాద సమయాలలో ప్రాణాలను శ్రీరామరక్షలాగా కాపాడుతుందని కంచరపాలెం ట్రాఫిక్ సిఐ మళ్ల అప్పారావు అన్నారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించడానికి విశాఖపట్నం సిటీ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేర నిరోధక అవగాహన ప్రచార కార్యక్రమం యొక్క దృశ్య శ్రవణ వాహనం ద్వారా ప్రజలను చైతన్య పరిచే కార్యమ్రాన్ని మంగళవారం ఎన్ఎడి జంక్షన్, బుచ్చిరాజుపాలెం, బాజీ జంక్షన్, ఎన్ఎస్‌టిఎల్ ఏరియాల్లో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించే దృశ్యాలను ప్రదర్శిస్తూ ప్రజలను చైతన ం చేసే కార్యక్రమం కంచరపాలెం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో ప్రదర్శనలు చేసి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలని అది ప్రమాద సమయాల్లో తలకు గాయాలు తగలకుండా చూసి ప్రాణాలను కాపాడుతుందని చెప్పారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు దిచక్ర వాహనాలు ద్వారానే అవుతున్నాయని సదరు ద్విచక్ర వాహన దారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాద సమయాల్లో తలకు గాయాలయ్యి అపస్మారక స్థితిలోనికి వెళ్లిపోయి ప్రాణాలను కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించిన వారు చాలా మంది చిన్న చిన్న గాయలతో బయట పడుతున్నారని చెప్పారు. చాలా మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తెచ్చిన వాటిని తలకు ధరించకుండా బండి హ్యాండిల్‌కి తగిలిస్తున్నారని దాని వల్ల మనకే నష్టమని అది ఆపద సమయాల్లో ఉపయోగం లేకుండా పోయి తలకు గాయాలు తగిలించుకుంటున్నారని చెప్పారు. అలాగే హెల్మెట్ ధరించినను హెల్మెట్ యొక్క క్లిప్ పెట్టుకోవడం లేదని ప్రమాద సమయంలో హెల్మెట్ తలనుంచి ఊడిపడి దూరంగా పడిపోతున్నాయని కాబట్టి తలకు హెల్మెట్‌ని విధిగా ధరించి క్లిప్పులు పెట్టుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి ఇంతకు ముందు జరిగిన ప్రమాద వీడియోలను ప్రదర్శించి వీక్షకులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్లు విధిగా ధరించి ప్రమాదాలకు గురి కాకుండా ఉండాలని సిఐ మళ్ల అప్పారావు, ఎయిర్‌పోర్టు ట్రాఫిక్ ఎస్ఐ జి.వాసుదేవరావులు హితబోధ చేశారు. ఈ కార్యమ్రంలో కానిస్టేబుల్ చిట్టి నాయుడు, హెచ్‌జి మోహనరావు పాల్గొన్నారు.

## ఎఐసిఆర్పిఎఫ్ సౌత్‌జోన్ రాష్ట్రాల కన్వీనర్‌గా సీతారాం నియామకం



జగదాంబ, జనవరి 17, ప్రభాతవార్త

ఆలిండియా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (ఎఐసిఆర్పిఎఫ్) సౌత్‌జోన్ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు తెలంగాణ కన్వీనర్‌గా ప్రస్తుత ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా ఉన్న గొండుసీతారాంను దేశంలోని అన్నిరాష్ట్రాల ఎఐసిఆర్ ఎఫ్ ప్రతినిధులు మంగళవారం దేశ వ్యాప్తంగా నిర్వహించిన వర్చువల్ విధాన ఎన్నికలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేశ వా ్యప్తంగా బాలల హక్కుల పరిరక్షణకు సేవలు అందిస్తున్న ఈ జాతీయ ఫోరంలో 14 రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల నుండి ఎన్నో ఏళ్ళుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయా రాష్ట్రాల 14 మంది సీనియర్ కన్వీనర్లును జాతీయ, అన్ని జోనళ్ళు రాష్ట్రాలకు కన్వీనర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు ఫోరం జాతీయ సలహాదారులైన జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంతాసిన్హా, మాజీ ఐపిఎస్ అధికారి వి.వి.లక్ష్మీనారాయణ, సుప్రీంకోరుట సీనియర్ న్యాయవాది అశోక్ అగర్వాల్, అంతర్జాతీయ స్థాయిలో బాలల హక్కుల పరిరక్షణకులు ఆర్.వెంకటరెడ్డి, డి.ప్రకాష్‌లు సారథ్యం వహించారు. సంబంధిత నియామక పత్రం అందచేసారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 22 ఏళ్ళుగా సిఆర్పిఎఫ్ తరుపున వివిధ హోదాల్లో నిర్విరామ సేవలు అందించిన సీతారాందక్షిణాది రాష్ట్రాల కన్వీనర్‌గా ఏకగ్రీవ ఎన్నికకావడం ఆయన ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఎపి నుంచి ఆయన పేరు ఒక్కటే పరిశీలనకు రావడం , ప్రతిష్టాత్మక సౌత్‌జోన్‌కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం హర్షణీయమన్నారు.సౌత్‌జోన్ రాష్ట్రాల నూతన కన్వీనర్‌గా ఎన్నికైన గొండుసీతారాం మాట్లాడుతూ తాను ఎన్నోఏళ్ళుగా ఫోరానికి అందిస్తున్న నిర్విరామ సేవలకుగాను జాతీయకమిటీ పదోన్నతిని కల్పించినట్లయ్యిందని అన్నారు.

## 26న శారద స్వర సంగమం సినీ సంగీత విభావరి

జగదాంబ, జనవరి 17,ప్రభాతవార్త

రిపబ్లిక్ డేను పురస్కరించుకుని శారద స్వర సంగమం సంగీత సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించనున్నట్టు సంస్థ వ్యవస్థాపకులు, గాయకుడులోకేష్ తెలిపారు.కళాకారులు, సంగీత సంస్థల ప్రతినిధులు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సింగన్నదొరపాలెం శ్రీమరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం

విశాఖపట్నం, జనవరి 17, ప్రభాతవార్త



కె.కోటపాడు మండలం సింగన్న దొరలపాలెం గ్రామంలో జరుగు శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థమహోత్సవం సందర్భంగా డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమం జరుగును అని కావున పరిసర గ్రామాల ప్రజలందరూ వచ్చి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యాపారవేత్త పవన్ ఆక్వాటెక్ పార్టనర్ రొంగలి సూర్యానారాయణ ఆర్థిక సహాయంతో జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో మండలస్థాయి ముగ్గులు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి విజేతలకు బహుమతులు సూర్యానారాయణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర భ్ంగా జరిగిన కార్యక్రమంలో రొంగలి సూర్యానారాయణ మాట్లాడుతూ ఈ గ్రామ ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఏకతాటిపై అందరూ ఉండి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసుకోవాలని గ్రామంలో ఉండే పేద పిల్లలకు ఉపాధి కల్పించుట కొరకు ఒక ట్రస్ట్ చేయడం జరుగుతుందని. ఈ ట్రస్ట్ ద్వారా పేదలందరికీ ఉచిత విద్య వైద్యం ఉపాధికి నావంతు సహాయ సహకారులు అందిస్తానని చెప్పారు. సూర్యానారాయణ మాట్లాడుతూ గ్రామంలో అందరూ సహకరించాలని మారిడిమాంబ అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని సూర్యనారాయణ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే బాబూరావుకు ఎంపీ సత్యవతి ఆహ్వానం



ఎస్.రాయవరం, జనవరి 17,ప్రభాతవార్త

అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ భీశెట్టి సత్యవతి ఈనెల 28న జరిగే తన కుమారుడు వివాహానికి హాజరుకావాలని పాయకరావుపేట శాసన సభ్యులు,ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ గొల్లబాబూరావుకు ఆహ్వానం పలికారు. మంగళవారం కొరుప్రోలులో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆమెకు ఎమ్మెల్యే బాబూరావు, పార్టీశ్రేణులు స్వాగతం పలికారు. అనంతరం వివాహ ఆహ్వానాన్ని ఎమ్మెల్యే బాబూరావుకు అందజేసారు. ఆమెతో పాటు డాక్టర్ మూర్తి ఉన్నారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణతో పాటు పలువురు పార్టీ నాయకులకు వివాహ ఆహ్వానాన్ని అందజేశారు.



## జగన్మోహన్‌రెడ్డి దళిత ద్రోహి

7వ పేజీ తరువాయి

పడేసారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక 11వేల ఎకరాలు ఎస్సి భూములు వెనక్కు తీసుకున్నారు. ఎస్సీ ఎస్టీల మీద అట్రాసిటీ కేసులు పెట్టిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అని అన్నారు. బలహీన వర్గాలకు వైసీపీ ప్రభుత్వం ద్రోహం చేస్తోంది. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే వైసీపీ తీసేసిన 28 పథకాలు అమలు చేస్తామని ఈ మూడునరేళ్లలో ఒక్క బ్యాక్ లాగ్ పోస్ట్ ఇవ్వలేదని మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ అన్నారు. వైసీపీ వాళ్ల మన రాష్ట్రంలోనే 29 లక్షలు మంది అంటే అసహ్యం వేస్తోంది. ఎవ్వరికి ఇచ్చారు ఎస్సి నిధులు అని చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని జయప్రదం చేద్దాం - కొప్పిశెట్టి

నక్కపల్లి,జనవరి 17,ప్రభాతవార్త



ఈనెల 19వ తేదీన మండలంలోని పెదతీనార్లలో జరిగే ఇదేమి కర్మ మన రాష్ట్రానికి నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పెదతీనార్ల శివారు దొండవాక గ్రామంలో పార్టీ గ్రామశాఖ సభ్యులతో చర్చించారు. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్వాగతం పలికేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని, ఇదేమి ఖర్మ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరినీ భాగస్వామ్యం చేసేటట్లు కృషిచేయాలన్నారు. బుధవారం నక్కపల్లి పట్టణంలో జరిగే ఎన్టీయార్ వర్ధంతి కార్యక్రమంలో ప్రతీ కార్యకర్త పాల్గొని ఘనంగా నివాళులర్పించాలని కోరారు. ఈ సమావేశంలో పిక్కి కొర్లయ్య, బొంది దేముడు, రమణ, ఆది, జగ్గ, గోవిందు తదితరులు ఉన్నారు.

## వాహనదారులకు వైద్యపరీక్షలు





నక్కపల్లి,జనవరి 17,ప్రభాతవార్త

జాతీయ రహదారిపై వాహనాలు నడిపే వాహనదారులకు ఎన్‌హెచ్‌ఏఐ బృందం మండలంలోని వేంపాడు టోల్ ప్లాజా వద్ద మంగళవారం ఉచిత వైద్యపరీక్షలు కంటిపరీక్షలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆర్‌పివి ఆధ్వర్యంలో ఆరోగ్య విషయంలో తీసుకోవాలి ్సన జాగ్రత్త చర్యలపై జాతీయ రహదారిపై అవగాహణ ర్యాలీని నిర్వహించారు. ఈ ఉచిత వైద్యశిభిరాన్ని ప్రాజెక్టు మేనేజర్ రజనీకాంత్ ఏజిఎం నూనె శ్రీనివాస్, ప్లాజామేనేజర్ డి. చిరంజీవినాయుడు, టోల్‌ప్లాజామేనేజర్ నెహేమ్యా, ఐఎంటి మేనేజర్ కె.సత్య నారాయణ, సి.హెచ్. సుబ్బారావు, కె.శివ, ఎ.ప్రేమ్‌కుమార్ తదితరుల ఆధ్వర్యంలో ఈ వైద్యపరీక్షలు నిర్వహించారు. ప్రధానంగా కంటిపరీక్షలు నిర్వహించి, పలు జాగ్రత్త చర్యలపై అవగాహణ కల్పించారు.

## చినతీనార్లలో డయేరియా - అప్రమత్తమైన వైద్య సిబ్బంది

నక్కపల్లి, జనవరి17,ప్రభాతవార్త



మండలంలోని చినతీనార్లలో వాంతులు, విరోచనాలతో మంచాన పడ్డారు. ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ ఒక్కసారిగా గ్రామంలో కొంతమంది డయేరియా బారిన పడ్డారు. తీసుకున్న ఆహారం వల్ల లేక గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంకు వల్ల అనేది పరిశీలిస్తున్నారు. డయేరియా బారిన పడినవారు ఇప్పటికే కొంతమంది ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించగా, మరికొంతమంది ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే గొడిచర్ల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్ తన వైద్యసిబ్బందిని అప్రమత్తం చేశారు. హుటాహుటిన కొంతమందిని నక్కపల్లి పిహెచ్‌సికి తరలించగా, మరికొంతమందికి గ్రామంలో ఉండి వైద్యసేవలందించారు.



ప్రధానంగా రెండురోజుల పాటు మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఇంటింటికి వెళ్లి ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రస్తుతం నిలకడగా ఉందని డాక్టర్ కిషోర్‌కుమార్ తెలిపారు. సర్పంచ్ ఎరిపల్లి ముసలయ్య, ఆశావర్కర్లతో పాటు వైద్యసిబ్బంది ఉపమాక శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ, రామకృష్ణ, త్రినాధ్ తదితరులు ఉన్నారు.

### మెరుగైన వైద్యం అందించాలి : కంబాల అమ్మోరయ్య

చినతీనార్లలో గత రెండురోజులుగా వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న కొంతమందికి మెరుగైన వైద్యం అందించాలని వైకాపా నాయకులు కంబాల అమ్మోరయ్య వైద్యులను కోరారు. ఒక్కసారిగా గ్రామంలో డయేరియా సంభవించడానికి గల కారణాలు కనుగొనాలని, జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## చూడముచ్చటగా చెత్త సంపద తయారీ కేంద్రం

### అధికారులు పరిశీలన






నక్కపల్లి,జనవరి 17,ప్రభాతవార్త

ప్రతిష్టాత్మకంగా నిర్మించిన నక్కపల్లి చెత్తనుండి సంపద తయారీ కేంద్రం చూడముచ్చటగా కనిపిస్తుంది. కార్యదర్శి పి.వి.పి. రాజశేఖర్, సర్పంచ్ నేతల జయరత్నకుమారి, ఉపసర్పంచ్ వీసం రాజు, వార్డు సభ్యులు భాగస్వామ్యంతో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మరమ్మత్తులు చేపట్టిన నక్కపల్లి చెత్తనుండి సంపద తయారీ కేంద్రం చూడముచ్చటగా కనిపిస్తుంది. ఈ కేంద్రాన్ని జిల్లా అధికారులు, డిపిఓ శిరీషారాణి శిక్షణా కేంద్రంగా ఎంపిక చేశారు. దాంతో మరింతగా ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, ఈఓపిఆర్‌డి వెంకట నారాయణ ల ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ప్రత్యేక పర్యవేక్షణలో భాగంగా అన్ని హంగులతో సిద్ధం చేశారు. మంగళవారం సిద్ధమైన చెత్త నుండి సంపద తయారీ చేసే కేంద్రాన్ని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పరిశీలించారు. ఈ కేంద్రం అనేకమందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ప్రధానంగా ఎప్పటికప్పుడు జిల్లా అధికారులు శిరీషారాణి, నాగలక్ష్మి, పర్యవేక్షించడం వల్ల వారి సూచనలు ఆధారంగా ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దడం జరిగిందని ఎండిఓ చెప్పారు. పంచాయితీ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బందిని, ఇంజనీరింగ్ సిబ్బందిని, పాలకవర్గాన్ని కార్యదర్శి పి.వి.పి.రాజశేఖర్‌ను అభినందించారు.

## వందేభారత్‌కు తునిలో ఆపాలి : వీసం నానాజీ వినతి

నక్కపల్లి, జనవరి 17, ప్రభాతవార్త



ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వందేభారత్ ట్రైన్‌ను కేంద్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా తునిలో హాల్ట్ ఇవ్వాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, బీసీ సంఘం నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ కోరారు. ప్రధాన మంత్రి మోదీ ఊహించని విధంగా అత్యాధునికి టెక్నాలజీతో ఏర్పాటు చేసిన విశాఖపట్నం - సికింద్రాబాద్, సికింద్రాబాద్ - విశాఖపట్నం మధ్య నడుపుతున్న వందేభారత్ స్పీడ్ రైలు తునిలో హాల్ట్ ఇస్తే ఎంతో ఉపయోగపడుతుందని విశాఖపట్నం నుంచి రాజమండ్రి మధ్యన 249 కిలోమీటర్లు దూరమని ఇక్కడ నుంచి తుని నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 120 కిలోమీటర్ల దూరమని రాజమండ్రి వైపు వెళ్లాలన్నా అంతే దూరమని అటువంటి విశాఖపట ్నం నుంచి రాజమండ్రి వరకు ఈ వందేభారత్ రైలుకు హాల్ట్ లేకపోవడం నిరాశ కలుగుచేస్తుందని అన్నారు. తునికి అటు చింతపల్లి, పాడేరు, నర్సీపట్నం ప్రాంతాల నుంచి అదేవిధంగా విశాఖపట్నంలో పాయకరావుపేట, యలమంచిలి ప్రాంతాల నుంచి ప్రయాణికులు పలురైళ్లలో ప్రయాణాలు కొనసాగిస్తుంటారని, అటువంటి ఈసెంటర్‌కి వందేభారత్ రైలుకు హాల్ట్ ఇస్తే ఎంతోమందికి ఉపయోగపడుతుందని నానాజీ అన్నారు. తక్షణమే జిల్లా మంత్రులు, అటు కాకినాడ ఎంపి, ఇటు అనకాపల్లి ఎంపి, అనకాపల్లి జిల్లాకు చెందినమంత్రులు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి హాల్ట్ వచ్చేటట్లు సహకరించాలని కోరారు. త్వరలో అనకాపల్లి ఎంపి డాక్టర్ బీశెట్టి సత్యవతిని, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ద్వారా కలిసి విన్నవించనున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి హాల్ట్‌కి సహకరించాలని కోరారు. వీరితో పాటు అడ్డూరి తాతాజీ ఉన్నారు.

## అంగరంగ వైభవంగా గరుడాద్రి వాసుని గిరి ప్రదక్షిణ

నక్కపల్లి, జనవరి 17 ప్రభాతవార్త

దేవాది దేవుడు ఆది మధ్యాంతరహితుడు గరుడాద్రి పర్వతంపై స్వయం వ ్యక్తంగా వేంచేసియున్న నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గల శ్రీకల్కి వెంకటేశ్వరస్వామి వారిని సోమవారం సాయంత్రం మొదలుకొని అర్ధరాత్రి వరకు రాజాధిరాజు అలంకారంలో పుణ్యకోటీ వాహనంపై అధిష్టింప జేసి గరుడాద్రి పర్వతం చుట్టూ నిర్వహించిన గిరి ప్రదక్షిణ ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. దీనిలో భాగంగా కొండపై గల మూలవిరాట్‌కు ఆలయ అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాలకృష్ణమాచార్యులు ప్రత్యేక అభిషేకాలు ప్రసాద నివేదనలు తీర్థ గోష్ఠి నిర్వహించిన తర్వాత రాత్రి వరకు భక్తులందరికీ దర్శన సౌకర్యం కల్పించారు. కొండ దిగువన గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి వారికి ఉపాయాలలోనూ దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు సల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు భాగవతం గోపాల్ ఆచార్యులు ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమంలో నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులను పుణ్యకోటి వాహనంపై అధిష్టింపచేసి రాజాధిరాజుగా అలంకరణ చేసిన తర్వాత వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడాద్రి పర్వతం చుట్టూ గిరి ప్రదక్షిణ ఉత్సవం నిర్వహించారు. అర్ధరాత్రి వరకు భక్తుల కోలాహలంతో పెద్ద ఎత్తున తీర్థం సాగింది. స్వామివారికి సమర్పించారు. కోలాటాలు తప్పెడుగులతో ఆలయ ప్రాంగణంతో మారు మ్రోగింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా నుంచే కాక ఉభయగోదావరి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అనేక వేల మంది భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కుబడులు చెల్లించారు.

## విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు మంజూరు చేయాలి

7వపేజీ తరువాయి

సదుపాయాలతో విద్యార్థులు చదువుల్లో రింత మెరుగు పడతారని అన్నారు. పిల్లల్లో ఆరుబయట ఆటలు, చలనశీలత ఆందోళన కలిగించే స్థాయిలో తగ్గిపోయినట్లు యునెస్కో నివేదికలో వెల్లడించినట్లు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. 11 నుంచి 17 సంవత్సరాల మధ్య వయసుగల పిల్లల్లో 81శాతం మంది ఒక గంట కంటే తక్కువ సమయాన్ని ఆటలకు కేటాయిస్తున్నారని అన్నారు. ఇది వారి శారీరక మానసిక, సామాజిక ఎదుగుదలపై తీవ్ర ప్రభవం చూపుతుందని అన్నారు.

## విద్యుత్ ఛార్జీలపై ప్రజాభిప్రాయ సేకరణ

7వపేజీ తరువాయి

సలహదాలు, సూచనలు అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. గత రెండేళ్ల మాదిరిగానే ఈ ఏడాది కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాలోని సమీప విద్యుత్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం (ఎస్ఈ ఈఫీస్) లేదా డివిజన్ కార్యాలయాలు (ఈఈఆఫీస్) నుంచి ఎక్కడి నుంచైనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభిప్రాయాలను తెలపొచ్చని సూచించారు. ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించేందుకు వీలుగా హెచ్‌టిటిపిఎస్://ఎన్‌క్యూబెస్ట్రీరింగ్స్.కమ్/ఏపిఈఆర్‌సిప్రబ్లిక్‌హీరింగ్ వెబ్ లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు తెలిపారు. నమూనా ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డితో పాటు సభ్యులు ఠాకూర్ రాంసింగ్, సె క్రటరీ కె రాజబాపయ్య, సీసీడీసీఎల్ సిఎండి జె పద్మజనార్దన్ రెడ్డి ఎస్పీడీసీఎల్, ఈపీడీసీఎల్ సిఎండి కె సంతోషరావు మూడువిద్యుత్‌పంపిణీ సంస్థల డైరెక్టర్లు, సూపరింటెండెండింగ్ ఇంజనీర్లు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## వందే భారత్‌కు పెరుగుతున్న ఆదరణ

7వపేజీ తరువాయి

అవసరమైన చైన్ సిస్టమ్ విధానం స్థానంలో ప్రత్యేకంగా పుస్‌టు స్టాప్ అనే బోర్డును ఏర్పాటు చేశారు. అత్యవసరం అయిన వెంటనే బటన్ నొక్కడం ద్వారా రైలులోనే సిబ్బంది సదరు వ్యక్తితో సంప్రదించే అవకాశాలు ఏర్పాటు చేశారు. ఇలా అనేక సౌకర్యాలతో వందే భారత్ రైలు ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించనుంది.

### విశాఖ నుంచి సికింద్రాబద్‌కు రైలు టైమింగ్స్

విశాఖలో ఉదయం 5.45 గంటలకు బయలుదేరనుంది.
రాజమండ్రి -07.55 గంటలకు-విజయవాడ - 10.00 గంటలకు-ఖమ్మం - 11.00 గంటలకు
-వరంగల్ - 12.05 గంటలకు -సికింద్రాబాద్ -14.15 గంటలకు చేరుతుంది.
సికింద్రాబాద్ నుంచి విశాఖకు రైలు టైమింగ్స్
సికింద్రాబాద్‌లో మధ్యాహ్నం 15.00 (03) గంటలకు
-వరంగల్ - 16.35-ఖమ్మం - 17.45-విజయవాడ - 19.00-రాజమండ్రి - 20.58
విశాఖ - 23.30 గంటలకు చేరనుంది.
విశాఖ నుంచి వివిధ స్టేషన్‌లకు ఛార్జీల వివరాలు

| | | |
|---|---|---|
| విశాఖ నుంచి రాజమండ్రి | చైర్‌కార్ రూ. - 625, | ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ - 1215 |
| విశాఖ నుంచి విజయవాడకు | చైర్‌కార్ రూ. - 960, | ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ - 1825 |
| విశాఖ నుంచి ఖమ్మంకు | చైర్‌కార్ రూ. - 1115, | ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ - 2130 |
| విశాఖ నుంచి వరంగల్‌కు | చైర్‌కార్ రూ. - 1310, | ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ - 2540 |
| విశాఖ నుంచి సికింద్రాబాద్‌కు | చైర్‌కార్ రూ. - 1720, | ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ - 3170 |

## దావోస్ గురించి విజయవాడ దావూద్ ఇబ్రహీం మాట్లాడడమా

7వపేజీ తరువాయి

అభినందించారని ఆయన చెప్పారు. ఈ ఏడాది మార్చిలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ప్రపంచంలోని పారిశ్రామిక దిగ్గజాలను ఆహ్వానించాలన్న ఉద్దేశ్యంతో జగన్మోహన్‌రెడ్డి ఉన్నారని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిన నేపథ్యంలోనే దావోస్ సదస్సుకు వెళ్లలేదని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. దావోస్ వెళ్లి తాను చాలా ఘనత సాధించానని చెప్పుకుంటున్న చంద్రబాబునాయుడు ఆ సదస్సులో మాట్లాడమని నిర్వాహకులు ఎప్పుడైనా ఆహ్వానించారు. అని అమర్నాథ్ ప్రశ్ ్నంచారు. మన రాష్ట్రం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి పక్క రాష్ట్రాలు పక్కదేశాలు కూడా మాట్లాడుకోవాలన్నది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, మన గురించి మనమే మాట్లాడుకోవాలన్నది చంద్రబాబునాయుడు ఆలోచన. దావోస్ సదస్సులో మైక్రోసాఫ్ట్ అధినేతలు కలిశానని, ఆంధ్రప్రదేశ్‌కు మైక్రోసాఫ్ట్ కంపెనీని ఏర్పాటు చేయడం లేదని ఆసంస్థ అధినేతలు చెప్పటం ఎంత సిగ్గుచేటని అమర్నాథ్ ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఐటీ రంగంలో సంస్కరణలు తీసుకవచ్చింది రాజీవ్‌గాంధీ, హైదరాబాదులో హైటెక్ సిటీకి జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేశారు. ఇవన్నీ మర్చిపోయిన చంద్రబాబునాయుడు తానే హైటెక్ సిటీ నిర్మించానని, కంప్యూటర్ కూడా తానే కనిపెట్టానని చెప్పుకోవడాన్ని చూసి రాష్ట్ర ప్రజలందరూ నవ్వుకుంటున్నారని మంత్రి అమర్నాథ్ ఎద్దేవా చేశారు. చంద్రబాబునాయుడుకి మ్యాటర్ వీక్ పబ్లిసిటీ పీక్.. అంటూ అమర్నాథ్ సెటైర్ వేశారు. చంద్రబాబునాయుడు పరిస్థితి ఇలా ఉంటే ఆయన క్యాబినెట్‌లో పనిచేసిన మరో మంత్రి దావోస్ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆహ్వానం రాలేదని రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరపడం లేదని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పందంగా ఉన్నాయని అన్నారు. దావోస్ సదస్సు గురించి విజయవాడ దావూద్ ఇబ్రహీం మాట్లాడటం దురదృష్టకరమని అన్నారు. అనేక రకాలు కేసులతో సంబంధం ఉన్న మాజీ మంత్రి తమ ప్రభుత్వం గురించి మాట్లాడే హక్కులేదని అమర్నాథ్ అన్నారు.రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై లోకేష్ శ్వేతపత్రం కోరడం దూరంగా విడ్డూరంగా వుందని మంత్రి అన్నారు. ఐదేళ్లపాటు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు తన హాయంలో ఏడాదికి 11వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు మాత్రమే తీసుకువచ్చారని కరోనా పరిస్ ్థతులను కూడా తట్టుకొని జగన్మోహన్‌రెడ్డి సంవత్సరానికి 15వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకువస్తున్నారని ఆయన వివరించారు. జగన్మోహన్‌రెడ్డి కార్యదీక్ష పట్టుదల చూసి పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని ఆయన చెప్పారు. గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సదస్సుకు ముందే రాష్ట్ర నూతన పారిశ్రామిక విధానాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి చెప్పారు. జనసేన నాయకుడు పవన్‌కళ్యాణ్ వారాహి వాహనాన్ని ప్రారంభిస్తున్న విషయమై విలేకరులు మంత్రి అమర్నాథ్‌ని ప్రశ్ ్నంచగా ఆ వాహనం మీద టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రచారాలు ప్రారంభిస్తే మంచిదని అన్నారు. ఇరు పార్టీలకు ఖర్చులు కలిసి వస్తాయి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ది భార్యభర్తల అనుబంధం అంటూ వ్యాఖ్యానించారు.



నంది పండుగ సందర్భంగా నక్కపల్లి నూకాలమ్మ ఆలయం వద్ద జరిగిన జాతర విజయవంతం కావడంతో సంఘసేవకులు నవర నూకరాజు శర్మను ఆలయకమిటీ సభ్యులు, గ్రామపెద్దలు ఘనంగా సత్కరించిన దృశ్యం. (నక్కపల్లి - ప్రభాతవార్త)

## ఎమ్మెల్యే పరామర్శ





ఎస్.రాయవరం, జనవరి 17,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని అగ్నిప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన ఈర్లె నాగేశ్వర్రావు కుటుంబాన్ని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. అగ్నిప్రమాదం విషయం తెలుసుకొని గ్రామానికి వచ్చిన ఆయన సంఘటన పరిస్థితిని అడిగి తెలుసుకొని ఓదార్చారు. 25 కేజీల బియ్యం, 5వేల రూపాయల నగదు బాధితులకు అందజేశారు. అధికారులతో మాట్లాడి, ఇళ్లు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు వైకాపా నాయకులు మాతా గురునాధరావు, పొలిశెట్టి పెద ఈశ్వరరావు, చేకూరి శ్రీరామచంద్రరాజు, అద్దేపల్లి నూకినాయుడు, మామిడి చంటి ఉన్నారు.

## ఐటీ మంత్రిని సన్మానించిన కేబుల్ ఆపరేటర్స్



**భీమునిపట్నం, జనవరి 17, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ని బి.బి.ఎ. కేబుల్ ఆపరేటర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, కార్యదర్శి కోరాడ వెంకట రమణారావు, తమ్మిన సూర్యప్రకాష్‌రావు ఆధ్వర్యంలో మంత్రిని కలిసి సన్మానం చేశారు. కేబుల్ ఆపరేటర్స్ వారి సమస్యలను ఆయనకి వివరించారు. దానికి మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యను పరిష్కరిస్తానని చెప్పడం జరిగిందన్నారు. సి.హెచ్. త్రినాధ్ రెడ్డి, కె.బంగారయ్య, వి.సూరి గోవిందరావు, కొప్పల సత్యారావు, శ్రీరాములు, చంద్ర, చంటి రాజు, అప్పారావు, మూర్తి, రమణ, జగన్ కేబుల్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యలపై ఐటీ మంత్రిని కలిసిన ఆర్ఎంపీలు

**ఆనందపురం జనవరి 17 ప్రభాతవార్త**



గ్రామీణ వైద్యుల సమస్యలపై ఆర్ఎంపీ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ సలహాదారులు డా.ఎన్.ఎల్.రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం జోషి, ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథను వారి స్వగృహంలో కలిసి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గత 40 ఏళ్ల నుంచి వారికున్న సమస్యలను, గతంలో ప్రభుత్వం వారికోసం తీసుకున్న నిర్ణయాలను, జీవో నెంబర్ 429ని క్షుణ్ణంగా వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం జోషి తెలిపారు. ఈ కలయికలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎన్ వినేశ్వరి, జోనల్ సహాయ కార్యదర్శి పచ్చి పులుసు కనకారావులు తదితరులు ఉన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పనులపై రివ్యూ కార్యక్రమం



**భీమునిపట్నం, జనవరి 17, ప్రభాతవార్త**
భీమిలి పార్టీ కార్యాలయంలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించి త్వరిత గతిన పూర్తి చేసేలా చేస్తారని అందులో భాగంగా గడప గడపకు జీవిఎంసి వార్డులలో పర్యటించినప్పుడు 1,2,3,4 వార్డులలో ప్రజలు చెప్పిన 29 పనులకు 2 కోట్ల 52 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని వీటిని నెల రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ రివ్యూ కార్యక్రమంలో వార్డు కార్పోరేటర్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్‌లు, ముఖ్య నాయకులు, జీవిఎంసి రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గంధవరం త్రిబుల్ ఐటీ విద్యార్థినికి ఆర్థిక సహాయం

**పద్మనాభం జనవరి 17 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం గంధవరం పంచాయితీ పాఠశాలలో చదువుకున్న కొత్తల సోనియా శ్రీకాకుళం త్రిబుల్ ఐటీలో సీటు సాధించినందుకు గ్రామస్తులందరూ అభినందనలు తెలిపారు. విద్యార్థిని కొత్తల సోనియా పేదరికం నుండి కష్టపడి చదువుకొని సీటు సాధించినందుకు గ్రామంలో యువకులు ఉపాధ్యాయులు ఇతర ప్రభుత్వ ఉద్యోగులు అందరూ కలిసి రూ.10వేలను విద్యార్థినికి సహాయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని కొత్తల సోనియా మరెన్నో ఉన్నత చదువులు చదివి ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి గంధవరం గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని కొనియాడారు.

## ఏజెన్సీలో ఆనందంగా సంక్రాంతి, కనుమ



**చింతపల్లి జనవరి 17 ప్రభాతవార్త**
మకర సంక్రాంతి పర్వదినం మన్య ప్రాంతంలో శోభాయమానంగా జరిగింది. గిరి గ్రామాలలో ప్రతీ లోగిలి సంక్రాంతి శోభను సంతరించుకుంది. కొత్త సంవత్సరం లో రైతులు పండించిన వ్యవసాయ పంటలు ఇళ్లకు చేరిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ జరుపుకునే పర్వదినం సంక్రాంతి, కనుమ పండగ సందర్భంగా పిండి వంటలతో ప్రతి ఇల్లు సందడిగా కనిపించింది. థింసా నృత్యాలతో గిరిజనులు ఆనందంగా పండుగను జరుపుకున్నారు.

## జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**చింతపల్లి జనవరి 17 ప్రభాతవార్త**



గిరి గ్రామాల్లో జూద క్రీడలు నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక సిఐ కె.రమేష్ అన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం గిరిజన గ్రామాల్లో నిర్వహించే గ్రామ దేవత జాతరలకు పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కాఫీ, రాజ్మా, రాగి తదితర పంటల ద్వారా వచ్చిన ఆదాయాన్ని జూద క్రీడల వల్ల ఆర్థికంగా నష్టపోతారన్నారు. ఆరుగాలం కష్టపడి సంపాదించిన దానిని కుటుంబ అవసరాలకు వినియోగించాలని ఆయన హితవు పలికారు. జూదాల వల్ల కుటుంబంలో కలహాలకు దారి తీసి కుటుంబం చిన్నాభిన్నమౌతుందన్నారు. ఎక్కడైనా కోడి పందాలు, పేకాట వంటివి నిర్వహిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## కొలపరి వైద్య శిబిరంలో సూపర్ స్పెషాలిటీ సేవలు

### ట్రినిటీ ఆసుపత్రి డైరెక్టర్లు రిక్కి గూటం, కిషోర్



**చింతపల్లి జనవరి 17 ప్రభాతవార్త**
మండలంలోని కొమ్మంగి పంచాయితీ కొలపరి గ్రామంలో మంగళవారం కాకినాడకు చెందిన ట్రినిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ట్రినిటీ ఆసుపత్రి డైరెక్టర్లు రిక్కి, గూటం, కిషోర్‌ల సహాయ, సహకారాలతో చర్చ్ ఆఫ్ క్రైస్ట్ కో-ఆర్డినేటర్ బ్రదర్ బిసి క్యాంప్ బెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. కొమ్మంగి పంచాయితీ కొలపరి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యులు, గిరిజనులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ట్రినిటీ ఆసుపత్రి డైరెక్టర్లు రిక్కి, గూటం, కిషోర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా అందిస్తున్న సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను మన్య ప్రాంతంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ట్రినిటీ ఆసుపత్రి ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలను అందిపుచ్చుకొని అందరూ ఆరోగ్యవంతులుగా జీవించాలని అన్నారు. సేవా దృక్పథంతో నిర్వహిస్తున్న ఇటువంటి వైద్య శిబిరాలను మరిన్ని నిర్వహిస్తామని మెరుగైన వైద్యం అవసరమైన రోగులను సొంత ఖర్చులతో కాకినాడ తీసుకువెళ్లి అవసరమైన చికిత్సలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి సదవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ట్రినిటీ ఆసుపత్రి వైద్యులు విజయ్ మోహన్, మురళీ, భరత్, సచివాలయం ఏఎన్ఎంలు జ్యోతి, సత్యవతి, సిహెచ్ కాంతమ్మ, సాటుకూరి సత్యవతి, వివిధ రుగ్మతలతో బాధపడుతున్న గిరిజనులు, కొలపరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## గాయపడిన రవి కిరణ్ చికిత్సకు ఆర్థికంగా సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

### చింతపల్లి మండల వాలంటీర్ల సంఘ అధ్యక్షుడు పరమేష్



**చింతపల్లి, జనవరి 17 ప్రభాతవార్త**
అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలో ఆదివారం చోటు చేసుకున్న ద్విచక్ర వాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తాజంగి గ్రామ సచివాలయ వాలంటీర్ బుల్లాబు రవికిరణ్ చికిత్స నిమిత్తం స్పందించిన పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ పోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, ప్రతీ వాలంటీర్లు, స్పందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చింతపల్లి మండల వాలంటీర్ల సంఘం అధ్యక్షుడు వేములపూడి పరమేష్ మంగళవారం తెలిపారు. మండలంలోని తాజంగి గ్రామ సచివాలయ పరిధిలో వాలంటీర్‌గా పని చేస్తూ 50 కుటుంబాలకు సేవలందిస్తున్న యువకుడు రవికిరణ్ తాజంగి నుండి బలబద్రం వెళ్తుండగా మార్గ మధ్యంలో ప్రమాదం సంభవించి తీవ్రంగా గాయపడి ప్రస్తుతం విశాఖలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న రవి కిరణ్ పరిస్థితి విషమంగా ఉన్న నేపథ్యంలో మరింత మెరుగైన చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం కొరకు అభ్యర్థించగా స్పందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా వాలంటీర్ వ్యవస్థ తరుపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఆయన వివరించారు.

## టీడీపీ సీనియర్ నాయకులు పరామర్శించిన మాజీ మంత్రి కిడారి



**పాడేరు, జనవరి17,ప్రభాతవార్త**
అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం సంతారి గ్రామంలో మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ టీడీపీ సీనియర్ నాయకులు టమికే నూకరాజు ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సంతరి గ్రామానికి చేరుకుని పరామర్శించిన అనంతరం ధైర్యంగా ఉండాలని ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకు రావాలని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి వెంట టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెమికల్ ట్యాంకర్ బోల్తా



**పాడేరు, జనవరి 17 ప్రభాతవార్త**
పాడేరు ఘాట్‌లో రాజాపురం వద్ద కెమికల్ ట్యాంకర్ బోల్తా పడి రోడ్డుపై భారీగా కెమికల్ పేరుకుపోయింది. పొగ మంచు కారణంగా రోడ్డు కనబడకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ వాహనం ఢిల్లీ నుండి విశాఖ వెళ్తున్న ట్యాంకర్‌గా గుర్తించినట్లు తెలిపారు. డ్రైవర్ సహా ఇద్దరికి గాయాలు అయినట్టు సమాచారం. స్థానికులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఘటనాస్థలం వద్దకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 18న సీతమ్మధార తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**విశాఖపట్నం, జనవరి 17 ప్రభాతవార్త**
విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం బుధవారం 18న ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 33/11కేవీ నక్కవానిపాలెం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు చేయు నిమిత్తం ఉదయం 8గం.ల నుండి 10గం. వరకు గురుద్వారా ఏరియా, ఏరియా, పి అండ్ టి కాలనీ ఏరియా, సీతమ్మధార ఏరియా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని జోన్-1 ఈఈ జి.సత్యనారాయణ తెలిపారు.

## ఎడ్ల వీధి గడప గడపకు మన ప్రభుత్వానికి అపూర్వ స్పందన




**చోడవరం జనవరి 17 ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చోడవరం పట్టణం మూడో సచివాలయ పరిధిలో గల ఎడ్ల వీధిలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి అపూర్వ స్పందన లభించింది. స్థానిక వార్డు సభ్యురాలు ఓరుగంటి నాగమణి నెహ్రూ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోను ఆయనకు అపూర్వ స్వాగతం లభించింది. ప్రజల సమస్యలు వింటూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరోపక్క ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వాటి కరపత్రం అందజేస్తూ గడిచిన మూడేళ్ల కాలంలో ప్రతిగడపకు చేకూరాలని వివరించారు. రానున్న రోజుల్లో కూడా మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరగాలంటే మరల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని దీవించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎడ్లవీధిలో వైసిపి నాయకుడు ఓరుగంటి నెహ్రూ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. ఇందుకు సంబంధించి కావలసిన నిధులను కూడా మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి నూకలమ్మ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వైసిపి నాయకులు బి.సూర్యనారాయణ, దేవరపల్లి సత్య, డాక్టర్ బండారు సత్యనారాయణమూర్తి, ఈశ్వరరావు త్రినాధ్ స్థానిక వైసిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ యోగా కళా సిరి అవార్డ్స్‌కు దరఖాస్తు చేసుకోండి

**చోడవరం జనవరి 17 ప్రభాతవార్త**



ఈనెల 27,28,29 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం బెంగళూరు శివజ్యోతి యోగ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ యోగకళ సిరి అవార్డుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఏపీ రాష్ట్ర యోగ ఇన్‌చార్జి పుల్లటి సతీష్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ యోగా ఉత్సవంలో భాగంగా 8సం.ల నుండి 80 వరకు యోగ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులైన స్త్రీలు, పురుషులు పెద్దవారు వరకు ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరిలో యోగపై అవగాహన కల్పించి అందరూ ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని ఆలోచనతో ఈ అవార్డ్సును ఇస్తున్నట్లు తెలియజేస్తూ అవకాశాన్ని రాష్ట్రంలో ఉన్న యోగ క్రీడాకారులు అందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ కోరారు.



## ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

### పాల్గొన్న వారి అందరికీ ప్రోత్సాహక బహుమతులు

**మాడుగుల, జనవరి 17 ప్రభాతవార్త**
కనుమ పండుగ సందర్భంగా ముగ్గులు, ఉట్టుకొట్టుట పోటీలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆర్వై అగ్రహారం గ్రామంలో రామాలయం ప్రాంగణంలో శ్రీరామ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 18 మంది మహిళలు, ఉట్టుకుట్టులో అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మొదటి బహుమతి తామరపల్లి శ్రావణి, రెండవ బహుమతి బండారు సుహాసిని, మూడవ బహుమతి వై.నాగమణి, నాలుగో బహుమతి రెడ్డి భవ్యశ్రీ, సొంతం చేసుకోగా మిగిలిన 14 మందికి ప్రోత్సాహక బహుమతులు న్యాయ నిర్ణేతలు యడ్ల అప్పారావు మాస్టారు, బోని అప్పలనాయుడు, పిఈటి యడ్ల రామకృష్ణ నాగిరెడ్డి గొంగలయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కన్నూరు లక్ష్మి నాగభూషణం ఎంపీటీసీ యడ్ల పైడిం నాయుడు మండ శ్రీనివాసరావు బోని సత్యనారాయణమూర్తి మండ మల్లికార్జునరావు యడ్ల పోతిబాబు గవిరెడ్డి ముత్యాల నాయుడు యాళ్ల శ్రీను శ్రీరామ యువజన సేవా సంఘ అధ్యక్షులు యడ్ల నరేష్ సంఘ సభ్యులుతోపాటు అధిక సంఖ్యలో మహిళలు యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు సుదేవ్ ఎంపిక

**మాడుగుల, జనవరి 17 ప్రభాతవార్త**



మాడుల నియోజకవర్గ పరిధిలో గల కే.కోటపాడు మండలంలో ఎ.కోడూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ లెక్కల మల్లేశ్వర రావు కుటుంబానికి చెందిన, లెక్కల సాత్విక్ సుదేవ్ (3వతరగతి) గత ఏడాది నవంబరు 30న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్, వోల్గా ఆర్చరీ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ (అండర్-9) రికర్వ్ విభాగంలో ఉమ్మడి విశాఖ జిల్లా నుండి పాల్గొని రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఈ నెల 13,14,15 తేదీలలో విజయవాడలో వెలగపూడి రామకృష్ణ సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఎన్.టి.పి.సి, ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, వోల్గా అర్చరీ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన జాతీయస్థాయిలో ఆర్చరీ (అండర్-9) రికర్వ్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ టీం తరపున పాల్గొని తమిళనాడు బాయ్స్ టీంపై గెలిచి కాంస్యం పతకం సాధించారు. మరలా ఇవే పోటీలలో మిక్స్డ్ (బాలురు, బాలికలు) విభాగంలో ఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ టీంతో తలపడి రజిత పతకం సాధించాడు. సుదేవ్ ఐదేళ్ల వయస్సు నుండి శిక్షణ పొందుతున్నాడు. ఆరేళ్ల వయసులోనే మొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీల్లో మూడవ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొన్నాడు.

## డాక్టరేట్ పొందిన చెట్టి ప్రవీణ్ కుమార్, శ్రీనివాసరావుకు సర్పంచ్ సన్మానం

**ముంచంగిపుట్టు, జనవరి 17 ప్రభాతవార్త**



ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా గ్రామంలో ఆంధ్ర యూనివర్సిటీలో చెట్టి శ్రీనివాసరావు పివిటిజి స్థితిగతులను అధ్యయనం చేసినందుకు, చెట్టి ప్రవీణ్ కుమార్ వ్యవసాయ పరిస్థితులపై అధ్యయనం చేసి విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పొందినందుకు దారెల సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి గ్రామ అంబేద్కర్ అభ్యుదయ సంఘం సభ్యులు గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ గిరిజన ప్రాంతం నుండి ఒక ప్రొఫెషన్ మీద ఇలా అధ్యయనం చేసి పివిటిజి స్థితిగతులు, వ్యవసాయం మీద అధ్యయనం చేసి డాక్టరేట్ సంపాదించడం దారేల గ్రామానికి గ్రామ ప్రజలకు ఎంతో గర్వకారణమని మట్టిలో మాణిక్యాలు అంటే నిదర్శనం ఇదేనని సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు. ఎంపిటీసీ పాంగి మల్లికార్జున, గ్రామ నాయుడు పాంగి వైకుంఠం, పెద్దలు గ్రామ అంబేద్కర్ అభ్యుదయ సంఘం సభ్యులు అడికటియ రామకృష్ణ, రెంప లక్ష్మణరావు, నీలకంఠం, పాంగి దేవేంద్రుడు, చెట్టి భాస్కరరావు, గడుతుల ఈశ్వరరావు, చెట్టి వైకుంఠం, వెంకటరమణ, అడికటియ ఈశ్వరరావు, మనోజ్, సిద్ధార్థ పాల్గొన్నారు.



## నేడు నందమూరి తారక రామారావు వర్ధంతి

**చోడవరం, జనవరి 17 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు బుధవారం ఉదయం 9గం.కు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరుగుతుందని తెలిపారు. నాలుగు మండలాల తెలుగు యువత చోడవరం బుచ్చయ్యపేట రావికమతం రోలుగుంట మండలాల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య కార్యకర్తలు సర్పంచులు ఎంపిటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు అందరూ పాల్గొని రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

## వృద్ధులకు రగ్గులు పంపిణీ

### పాల్గొన్న దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి

**ముంచంగిపుట్టు, జనవరి 17 ప్రభాతవార్త**



ముంచింగిపుట్టు మండలం దారేలా పంచాయితీ వృద్ధులకు దారేలా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి రగ్గులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగస్వామి మాట్లాడుతూ పండుగ సందర్భంగా వృద్ధులకు రగ్గులు పంపిణీ చెయ్యటం చాలా ఆనందంగా ఉందని అయితే దురదృష్టకరం ఏమిటంటే కొంతమంది వృద్ధులకు పెన్షన్ లేకపోవటం చాలా దురదృష్టకరమని ప్రభుత్వం వెంటనే స్పందించి పెన్షన్ ఆగిపోయిన వృద్ధులు అందరికి పెన్షన్ ఇచ్చేవిధంగా చర్యతీసుకోవాలని అప్పుడే వృద్ధులకు నిజమైన సంక్రాంతి పండుగ అని సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో చవిటియా గోపాలం, ఆడికిటియా బాబీ, చెట్టి నిర్మల, చెండా సుదీర్‌కుమార్, మోహన్, సమారెడ్డి ఆనంద రావు, తదితరులు పాల్గొన్నారు.

## దారెల సర్పంచ్, ఎంపీటీసీకు సన్మానం



**ముంచంగిపుట్టు, జనవరి 17 ప్రభాతవార్త**
ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయితీ కేంద్రంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా గ్రామ అంబేద్కర్ అభ్యుదయ సంఘం సభ్యులు ఉద్యోగస్తులు దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, స్థానిక ఎంపీటీసీ పాంగి మల్లికార్జున్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ గ్రామస్తులు ఉద్యోగస్తులు అంబేద్కర్ అభ్యుదయ సంఘం సభ్యులు సన్మానించడం చాలా ఆనందంగా ఉందని ప్రజలకు సేవ చేయాలనే దృక్పదం ఇంకా బలపడుతుందని అన్నారు. గ్రామ నాయుడు పాంగి వైకుంఠం, పెద్దలు గ్రామ అంబేద్కర్ అభ్యుదయ సంఘం సభ్యులు అడికటియ రామకృష్ణ, రెంప లక్ష్మణ రావు, నీలకంఠం, పాంగి దేవేంద్రుడు, చెట్టి భాస్కరరావు, గడుతుల ఈశ్వరరావు, చెట్టి వైకుంఠం, వెంకటరమణ, అడికటియ ఈశ్వరరావు, మనోజ్, సిద్ధార్థ పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు

**ముంచంగిపుట్టు, జనవరి 17 ప్రభాతవార్త**



మండలంలో కించాయిపుట్ పంచాయితీ మినుములపుట్టు గ్రామంలో చివరి రోజు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ ముగింపు సందర్భంగా సొలగం ప్రసన్న కుమార్ మాస్టారు ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలతో పాటు డ్యాన్స్ పోటీలను గ్రామస్తులు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు పాల్గొని వారి వారి నైపుణ్యాలతో చూపరులను ఆకర్షించే విధంగా వివిధ రంగులతో వివిధ రూపాల్లో ముగ్గులు వేశారు. స్థానిక గిరిజన యువతీ యువకులు చేసిన డాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. డ్యాన్స్ పోటీలు సైతం ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. ముగ్గుల పోటీల్లో పాంగి కల్యాణి ప్రథమ స్థానంలో నిలిచి మొదటి బహుమతిని గెలుచుకోగా, జర్రెల ధనలక్ష్మి ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. డ్యాన్స్ పోటీల్లో సైతం పలువురు యువతి, యువకులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొంది బహుమతులు కైవసం చేసుకున్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి అదే రోజు రాత్రి గ్రామ పెద్దలు చేతులు మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. పోటీలు నిర్వహించేందుకు కృషి చేసిన ప్రసన్న కుమార్ మాస్టారుకు గ్రామస్తులంతా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కిముడు గాసిరావు, గ్రామ నాయుడు సొలగం హనుమంతరావు, గ్రామ పెద్దలు వనుగు క్రిబాబు, వి.ధర్మారావు, ఎస్.నాగభూషణం, ఎస్.నర్సింగరావు, కె.రామారావు, గ్రామస్తులు కె.బానుమూర్తి, జె.కృష్ణరావు, ఎస్.రమేష్, ఎస్.భాస్కర్, దొన్నో, ప్రవీణ్‌లతో అధిక సంఖ్యలో గ్రామ యువతి యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో ముఖాముఖి సమావేశం



**ముంచంగిపుట్టు, జనవరి 17 ప్రభాతవార్త**
లక్ష్మీపురం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రామ పంచాయితీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ అధ్యక్షతన విద్యార్థులతో రెండోవ ముఖాముఖి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ మండలంలో అత్యంత మూల ప్రాంతమైన పంచాయితీ అని గ్రామాల్లో కూడా విద్య, వైద్యం, ఆర్థికంగా వెనకబడి ఉన్నామని బాల్యవివాహాలు ఇప్పటికీ జరుగుతున్నాయని ఇవి అన్ని పరిష్కారం కావాలంటే విద్యపరంగా అభివృద్ధి చెందాలని అందుకు బడి మానకుండా చదువుకొని ఉన్నత స్థాయిలో ముందుకెళ్లాలని కోరుతున్నానన్నారు. తద్వారా మన గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇందులో పాల్గొన్న పంచాయితీ పెద్దలు వి.సాదురం, కే.ఆనంద్, కే.హరి, కే.కగుపతి, తిరుపతి, వివిధ అంశాలపై మాట్లాడుతూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి నాయకులు బి.విక్రమ్, కే.నవీన్, జి.ఆనంద్, కే.చంద్రుబాబు, రాజయ్య, పురుషోత్తం, కుమారి, చిలకమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతకాయల సన్యాసిపాత్రుడు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**నర్సీపట్నం జనవరి 17 ప్రభాతవార్త**



నర్సీపట్నం మున్సిపాలిటీ వెలమవీధి రామాలయం వద్ద వైసిపి నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో యువతులు, మహిళలు ఆసక్తిగా పాల్గొని రంగురంగుల రంగవల్లికలను వేశారు. ఈ ముగ్గులను స్వయంగా సన్యాసిపాత్రుడు పరిశీలించారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేయాలి : సిఐటియు



**జి.మాడుగుల, జనవరి 17 ప్రభాతవార్త**
గ్రామ ఆచారం ప్రకారం 17 తేదీ నుంచి సంక్రాంతి పండుగ జరుగుతుందని మంగళవారం జి.మాడుగుల మండలం పొత్తడి గొంది గ్రామంలో భోగి మంటలు పెట్టడం జరిగిందని సిఐటియు సభ్యులు పేర్కొన్నారు. హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతులు, జీఓ నెం.1ను రద్దు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో భోగి మంటలలో అనుమతి, జీఓ కాపీలు దగ్ధం చేశామని అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గ్రీన్ ఎనర్జీ పేరుతో 15 వేల ఎకరాల పచ్చటి అడవిని, రిజర్వ్ ఫారెస్టును కార్పొరేట్ సంస్థ ఆదాని, అంబానీ ఎలక్ట్రికల్ లిమిడేట్‌కి హైడ్రోపవర్ ప్రాజెక్ట్ పేరుతో అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ భోగి మంటలో అనుమతి కాపీలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల నాయకులు వి.మహేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదాని, గ్రీన్ ఎనర్జీకి సుమారు 75 వేల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కట్టబెడుతుందని, ఉద్యోగం ఉపాధి కల్పిస్తామని మాయమాటలు చెపుతున్నారే తప్ప నేటికి ఆదాని, కంపెనీ గత ఎనిమిదేళ్ళలో రెండు లక్షల పది వేల ఎకరాల భూమిని రాష్ట్రంలో పొందినప్పటికీ నేటికి పరిశ్రమలు ఎక్కడ ప్రారంభించడం లేదని, ఉపాధి కల్పించడం లేదని అదే పరిస్థితి నేడు ఆదివాసీ గిరిజన ప్రాంతంలో వస్తుందన్నారు. అడవి మొత్తం ధ్వంజం చేసే విధానం, తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకునే విధంగా, అడవి నాశనం చేయడానికి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రని, కార్పొరేట్ సంస్థ చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటా మన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీచేసిన జీఓ ఎంఎస్ నెం.1 తక్షణమే రద్దు చేయాలని జాతీయ రాష్ట్ర పంచాయితీ రహదారిలో నిరసనలు సభలు ర్యాలీలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం తీవ్రతరం చేయడం కోసం జీఓ నెం.1 తీసుకొచ్చిందని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొండబాబు, శ్రీను, పండన, బాలరాజు, రత్నాలమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాలు సజావుగా సాగాలి



జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాల భద్రతపై జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో పాల్గొన్న డిజిపి అంజనీకుమార్. చిత్రంలో పలువురు సీనియర్ పోలీసు అధికారులున్నారు.

● భద్రతపై ఉన్నతస్థాయి సమావేశంలో డిజిపి అంజనీకుమార్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో జనవరి 28 నుంచి జూన్ 17వ తేదీ మధ్యలో జరగనున్న జి-20 వర్కింగ్ గ్రూపు సమావేశాల భద్రతపై డిజిపి అంజనీకుమార్ మంగళవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ పోలీసు ఉన్నతాధికారులతోపాటు పౌర విమానయాన సంస్థ, ప్రాంతీయ పాస్‌పోర్టు విభాగం, ఎన్‌డిఆర్ఎస్, ఎస్ఆర్‌డిఎస్, సిఐఎస్ఎఫ్, ఎస్ఎస్‌జి తదితర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ ప్రపంచంలో మూడింట రెండో వంతు జనాభాను కలిగివుండి, 85 శాతం జిడిపి, 75 శాతం గ్లోబల్ వాణిజ్యం కలిగివున్న 29 దేశాలు సభ్యులుగా వున్న జి 20 దేశాల అధినేతలు సమావేశమయ్యే అత్యున్నత సమావేశం వచ్చే సెప్టెంబర్‌లో ప్రధాని నేతృత్వంలో జరగనుందని వెల్లడించారు. ఈ సమావేశానికి ముందస్తుగా దేశంలోని 56 నగరాలలో 215 వర్కింగ్ గ్రూపు సమావేశాలు నిర్వహిస్తున్నారని, ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆరు సమావేశాలు జరగనున్నాయని ఆయన తెలిపారు.

జనవరి 28న మొదటి సమావేశం జరగనుండగా మార్చి ఆరు, ఏడు, ఏప్రిల్ 26, 27, 28, జూన్ 7, 8, 9, 15, 16, 17లలో తదుపరి సమావేశాలు జరగనున్నాయని ఆయన తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఈ సమావేశాలు జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. ఈ సమావేశాలు సజావుగా సాగేందుకు భద్రతా పరంగా అవాంతరాలు లేకుండా చూసేందుకు పోలీసు, పౌర, ఇతర విభాగాల మధ్య సమన్వ యం ఎంతో అవసరమని ఆయన అన్నారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ఉన్నతస్థాయి ప్రతినిధులు నగరంలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించే వీలుందని, ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల లో భద్రతను కట్టుదిట్టంగా చేబట్టాలని డిజిపి కోరారు. ఇందుకోసం అంతర్గత వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలని డిజిపి తెలిపారు. ఈ సమావేశాలకు హాజరయ్యే ప్రతీ ఒక్కరి వ్యక్తిగత వివరాలను పూర్తిగా పరిశీలించాలని డిజిపి సూచించారు.

ముఖ్యంగా విమానాశ్రయం, ప్రతినిధులు బస చేసే హోటళ్లు, సమావేశాలు జరిగే ప్రాంతాలలో పటిష్ట బం దోబస్తు చేబట్టాలని హైదరాబాద్, సైబరాబాద్ కమిషనర్లను డిజిపి ఆదేశించారు. విమానాశ్రయంతో పాటు నగరంలో ఇందుకోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని డిజిపి కోరారు. ఈ సమావేశంలో అదనపు డిజిలు అభిలాష్ బిస్త్, సంజయ్ కుమార్ జైన్, స్వాతి లక్రా, విజయ్ కుమార్, నాగిరె డ్డి, సైబరాబాద్ కొత్వాల్ స్టీఫెన్ రవీంద్ర, సిటీ అదనపు సిపి (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్, డిఐ జి తఫ్సీర్ ఇక్బాల్, సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబుతో పాటు కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారి సంబల్ దేవ్, శంషాబాద్ విమానాశ్రయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ భారత్ కందార్, పాస్‌పోర్టు విభా గం డిప్యూటీ అధికారి ఇందు భూషణ్, ఎస్ఎస్‌జి కల్నల్ అలోక్ బిస్త్, జిఎడి ప్రోటోకాల్ అధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆసఫ్‌జాహి సమాధుల వద్ద

# ఎనిమిదో నిజాం రాజు ముకర్రంజా అంత్యక్రియలు

**హైదరాబాద్ (చార్మినార్), జనవరి 17, ప్రభాతవార్త :** హైదరాబాద్ సంస్థానం చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ మనవడు ఆజమ్‌జా దుర్రె షెహవార్ వారి దంపతులు కుమారుడు నవాబ్‌మీర్ బర్కత్ అలీఖాన్ వాలాషన్ ముకర్రం జా బహదూర్ అంత్య క్రియలు బుధవారం చారిత్రక మక్కామసీదులో ఉన్న ఆసఫ్ జాహి సమాధుల వద్ద జరగనున్నాయి. అంత్యక్రియలకు సంబధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. టర్కీలోని ఇస్తాంబుల్‌లో జనవరి 14వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో ము కర్రం జా బహ దూర్ కన్నుమూసారు. కాగా ముకర్రం జా బహదూర్ పార్థి దేహం మంగళవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ప్రత్యేక విమానం ద్వారా టర్కీ నుంచి నగరానికి చేరుకుంది. ఎనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీ వాలాషన్ ముకర్రం జా బహదూర్‌కు పట్టాభిషేకం జరిగిన ప్రదేశంలోనే ముకర్రంజా పార్థివ దేహాన్ని చౌమహల్లా ప్యాలెస్‌లో ఉంచారు. ముకర్రం జా బహదూర్ అంత్య క్రియ ఏర్పాట్లను ప్రిన్సెస్ ఎస్రా అధికారులతో కలిసి సమావేశం అయ్యారు. ప్రజల సందర్శనార్థం ముకర్రం జా భౌతిక కాయాన్ని చార్మినార్ సమీంలోని చారిత్రక చౌమహల్లా ప్యాలెలో బుధవారం ఉదయం ఎనిమిది గంటలు నుంచి మధ్యాహ్నాం ఒంటి గంట వరకు ఉంచనున్నారు. అధిక సంఖ్యలో ప్రజలు చౌమహల్లా ప్యాలెస్‌కు రానున్నందున పెద్ద ఎత్తున భారికేట్లు ఏర్పాటు చేశారు. చారిత్రక మకా ్కమసీదులో బుధవారం మధ్యాహ్నాం ప్రత్యేక ప్రార్థనలు జరిగిన అనంతరం మక్కామసీదు ఆవరణలో ఉన్న ఆసఫ్ జాహి సమాధుల వద్ద ముకర్రం జా బహదూర్ కోరిక మేరకు తండ్రి సమాధి పక్కనే ముకర్రంజా పార్థివ దేహాన్ని ఖననం చేయనున్నారు. ఇప్పటికే అంత్యక్రియలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఆసఫ్‌జాహి సమాధుల వద్ద పూర్తి చేశారు. కాగా ఏనిమిదివ నిజాం నవాబ్ మీర్ బర్కత్ అలీఖాన్ వాలాషన్ ముకర్రంజా బహదూర్ పార్థివ దేహం చౌమహల్లా ప్యాలెస్‌కు చేరకోవటంతో పరిసర ప్రాం తాలలో దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# వైరస్ బారిన మామిడి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో మామిడి తోటలకు వైరస్ వ్యాపిస్తోంది. దీంతో మామిడి చెట్లపై పూత లేకపోవడం, కాస్తో కూస్తో ఉన్న పూత రాలిపోవడంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది. రాష్ట్రం మొత్తం మీద దాదాపు 4.20 లక్షల ఎకరాల్లో మామిడి తోటలు ఉన్నాయి. బంగినపల్లి, చిన్న రసాలు, తోతాపురి, తెల్ల గులాబీ, పెద్ద రసాలు, సువర్ణరేఖ తదితర రకాలు ఉన్నాయి. ప్రస్తుత వాతావరణ ప్రభావం, మంచు కారణంగా ఇప్పటికే మమాడి తోటలకు 15 శాతం కూడా పూత రాలేదు. దీనికితోడు మామిడి చెట్లకు తామర పురుగు వైరస్ వ్యాపించడంతో పూత రావడం లేదని వాపోతున్నారు. అంతేకాకుండా అంతంత మాత్రంగా ఉన్న పూత కూడా రాలిపోతుందని చెబుతున్నారు. పూత మొత్తం రాలిపోతో ఇక దిగుబడి ఎలా వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తెగుళ్ల బారిన వరి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలో యాసంగి సాగు జోరుగా సాగుతుండగా, మరోపక్క ఆదిలోనే వరి చేలుకు తెగుళ్ల బారిన పడుతున్నాయి. కూలీల కొరత ఉండటంతో బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల నుండి రప్పించి వారితో వరి నాట్లు పూర్తి చేసుకుంటున్నారు. అయితే నాట్లు పూర్తవుతున్న క్రమంలో వరి చేలను మొగి పురుగు దెబ్బతీస్తోందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాట్లు వేసిన వారంలోనే తెగుళ్ల బారిన పడుతున్నాయని వాపోతున్నారు. గతంలో వరి పొట్ట దశలో తెగుళ్ల భయం ఉండేదని, ఇప్పుడు మొదట్లోనే రావడం మింగుడు పడటం లేదు. మరోవైపు దోమపోటు, ఇతర తెగుళ్ల ఆశిస్తాయనే ఆందోళనలు కూడా రైతులను వెంటాడుతున్నాయి. పంట మార్పిడి లేకపోవడం, వాతావరణంలో వస్తున్న మార్పులతోనే తెగుళ్లనపెరుగుతున్నాయని అంటున్నారు.

# 'రైతు బంధు'కు రూ.6,351 కోట్లు విడుదల

## వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాత వార్త:** ప్రస్తుత యాసంగి సీజనుకు సంబంధించి రైతు బంధు కింద ఇప్పటి వరకూ 6,351.22 కోట్ల రూపాయలను జమ చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటనలో 62,45,700 మంది రైతులకు చెందిన 11,00,306.38 ఎకరాకు గాను ఈ సొమ్మును పంపిణీ చేశామన్నారు. మంగళవారం ఒక్క రోజునే 1,60,648 మంది రైతులకు 550.14 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని చెప్పారు.

# కొత్త రాష్ట్రమైనా పచ్చదనం పెంపులో అద్భుత ప్రగతి

## తెలంగాణలో పర్యటిస్తున్న ఇండియన్ ఫారెస్టు సర్వీస్ ట్రైనీలు

## హరితహారం, అటవీపునరుద్ధరణ, అర్బన్ ఫారెస్టు పార్కులపై అధ్యయనం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్టు అకాడమీ, డెహ్రాడూన్‌లో శిక్షణలో ఉన్న 33 మంది 2021 బ్యాచ్‌కు చెందిన ఇండియన్ ఫారెస్టు సర్వీసు అధికారులు తెలంగాణలో పర్యటించారు. జాతీయ ఫారెస్టు అకాడమీలో రెండేళ్ల శిక్షణలో ఉన్న ఈ అధికారుల బృందం క్షేత్ర పర్యటనలు, విజయవంతమైన అటవీ పద్ధతులను అధ్యయనం చేయటంలో భాగంగా హైదరాబాద్, సిద్దిపేట, మేడ్చేల్ కొత్తగూడెం జిల్లాలో రెండు రోజులు పాటు పర్యటించారు. పర్యావరణ మార్పులను ఎదుర్కొవటంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం, అటవీశాఖ ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయంటూ ట్రైనీ ఐఎఫ్ఎస్‌ల బృందం ప్రశంసించింది. కొత్త రాష్ట్రమైన అడవులు నిర్వహణ, పచ్చదనం పెంపును ఒక ప్రాధాన్యత పథకంగా అమలు చేస్తూ గొప్ప ఫలితాలు రాబట్టారని రాష్ట్ర అటవీ అధికారులను అధ్యయన బృందం మెచ్చుకున్నారు. తెలంగాణలో చూసిన, నేర్చుకున్న అటవీ పద్ధతులు తమ సర్వీసులో చాలా ఉపయోగపడతాయన్నారు.

ముందుగా అరణ్య భవన్‌లో పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, ఇతర ఉన్నతాధికారులతో ఈ టీమ్ సమావేశమైంది. తెలంగాణ ఏర్పాటు తరువాత గత ఎనిమిదేళ్లగా అటవీశాఖ అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలను పిసిసిఎఫ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం, పట్టుదలతో పాటు అటవీశాఖకు ఇచ్చిన ప్రోత్సాహంతో తెలంగాణకు హరితహారం విజయవంతం అయిందన్నారు. 270పైగా కోట్ల మొక్కలు నాటి 7.7 శాతం పచ్చదనం వృద్ధిని రాష్ట్రమంతటా సాధించామన్నారు. ఆ తరువాత అధికారుల బృందం మేడ్చేల్ కండ్లకోయ అర్బన్ ఫారెస్టు పార్కు, ఔటర్ రింగ్ రోడ్డు, రాజీవ్ రహదారిపై పచ్చదనం, రహదారి వనాల అభివృద్ధి, సిద్దిపేట జిల్లా నర్సంపల్లి బ్లాక్ ప్లాంటేషన్, అటవీ పునరుద్ధరణ పనులు, ములుగు మోడల్ నర్సరీలను పరిశీలించారు. ప్రతిపాదిత ఫారెస్టు యూనివర్సిటీ క్యాంపస్ సందర్శించి, డీన్ ప్రియాంక వర్గీస్‌తో సమావేశమై ఫారెస్టు కాలేజీ విశిష్టతలను చర్చించారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ ప్రాంతాల్లో పర్యటించింది. క్షేత్రస్థాయిలో అటవీ అధికారులను ఎదురయ్యే సమస్యలు- పరిష్కార మార్గాలు, వన్యప్రాణుల భద్రత, అటవీ రక్షణ, అగ్ని ప్రమాదాలు అరికట్టే పద్ధతులను కొత్తగూడెం అటవీ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్‌లు లోకేష్‌జైస్వాల్, ఎంసి పర్గెయిన్, ఏలూర్‌సింగ్ మేరు, అటవీ శాఖ నోడల్ అధికారి శాంతారామ్, డెహ్రాడూన్ అకాడమీ ఫ్యాకల్టీ గోక్రా వాట్మే, ఆయా జిల్లాలకు చెందిన చీఫ్ కన్జర్వేటర్లు, అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భాషా పండితుల పదోన్నతుల్లో అస్పష్టత తగదు

## ప్రమోషన్లు ఇవ్వకపోతే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం

## విద్యా మంత్రికి భాషా పండితుల జెఎసి విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాత వార్త:** భాషా పండితుల పదోన్నతుల విషయంలో నెలకొన్న అస్పష్టతను తొలగించి.. లాంగ్వేజ్ పండిట్స్‌కి పదోన్నతులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని పండిత జేఏసీ డిమాండ్ చేసింది. తెలంగాణ రాష్ట్రం లో ఉపాధ్యాయులకు పదోన్నతులకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేస్తున్న సందర్భంగా భాషా పండితులకు అన్యాయం జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో భాషా పండితుల కోసం పోరాడుతున్న స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్(ఎస్ఎల్‌టీఏ-టీఎస్), రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ స్టేట్(ఆర్‌యూపీపీ-టీఎస్), రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ(ఆర్‌యూపీపీ-టీ) సంఘాలు కలిసి ఐక్యంగా పండిత జేఏసీగా ఏర్పడినట్టు ఎస్ఎల్‌టీఏ-టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చక్రవర్తుల శ్రీనివాస్ తెలిపారు. పండిత జేఏసీ నేతలు మంగళవారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి తమకు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో జేఏసీ నేతలు జగదీష్, అబ్దుల్లా, చక్రవర్తుల శ్రీనివాస్, నర్సిములు, కాంతి కృష్ణ, గౌరీ శంకర్, గోపాల్‌జీ, విజయ్‌కుమార్, కుమారస్వామి, హమీద్ ఖాన్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ 2017లో ఎల్‌బీ స్టేడియంలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో భాషా పండితులకు సీఎం కేసీఆర్ లక్షలాది మంది జనం సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని జేఏసీ నేతలు మంత్రిని కోరారు. రాబోయే పదోన్నతుల షెడ్యూల్‌లోనే భాషా పండితులకు కూడా పదోన్నతులు ఇవ్వాలన్నారు. క్లియర్ వెకెన్సీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్(భాషలు) 960 పోస్టులపై కోర్టులో కేసు ఉన్నప్పటికీ పదోన్నతులు ఇవ్వడానికి సిద్ధమైన ప్రభుత్వం.. అప్‌గ్రేడ్ చేయబడిన 8630 పోస్టుల్లో భాషా పండితులకు కూడా పదోన్నతుల షెడ్యూల్‌లో స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్స్‌ను ఇవ్వా లని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అం దరితోపాటు పదోన్నతులు లభించ నిచో ఉన్నత తరగతులైన 9, 10 తరగతుల బోధనను నిలిపి వేయ డంతో పాటు 10వ తరగతి మూల్యాంకనాన్ని బహిష్కరిం చాల్సిన పరిస్థితులు తలెత్తకుండా చూసుకోవాలని మంత్రి దృష్టికి జేఏసీ నేతలు తీసుకొచ్చారు. స్పందించిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యా శాఖా కార్యదర్శితో మాట్లాడి.. సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు జేఏసీ నేతలు తెలిపారు.



విద్యా శాఖ మంత్రి సబితారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పండిత జెఎసి నాయకులు

# అన్న చేతిలో తమ్ముడు హాతం



ఉప్పుల లింగయ్య (ఫైల్)

**సూర్యాపేట, జనవరి 17, ప్రభాతవార్త:** సూర్యాపేట జిల్లా బాలెంల గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. పొలానికి నీళ్ల పెట్టే విషయంలో అన్నాదమ్ముళ మధ్య నెలకొన్న ఘర్షణలో తమ్ముడిని అన్న హత్య చేసిన ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామానికి చెందిన ఉప్పుల లింగయ్య(36) అతని పెద్దనాన్న కుమారుడు ఉప్పుల సతీష్‌లకు గ్రామ శివారులో ఇద్దరికీ వ్యవసాయ భూమి ఉంది. లింగయ్య వ్యవసాయ భూమి పక్కనే ఎస్సారెస్పీ కాలువ పారుతుండగా లింగయ్య వ్యవసాయ భూమిలో నుండే సతీష్ భూమిలోకి నీరు రావాల్సి ఉండగా మూడు రోజులుగా పొలానికి నీళ్ల పెట్టే విషయంలో ఇద్దరి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. సోమవారం ఎస్సారెస్పీ నీటి విడుదల చివరి రోజు కావడంతో సతీష్ పొలంలోకి నీరు విడుదల చేయాలంటూ లింగయ్యతో వాగ్వివాదానికి దిగాడు. దీంతో లింగయ్య నీరు విడుదల చేయకపోవడంతో అక్కడే ఉన్న గొడ్డలితో లింగయ్యపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో లింగయ్య తల, ఛాతీ భాగాల్లో బలంగా గాయాలు తగలడంతో లింగయ్యను చికిత్స కొరకు హైద్రాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు లింగయ్య సోదరుడు విష్ణు ఇచ్చిన ఫిర్యాధు మేరకు సతీష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ సాయిరాం తెలిపారు.

# ఎన్నికల లబ్ధి కోసమే మార్కండేయ ప్రాజెక్టు హామీ

## 22న నాగర్‌కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ

## మాజీమంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌లోని మార్కండేయ ప్రాజెక్టు నిర్మాణంపై ఇచ్చిన హామి ఇప్పటి వరకు అమలు కాలేదని, ఎన్నికల లబ్ధి కోసమే ఈ ప్రాజెక్టు హామి ఇచ్చారని మాజీ మంత్రి నాగం జనార్థన్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి, ఎస్టీ సెల్ ఛైర్మన్ జగన్ నాయక్, ఉపాధ్యక్షులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ కమిటీ ఛైర్మన్ మెట్టుసాయికుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగం జనార్థన్‌రెడ్డి మాట్లాడుతూ మార్కండేయ ప్రాజెక్టులో ఇప్పటి వరకు కనీసం తట్టెడుమట్టి తీయలేదన్నారు. మార్కెండేయ ప్రాజెక్టు సందర్శనకు వెళితే అడ్డుకున్నారన్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు మా కార్యకర్తలపై దాడిచేసి గొంతుపై కాలుపెట్టి చంపే ప్రయత్నం చేశారన్నారు. ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి ప్రోద్భలంతోనే మాపై దాడి జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కార్యకర్తలపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. తిరిగి మాపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టారన్నారు. కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క ప్రాజెక్టు కట్టింది లేదన్నారు. కెసిఆర్ అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో ఏంచేశారని కెసిఆర్ దేశం మీదకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 22న నాగర్ కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదన్నారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళతామన్నారు. ఏఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడులకు నాగర్‌కర్నూల్ సంఘటన ఒక నిదర్శనం అన్నారు. నాగర్‌కర్నూల్ సంఘటన నీచానికి పరాకాష్ట అన్నారు. అక్కడ ప్రాజెక్టు సందర్శనకు కాంగ్రెస్ నేతలు వెళితే తప్పేంటి అంటూ ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ నాయకులపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారన్నారు. నాగర్ కర్నూల్ సంఘటనకు నిరసిస్తూ నాగర్ కర్నూల్‌లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభ అన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ మార్కెండేయ ప్రాజెక్టు హామి ఇచ్చి ఎందుకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే దళితులకు న్యాయం జరిగిందన్నారు. బిజెపి నిజంగా కెసిఆర్‌పై పోరాటం చేస్తుంటే మెదక్ జిల్లాలోనే పోటీ చేయాలన్నారు. కాంగ్రెస్ బలంగా ఉన్న మహబూబ్‌నగర్‌లో మోడి, అమిత్ షా పోటీ అంటూ లీకులు ఇస్తున్నారన్నారు. కెసిఆర్‌కు లబ్ది చేసేందుకు బిజెపి ప్రయత్నాలు అన్నారు. మహబూబ్‌నగర్‌లో ఎవరు పోటీ చేసినా గెలిచేది కాంగ్రెస్ అన్నారు.

# పిఎం కిసాన్ డబ్బు దొంగిలిస్తున్నారు

## అప్రమత్తంగా ఉండాలి : కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ సొమ్మును దొంగిలిస్తున్నారని ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరించింది. ఎటువంటి ఓటీపీలు, మెస్సేజ్‌లు, ఈ మెయిల్‌కు సమాధానం ఇవ్వవద్దని సూచించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం మంగళవారం ఒక సర్కులర్ జారీ చేసింది. పీఎం కిసాన్ పథకం కింద డబ్బులు అకౌంట్‌లోకి పడిన వెంటనే సైబర్ నేరస్థులు వేగంగా అమాయకులైన రైతులకు నకిలీ మెసేజ్‌లు, ఓటీపీ, బ్యాంకు హెచ్చరికలకు సంబంధించిన సందేశాలు పంపుతున్నారని పేర్కొంది. అమాయక రైతుల మొబైల్ ఫోన్లకు కాల్ చేయడం లేదా వారికి బెదిరింపు సందేశాలు పంపడం ద్వారా వారి ఖాతా నుండి డబ్బు కాజేస్తున్నారని వెల్లడించింది. అందువల్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. అనేక రాష్ట్రాల్లో రైతులు ఈ విధంగానే మోసపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆ సర్కులర్‌లో పేర్కొంది. బ్యాంకు వివరాలు అడిగే ఈ మెయిల్, సందేశాలకు ప్రతి స్పందించవద్దని స్పష్టం చేసింది. ఆకర్షణీయమైన కమీషన్ ఆఫర్‌ల బారిన పడవద్దని సూచించింది.

# చేనేతకు ఎపి నుండి భారీ ఆర్డరు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణ నుండి దుప్పట్లు, బెడ్ షీట్లు కొనుగోలు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇందులో భాగంగా తెలంగాణ నేత కార్మికులకు 600 కోట్ల రూపాయల మేర ఆర్డర్లు ఇస్తూ ఎపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తమ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్ల విద్యార్థుల కోసం 2.50 లక్షల బెడ్ షీట్లు, 55 వేల దుప్పట్లు కావాల్సి ఉందని ఆర్డర్‌లో పేర్కొంది.

కాగా ఈ ఆర్డర్లకు అనుగుణంగా తెలంగాణ చేనేత సహకార సంస్థ టెస్కో ఈ నెల నుండే వస్త్రాలను తయారీ చేయించేందుకు నేత కార్మికులకు బాధ్యతలను అప్పగించనుంది. దీని నిమిత్తం టెస్కో వస్త్రాల తయారీ ప్రణాళికను రూపొందిస్తోంది. చేనేత సహకార సంఘాలతో పాటు, నేత కార్మికుల ద్వారా ఈ ఆర్డరును తయారు చేయించనుంది. ఈ ఉత్పత్తుల తయారీకి అవసరమైన నూలు, పాలిస్టర్, రంగులు, రసాయనాలు, ఇతర సాగ్రిని టెస్కో నేత కార్మికులకు అంద చేయనుంది.

# తొమ్మిదేళ్లలో ఖమ్మం జిల్లాకు చేసిందేమీ లేదు

## నియంత పాలనలో ప్రజల్లో విసుగు

## సిఎం కెసిఆర్‌కు వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల బహిరంగ లేఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** భవిష్యత్తు లేని బిఆర్ఎస్ ఎజెండాను దేశంపై రుద్దడానికి, మీ స్వార్థ రాజకీయాలను దేశ వ్యాప్తం చేయడానికి ఖమ్మం జిల్లాలో మీ సభ నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. గత తొమ్మిది సంవత్సరాలుగా ఖమ్మం జిల్లాకు మీరు చేసిందేమి లేదని, మీ నియంత పాలనలో ఖమ్మం జిల్లా ప్రజలు విసుగు చెందారన్నారు. రాజకీయ, సాంస్కృతిక చైతన్యానికి ప్రసిద్ధి చెందిన ఖమ్మం జిల్లా ప్రజలు, గత ఎన్నికల్లో మిమ్మల్ని దారుణంగా ఓడించి, మీ పాలనకు చెంపపెట్టులాంటి తీర్పునిచ్చారన్నారు. అదే ఖమ్మం జిల్లాలో జనవరి 18న సభ నిర్వహించి, రాజకీయ లబ్ది పొందాలని చూడటం సిగ్గుచేటు అన్నారు. రెండు దఫాలుగా ఖమ్మం జిల్లాకు మీరుచేసింది శూన్యం. మళ్లీ అదే ఖమ్మం జిల్లాను మీ స్వార్థ రాజకీయాలు కోసం వాడుకుంటున్నారన్నారు. మీరెంత చేసినా వచ్చే ఎన్నికల్లో ఖమ్మం జిల్లా జనం మీకు బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మీ నిర్లక్ష్యపూరిత ధోరణితో ఖమ్మం జిల్లా వెనుకబడిపోయిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు అసంపూర్తిగా మిగిలాయన్నారు. ఎపిలో ఎనిమిది విలీన మండలాలకు ఎందుకు వ్యతిరేకంగా పోరాటం చేయలేదన్నారు. భారీ వరదలతో వేలాది మంది బాధితులు రోడ్డున పడితే ఎందుకు ఆదుకోలేదని ప్రశ్నించారు. భద్రాచలం ముంపు ప్రాంతాల పరిరక్షణకు రూ.1000కోట్లు కేటాయిస్తామని గొప్పలు చెప్పారు. ఇంకా పనులు ఎందుకు పనులు మొదలు పెట్టలేదన్నారు.

### గ్రానైట్ పరిశ్రమకు విద్యుత్ సబ్సిడీలపై మీ వైఖరి ఏమిటి?

జిల్లాలో మిర్చి రైతుల ఆత్మహత్యలు ఎందుకు అరికట్టడం లేదన్నారు. ఖమ్మం గడ్డపై అడుగు పెట్టేముందు వీటికి సమాధానం చెప్పాలన్నారు. ఒక బాధ్యతయుత రాజకీయ నాయకురాలిగా ప్రజా సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడుతున్న నేతగా ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నానని, వీటికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఇన్సూరెన్స్‌డబ్బుల కోసం డ్రైవర్ హాత్య

● ఓ వ్యక్తి సజీవదహనం కేసులో పెద్దట్విస్ట్

● పుణేలో దొరికిన నిందితుడు ధర్మానాయక్

● పోలీసుల అదుపులో పలువురు!



ధర్మానాయక్ (ఫైల్)

**టేక్మాల్, జనవరి 17, ప్రభాతవార్త:** ఓ వ్యక్తి సజీవ దహనకేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేక్కితించిన విషయం విధితమే. ఈకేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు హత్యగా భావించిన జిల్లా పోలీసులు త్వరితగతిన నిందితులను పట్టుకోవాలని పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. కానీ పోలీసుల విచారణలో వెలుగులోకి వాస్తవాలు వారినే అవ్వాకైయోలా చేశాయి. వివరాల్లోకి వెళ్లితే మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో కారు దగ్ధం.. ఒకరు సజీవ దహనమైన సంఘటనలో పెద్ద ట్విస్ట్‌తో కూడిన సంచలన విషయాలు పోలీసుల విచారణతో వెలుగు చూశాయి. ఈ నెల 9వ తేదిన వెంకటాపూర్ గ్రామ శివారులో సోమవారం తెల్ల వారు జామున చోటుచేసుకున్న ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. సంఘటన స్థలం దొరికిన పెట్రోల్ బాటిల్ అధారంగా పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకొని ధర్యాప్తు ముమ్మురం చేశారు. టేక్మాల్ మండలం బీంలా తండాకు చెందిన పాత్లోత్ ధర్మా నాయక్ (48) అనే వ్యక్తి ఈయన ప్రభుత్వ ఉపాధ్యాయునిగా చేరి అనంతరం గ్రూపు2 రాసి హైదరాబాద్‌లోని సచివాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. భార్య నీలా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు ముమ్మురం చేశారు. పోలీసుల విచారణలో పొంతన లేని సమాధానాలు రావడం పట్ల ధర్మా నాయక్ హిస్టరిని సైతం పోలీసులు సవాల్‌గా తీసుకొని ముందుకు సాగారు. అప్పుల ఉబిలో చిక్కుకొని.. పక్క డేత్ ప్రణాళికతోనే ఇన్సరెన్స్ కోసమమే డ్రైవర్‌ను హత్య ఒకరు సజీవ దహనం కేసులో పెద్ద ట్విస్ట్‌లను తెలుకొని పోలీసులు అవ్వాకైయ్యారు. ఎట్టకెలకు మృతుడు ధర్మా నాయక్ కాదని తెలుకున్నారు. ధర్మా నాయక్‌ను పుణేలో పట్టుకున్నట్లు తెల్సింది. ఈయనకు సహకరించిన వారిని కూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. నేడు పూర్తి వివరాలతో నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతాని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియాదర్శిణి తెలిపారు. మిస్టరీని చేధించడం పట్ల పోలీసులను ప్రజలు అభినందిస్తున్నారు.

భవన సముదాయాల లీజు ఒప్పందాలపై

## రిజిస్ట్రేషన్‌శాఖ ద్వారా ఆదాయానికి కసరత్తు



విజయనగరం కార్పొరేషన్, జనవరి 17 ప్రభాతవార్త :

ఆర్థిక వనరుల సమీకరణ కోసం అన్వేషణ సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థ భవన సముదాయాల లీజు ఒప్పందంపై ఆదాయాన్ని సమ కూర్చుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి కార్యక్రమాల కన్నా, ప్రజల సంక్షేమానికి సంబంధించి వ్యక్తిగత ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ఆర్థికంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. అమ్మఒడి, విద్యాదీవెన, జగనన్నతోడు, పింఛన్లు తదితర కార్యక్రమాల కోసం ఇబ్బడిముబ్బడిగా నిధులను కేటాయించడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతుంది. ఈ నేపథ్యంలో ఆదాయమార్గాలపై దృష్టి సారించింది. ఏఏ రూపాల్లో ఎక్కడెక్కడ ఎంతమేరకు ఆదాయం వస్తుందో అన్వేషణ ప్రారంభించింది. ఇప్పటికే వివిధ రూపాల్లో పన్నులు పెంచి ప్రజల నడ్డివిరిచిన ప్రభుత్వం తాజాగా పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థల్లో షాపింగ్ కాంప్లెక్స్‌ల లీజు ఒప్పందాల ద్వారా రిజిస్ట్రేషన్‌శాఖ నుంచి అదనపు ఆదాయాన్ని సమకూర్చాలని నిర్ణయించింది. అప్పుడెప్పుడో నిర్మించుకున్న ఇళ్లకు ఒటిఎస్ రూపంలో లబ్దిదారుల నుంచి లక్షలాది రూపాయలు రుసుం వసూలు చేసిన ప్రభుత్వం చెత్త సేకరణ ద్వారా ప్రజల నుంచి యూజర్ చార్జీలను కూడా వసూలు చేస్తోంది. అంతేకాకుండా ఆస్తిపన్నును విపరీతంగా పెంచిన ప్రభుత్వం తాజాగా నగరపాలక సంస్థల్లో అద్దెకు ఇస్తున్న భవన సముదాయాలను లీజుకు ఇవ్వడం ద్వారా రిజిస్ట్రేషన్ శాఖకు రావాల్సిన ఆదాయం వసూలు చేసేందుకు సిద్ధమైంది. సాధారణంగా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో సముదాయాలను అద్దెకు ఇస్తూ ఉంటారు. అద్దెకు తీసుకున్న లీజుదారుడు ఎన్నిసంవత్సరాలు అన్నది ఒప్పందం చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకుంటారు. అలాంటి వాటికి పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలు రిజిస్ట్రేషన్ శాఖకు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ నిబంధన ఎప్పుటినుంచో ఉన్నా దీని గురించి ఎవరూ అంతగా పట్టించుకోలేదు. బాండు పేపరుపై ఒప్పందాలకు చెక్‌పెట్టి రిజిస్ట్రేషన్‌శాఖ ద్వారా నిర్దేశించిన రుసుం వసూలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. దీనికితోడు జిల్లాలో అభివృద్ధి పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు కూడా పనులకు సంబంధించిన వివరాలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. తాజాగా అమలులోకి వచ్చిన ఈ విధానం పట్ల కాంట్రాక్టర్లు బెంబేలెత్తిపోతున్నారు.

## ఏనుగుల దాడికి వ్యక్తి మృతి





పార్వతీపురం (విజయనగరం) :

పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రజలు ఏనుగుల దాడుల పట్ల ఆందోళన చెందుతున్నారు. ఏనుగుల బెడద వల్ల ఒంటరిగా బయటకు రావాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఏనుగుల ఎప్పుడు దాడి చేస్తాయో తెలియటడం లేదని వాపోతున్నారు. అయితే ఇక్కడ ఏనుగుల దాడులు పెరుగుతూనే ఉన్నాయి. దాడులు పెరగడమే కాకుండా దాడులలో గాయపడి మృత్యువాత పడుతున్న వారి సంఖ్య అదేస్థాయిలో ఉంటోంది. తాజాగా ఏనుగుల దాడిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. బామిని మండలం తాలాడకు చెందిన చిన్నారావు అనే రైతు ఏనుగులు దాడిలో మృత్యువాత పడ్డాడు. స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం. చిన్నారావు పొలం వద్ద ఉన్న ధాన్యం కపలా కోసం ఆదివారం సాయంత్రం పొలం దగ్గరికి వెళ్ళాడు. దాన్యాన్ని ఏవైనా జంతువులు నాశనం చేస్తాయనే భయంతో అక్కడే ఉండిపోయాడు. ఈ క్రమంలో ఏనుగుల గుంపు అక్కడికి వచ్చి అతనిపై దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన చిన్నారావును స్థానిక రైతులు శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అతను మంగళవారం ఉదయం ప్రాణాలు కోల్పోయాడు.చిన్నారావు మృతితో అతని కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు తీసుకుని ఏనుగుల బెడద నుంచి తమను కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. గతంలో కూడా ఇలాంటి దాడులు జరిగాయని, ఈ దాడులు వల్ల ప్రాణహాని ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం జరిగిన దాడివల్ల వారు మరింత ఆందోళన చెందుతున్నారు.

**ఏనుగులను తరలించాలని ఆందోళన :**

ఏనుగుల దాడిలో గాయపడిన చిన్నారావు మృతితో పామిడి మండలంలోని ప్రజలు రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఏనుగులను బందించి తరలించాలని పామిడి మండలం ఘనపర వద్ద రహదారిపై ఆందోళనకు దిగారు. ఏనుగుల సంచారం వల్ల ఆస్థి నష్టంతో పాటు, ప్రాణనష్టం జరుగుతుందన్నారు. తరుచూ ప్రాణ నష్టం జరుగుతుండటం వలన ఏనుగులను తరలించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారులకు విన్నవించకున్న పట్టించుకోవటం లేదని వాపోయారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఘటనా స్థలానికి పోలీసుల చేరుకుని నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. రహదారిపై ఆందోళన చేపట్టడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం

విజయనగరం, జనవరి 17 ప్రభాతవార్త :

రోడ్డు భవనాలశాఖ ఆధ్వర్యంలో రాజాం మున్సిపాలిటీలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ, పటిష్ట వంతం చేసే పనులకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం ఉదయం 10 గంటలకు శంకుస్థాపన చేయనున్నట్లు రోడ్లు భవనాలశాఖ ఇ.ఇ. వి.వి.రమణ తెలిపారు. విజయ నగరం –పాలకొండ రోడ్డులో 47వ కిలోమీటరు నుంచి 51వ కిలోమీటరు వరకు పట్టణ పరిధిలో విస్తరణ జరుగుతుందన్నారు. నాలుగు కిలోమీటర్ల పరిధిలో రోడ్లును రూ.16.67 కోట్లతో 80 అడుగులకు విస్తరించనున్నట్లు తెలిపారు. నాలుగు లైన్ల రోడ్లగా విస్తరించనున్న ఈ రోడ్డు విస్తరణలో భాగంగా ఇరువైపులా డ్రెయిన్లను కూడా నిర్మిస్తామని, సెంట్రల్ డివైడర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎం.పి బెల్లాన చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జిల్లా అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. డాక్ట బి.ఆర్.అంబేడ్కర్ కూడలిలో విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి 15 నెలల్లోగా ఈ పనులు పూర్తి చేసేందుకు విజయనగరం చెందిన నిర్మాణ సంస్థ పృథ్వీ కనస్ట్రక్షన్స్‌తో రోడ్డు భవనాలశాఖకు ఒప్పందం జరిగిందన్నారు.

## పూడికతీత పనిలో ప్రజా ప్రతినిధి



నెల్లిమర్ల, జనవరి 17 ప్రభాతవార్త :

నెల్లిమర్ల నగర పంచాయితీ జరజాపుపేటలో మురుగు కాల్వ సమస్యను ప్రజా ప్రతినిధులే తాత్కాలికంగా పరిష్కరించుకున్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పారి శుధ్య కార్మికులు శలవు తీసుకోవడం, రోడ్డు పై నుంచి మురుగు నీరు పారి ప్రయాణికులకు, స్థానికులకు ఇబ్బంది కరంగా మారడంతో నగర పంచాయితీ వైస్‌ఛైర్మన్ సముద్రపు రామారావుతో పాటు గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు దగ్గర ఉండి పారిశుధ్య సమస్యను పరిష్కరించుకున్నారు. విషయమేమిటంటే... జరజాపుపేట ముఖ ద్వారం చిన్న ఖానా వద్ద గ్రామంలోని గెడ్డ నుంచి వచ్చే మురుగు నీరు చిన్న ఖానా కింద నుంచి వెళ్లకుండా ఖానా పూడికపోయిన కారణంగా మెయిన్ రోడ్డుపైకి వచ్చి ప్రవహిస్తున్నది. ఈ తతంగం గత కొద్ది రోజుల నుంచి జరుగుతున్నా చిన్న ఖానా ఆర్ అండ్ బి రోడ్డు అధికారుల పరిధిలోనిది కావడం, సదరు అధికారులకు నగర పంచాయితీ అధికారులు సమాచారం ఇచ్చినా వారు హాజరు కాకపోవడంతో సమస్య కొనసాగుతునూ ఉంది. దీంతో గ్రామానికి చెందిన నగర పంచాయితీ వైస్ ఎంపీపీ సముద్రపు రామారావుతో పాటు రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, 18, 19 వార్డులకు చెందిన వైసిపి నాయకులు నల్లి శ్రీను, తుమ్ము నారాయణమూర్తి తదితరులు ఖానా వద్దకు చేరుకుని ఖానా కింద నుంచి నీరు ప్రవహించేలా తాత్కాలిక పరిష్కారం చేశారు. వీరితో పాటు నగరపంచాయితీ శానిటేషన్ ఇన్‌చార్జ్ బి.శ్రీనివాసరావు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శి పోలుబోతు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇటు బెదిరింపులు...అటు వేధింపులు

– నలిగిపోతున్న ప్లానింగ్ సెక్రటరీలు




విజయనగరం కార్పొరేషన్, జనవరి 17 ప్రభాతవార్త :

విజయనగరం నగరపాలక సంస్థలో అధికార పార్టీకి చెందిన కొంతమంది పాలకవర్గ సభ్యుల బెదిరింపులకు పాల్పడటంతో ప్లానింగ్ సెక్రటరీలు నరకయాతనలు పడుతు న్నారు. నిబంధనల మేరకు పనిచేసే సెక్రటరీలను వేధింపులకు గురిచేస్తు న్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అలాగే తమ మాట వినవి ప్లానింగ్ సెక్రటరీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. నిజాయితీగా, నిష్పక్షపాతంగా బాధ్యతలు నిర్వహించాలంటూ ప్రతీ సమావేశంలోను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు పదేపదే ప్రకటనలు చేస్తున్నారు. అయితే నిష్పక్షపాతంగా, నిజాయితీగా పనిచేసే ప్లానింగ్ సెక్రటరీలు వృత్తిపరంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అనేక వార్డుల్లో ప్లానింగ్ సెక్రటరీలపై ఎస్.సి, ఎస్.టి కేసులు నమోదయ్యేయంటే నగరపాలక సంస్థలో వీరిపై బెదిరింపులు, వేధింపులు ఏ మేరకు ఉన్నాయో అవగతం చేసుకోవచ్చు. 40వ వార్డు సచివాలయ పరిధిలో నిబంధనలకు విరుద్దంగా నిర్మిస్తున్న భవన నిర్మాణాన్ని అడ్డుకున్నారనే నెపంతో అక్కడ ప్లానింగ్ సెక్రటరీపై డిప్యూటీ స్పీకర్‌కు ఒక కార్పొరేటర్ రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బెదిరింపులకు, వేధింపులకు లొంగని ఆ సెక్రటరీని మరింత భయపెట్టే ధోరణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. వాస్తవానికి ఆ ప్లానింగ్ సెక్రటరీ నిజాయితీగా పని చేయడమే శాపంగా పరిణమించిందనే ప్రచారం జరుగుతోంది. ఇదేవిధంగా జొన్నగుడ్డి ప్రాంతంలో పని చేస్తున్న మరోప్లానింగ్ సెక్రటరీపై స్థానికంగా ఉన్న కొంతమంది ఎస్.సి, ఎస్.టి కేసు నమోదు చేసినట్లు తెలిసింది. ప్రజల ముంగిటలో ప్రభుత్వ సేవలు అందించేందుకు వార్డు సచివాలయాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సచివాలయాల ద్వారా సేవలను పారదర్శకంగా అందించేందుకు చర్యలు చేపట్టింది. అయితే స్థానికంగా ఉన్న కొంతమంది ప్రజాప్రతినిధులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం సచివాలయ సెక్రటరీలను వినియోగించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ మాట వినని ప్లానింగ్ సెక్రటరీలపై కన్నెర్ర చేస్తున్నారు. వాస్తవానికి వార్డు సచివాలయ ఉద్యోగులపై పెత్తనం చెలాయించే అధికారం కార్పొరేటర్లకు లేదు. అయినప్పటికీ నగరంలోని కార్పొరేటర్లు వార్డు సచివాలయాలపై పెత్తనం చెలాయిస్తూ నిబంధనలకు విరుద్దంగా ఉండే పనులు చేయాలంటూ వార్డు సెక్రటరీలపై ఒత్తిడి తీసుకొస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆశయాలకు కొంతమంది కార్పొరేటర్లు తూట్లు పొడుస్తూ తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం సెక్రటరీలను వినియోగించుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. తమ మాట వినకపోతే డిప్యూటీ స్పీకర్‌తో పాటు నగరపాలక సంస్థ అధికారులకు కూడా లేనిపోని ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. నిబంధనలకు అనుగుణంగా బాధ్యతలు చేపట్టాల్సిన నగరపాలకసంస్థ అసిస్టెంట్ సిటీప్లానర్లు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో వార్డుస్థాయిలో ప్లానింగ్ సెక్రటరీలు నలిగిపోతున్నారు. భవన నిర్మాణాలకు సంబంధించి లైసెన్స్‌డ్ సర్వేయర్లు ఇచ్చే ప్లాన్‌లను కొన్ని సందర్భాల్లో తిరస్కరించినప్పుడు కూడా లైసెన్స్‌డ్ సర్వేయర్ల నుంచి ప్లానింగ్ సెక్రటరీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## కామన్నవలస ఆశ్రమంలో సింగర్ మనో



గజపతినగరం (ప్రభాత వార్త) :

ప్రముఖ సినీ గాయకుడు నాగూరు బాబు (మనో) సంక్రాంతి పర్వదినాన బాడంగి మండలంలోని కామన్న వలస గ్రామంలో గల శ్రీ స్వామి రామానంద యోగ, జ్ఞాన ఆశ్రమంలో గడిపారు. సుమారు మూడు గంటల పాటు ఆశ్రమ పీఠాధిపతి స్వామి అంతర్ముఖానంద వారితో పలు ఆధ్యాత్మిక విషయాలపై ముఖాముఖి కార్యక్రమంలో మాట్లాడుతూ తన సందేహాలను నివృత్తి చేసుకున్నారు. గతంలో తన స్నేహితుని సూచన మేరకు ఆశ్రమానికి వచ్చి స్వామి అంతర్ముఖనంద వద్ద గాయకుడు మనో ఉపదేశం తీసుకున్నారు. సంక్రాంతి పర్వదినాన గురువుగారిని దర్శించుకోవాలని తపనతో ఆశ్రమానికి రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు సన్నిధానం మనస్సుకు ఎంతో హాయిని ఇస్తుందన్నారు. అంతర్గత ప్రాణాయామం సర్వరోగ నివారణగా తనకు అనుభవం అవుతుందన్నారు. గత కొన్నాళ్లుగా వెన్ను నొప్పితో బాధపడుతున్న తాను ఈ సాధనతో కొంత ఉపశమనం పొందానన్నారు. సాధన పెంచుకుంటే వెన్ను నొప్పి పూర్తిగా నయమవుతుందనే భావన కలుగుతుందన్నారు. ఎటువంటి పలాపేక్ష ఆశించకుండా వేలాది మందికి ఈ సిద్ద విద్యను అందిస్తున్న గురువు స్వామి అంతర్ముఖానందల వారి కృషి ప్రశంసనీయమన్నారు. ఈ విద్య వ్యాప్తికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ సిద్ద విద్య తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆధ్యాత్మిక పాటలను ఆలపించారు. అనంతరం ఆయన ఆశ్రమంలోని గల పూజా మందిరాన్ని, స్వామి రామానంద సమాధి మందిరాన్ని దర్శించుకున్నారు.

## పెన్షన్ దారుల్లో తొలగని గుబులు

గరివిడి, జనవరి 17 ప్రభాతవార్త :

ప్రభుత్వ సామాజిక పెన్షన్ దారుల్లో గుబులు తొలగడం లేదు. పింఛన్ తొలగింపునకి శవాలక్ష నిబంధనలు ప్రభుత్వం పెడుతుండటంతో ఏ నెలలో తమ పింఛన్లు తొలగిపోతున్నాయోనన్న గుబులు పింఛన్ల లబ్దిదారుల్లో వెంటాడుతోంది. విద్యుత్ బిల్లులు, రేషన్‌కార్డు దారుల్లో ఆదాయపన్ను చెల్లింపులు, అధికభూమి ఇతరత్రా కారణాలు నేపథ్యంలో పింఛన్ తొలగిస్తారన్న భయం వారిలో నెలకొంది. ఇప్పటికే కొందరికి నోటీసులు జారీ అయ్యాయి. కొందరికీ నోటీసులు ఇవ్వకపోయినా పింఛన్ తొలగింపునకి అవకాశాలు ఉన్నట్లు వలంటీర్లు ద్వారా తెలుసుకున్న పండుటాకులు, వితంతువులు, ఇతర వికలాంగులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా విద్యుత్‌బిఉల్లలు, ఆదాయపు పన్ను చెల్లింపు వంటి నిబంధనలు సామాజిక ఫించను లబ్దిదారులకు నిద్రపోనివ్వడం లేదు. ఎప్పుడు తమ ఫించన్ తొలగిపోతుందోనని కలవర పడుతున్నారు. నిబంధనలు వలన ఎప్పుడు పింఛన్ ఆగిపోతుందోనని వారు అనునిత్యం వలంటీర్లు, సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసే పరిస్థితి సాక్షాత్కరించడం ఎంతైనా బాధకరం. ప్రభుత్వం పింఛన్ లబ్దిదారుల పింఛన్ తొలగించడం లేదన్న పూర్తి భరోసా ఇస్తే వారిల అభద్రతా బావం తొలగిపోయే అవకాశం ఉంది.

## నిరుపేదలకు చీరలు దుప్పట్లు పంపిణీ



రామభద్రపురం, జనవరి 17 ప్రభాతవార్త :

రామభద్రపురం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు తూముల దాలినాయుడు 400 మంది నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. సామాజిక కార్యక్రమాలు చేయడంలో తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూముల దుర్గాప్రసాద్, తూముల జగదీష్, తూముల వాసు, టిడిపి నాయకుడు తూముల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 23న సర్కిల్‌స్థాయి డాక్ అదాలత్

విజయనగరం, జనవరి 17 ప్రభాతవార్త :

ఈ నెల 23న విజయవాడ వేదికగా సర్కిల్‌స్థాయి డాక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు విజయనగరం తపాలాశాఖ సూపరింటెండెంట్ ఈశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌లోని తపాలా కార్యాలయంలో అందించే సేవలకు సంబంధించిన అంశాలపై ఈ నెల 23 తేదీ నుంచి 11.30 గంటలకు విజయవాడ పోస్టల్ సర్కిల్ కార్యాలయంలో రాష్ట్రస్థాయి డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత ఫిర్యాదులను ఈ నెల 18వ తేదీలోగా మెయిల్, పోస్టల్ ద్వారా కె.సుధీర్‌బాబు, అసిస్టెంట్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (ఫిర్యాదులు, సంక్షేమం) చీఫక్ష పోస్టుమాస్టర్ జనరల్ కార్యాలయం,ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ అనే చిరునామాకు పంపించాలని, పోస్టుకవర్‌పై డాక్ అదాలత్ అని స్పష్టంగా రాయాలని ఆయన పేర్కొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
బుధవారం, 18 జనవరి 2023

## శ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



విజయనగరం, జనవరి 17 ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభిలాషించారు. మంగళవారం మూడులాంతర్లు జంక్షన్ వద్ద ఉన్న చదురుగుడిలో పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల రాక సందర్భంగా ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు సాదర స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య డిప్యూటీ స్పీకర్ కోలగట్ల అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. ఉత్తరాంధ్ర కల్పవల్లిగా పేరుగాంచిన పైడితల్లి అమ్మవారి సిరిమాను జాతరకు మన రాష్ట్ర నుంచే కాకుండా, వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు సిరిమానోత్సవం సంబరాన్ని తిలకించి, అమ్మవారి ఆశీస్సులు పొందడం ఆనవాయితీగా, సంప్రదాయ బద్దంగా వస్తోందన్నారు. అమ్మవారి ఆలయాన్ని విస్తృత పరచి భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని లక్ష్యంతో, మంత్రి బొత్స సత్యనారాయణ సహాయ సహకారాలతో కృషి చేస్తున్నామని అన్నారు. భక్తుల సౌకర్యార్థం దృష్ట్యా ఆలయం చుట్టుపక్కల ఉన్న వ్యాపారస్తులతో ప్రభుత్వ అధికారులు మాట్లాడటం, దానికి వారు భక్తితో స్వచ్ఛందంగా ముందుకు రావడం జరిగిందన్నారు. ఆలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వ్యాపారులకు ఇవ్వడం జరిగిందన్నారు. త్వరితగతిన ఆలయాన్ని అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి, నిత్య అన్నదనాన్ని ఈ ప్రాంతంలోనే కొనసాగించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. దేవస్థానం పాలకమండలి 12 మంది సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నారని, గత పాలకవర్గం కంటే మెరుగైన సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రతినిత్యం అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు తరలిస్తున్నారని, ఇందుకు తగ్గట్టుగా ఆలయాన్ని మరింత సుందరీకరించనున్నామని అన్నారు. డిప్యూటీ స్పీకర్ వెంట దేవాలయ పాలకమండలి సభ్యులు ఎం.కె.బి పతివాడ వెంకటరావు, వెత్స శ్రీనివాసరావు, గందం లావణ్య, చిల్లా పుష్ప, రామ్‌సింగ్ సూరమ్మ, పార్టీ నాయకులు వెత్సా సాయి, చిల్లవాసు, గంధం హరిబాబు, గొల్లపూడి మాధవరావు, వంకాయలపాటి శ్రీనివాసరావు, ముద్దాడ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థం అన్నదాన పథకానికి రూ.51 వేలు విరాళం

– సాఫ్ట్ వేర్ ఇంజినీర్ సత్యశేఖర్ ఉదారత



నెల్లిమర్ల, జనవరి 17 ప్రభాతవార్త :

ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి మండలంలోని తంగుడుబిల్లి గ్రామానికి చెందిన కురిమినేని వెంకట అప్పలసత్యశేఖర్, జ్యోతి దంపతులు 51 వేల 116 రూపాయిలను విరాళంగా అందజేశారు. రామతీర్థం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుడు తిరుమలరెడ్డి శ్రీనివాసరావు సమక్షంలో ఈ మొత్తాన్ని దేవస్థానం అర్చకులకు అందజేశారు. శేఖర్ ప్రస్తుతం టిసిఎస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు మెంబర్ శ్రీనివాసరావు, శేఖర్ సతీమణి జ్యోతి, కుమారులు శైర్య ప్రకీర్త్‌నాయుడు, ఆర్య సాయి సంకీర్త్, అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వారు సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు.

## ఘనంగా శ్రీశ్రీ కనకదుర్గ జాతర మహోత్సవం



గంట్యాడ, జనవరి 17 ప్రభాతవార్త :

మండలంలోని కొటారుబిల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీ కనక దుర్గమ్మతల్లి జాతర మహోత్సవం బుధవారం అత్యంత భక్తి శ్రద్దల నడుమ ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది కనుమ మరుసటి రోజు వచ్చే ఈ జాతరకు వేలాదిగా ఇతర రాష్ట్రాల సైతం భక్తులు వచ్చి దర్శించుకుంటారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఆలయ నిర్వాహకులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా గంట్యాడ ఎస్.ఐ కిరణ్‌కుమార్ నాయుడు బందోబస్తు ఏర్పాటు చేశారు. గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనాయుడుతో పాటు ఎఎంసి ఛైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన



పాచిపెంట, జనవరి 17 ప్రభాతవార్త :

మండల కేంద్రమైన పాచిపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002–2003 విద్యా సంవత్సరంలో ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు ఆత్మీయ కలయిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం జె.జగన్నాథరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మహాసంక్రాంతి సందర్భంగా విద్యార్థులందరూ స్వగ్రామానికి రావడంతో పాత జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందించారు. ఈ సందర్భంఆ 2002–2003 సంవత్సరంలో అప్పటి ఉపాధ్యాయులను సన్మానసభ ఏర్పాటు చేశారు. అదేవిధంగా అప్పట్లో చదువుకున్న విద్యార్థులు విద్యార్థుల్లో ముగ్గురు విద్యార్థులు చనిపోవడం వలన వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మూడు నిముషాల మౌనం పాటించారు. అనంతరం మృతి చెందిన విద్యార్థులు తల్లిదండ్రులకు పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేసి సత్కరించారు.

## నిర్లక్ష్యం, తొందరపాటే రోడ్డు ప్రమాదాలకు కారణం

– ఆర్టీఓ ఆదినారాయణ



విజయనగరం, కార్పొరేషన్, జవవరి 17 ప్రభాతవార్త :

నిర్లక్ష్యం, తొందరపాటు తనమే రోడ్డు ప్రమాదా లకు ప్రధాన కారణమని ఆర్టీఒ జి.ఆదినారాయణ అన్నారు. వాహనాలను నడిపే సమయంలో వాహన దారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్, నాలుగుచక్రాల వాహనాలు నడిపేవారు సీటు బెల్ట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం అశ్రద్ద చేసిన ఇబ్బందులు ఎదుర్కొవలసి ఉంటుందని ఆయన అన్నారు. వాహనాలను నడిపే సమయంలో సెల్‌ఫోన్‌ను వాడరాదన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు 8 గంటలు దాటితే మరో డ్రైవర్‌ను వినియోగించుకోవాలని ఆదినారాయణ కోరారు.

## పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలి

– సామాజిక సేవకుడు గేదెల చిన్నంనాయుడు - దన్నానపేటలో పేదలకు దుప్పట్లు పంపిణీ



నెల్లిమర్ల, జనవరి 17 (ప్రభాతవార్త) : పేదలను ఆదుకోవడమే అందరి బాధ్యత కావాలని నెల్లిమర్ల మండలం దన్నానపేట గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ గేదెల చిన్నంనాయుడు అన్నారు.ఆ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 250 మంది పేదలకు ఆయన స్వంత నిధులతో వస్త్ర దానం, దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నంనాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవతా దృక్పధంతో వ్యవహరించాలని, ఇతరులకు సహాయపడేందుకు ముందుకు రావాలని అన్నారు. అలాగే ధాతృత్వ గుణాన్ని పెంపొందించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు, మాజీ సర్పంచ్ గేదెల రాజారావుతో పాటు రేగాన రమణమూర్తి, రేగాన గోవిందరావు, గేదెల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన ధరలు -తగ్గని తాగుడు

గరివిడి, జనవరి 17 (ప్రభాతవార్త) :

సంక్రాంతి ఉత్సవాల్లో మద్యం ఏరులై పారింది. ధరలు విపరీతంగా పెంచిన మద్యం ప్రియులు మాత్రం మద్యం కొనుగోళ్ళల్లో వెనుకాడలేదు. మద్యం అమ్మకం దారులు వేలు పాటించలేదు. ధరలు పెంచి అమ్మకాలు సాగించినా మందుబాబులు గుక్క తిప్పుకుండా తాగి అనారోగ్యానికి దగ్గరయ్యారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంలో తమవంతు సహకారాన్ని అందించారు. మద్యం, జూదంతో సంక్రాంతి ఉత్సవాలు వ్యవసాయదారులు ఆనందంగా చేసుకున్నా ఉద్యోగస్తులు, ఉపాధి లేని వలస పక్షులు కార్మిక లోకం ఆశించిన స్థైకం లేక సంక్రాంతిని మొక్కుబడిగా నిర్వహించుకున్నారు. కార్మిక వాడ కళ తప్పిందనే చెప్పాలి. ఎంతో సంబరంగా జరుపుకోవాల్సిన సంక్రాంతి వేళ కళావిహీనమై గరివిడి కనిపించింది. ఉత్స వేల అన్ని వర్గాల ప్రజల్లో నిరుత్సాహం, నిర్లిప్తత నిర్వేదం కనిపించడం ఎంతైనా బాధాకరం. కార్మికులకు ఆశించిన స్థాయిలో వేతనం లభించక, వలస జీవులు సొంత గడ్డపై అడుగుపెట్టినా ఆదాయం పుష్కలంగా లేని స్థితి ఆయా వర్గాలను పీడించింది. సంబరం జరుపుకోవడంలో మద్య, సామాన్య పేదవర్గాలకు ఇబ్బందులు ఎదురయ్యాయి.

## గంగమాంబను దర్శించుకున్న కోళ్ల



శృంగవరపుకోట (ప్రభాత వార్త) : మండలంలోని మామిడిపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీ గంగ మాంబ పేరంటాలు ఉత్సవాల్లో భాగంగా శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కేబీప రాంప్రసాద్ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో మండలపార్టీ నాయకుడు జి.ఎస్.నాయుడు, ప్రముఖ న్యాయవాది మండా కామేశ్వరరావు, నాయకులు లగుడు తిరుపతి తదితరులు ఉన్నారు.

## రైతువాణి క్యాలెండర్ ఆవిష్కరణ



వేపాడ (ప్రభాత వార్త) : ఏపీ రైతు సంఘం ముద్రించిన 2023 రైతువాణి పత్రికతో పాటు క్యాలండర్, డైరీని సంక్రాంతి సందర్భంగా సోమవారం డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన రామునాయుడు మాట్లాడుతూ రైతువాణి పత్రికను లాభాపేక్ష లేకుండా రైతుల ప్రయోజనం కోసం రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. రైతువాణిలో కార్పొరేట్ వ్యవసాయ పద్ధతులే కాకుండా సాధారణ రైతు వ్యవసాయ పద్ధతులు, ప్రపంచంలో, దేశంలో రైతులు పోరాడి సాధించిన విజయాలు, వ్యవసాయ రంగంలో వచ్చిన మార్పులు, ఆదర్శరైతుల విజయాలపై వ్యాసాలు రావడం అభినందనీయమని అన్నారు. రైతువాణి మాస పత్రికను రైతులు అందరూ అందరించాలని కోరారు కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.రాంబాబు, ఉపాధ్యక్షులు చల్లా జగన్‌తో పాటు ఉపసర్పంచ్ కండిపల్లి, పెద్దనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

పార్వతీపురం (ప్రభాత వార్త) :

జాతీయ చేనేత అభివృద్ధి పథకంలో భాగంగా క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద రాష్ట్రానికి మంజూరైన ఏడు క్లస్టర్లలలో రెండు జిల్లాకు మంజూరైనట్లు జిల్లా చేనేత, జౌళి అధికారి ఐ.ధర్మారావు తెలిపారు. పాలకొండ, నారాయణపురంలలో ఈ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ చేనేత అభివృద్ధి పథకం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంజూరైన క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో టెక్స్టైల్ డిజైనర్ (07 ఖాళీలు), 'క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్' (07 ఖాళీలు)గా పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్ధులు సంచాలకులు, చేనేత, జౌళి శాఖ, ఆంధ్రప్రదేశ్, అమరావతి వారికి ధరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలియజేశారు.

## వెంకటేశ్వరస్వామి సన్నిధిలో గోపూజలు

బొబ్బిలి (ప్రభాత వార్త) :

కనుమ సందర్భంగా వెంకటేశ్వరస్వామి సన్నిధిలో గోపూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మరిపి తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి తదితరులు పాల్గొన్నారు. మండల పరిధిలోని యం.బూర్జవలస గ్రామంలో సమరసత సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గోపూజలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ డివిజన్ సహ కన్వీనర్ గేదెల జనార్ధనరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మ ప్రచారకులు ధూపం వాసు మాట్లాడుతూ దేవాలయాల సందర్శన, తీర్థయాత్రల వల్ల ఎంత ఫలితం కలుగుతుందో గోమాతకు ప్రదక్షిణలు చేయడం వల్ల అంతే ఫలితం కలుగుతుందన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సంతకవిటి, జనవరి 17 ప్రభాతవార్త : మండలంలోని హోంజారాం గ్రామంలో హైస్కూల్ ఆవరణలో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా 2000-2001 సంవత్సరంలో ఏడోతరగతి హోంజారాం స్కూల్‌లో చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ సరిపురపు హరిబాబు, ఉపాధ్యాయులు, 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉపాధ్యాయులకు సన్మానించి జ్ఞాపికలు అందజేయడమైంది. ప్రస్తుతం పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడమైంది. ఈ కార్యక్రమంలో ఎంఇఒ ప్రసాదరావు, హెచ్.ఎం పార్థసారథి, ఎల్. అసిరినాయుడు, రిటైర్డ్ టీచర్స్ బి.ఎ.రామూర్తి, ఎన్ని సీతారాం, జగన్నాథం, ట్యూషన్ ఉపాధ్యాయుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు, వృద్ధులకు చిరంజీవి వస్త్రదానం



రేగిడి, జనవరి 17 ప్రభాతవార్త : మండలంలోని లింగాలవలస గ్రామానికి చెందిన అడపా చిరంజీవి నాయుడు తన తల్లి సీతమ్మ జ్ఞాపకార్ధం సంక్రాంతి, కనుమ సందర్భంగా 200 మంది పేద వృద్ధులకు, దివ్యాంగులకు సోమవారం వస్త్రదానం చేశారు. గత 9 సంవత్సరాలుగా లింగాలవలస, చిన్న లింగాలవలస, తోకలవలస, వావిలవలస గ్రామాలకు చెందిన పేదలకు ఏటా లక్ష రూపాయల వ్యయంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజాంలో వెల్డింగ్‌షాపు నిర్వహిస్తూ పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న చిరంజీవిని గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు సాయం



లక్కవరపుకోట (ప్రభాత వార్త) : మండలంలోని రేగ గ్రామ పంచాయతీలో ఈనెల 13న జరిగిన అగ్ని ప్రమాదంలో 13 పూరిళ్లు అగ్నికి ఆహుతై 55మంది బాధితులు కట్టు బట్టలతో మిగిలిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో శృంగవరపుకోట నియోజకవర్గ టిడిపి నాయకులు బాధితులను పరామర్శించడమే కాకుండా సుమారు రూ.లక్షా 50వేలు వెచ్చించి నెల రోజులకు సరిపడా సరుకులతో పాటు వంట పాత్రలు, దుస్తులు ఆదివారం అందజేశారు. ఎస్.కోట టిడిపి నాయకులు గొంప కృష్ణ రూ.లక్షా 50వేలలోని సగం డబ్బులు ఆర్ధికంగా సాయపడగా జామి టిడిపి మండల పార్టీ ఇన్‌ఛార్జి లగుడు రవికుమార్, రెడ్డి పైడునాయుడు, కొత్తవలస మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ గొరపల్లి రాము, బండారు పెద్దబాబు, వేపాడ టిడిపి మండల పార్టీ ఇంఛార్జి గొంప వెంకటరావు మిగిలిన సగం డబ్బులు పెట్టుకుని బాధితులకు అవసరమైన సామాగ్రిని కొనుగోలు చేశారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు, పంచెలు, వంటపాత్రలు, వంట పాత్రలు మొదలగు సామాగ్రిని ఒక్కో కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నేత గొంప కృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తన లక్ష్యమన్నారు. ఈ తరహా సేవా కార్యక్రమాలు నియోజకవర్గ ప్రాంత ప్రజలకు గడిచిన 15 ఏళ్లుగా చేస్తున్నామన్నారు. ఏమైనా విపత్తుల ద్వారా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు మండలాల వారీ టిడిపి ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. నియోజకవర్గంలో ఏ మండలానికి చెందిన వారైనా ప్రమాదవశాత్తు నష్టపోయిన బాధితులను గుర్తించి ఆయా మండలాల ఇన్‌ఛార్జిల ఆర్ధిక సాయంతో పాటు తన వంతు ఆర్ధిక సాయంగా రెండింతలు ఉంటుందని పేర్కొన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి.. ఏర్పాట్లు పూర్తి చేసిన టీడీపీ నేతలు

విజయనగరం (ప్రభాత వార్త) :

టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం విజయనగరం నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కోట జంక్షన్, నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద టీడీపీ నగర కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ విజయనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అదితి గజపతిరాజు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆ పార్టీ సీనియర్ నేత ఐవీపీ రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. టీడీపీ నగర అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, ఆల్తి బంగారుబాబులు ఏర్పాట్లు చేస్తున్నారు. కలెక్టరేట్ జంక్షన్ వద్ద మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు బొద్దల నర్సింగరావు, గంటా పోలినాయుడు ఆధ్వర్యంలో టీడీపీ మాజీ కౌన్సిలర్లు కోంద్రు శ్రీనివాసరావు, మైలిపిల్లి పైడిరాజు తదితరులు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలోని 1, 4, 13 డివిజన్ల ఆధ్వర్యంలో కొత్తపేట, నీళ్ల ట్యాంకు జంక్షన్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆయా డివిజన్ల టీడీపీ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. నగరంలోని కాళ్లనాయుడు మందిరం, పూల్‌బాగ్ కాలనీల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల వద్ద ఎన్టీఆర్ అభిమానులు, స్థానిక టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్ణయించారు. పూల్‌బాగ్‌లో మాజీ కౌన్సిలర్ కిల్లాన మహేశ్వర రావుతో పాటు స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.

## టీడీపీ అధికారంలోకి రావడమే లక్ష్యం

శృంగవరపుకోట (ప్రభాత వార్త) :

వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసే వరకు గ్రామాల్లో ఉండే నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని టీడీపీ నేత గొంప కృష్ణ అన్నారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన గంగమాంబపేరంటాలు తీర్థానికి ఆయన హాజరై గ్రామంలోని ముఖ్యనాయకులను పలకరించారు. ఈ సందర్భంగా గొంప కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు గోరంత ఇచ్చి కొండంత పన్నులు దోచుకుంటున్న విధానాన్ని వివరించాలని సూచించారు. చంద్రబాబునాయుడు ఆవశ్యకతను ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ విశాఖపార్లమెంటరీ ఉపా ధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, మండలపార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, గోపాలపల్లి సర్పంచ్ అడారి మహేశ్వరరావు, ఎస్.కోట మాజీ వార్డు సభ్యుడు ఎం.మంగరాజు, గ్రామటీడీపీ నాయకుడు త్రినాథ్, గ్రామ యువత ఉన్నారు.

## ఇష్టానుసారంగా ఓటర్ల తొలగింపు



వంగర జనవరి 17 (ప్రభాత వార్త) : మండలంలో ఓటర్ల జాబితాలను నుండి గ్రామంలో ఉన్నటు వంటి ఓటర్లను ఇష్టాను సారంగా తొల గింపులు చేసి, ఈ రాష్ట్రంలో లేనటు వంటి, ఇతర రాష్ట్రాల్లో వున్నటువంటి ఓటర్లను కొనసాగిస్తున్నట్లుగా ఓటర్ల జాబితాలను పరిశీలిస్తే బయట పడింది. మండలంలో అన్ని భూతుల్లో ఇలాంటి పరిస్థితులే ఉత్పన్నమైనట్లు కనిపిస్తోంది. మండలంలో భూత్ లెవెల్ అధికారులందరూ వాలంటీర్లపై ఆధారపడి, వాలంటీర్లు ఇచ్చిన నివేదకలు ప్రకారం ఓటర్ల జాబితాల నుంచి ముఖ్య కార్యకర్తలు, ఓటర్లను జాబితాలో కనిపించకుండా చేశారన్న విమర్శలున్నాయి. మగ్గూరు గ్రామంలో 41 బూత్ గల నియోజకవర్గ తెలుగుదేశం బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంటపద్మను ఓటర్ల జాబితాలో కనిపించకుండా చేశారు. అంతేకాకుండా అదే భూతులో ఈ రాష్ట్రంలో లేనటువంటి తెలంగాణా రాష్ట్రంలో ఉన్నటువంటి, అక్కడే స్థిరనివాసం ఏర్పరుచుకున్నటువంటి ఎన్. అప్పలనాయుడు, ఎన్. సుధారాణిలు హైదరాబాద్‌లో గత 20 ఏళ్లుగాస్థిరనివాసం ఏర్పరు చుకొన్నారు. వారిని భూత్ లెవెల్ అధికారులు ఎలా కొనసాగిస్తున్నదీ బయట పెట్టాలని పలువురు బిఎల్‌వోను డిమాండ్ చేతస్తున్నారు. అదేవిధంగా గ్రామం కానటు వంటి ఓటర్లను కూడా ఎలా జాబిజాబితాల్లో అలాగే కొనసాగుతు న్నారంటే బిఎల్‌వోలు నిర్లక్ష్యంగా, ఏదో చేస్తున్నా మంటే, చేస్తున్నట్లు నామ మాత్రంగా వ్యవహరి స్తున్నారన్నది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మండలంలో 50 భూతులున్నాయి. అన్ని భూతుల్లో ఇలాంటి లోటు పాట్లున్నాయన్న ఆరోపణలున్నాయి. తన ఓటును ఏవిధంగా తొలగించిందీ వెంటనే తెలియజేయాలని బిఎల్‌వోను గంట పద్మ డిమాండ్ చేశారు. బిఎల్‌వోలు నిర్లక్ష్యంగా ఓటర్ల జాబితాలపై దృష్టి సరించకపోవటం వల్ల నాలాంటి వారి ఓటు లేకుండా చేశారని, అందు వలన ఇందుకు సంబంధించిన వారిపై వెంటనే దర్యాప్తు జరిపి బాధ్యులను వెంటనే సెస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను ఒత్తిడి తెనున్నట్లు పద్మ చెప్పారు. ఈ విషయాన్ని రాష్ట్ర ఎన్నికల కమీషనర్, జిల్లా కలెక్టర్ తదితర అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు ఆమె తెలియజేశారు. ఈ విషయాన్ని తహశీల్దార్ ఐజాక్ దృష్టికి తీసుకెల్లగా అలాంటి వారిపై ఫిర్యాదు చేస్తే వారిపై చర్యకు సిఫార్స్ చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

## స్వర్గీయ పాపినాయుడు కుటుంబానికి అండగా నిలుస్తా

– ఎయిమ్ పాఠశాలల అధినేత ఆనంద్‌కుమార్



నెల్లిమర్ల, జనవరి 17 ప్రభాతవార్త :

మండలంలోని బొప్పడాం గ్రామంలో ఇటీవల మరణించిన అంబళ్ల పాపినాయుడు కుటుంబీకులకు తాను అండగా ఉంటానని విజయనగరం ఎయిమ్ పాఠశాలల అధినేత, టిడిపి నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు, సామాజిక సేవకుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. ఆ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. పాపినాయుడుకు ఆర్థిక సాయం కోసం సమీకరించిన 5.20 లక్షల రూపాయిలను గ్రామ పెద్దలతో కలిసి ఆనంద్‌కుమార్ పాపి నాయుడు కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ పాపి నాయుడు కుటుంబీకులను అన్ని విధాలుగా ఆదుకుంటానని, అలాగే ఆయన ఇద్దరు కుమార్తెలకు విద్య, వైద్య ఖర్చులు భర్తిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, టిడిపి నాయకులు బొంతు వెంకటరమణ, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మూర్తి జ్యోతి బసు : సిపిఎం నేత నర్సింహమూర్తి



పార్వతీపురం (ప్రభాత వార్త) :

జ్యోతిబసు 13వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సుందరయ్య భవనంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి సిపిఎం పార్వతీపురం సీనియర్ నాయకులు ఎం.నర్సింహమూర్తి, సీఐటీయూ జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత కమ్యూనిస్టు ఉద్యమ తొలితరం నేత, సిపిఎం వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యులుగా నిలిచి పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా అనేక సేవలు అందించి చరిత్రలో సృష్టించిన ఆదర్శ మూర్తిగా కామ్రేడ్ జ్యోతిబసు నిలిచారన్నారు. అధికారం అలంకరణ కాదని, ఆడంబరం కాకూడదని, ఆపన్నులకు తోడుగా నిలవాలని, అవసరం ఉన్నవారికి అండకావాలని ఆశించి.. ఆచరించి..నేటి కమ్యూనిస్ట్ ఉద్యమానికి ఆదర్శంగా నిలిచిన అసలైన నాయకుడు జ్యోతిబసుఅని, అటువంటి నాయకుల స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలను ఉధృతం చేయాలని కార్మికులు, రైతులు, యువకులతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు బి.సూరిబాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్‌త తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీర్థ మహోత్సవాలు



వేపాడ (ప్రభాత వార్త) : మండలంలోని గుడివాడ, ఆకుల సీతంపేట, కరకవలస, చామలాపల్లి గ్రామాల నడుమ ఏకశిలపై వెలసిన కొండగుళ్ల బ్రహ్మలింగేశ్వరస్వామి తీర్థం వైభవంగా జరిగింది. సంక్రాంతి పండగ అనంతరం కనుమ పండగ నాడు ఈ తీర్థం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తీర్థం పురస్కరించుకుని వేలాదిగా భక్తులు తరలివచ్చి బ్రహ్మలింగేశ్వరిస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాకేరు, వేపాడ గ్రామాలకు చెందిన సింహాద్రప్పన్న భక్తులు తోడపెద్దులను కొండగుళ్లకు తీసుకువచ్చి గిరిప్రదర్శన చేశారు. కృష్ణరాయుడుపేటలో ఆ గ్రామ ప్రజల ఆరాధ్యదైవంగా వెలుగొందిన కృష్ణస్వామి తీర్థం వైభవంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఎడ్ల పరుగు ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ పరుగు ప్రదర్శనలో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### లక్కిడాంలో ఆకట్టుకున్న సంగిడీరాళ్ల పోటీలు

సంక్రాంతి పండగ సందర్భంగా మండలంలోని లక్కిడాం, పెదమజ్జిపాలెం గ్రామాల్లో తీర్థ మహోత్సవాలు నిర్వహించారు. లక్కిడాం గ్రామంలోని కనకసింహాచలం అమ్మవారు, పెదమజ్జి పాలెం రాముడమ్మ పేరంటాల 105వ తీర్థ మహోత్సవం జరిగింది. ఉదయం నుంచి గ్రామస్థులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం తీర్థ మహోత్సవం జరిగింది. లక్కిడాంలో సంగిడీ రాళ్ల పోటీలు నిర్వహించారు. లక్కిడాం గ్రామానికి చెందిన గొల్లు కుమార్ ప్రథమ బహుమతి, బొండపల్లి మండలం అంబటివలస గ్రామానికి చెందిన వెంకటేష్ ద్వితీయ బహుమతి దక్కించుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాలకు చెందిన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు చేయాలి

పార్వతీపురం (ప్రభాత వార్త) :

గణతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై మంగళవారం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గణతంత్ర వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మైదానంలో ఏర్పాట్లను రహదారులు భవనాల శాఖ చేయాలని, వేదిక పర్యవేక్షణ రెవిన్యూ డివిజనల్ అధికారి చూడాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర పండుగగా నిర్వహించడం జరుగుతున్నందున పూర్తి స్థాయిలో పోలీస్ పెరేడ్, బందోబస్తు ఉండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. మైదానంలో పారిశుద్ధ్యం నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించాలని చెప్పారు. గణతంత్ర వేడుకలకు విద్యుత్తు సరఫరా ఇబ్బందులు కాకుండా ఈపిడిసిఎల్ అధికారులు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మైదానం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని, అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పౌర సరఫరాల సంస్థ, పౌర సరఫరాల శాఖ, గృహ నిర్మాణ సంస్థ, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా విద్యాశాఖ, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ శాఖలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జలవనరుల శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ తదితర శాఖలు శకటాలను ఏర్పాటు చేయాలని, రవాణా శాఖ, ఐసీడీఎస్, అటవీశాఖ తదితర శాఖలు ప్రదర్శనశాలలను ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రదర్శనశాల ఏర్పాటుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్, శకటాల ఏర్పాటుకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సమన్వయకర్తలుగా ఉంటారని ఆయన చెప్పారు.

### 19వ తేదీలోగా ఉద్యోగుల జాబితా :

ఉత్తమ ఉద్యోగుల జాబితాను ఈ నెల 19వ తేదీలోగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేయడం జరుగుతుందని, ఇందుకుగాను ప్రతి శాఖ నుండి ఇద్దరు ఉద్యోగుల కంటే ఎక్కువ ఉద్యోగులను వివరాలను సమర్పించరాదని ఆయన స్పష్టం చేశారు.

## పల్లె నుంచి పట్టణానికి తిరుగుముఖం



విజయనగరం (ప్రభాత వార్త) : భోగి.. పెద్దపండగ... కనుమ.. ముక్కనుమ ముగిశాయి. భోగి మంటలు.. ముగ్గుల పోటీలు.. డూడూ బసవన్నలు.. హరిదాసు కీర్తనలు, కబడ్డీ కేకలు.. క్రికెట్ కేరింతలు.. వంటకాల ఘుమ ఘుమలు... పేరంటాల సందళ్లు... కనుమ పూజలతో కళకళలాడిన గ్రామసీమలు ఖాళీ అవుతున్నాయి. ఉద్యోగం, ఉపాధి కోసం ఎక్కడెక్కడో ఉంటున్న వారంతా సంక్రాంతికి సొంతూళ్లు వచ్చి బరువెక్కిన హృదయాలతో తమ వారికి బై... బై చెబుతూ మళ్లీ వలస బాట పడుతున్నారు. దీంతో నాలుగు రోజులపాటు కళకళలాడిన పల్లెలు ఒక్కసారిగా బోసిపోతు న్నాయి. సంక్రాంతి పండుగకు వచ్చిన వారంతా పట్టణాలకు తిరుగుముఖం పడుతున్నారు. దీంతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోగా, రోడ్లన్నీ రద్దీగా దర్శనమిస్తున్నాయి. ముచ్చటగా మూడు రోజులపాటు జరిగిన భోగి, సంక్రాంతి, కనుమ పండగలో బంధువులు, స్నేహితులు పరస్పర కరచాలనం, అనురాగం, ఆప్యాయత, పలకరింపులు ఒకింత ఉత్తేజ పరిచాయి. అందరిలోనూ ఉద్వేగాన్ని నింపాయి. పండుగలో ప్రతి క్షణం తీపి గుర్తుగానే మిగిల్చింది. కనుమ, ముక్కనుమ రోజుల్లో పాడి పశువులను పూజించడం సంప్రదాయంగా వస్తుంది. జిల్లాలో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో ఇటువంటి సందడి కూడా తగ్గింది. కానీ, ఈ ఏడాది మరో ప్రత్యేక కనిపించింది. ఉపాధి, ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండి పండక్కి వచ్చినవారంతా తమ ఊళ్లలో ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలతో సరదాగా గడిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నది తీర ప్రాంతాల్లోని ఇసుక తిన్నెలపై ఉల్లాసంగా సందడి చేశారు. మరోవైపు పండుగ ముగియడంతో గ్రామాల్లో తీర్థాలు ప్రారంభమయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి వేర్వేరు చోట్ల ఉంటున్న ప్రజలు పట్టణాలకు బయలుదేరడంతో పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు నుంచి విజయనగరం, విశాఖవైపు వెళ్లే బస్సులన్నీ కిటకిటలాడాయి. గంటల తరబడి బస్సుల కోసం పడిగాపులు కాయాల్సి వచ్చింది. రైళ్లు కూడా రద్దీగా మారాయి. విజయవాడ, తిరుపతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్లే వారంతా ముందుగానే రిజర్వేషన్లు చేసుకున్నారు. రిజర్వేషన్లు లేని వారిని ప్రయివేటు ట్రావెల్స్‌ను ఆశ్రయించారు. ఇదే అదునుగా ప్రయివేటు ట్రావెల్స్ ఛార్జీలను విపరీతంగా పెంచేశాయి.

# 'భోళాశంకర్' షూటింగ్ ప్రారంభం

మెగాస్టార్ చిరంజీవి హీరోగా స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. షూటింగ్ మంగళవారం పున:ప్రారంభమైంది.. మెగా బ్లాక్‌బస్టర్ ఫెస్టివల్ వైబ్‌ను కొనసాగిస్తూ హై పాజిటివ్ ఎనర్జీతో రామబ్రహ్మం సుంకర భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈసినిమా కొత్త షెడ్యూల్ హైదరాబాద్‌లోని భారీ కోల్‌కతా సెట్‌లో



మంగళవారం ప్రారంభమైంది.. వాల్తేరు వీరయ్యతోచిరంజీవి బ్లాక్ బస్టర్ సాధించటంతో భోళాశంకర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మెహర్ రమేష్, చిరంజీవిని స్టైలిష్, ఇంకా మాస్ క్యారెక్టర్‌తో ప్రెజెంట్ చేస్తున్నారు.. ఈచిత్రంలోనేషనల్ అవార్డు విన్నర్ కీర్తి సురేష్ చిరంజీవికి సోదరిగా నటిస్తోంది.. డాజ్లింగ్ బ్యూటీ తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్నినిర్మిస్తోంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.. ఈసినిమా ప్రమోషనల్ మెటీరియల్‌కు మంచి స్పందన వస్తోంది..

# 'సలార్' షూటింగ్ కబుర్లు



ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ నీల్ , ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్నమూవీ సలార్.. అటు ప్రభాస్ ఫ్యాన్స్, ఇటు ప్రశా ంత్‌నీల్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు..తాజాగా మేకర్స్ ఈచిత్రంపై అప్‌డేట్‌తో అభిమానులను ఖుషీచేవారు.. సలార్ మూవీ షూటింగ్ మరో 30 నుంచి 35 రోజుల్లో పూర్తవుతుందని టీం పేర్కొంది.. తదుపరి షూటింగ్ షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొం టారని పేర్కొంది.. మరో రెండు రోజుల్లో జరిగే షెడ్యూల్‌లో ప్రభాస్ పాల్గొని ఈనెలాఖరు వరకు ఎక్కడా ఆపకుండా షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ తెలిపారు.. ఈ షెడ్యూల్‌తో మెజీరిటీ షూటింగ్ పూర్తవుతుందని పేర్కొన్నారు. మిలిగిన భాగాన్ని రానున్న కొద్ది వారాల్లో ముగించను న్నారు.. ఈ ఏడాది సెప్టెంబర్ 28న ఈచిత్రానినిన విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.. ఈచిత్రాన్ని విజయ్ కిరంగదూర్ నిర్మిస్తున్నారు. హోంబలే ఫిల్మ్స్ పతాకంపై తెరకెక్కుతోంది.. ఇప్పటికే యూరప్ మిడిల్ ఈస్ట్ ఆఫ్రికాలో ని పలుదేశాల్లో చిత్రీకరణ జరిపారు.. సలార్ మూవీని నిర్మాతలు మొత్తం 5 భాషల్లో విడుదలచేయ నున్నారు. ఏకకాలంలో కన్నడ, తెలుగు భాషల్లో చిత్రీకరణ జరుపుతున్నారు. సలార్‌లో శృతి హాసన్, పధ్వీరాజ్ సుకుమారన్, జగపతిబాబు, ఈశ్వరీరావు, శ్రియా రెడ్డి తదితరులు నటిస్తున్నారు.

# హాలీవుడ్ తరహాలో ' ఏ మాస్టర్ పీస్'

శుక్ర, మాటరాని మౌనమిది వంటిచిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరొంది సుకు పుర్వాజ్ , కమర్షియల్‌గా రెండుచిత్రాలు విజయవంతం అయ్యాఇ.. ఈ యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్ తాజాగా తన మూడవ చిత్రం ఏ మాస్టర్ పీస్‌కు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.. సూపర్ హీరో బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించనున్న ఈచిత్రాన్ని సినిమా బండి ప్రొడక్షన్స్ పతాకంపై శ్రీకాంత్ కంద్రేగుల నిర్మిస్తున్నారు. మంగళవారం ఈసినిమా హీరోసూపర్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సారి దర్శకుడు ఈసినిమాను హాలీవుడ్ రేంజ్‌లో సరికొత్త కంటెంట్, ప్రజెంటేషన్‌తో రూపొందిస్తున్నట్టు తెలిసింది.. తమ సూపర్ హీరో ఎలా ఉండబోతున్నాడో.. తను ఎలా చూపించబోతున్నాడో ఒక్క పోస్టర్‌తో దర్శకుడు తెలిపారు.. పిల్లలకు ఎంతో ఇష్టమైన సూపర్‌హీరోను మన తెలుగు ప్రేక్షకులకు కూడ పరిచయం చేస్తూ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రీకరించబోతున్నాం అంటూ తెలిపారు.. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులుపూర్తి చేసుకుని ఈ నెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు అరకులో మొదటి షెడ్యూల్ , ఫిబ్రవరి 18 నుంచి మార్చి 30 వరకు రెండో షెడ్యూ ల్ చివరగా కులూ మనాలీ లో ఏప్రిల్ 2 నుంచి ఏప్రిల్ 10 వరకు షూటింగ్ పూర్తి చేయ నున్నట్టు నిర్మాత తెలిపారు.. అరవింద్ కృష్ణ, బిగ్‌బాస్ ఫేం అషురెడ్డి, స్నేహా గుప్త తదితరులు నటిస్తున్నారు.



# స్టార్ హీరోకి తీవ్రగాయాలు

బిచ్చగాడు' చిత్రంతో హీరోగా పరిచయం అయ్యారు విజయ్ అటోనీ... తాజాగా ఒకషూటింగ్‌లో ఆయన తీవ్రగాయాలపాలయ్యారు. ప్రస్తుతం ఆయన వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు.. నటుడిగానే కాకుండా దర్శకుడిగా తనప్రతిభను నిరూపించుకున్న అంటోనీ.. పలుచిత్రాలతో బిజీ ఉన్నారు. ఆయనకు 2023 చాలా కీలక ఏడాది అనిఅంటున్నారు... ఆయన చేస్తున్నచిత్రాలు ఇపుడు ఆరు దాకా ఉన్నట్టు తెలిసింది. ఇవన్నీ ఈ ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.. గతంలో సంచలన విజయంసాధించిన బిచ్చగాడు సినిమాకు సీక్వెల్‌ను ఇపుడు రూపొందిస్తున్నారు.. ఈ మూవీకి ఆయన దర్శకత్వం వహిస్తున్నారు కూడ.. తాజాగా ఈచిత్రం షూటింగ్ జరుగుతోంది వాటర్‌బోట్‌లో వెళ్తుండగా, ప్రమాదవశాత్తూ బోట్ అదుపు తప్పి, మరో బోట్‌ను ఢీకొనటంతో విజయ్ అంటోనీ తీవ్రంగా గాయపడ్డారని తెలిసింది..దీంతో ఆయన్ని వెంటనే కౌలాలంపూర్‌లోని ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నట్టు తెలిసింది. విజయ్ అంటోనీ సతీమణి హుటాహుటిన మలేసియాకు బయలుదేరారు.. ఈప్రమాదం ఇండస్ట్రీలో షాకింగ్‌కు గురిచేసింది.. విజయ్‌అంటోనీ త్వరగా కోలుకోవాలని, ప్రముఖులు, అభిమానులు కోరుకుంటున్నారు.






# రాజమౌళి, కీరవాణిలకు చెర్రీ కంగ్రాట్స్

దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కించిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతటి సంచలన విజయం సాధించిందోతెలిసిందే.. యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ కలిసి నటించిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ఇప్పటికే పలు ఇంటర్నేషనల్ అవార్డులను సొంతంచేసుకుంది.. తాజాగా మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ఈచిత్ర దర్శకుడు రాజమౌళి, సంగీత



దర శ్శకుడు ఎంఎం కీరవాణిలకు సోషల్‌మీడియా ద్వారా అభినందనలు తెలిపారు. క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల్లో ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఉత్తమ విదేశీ భాషా చిత్రంగా అవార్డు గెలిచినందుకు రాజమౌళిని, నాటు నాటు పాట ఉత్తమ పాట,ఉత్తమ మ్యూజిక్ స్కోర్‌కు అవార్డులు గెలుపొందటం పట్ల ఎంఎం కీరవాణికి ఆయన కంగ్రాట్స్ తెలిపారు.. రామ్‌చరణ్ పోస్ట్‌చేసిన కొద్దిసేపటికే ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.. ఈచిత్రంలో ఆలియాభట్, ఒలివిఆయా మోరిస్ ,శ్రియ శరణ్, అజయ్ దేవగన్, రాహుల్ రామకృష్ణ నటించిన సంగతి తెలిసిందే.

## యంగ్ బ్యూటీ ఆఫర్ల జోరు!



యువతరం కలల రాణి శ్రీలీల.. తాజాగా వరుస ప్రాజెక్టులకు సంతకాలు చేస్తోంది.. ఇటీవలే మాస్ మహారాజా రవితేజతో 'ధమాకా' చిత్రంలో నటించింది. ఈచిత్రంలో అమె అద్భుత నటనతో ఆకట్టుకుంది.. తదుపరి ఈ భామ మహేష్ సరసన క్రేజీగా నటించేందుకు రెడీ అవుతోంది.. మహేష్‌బాబు-పూజా హెగ్డే జోడీగా త్రివిక్రమ్ శ్రీనివాస్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం లో శ్రీలీల హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. ఈమేరకుఈ చిత్రంయూనిట్‌అధికారికంగా ప్రకటిం చింది.. మసాలా ఎంటర్‌టైనర్‌లో మహేష్‌బాబు-పూజాహెగ్డేలతో కలిసి శ్రీలీల నటించనుంది.. ఇద్దరి భామలకు సమ ప్రాధాన్యం ఉంటుందని నిర్మాత నాగవంశీ వెల్లడించారు.. జనవరి 18న చిత్రీకరణ ప్రారంభించి ఆగస్టు 11 వరకు చేయాలని మేకర్స్ నిర్ణయించారు. ఇదిలా ఉండగా శ్రీలీల తదుపరి వైష్ణవ్‌తేజ్ -రామ్ పోతినేని -నితిన్ సహా బాలకృష్ణ వంటి సీనియర్లతో సినిమాలు చేస్తోంది. మంచికథలతో అభిమానులను అలరించేందుకు రెడీ అవుతోంది.. ఈ తరుణంలో మహేష్ బాబు సినిమాలో ఆఫర్ రావటం ఆమె కెరీర్‌కు పెద్ద ప్లస్ కానుందని అంటున్నారు. మహేష్ మూవీలో ఈ భామ కన్ఫర్మ్ అనే ప్రకటన వచ్చిన తదుపరి మరోవైపు ఇన్‌స్టాలో సంక్రాంతి దేవతలా ప్రత్యేకమైంది శ్రీలీల.. తల్లితో కలిసి సంక్రాంతి పండుగను జరుపుకుంటున్న శ్రీలీల వీడియో ఒకటి ఇపుడు వైరల్ అయ్యింది..

# రజనీకాంత్ 'జైలర్'లో సునీల్ లుక్



సూపర్ స్టార్ రజనీకాంత్ తర్వాత నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో జైలర్ సినిమాలో కన్పించనున్నారు.. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈసినిమా నిర్మాణ పార్ట్‌ను త్వరలోనే పూర్తిచేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. సినిమాపై మంచి హైప్ ఉంది. స్టార్ తెలుగు కమెడియన్ సునీల్ ఈసినిమా సెట్స్‌లో జాయిన్ అయినట్టు ప్రొడక్షన్ హౌస్ తాజా వెల్లడించింది.. సునీల్ మాస్ అండ్ పవర్‌ఫుల్‌గా కన్పిస్తున్న పోస్టర్‌ను తాజాగా విడుదలచేశారు.. సూపర్‌స్టార్ చిత్రంలో సునీల్ కీలక పాత్ర పోషించటం విశేషమే.. ఇదిలా ఉండగా శివకార్తికేయన్ 'మావీరన్', కార్తీ 'జపాన్' లో కూడ సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# షూటింగ్‌లో గాయపడిన పల్లవీజోషి



ది కాశ్మీరీ ఫైల్స్‌తో సంచలనం సృష్టించిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి ప్రస్తుతం పాన్‌ఇండియాచిత్రం ది వాక్సిన్ వార్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. ఐయామ్ బుద్ధప్రొడక్షన్ పతాకంపై పల్లవి జోషీ ఈచిత్రాన్ని నిర్మించటంతోపాటు కీలకపాత్ర పోషిస్తున్నారు.. ప్రస్తుతం ఈచిత్రం చివరి షెడ్యూల్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. తాజాగా ఈ చిత్రం సెట్‌లో ఓ సన్నివేశం చిత్రీకరిస్తుండగా, నటి పల్లవి జోషీ గాయ పడ్డారు.. ఓ వాహనం అదుపు తప్పి ఢీకొట్టినట్టు స్థానికులు తెలి పారు.. ఈ ప్రమాదంలో ఆమెకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతోసమీపంలోని హాస్పిటల్‌లో చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం బాగానే ఉందని , అభిమానులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని యూనిట్ పేర్కొంది.. దివాక్సిన్ వార్‌లో అనుపమ్ ఖేర్, నానా పటేకర్, దివ్య సేథ్ నటిస్తున్నారు. ది కాశ్మీర్‌ఫైల్స్ కోసం వివేక్ అగ్నిహోత్రితో పనిచేసిన అభిషేక్ అగర్వాల్ తన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌బ్యానర్ ద్వారా దేశవ్యాప్తంగా ది వాక్సిన్ వార్‌ను విడుదల చేయనున్నారు. 2023 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఈచిత్రాన్ని విడుదలచేయనున్నారు.

# 'సార్' నుంచి 'బంజారా' సాంగ్

శ్రీశ్రీ, వేటూరి తర్వాత జాతీయ అవార్డు అందుకున్న తెలుగు గీత రచయిత సుద్ధాలఅశోక్ తేజ. మూడు దశాబ్దాల సినీజీవితంలో ఆయన ఎన్నో అద్భుతమైన పాటలకు ప్రాణం పోశారు.. ఆయన నేను సైతం అంటూ ఆవేశాన్ని రగిలించారు.. సారంగ దరియా.. అంటూ కాలు కదిపేలా చేయగలరు.. ఆయన తన కలంతో ఎన్నో భావాలు పలికించగలరు.. తాజాగా ఆయన కలం నుంచి మరో మధురగీతం జాలువారింది.. ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంపీ నేతృత్వంలో పలుచిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ స్టార్ యాక్టర్ ధనుష్‌తో కలిసి సార్‌చిత్రాన్ని



శ్రీమతి సాయి సౌజన్య (ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ)తో కలిసి నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్‌కు సమర్పకులుగా వ్యవహరిస్తోంది..సార్ ధనుష్‌తో సంయుక్త మీనన్ జోడీగా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషలోల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలోఉన్నాయి.. మరోవైపు ఈచిత్రం పాటల ప్రచార పర్వం వైపు అడుగుతు వేసిందియూనిట్.. ఇందులో భాగంగా ఈచిత్రానికి సంబంధించి 'బంజారా' పాటను మంగళవారం విడుదల చేశారు.. సుద్దాల అశోక్ తేజ అందించిన సాహిత్యం హృదయాన్ని హత్తుకునేలా ఉంది. తాజాగా విడుదలైన లిరికల్ వీడియో ఆకట్టుకుంటోంది.. అందులోని లొకేషన్లు పల్లె వాతావరణాన్ని ప్రతిబింభించేలా ఉన్నాయి.. హీరో ఊరిలో వాళ్లతో కలిసి నాట్యం చేయటం,. అలాగే హోటల్‌లో స్నేహితులతో కలిసి తిని బయటకు వచ్చాక అక్కడున్నచిన్నారికి బ్బు సాయం చేయటం వంటివి అతని పాత్ర తీరుని స్వభావాన్ని తెలియజేస్తున్నాయి.. ఇటీవల ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచారచిత్రాలు , ఇటీవల విడుదలైన మాస్టారు, మాస్టారు గీతం సార్‌పై సినిమా వీక్షకుల్లో అమితాసక్తి కల్గించాయి. విద్యావ్యవస్థ తీరు తెన్నులపై హీరోసాగించే ప్రయాణం అందులోని సమస్యలు, సంఘటనల సార్‌జీవితాన్ని ఏ తీరానికి చేర్చాయన్నది అటు ఆసక్తిని, ఇటు ఉద్విగ్నతకు గురి చేస్తుందని నిర్మాతలు తెలిపారు. తెలుగు,తమిళ భాషల్లో సార్ చిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.

# సెంటర్‌ఆఫ్ ఎట్రాక్షన్‌గా ...






మాజీ మిస్ యూనివర్స్ చేసిన ఓ మ్యాజిక్ గురించి ఇపుడు యూత్‌లో టాక్‌ఆఫ్‌ది టౌన్‌గామారింది.. మిస్ యూనివర్స్ 2021 హర్నాజ్ సంధు, తాజాగా మిస్ యూనివర్స్ 2022 బ్యూటీ కాంటెస్ట్‌కు హాజరయ్యారు. ఈ వేదికపై ఆమె ఎమోష న్‌ను రగిలించిన తీరు అందరినీ విస్మయం కల్గించింది.. కళ్లన్నీ ఆమె ధరించిన అందమైన బ్లాక్ గౌన్‌పైనే పడ్డాయి. సియాషా షిండే రూపొందించిన బ్లాక్ గౌను ఆమె ధరించి ర్యాంప్ వాక్ చేసింది.. ఈ గౌన్‌పై మాజీమిస్ యూనివర్స్‌ల ఫొటోలు హైలెట్‌గా నిలిచాయి.. ' ఇది ఎంతో ఉద్విగ్నమైన క్షణం.. సుస్మితాసేన్, లారా దత్తా వారి కీర్తి కిరీటంలో కలికితురాయి అనదగ్గ కిరీటాలను అందుకుని ఎందరికో స్ఫూర్తినిచ్చారు.. ఈ గౌన్‌ను రూపొందించాలన్న ఆలోచన అందరి మనసులను దోచేసింది. అభిమానుల్లో నిరంతరం ఎంతో క్రియేటివిటీతో స్ఫూర్తిని నింపటం ఇది ఎంతో గొప్ప చర్య.. హర్నాజ్‌కి హ్యాటా ్సఫ్ అంటూ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా టూపీస్ గౌనులో టోన్-అన్ష్-టోన్ సీక్వెస్ట్ కాంటూర్ డిజైన్‌తో ఫిట్టింగ్ బ్లాక్ గౌనులో హర్నాజ్ చాలా ప్రత్యేకంగా కన్పించింది.. ప్రస్తుతం దీనికి సంబంధించి ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

# వరుణ్‌తేజ్ తాజా చిత్రం లుక్

మెగా ఫ్యామిలీ హీరో వరుణ్‌తేజ్ ..తన కెరీర్‌లో డిఫరెంట్ సినిమాలుచేస్తూ అలరిస్తున్నారు.. తాజాగా పలు ఇంట్రెస్టింగ్ సబ్జెక్టుల్లో నటిస్తున్నారు. టాలీవుడ్ దర్శకుడు ప్రవీణ్ సత్తారుతో కలిసి తన 12వ సినిమాను రివీల్ చేశారు. ఇది కూడ ప్రవీణ్ సత్తారు మార్క్ మూవీగానే



తెరకెక్కించనున్నారు.. ఈసినిమాపై ఇపుడు ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. ఈచిత్రం టైటిల్, ఫస్ట్‌లుక్‌ను ఈనెల 19న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.. ఇందుకు సంబంధించి పోస్టర్‌ను డిజైన్ చేశారు.. ప్రముఖ సంగీత దర్శకుడుమిక్కీ జే.మేయర్ సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ ఎన్‌ప్రసాద్ నిర్మాణం వహిస్తున్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## నిరుపేదలకు రణస్థలం వైస్ ఎంపిపి నూతన వస్త్రాలు పంపిణీ

రణస్థలం జనవరి 17 ప్రభాతవార్త



సంక్రాంతి సందర్భంగా నిరుపేదలకు, వృద్దులకు రణస్థలం మండలం వైస్ ఎంపిపి రాయపురెడ్డి భుజంగరావు (బుజ్జి) తన స్వ గ్రామమైనసీతంవలసలో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన సుమారు 2వేల మంది నిరుపేద మహిళలకువృద్దులకు ఆయన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది సంక్రాంతికి ఎంపిపి నిరుపేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి వారికి చేయూతగా నిలుస్తోన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## అగ్నికి ఆహుతైన దస్తావేజు లేఖర్ల విలువైన పత్రాలు

రణస్తలం జనవరి 17 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రణస్థలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి సమీపంలో గల దస్తావేజు లేఖర్లుకు చెందిన విలువైన పత్రాలు అగ్నికి ఆహుతయ్యాయి. మంగళవారం వీధిలో ఉన్న చెత్తను తగలబెట్టగా ఆమంటలు దస్తావేజు లేఖర్లు వారి విలువైన పత్రాలు భద్రపరుచుకున్న షాపునకు ప్రమాదవశాత్తు అంటుకొని షాపు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో రిజిస్ట్రేషన్‌కు సంబందించిన విలువైన పత్రాలుఅగ్నికి ఆహుతయ్యాయి.

## రాష్ట్రషస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభ

ఇచ్ఛాపురం, జనవరి 17 ప్రభాతవార్త



ఈ నెల 11 నుంచి 13వరకు గుంటూరు రేపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో స్థానిక క్రీడాకారులు 14 మంది పాల్గొన్నారు. ఆరు బంగారు పతకాలు, ఒక రజత పతకం, నాలుగు కాంస్య పతకాలు సాధించారు. సబ్‌జూనియర్ విభాగంలో దామోదర్ బంగారుపతకం, వినయ్‌కుమార్ రజత పతకం, ఆకాష్‌రెడ్డి, చందు, అఖిల్, చిను కాంస్య పతకాలు సాధించారు. గిరిరెడ్డి, చైతన్య, రేవంత్, జయరాం, ధరణిరెడ్డిలు బంగారు పతకాలు సాధించారు. ఈ నెల 18న తమిళనాడులో జరగనున్న జాతీయస్థాయి పోటీల్లో అర్హత సాధించారు. 19 నుంచి 21 వరకు ఈరోడ్డులో పోటీలు జరుగుతాయి. స్థానిక వైఎస్సార్ కళ్యాణమండపంలో కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, కాళ్ల దిలీప్‌కుమార్, పిలక విజయభాస్కర్‌రెడ్డి, తులసీరావు, కోచ్ దుర్గాప్రసాద్ తదితరులు అభినందించారు.

## ప్రైవేటుకు ధాన్యం



ఇచ్ఛాపురం, జనవరి 17 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా ప్రైవేటు మిల్లర్ల ద్వారా ధాన్యం కొనుగోలుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ ఎం.జయంతి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు. తేలుకుంచి, బెల్లుపడ రైతు భరోసా కేంద్రాలు లక్ష్యాలుపూర్తయినప్పటికి మరో 400 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలుకు మరో మూడు రోజులు అవకాశం ఇస్తామని చెప్పారు. రైతు ఖాతాల్లో ఇప్పటి వరకు అందించిన ధాన్యానికి సొమ్ములు జమ అయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, వ్యవసాయాధికారి శ్రీదేవి, సిఎస్‌డిటి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి కృషిచేయండి

### సర్పంచ్ పూడి లక్ష్మణరావు

కవిటి,జనవరి17ప్రభాతవార్త:



దేవాలయ అభివృద్ధికి అందరూ ఐక్యమత్యంతో కృషిచేయాలంటూ సర్పంచ్ పూడి లక్ష్మణరావు అన్నారు.ఈమేరకు మంగళవారంనాడు మండల కేంద్రంలోగల శ్రీచింతామణి దేవాలయంలోగల శ్రీచింతామణి అమ్మవారికి కవిటి గ్రామము కవిటి చింతామణికోలనీలోగల భూరకాయల రాజుపాపారావు దంపతులు సుమారు 1లక్ష పదివేల రూపాయిల ఆర్థిక సహకారంతో బంగారు నగలును అందించే కార్యక్రమము చేపట్టారు.ఈ సందర్భముగా సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాట్లాడుతూ శ్రీచింతామణి ఆలయ అభివృద్ధికి మనమంతా కృషిచేయాలంటూ తెలిపారు.ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్‌లు ఆరంగి మధు,పాండవ చంద్రశేఖర్,బెందాళం వెంకటేశ్వకరావు,గ్రామపెద్దలు పొల్లాయి లక్ష్మణమూర్తి,బెందాళం కామరాజు,ఆరంగి త్రివిక్రమరావు,పిన్నింటి జైరామ్,దున్న సింహాచలంతోపాటు దాతలు భూరకాయల పాపారావు,పొల్లాయి రాజులతోపాటు పలువురు కుటుంబ సభ్యులు అలానే గ్రామపెద్దలు పాల్గొన్నారు

## సచివాలయం సేవలు మెరుగుపడాలి

### జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ఆమదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని గ్రామ, వార్డు సచివాలయాల్లో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని లక్ష్మడుపేట వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే స్పందన కార్యక్రమానికి ఫిర్యాదుదారులు శ్రమకోర్చి రావల్సిన అవసరం కలగడం సరి కాదన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఉన్నతాధికారుల చుట్టూ తిరిగే వ్యవస్థను సరి చేసి ప్రజాసమస్యల పరిష్కారం కోసమే గ్రామ, వార్డు సచివాలయ, వార్డు వాలంటీర్ల వ్యవస్థను ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందన్న విషయం సిబ్బంది గుర్తెరగాలని సూచించారు. ఈ విషయమై జిల్లా స్పందన అర్జీలను క్రోడికరిస్తున్నామని తద్వారా ఆయా సచివాలయాల సిబ్బంది పనితీరుపై ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోనున్నామని అన్నారు. సోషల్ ఆడిట్‌లో భాగంగా నవరత్నాల సంక్షేమ పథకాల అర్హుల జాబితాలను ఎప్పటికప్పుడు నవీకరించి ప్రజల సమాచారార్థం నోటీసుబోర్డులో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యదర్శులు వారి వారి విధుల పట్ల పూర్తి అవగాహనతో, పూర్తి వివరాలతో ఉండాలన్నారు. పౌరసేవలను అందివ్వడంలో వాలంటీర్లు ప్రభుత్వ ఉద్దేశ్యాలకు అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన కన్సిస్టంట్ రిథమ్స్ తనిఖీలను చేస్తూ సమస్యలను యాప్ ద్వారా ఆన్‌లైన్ చేస్తూ, సమస్యల పరిష్కారానికి ఆయా కార్యదర్శులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ విషయంలో ఏదేని నిర్లక్ష్యం చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పరిశీలనలో భాగంగా కార్యాలయ రికార్డులను, సిబ్బంది హాజరు తనిఖీ చేశారు. కార్యక్రమంలో మేనేజర్ బి.లక్ష్మీనారాయణ, ఎంపిడిఓ ఎం.రేణుక, ఎఇ బి.శృజన, ఎ.వి.శ్రీనివాస్, హౌసింగ్ ఎఇ డి.సన్యాసిరావు, ఎంఎఓ ఎం.మోహనరావు, ఎంఈఓ రామారావు, ఎపిఎం పి.కూర్మారావు, మండల సర్వేయర్ బి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతల దాడిలో గాయపడ్డ వారికి పరామర్శ

ఆమదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త



ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం మదనాపురం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు స్థానికంగా జనసేన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో స్థానిక వైసీపీకి చెందిన కొందరు దుండగులు వారిపై దాడికి పాల్పడ్డారు. అనంతరం దాడిలో గాయపడ్డ గల్లంకి శ్రీనివాసరావు మరియు సావిత్రమ్మలను శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని వారిని పరామర్శించి దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన వైసిపి నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులు తరచూ ఇటువంటి భౌతిక దాడులకు దిగుతున్నా పోలీస్ యంత్రాంగం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. జనసేన కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అలాగే దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

## చురుగ్గా బీచ్ పనులు



గార, జనవరి 17 ప్రభాతవార్త

కళింగపట్నం బీచ్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గతంలో సంభవించిన తుపాన్ కారణంగా బీచ్ పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. అయితే దీనిపై కె.మత్స్యలేశం సర్పంచ్ బి.లలిత యర్రన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి బీచ్ పునరుద్ధరణకు 5 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. పనులు జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. ఇటువంటి కార్యక్రమం చేపట్టినందుకు సర్పంచ్ బి.లలితను గ్రామస్తులు అభినందించారు.



## స్థల పరిశీలన

ఆమదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త

లక్ష్మీనగర్ ఉన్నత పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం కనకాద్రి చెరువులో స్థలం కేటాయింపు కోసం జెసి ఎం.నవీన్, తహశీల్దార్ ఎం.గణపతిరావు, కమిషనర్ (పూ.అ.భా) కె.అప్పలనాయుడు, టి.పి.ఎస్ హెచ్.వి.సత్యన్నారాయణ, మండల సర్వేయరు బి.గోవిందరావు తదితరులు పరిశీలించారు.

## పారాపురం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ విజేతగా అంబేద్కర్ యూత్

కొత్తూరు, జనవరి 17 ప్రభాతవార్త



సంక్రాంతి సంబరాల్లో భాగంగా కొత్తూరు మండలం పారాపురం గ్రామంలో పారాపురం సూపర్ కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో పారాపురం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ మేరకు టోర్నీలో గ్రామానికి చెందిన పలు క్రికెట్ టీంలు పాల్గొన్నాయి. టోర్నీ నిర్వాహకులు వి.కిరణ్, రాకేష్, శ్రీను, జగన్‌లు ఆద్యంతం టోర్నీని క్రమశిక్షణతో ముందుకు నడిపించడం విశేషం. టోర్నీ ఫైనల్‌కు చేరుకోగా ముక్కనుమ రోజున జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రెండుజట్లు హోరాహోరీగా తలపడ్డాయి. పన్నెండు ఓవర్ల మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు 119 పరుగులు చేయగా 120 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన స్థానిక అంబేద్కర్ యూత్ క్రికెట్ జట్టు సునాయాసంగా 9.3 ఓవర్లలోనే చేధించడం విశేషం. ఫైనల్ మ్యాచ్‌లో జట్టు కెప్టెన్ యు.రాజీవ్ అత్యధికంగా 77 పరుగులు సాధించడమే కాకుండా జట్టును సమర్థవంతంగా ముందుకు నడిపించి విజయాన్ని సొంతం చేసుకున్నారు. బహుమతి ప్రధానంలో ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూకరాజులు పాల్గొని టోర్నీ విజేత రన్నరప్ జట్లుకు ట్రోఫీతో పాటు నగదు బహుమతి ప్రధానం చేశారు. అలాగే టోర్నీలో ఉత్తమ బ్యాట్స్‌మెన్ బౌలర్లకు ప్రత్యేక బహుమతి బహుకరించారు. దీంతో పాటు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్, మ్యాన్‌ఆఫ్ ది సిరీస్‌లు కూడా ప్రకటించారు. అలాగే టోర్నిలో భాగంగా గ్రామంలోని సుమారు పది మంది విశ్రాంత సైనికులు దేశం కోసం ఇదివరకు అందించిన సేవలకు గుర్తుగా ప్రతి ఒక్కరినీ దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో టోర్నీ స్పాన్సర్స్ ఆదిత్య ఎంటర్‌ప్రైజెస్ ప్రతినిధి చిట్టిరవి, ఎస్ఆర్ దంత వైద్యశాల ప్రతినిధి జగన్, మర్లు కిరణ్‌కుమార్, టోర్నీ నిర్వాహకులు మరియు ముఖ్య అతిథులు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు తోట నందకుమార్, కొత్తూరు పిఎసిఎస్ డైరెక్టర్ కె.నూకరాజు, గ్రామపెద్దలు, గ్రామస్తులు, క్రీడాభిమానులు, యూత్ పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దుష్ట చతుష్టాలు దూరం కావాలి

పాతపట్నం, జనవరి 17 ప్రభాతవార్త



దుష్ట చతుష్టాలు దృష్టి పడకుండా దూరం కావాలంటూ పాతపట్నం శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఆలయం వద్ద పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి 108 కొబ్బరికాయలు కొట్టారు. ముక్కనుమ సందర్భంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రం పైన ముఖ్యమంత్రిపైన దుష్ట చతుష్టాలు దృష్టి పడకూడదంటూ కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో నీలమణి దుర్గ ఆలయ కమిటీ ఛైర్మన్ నూలు ఈశ్వరరావు, ఎఎంసి ఛైర్మన్ కొండాల అర్జునరావుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, వైసిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉర్లాంలో మిన్నంటిన సంక్రాంతి సంబరాలు



నరసన్నపేట, జనవరి 17 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం ఉర్లాం గ్రామం రాజావారివీధిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. హెల్పింగ్‌హ్యాండ్స్ గ్రూప్ ప్రతినిధులు పలు కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నపిల్లలకు కుర్చీ ఆట, హౌసీ, డ్యాన్సులు నిర్వహించి ఉత్తేజపరిచారు. మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. అనంతరం మహిళల ద్వారా కేక్ కటింగ్ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని హేమ చరణ్‌సాయి, అశోక్‌లతో పాటు రాడ శ్రీనివాసులు నాయుడు, రాడా శేషు, బొబ్బిలి సురేష్ బాధ్యత వహించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పి.మల్లిఖార్జునరావు, నడిమింటి అప్పలనాయుడు చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.



## రైస్‌మిల్లర్లపై కలెక్టర్‌కు విన్నవించుకున్న రైతులు



ఆమదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆమదావలస అర్బన్‌లో లక్ష్మడుపేట మరియు రూరల్‌లో శ్రీనివాసాచార్యులపేట సచివాలయాలను మంగళవారం సందర్శించారు. సిబ్బంది హాజరు, పనితీరు, పథకాల అమలుపై పర్యవేక్షించారు. లక్ష్మడుపేట సచివాలయంలో ధాన్యం అమ్మకాలపై ఎదురవుతున్న ఇబ్బందులను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. ఇక్కడి రైతులకు మా ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి వ్యవసాయ అధికారులు పరిశీలించిన తర్వాత శ్రీకాకుళం, గార మండలాల్లో ఉన్న రైసు మిల్లులకు పంపిస్తున్నారని అక్కడ మా ధాన్యంను మిల్లర్లు దించుకోవడానికి క్వింటాకు 5 కేజీలు చొప్పున 80కేజీల బస్తాకు 4 కేజీలు చొప్పున తగ్గించి మాత్రమే తీసుకుంటానని లేదంటే తీసుకుపొండి, మేము మీ ధాన్యం దింపించుకోము. మీకు దిక్కున్న దగ్గర చెప్పుకోండి అని సింగుపురంలో గల శ్రీమారుతి సాయిలక్ష్మి రైస్‌మిల్లర్, గారలో ఇట్రా శ్రీరాములు రైస్ ఇండస్ట్రీస్, దీపావళిలో శ్రీలక్ష్మీగణపతి మోడ్రన్ రైస్‌మిల్, సానివాడలో గల శ్రీలక్ష్మీ గణపతి సచ్చిదానంద రైస్‌మిల్ మరియు గారలో గల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రైస్‌మిల్ వారు ఇబ్బందులు పెడుతున్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కలెక్టర్ స్పందిస్తూ సివిల్ సప్లయ్ అధికారులకు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోమని ఆదేశించారు. రైతులు ఎట్టిపరిస్థితుల్లోనూ అదనంగా మిల్లర్లకు ధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఎంపిడిఓ రేణుక, ఎపిఎం పైడి కూర్మారావు, వ్యవసాయాధికారి మెట్ట మోహన్, విద్యాశాఖ అధికారి దుప్పల రామారావు, మండల ఇంజనీరింగ్ అధికారి జ్యోతితో పాటు హౌసింగ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్మీడే సందర్భంగా విశ్రాంతి ఉద్యోగులకు సన్మానం



మెళియాపుట్టి, జనవరి 17 ప్రభాతవార్త

దేశ రక్షణలో భాగంగా వివిధ బలగాలలో దేశ సేవ చేసి త్యాగానికి చిహ్నంగా నిలుస్తూ పదవీ విరమణ పొందిన విశ్రాంతి ఉద్యోగులను వారి దేశభక్తి మరియు సేవలను గుర్తిస్తూ పెద్ద పద్మాపురం పీపుల్ డెవలప్‌మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఆర్మీడే సందర్భంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జిల్లా జడ్జిగా పని చేసి పదవీ విరమణ పొందిన ఎన్ని ఢిల్లేశ్వరరావు సేవలను గుర్తిస్తూ అదే వేదికపై సన్మానించారు. రిటైర్డ్ జిల్లా జడ్జి ఎన్ని ఢిల్లేశ్వరరావు, రిటైర్డ్ ఆర్మీ తూలుగు శంకరరావు, రిటైర్డ్ నేవీ మద్ది కృష్ణారావులను సన్మానించారు. అలాగే ప్రత్యేక ఆహ్వానం మేరకు విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో అసిస్టెంట్ లా ఇన్‌స్ట్రక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై శ్రీనివాస్ యువతను ఉద్దేశించి భవిష్యత్తులో భావి భారత పౌరులుగా దేశానికి సేవ చేయాలంటూ దిశానిర్దేశం చేశారు. అలాగే ఈ మధ్యకాలంలో పోలీస్ సెలక్షన్ ఉండడం వల్ల దానిని ఉద్దేశించి ఎలా ప్రిపేర్ అవ్వాలో తెలియజేస్తూ మంచి సందేశాన్ని అందించిన శ్రీనివాస్‌ను కూడా సన్మానించారు. ఈకార్యక్రమంలో పెద్దపద్మాపురం పీపుల్ డెవలప్‌మెంట్ ఫోరమ్ సభ్యులు, సర్పంచ్, ఎంపిటిసి, విద్యావేత్తలు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హరివరప్రసాద్ ఇంట పూజలు



కోటబొమ్మాళి, జనవరి 17 ప్రభాతవార్త

మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ తన స్వగృహం నిమ్మాడలో మంగళవారం పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో తన సోదరులైన టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు ప్రభాకర్, స్వర్గీయ ఎర్రన్నాయుడు సతీమణి విజయకుమారి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, జనవరి 17 ప్రభాతవార్త



మండలం జర్జంగి గ్రామం దరి జాతీయ రహదారిపైన జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. వివరాల ప్రకారం పోలాకి మండలం కింజరాపుపేట గ్రామానికి చెందిన బర్ల రాంబాబు ఉరఫ్ అప్పలస్వామి (27) గత నాలుగు దినాల క్రితం తన అత్తవారైన కోటబొమ్మాళి మండలం యలమంచిలి గ్రామంలో కుటుంబ సభ్యులను తీసుకువెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్నాడు. ఈరోజు తీసుకురావడానికి బయలుదేరి జర్జంగి దరి డివైడర్‌కు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడు. ఈయనకు భార్య లక్ష్మి, ఇరువురు పిల్లలు ఉన్నారు. గొర్రెలు కాపరిగా ఈయన ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్‌ఖాదర్‌భాషా తెలిపారు.

## మహిళా సంఘాలన్నీ పంచ సూత్రాలు పాటించాలి



ఆమదాలవలస, జనవరి 17 ప్రభాతవార్త

మహిళా స్వయంశక్తి సంఘాలన్నీ విధిగా పంచ సూత్రాలు పాటించాలని, అవి పాటించిన నాడే మహిళలు స్వయం సమృద్ధి సాధించగలుగుతారని, వైఎస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు సూచించారు. రామచంద్రాపురం పంచాయతీ పొన్నంపేట గ్రామంలో రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన గ్రామ సంఘం సమావేశంనకు హాజరైన స్వయంశక్తి సంఘాల లీడర్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి స్వయంశక్తి సంఘం నెలవారి సమావేశాలు జరిపించుకుని, సమావేశంలోనే పొదుపు, అప్పులు, ఆర్థిక లావాదేవీలను అందరి సమక్షంలో జరగాలని సూచించారు. జరిగిన ప్రతి అంశాన్ని సంఘ సభ్యులు తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని తీర్మానం పుస్తకంలో వెంటనే రాపించుకుని సభ్యులందరూ ఆమోదించి పుస్తకాలలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. సభ్యురాలు తీసుకున్న ప్రతి అప్పును ఒక రూపాయి వడ్డీతో తిరిగి సంఘానికి రీపేమెంట్ అయ్యేటట్లు చూడాల్సిన బాధ్యత సంఘ సభ్యులందరూ పైన ఉన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విఓఎ గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## ఓలే ఆధ్వర్యంలో విద్యార్థినిలకు స్టెమ్ స్కాలర్‌షిప్‌లు

సరుబుజ్జిలి, జనవరి 17 ప్రభాతవార్త

సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మ్యాథ్స్ (స్టెమ్) లలో లింగ అంతరాన్ని తగ్గించడానికి గానూ లీడ్ సహకారంతో ఓలే మహిళలకి స్కాలర్‌షిప్‌లు అందజేస్తుందని లీడ్, ఓలే ప్రతినిధులు చెప్పారు. భారతదేశం వ్యాప్తంగా మొత్తం గ్రాడ్యుయేట్లలో మహిళలు దాదాపు 43 శాతం ఉన్నారని, ఇది ప్రపంచంలోనే అత్యధికం కానీ పరిశోధనా అభివృద్ధి సంస్థలు, విశ్వ విద్యాలయాల్లో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులలో కేవలం 14 శాతం మాత్రమే ఉన్నారన్నారు. స్టెమ్ మేజర్‌లలో మహిళల ప్రాతినాధ్యం తక్కువగా ఉండడం ఈ లింగ వ్యత్యాసాన్ని రూపు మాపడంలో సహాయపడటానికి ఈ సంవత్సరం ప్రారంభంలో, భారతదేశం అంతటా బాలికలకు స్టెమ్ స్కాలర్‌షిప్‌లను లీడ్ భాగస్వామ్యంతో ఓలే ప్రకటించిందన్నారు. స్కూల్ ఎడ్‌టెక్ ప్లేయర్ లీడ్ 3వేలకు పైగా పాఠశాలలను 1.2 మిలియన్ కంటే ఎక్కువ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించడానికి శక్తినిస్తుందని తెలిపారు.

18-01Pg10exH:Layout 1 1/18/23 11:50 PM Page 1



# కోలుకుంటున్నా.. మిమ్మల్ని అందరినీ త్వరలోనే కలుస్తా

### చికిత్సపొందుతున్న రిషబ్‌పంత్ ట్వీట్ వైరల్



**ముంబయి:** రోడ్డుప్రమాదంలో గాయపడిన రిషబ్‌పంత్ ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదం తర్వాత తొలిసారి రిషబ్‌పంత్ సోషల్‌మీడియా వేదికగా స్పందించాడు. తన సర్జరీ విజయవంతమైందన్న పంత్ తాను కోలుకుంటున్నానని తెలిపాడు. తనముందున్న సవాళ్లను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నానన్నాడు. బిసిసిఐకి, బిసిసిఐ కార్యదర్శి జైషాకు ప్రభుత్వ యంత్రాంగానికి ధన్యవాదాలుతెలిపాడు. నా అభిమానులు,సహచరులు, డాక్టర్లు, ఫిజియోలకు ధన్యవాదాలు. నాకు మానసికంగా అండగా నిలిచి ఎంతోప్రోత్సహించారని, మీ అందరినీ మైదానంలోచూసే క్షణంకోసం ఎదురుచూస్తున్నానంటూ పంత్ ట్వీట్‌చేసాడు. ప్రమాదంనుంచి కోలుకుంటున్నానంటూ పంత్‌చేసిన ట్వీట్లు కాసేపట్లోనే వైరల్ అయ్యాయి.పంత్ వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ నెటిజన్లు కామెంట్లుపెడుతున్నారు. కాగా పంత్‌కు అయ్యే వైద్యఖర్చులు తామేభరిస్తామని, అన్నివిధాలా అండగా ఉంటామని బిసిసిఐప్రకటించింది. ప్రమాదం కారణంగా పంత్ ఈ ఏడాదిలో ఎక్కువకాలం క్రికెట్‌కు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్‌తోపాటు వన్డేవరల్డ్‌కప్‌లోనూ పంత్ ఆడే అవకాశాలు లేవు. సెంట్రల్‌కాంట్రాక్టులో ఉన్న పంత్‌కు వార్షికవేతనంగా ఐదుకోట్లు, ఐపిఎల్ వేతనం 16 కోట్లు చెల్లిస్తామని బిసిసిఐప్రకటించింది.

## ఐసిసి టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో వెబ్‌సైట్ తప్పులు!

**ముంబయి:** ఐసిసి టెస్టుర్యాంకింగ్స్ లో టీమిండియా అగ్రస్థానానికి చేరింది. వారం పదిరోజులవరకూ ఆస్ట్రేలియానే మొదటిస్థానంలో ఉండేది. ఈ గ్యాప్‌లోటెస్ట్‌క్రికెట్ ఆడకుండానే ఆసీస్‌ను భారత్ ఎలా వెనక్కినెట్టిందనేది ఆశ్చర్యంగా ఉంది. ఐసిసి వెబ్‌సైట్‌లో తప్పులవల్ల ఇలాజరిగింది. వాస్తవానికి 126 పాయింట్లతో ఆసీస్ అగ్రస్థానంలో ఉంది. కానీ ఐసిసి వెబ్‌సైట్ లోమాత్రం భారత్ 115 పాయింట్లతో నంబర్‌వన్‌గా ఉందని ఆస్ట్రేలియా 111 పాయింట్లతోరెండోస్థానంలో ఉన్నట్లు వెల్లడించింది. కొద్దిసేపటికే తప్పును గుర్తించిన ఐసిసి సరిచేసింది. కానీ అప్పటికే స్క్రీన్‌షాట్లు తీసిన క్రికెటర్లు అంతర్జాతీయ మండలితప్పులగురించి మీడియాలో పోస్టులుపెట్టేసారు. సొంతగడ్డపై ఆసీస్‌తో నాలుగుటెస్టుల సిరీస్ ఆడుతున్న భారత్ ఆసీస్‌ను ఓడిస్తే నంబర్‌వన్‌స్థానానికి చేరే ఛాన్స్ ఉంది. ఐసిసి మరో తప్పుఏమిటంటే టెస్టుర్యాంకింగ్స్ లో పాకిస్థాన్ 88 పాయింట్లు ఆరోస్థానంలో ఉంటే వెస్టిండీస్ 79 పాయింట్లతో 8వ స్థానంలో ఉన్నాయి. కానీ ఐసిసి వెబ్‌సైట్‌లో తప్పుదొర్లినసమయంలో పాకిస్థాన్‌కంటే వెస్టిండీస్‌ముందున్నట్లు కనిపించింది.ఈనెల 8న టెస్టుటీమ్‌ర్యాంకింగ్స్ లో ఆసీస్ 126 పాయింట్లతో నంబర్‌వన్‌గా ఉంటే భారత్ 115 పాయింట్లతో రెండోప్లేస్‌లో ఉంది. తర్వాత ఆసీస్‌టెస్టుమ్యాచ్‌లు ఆడలేదు. కానీ భారత్ 115 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంటేఆసీస్111 పాయింట్లతోరెండోస్థానానికి పడిపోయింది. ఆసీస్ ఆడకుండానే 15 పాయింట్లను ఎలా కోల్పోయిందంటూ ప్రశ్నలు వేసారు. ఈతప్పులు పక్కనపెటిటే మూడు ఫార్మాట్లలోనూ నంబర్‌వన్‌గా నిలిచే ఛాన్స్ భారత్‌కు ఉంది. టి20ల్లో ఇప్పటికే నంబర్‌వన్‌గా ఉన్న టీమిండియా కివీస్‌తో వన్డేసిరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేస్తే వన్డేల్లో అగ్రస్థానానికి చేరుకుంటుంది. ఆస్ట్రేలియాతో జరిగే టెస్టుసిరీస్‌లో విజయం సాధిస్తే లాంగ్‌ఫార్మాట్‌లోనూ టీమిండియా నంబర్‌వన్‌గా నిలుస్తుంది.




# తొలివన్డేకు టీమిండియా రెడీ

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో వన్డేసిరీస్‌ను వైట్‌వాష్‌చేసిన రెండురోజులకే మరో టఫ్‌ఫైట్‌కు భారత్ సిద్ధం అవుతోంది. ఈ ఏడాది వన్డే ప్రపంచకప్ ఉండటంతో టీమిండియా వరుసపెట్టి సిరీస్‌లను ఆడనుంది. ఈ క్రమంలో న్యూజిలాండ్‌తోమూడు మ్యాచ్‌ల సిరీస్‌కు సిద్ధం అయింది. ఇందులోభాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో బుధవారం తొలి వన్డేజరగనుంది. మ్యాచ్‌మధ్యాహ్నం 1.30 గంటలకు ఆరంభం కానుంది. తొలిమ్యాచ్‌లో నెగ్గి సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లాలని ఇరుజట్లు కూడా పట్టుదలగా ఉన్నాయి. నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శ్రీలంకసిరీస్‌కు ఆడిన జట్టులో భారీ మార్పులుచేసింది. కెఎల్‌రాహుల్ ఈసిరీస్‌కు పెళ్లికారణంగా దూరం అయ్యాడు. కుటుంబపరమైన కారణాలతో యంగ్ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్‌కూడా ఆడటం లేదు. చివరినిమిషంలో వెన్నుగాయంతో శ్రేయస్ అయ్యర్‌కూడా తప్పుకున్నాడు. అయ్యర్‌స్థానంలో రజత్‌పటీదార్ టీమిండియాలోచోటు దక్కించుకున్నాడు. రిషబ్‌పంత్ కారుప్రమాదంకారణంగా ఈ ఏడాదిక్రికెట్‌కు దూరం అయ్యాడు సంజూశాంసన్ ఈసిరీస్‌కు ఎంపికకాలేదు. దాంతో ఇషాన్‌కిషన్‌కు బ్యాటకప్ వికెట్‌కీపర్‌గా తెలుగు కుర్రాడు శ్రీకర్‌భరత్‌ను ఎంపికచేసారు.అయితే వన్డేసిరీస్‌లో ఈసారి ఛాన్స్ అనుమానమే. ఇక మ్యాచ్‌లో భారత్‌ముగ్గురుపేసర్లు ఇద్దరు ఆల్‌రౌండర్లు, ఒక స్పిన్నర్ ఐదుగురు బ్యాటర్లుతోకలిసి ఫార్ములాను అనుసరిస్తోంది.

శ్రీలంకతోమూడో వన్డేకు దూరం అయిన ఉమ్రాన్ మాలిక్ తిరిగిజట్టులోకి రావచ్చు. అక్షర్‌స్థానంలో వాషింగ్టన్‌సుందర్‌బరిలోకి దిగుతాడు. రాహుల్ లేనికారణంగా వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్ ఖరారుఖాయం. బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో డబుల్‌సెంచరీచేసిన తర్వాత ఇషాన్ ఇకషన్ ఆడుతున్న తొలిమ్యాచ్ ఇదే. విరాట్‌కోహ్లీసూపర్‌ఫామ్‌లో ఉండటం, శుభ్‌మన్‌గిల్ టచ్‌లో ఉండటంతో ఈసిరీస్‌లో భారత్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగనుంది. ఇక కేన్‌విలియమ్సన్ లేకుండానే న్యూజిలాండ్ ఈసిరీస్ ఆడేందుకు భారత్‌కువచ్చింది. టామ్ లాథమ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాను. వన్డేసిరీస్‌కు తొలతిమ్యాచ్‌కు రోహిత్‌శర్మ, గిల్, కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్; ఇషాన్‌కిషన్, హార్దిక్‌పాండ్యా, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, షమీ, సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్‌లుంటారని అంచనా.

## నేడు ఉప్పల్‌స్టేడియంలో కివీస్‌తో తొలిమ్యాచ్




**ముంబయి:** శ్రీలంకపై వన్డే, టి20 సిరీస్‌ను గెలిచిన జోష్‌మీదున్న టీమిండియా ఇపుడు న్యూజిలాండ్‌తో పోటీకి సై అంటోంది. పాకిస్థాన్‌పై మూడు వన్డేల సిరీస్‌ను 2:1తేడాతో చేజిక్కించుకుని జోష్‌మీదున్న కివీస్‌జట్టుకూడా ఇపుడు భారత్‌పై ఫోకస్‌పెట్టింది.

బుధవారం నుంచి మూడు వన్డేలసిరీస్ 27నుంచి మూడు టి20ల సిరీస్‌ప్రారంభం కానుంది. వన్డేసిరీస్‌కు రెగ్యులర్‌కెప్టెన్ రోహిత్‌శర్మ సారథ్యం వహిస్తుండగా టి20 సిరీస్‌కు హార్దిక్ పాండ్య నాయకత్వ బాధ్యతలుచేపడుతున్నాడు. మరి ఏమ్యాచ్, ఎప్పుడు ఎక్కడ జరగనుంది. ఎలా వీక్షించాలి. ఇరుజట్లమధ్య గత రికార్డులు ఎలా ఉన్నాయో ఓసారి పరిశీలించాలి. వన్డేసిరీస్ ఉప్పల్‌స్టేడియంలోను, రెండో వన్డే రాయ్‌పూర్‌లో ఈనెల 21వ తేదీ, మూడో వన్డే ఇండోర్‌లో ఈనెల 24వ తేదీ జరుగుతుంది. మూడు మ్యాచ్‌లు మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఇక టి20 సిరీస్‌షెడ్యూలు తొలి టి20 ఈనెల 27వ తేదీ జార్ఖండ్‌లోని రాంచిలో రాత్రి ఏడుగంటలకు ప్రారంభం అవుతుంది. రెండో టి20 29వ తేదీ లక్నోలోను, మూడో టి20 ఫిబ్రవరి ఒకటవ తేదీ అహ్మదాబాద్‌లో రాత్రి ఏడుగ ంటలకు జరుగుతుంది. వన్డేల్లో న్యూజిలాండ్‌పై భారత్‌కు మంచి రికార్డే ఉంది. ఇప్పటివరకూ ఇరుజట్లమరుధ్య 113 మ్యాచ్‌లు జరిగితే 55 మ్యాచ్‌ల్లో భారత్‌గెలిచింది. 50 మ్యాచ్‌ల్లో కివీస్ నెగ్గింది. ఒకమ్యాచ్‌టైకాగా, ఏడు మ్యాచ్‌ల్లో ఫలితాలురాలేదు. టి20ల్లోను భారత్ ఆధిపత్యంతో ఉంది. 22 మ్యాచ్‌లు జరిగితే భారత్ 12, న్యూజిలాండ్ తొమ్మిది మ్యాచ్‌ల్లో నెగ్గాయి. ఒక మ్యాచ్ టైగా ముగిసింది.

# జూ.ఎన్టీఆర్‌తో క్రికెటర్ల ములాఖత్



**హైదరాబాద్:** న్యూజిలాండ్‌తో బుధవారంనుంచి వన్డేసిరీస్‌కు తలపడనున్న టీమిండియా జట్లు ఒకరోజుముందే హైదరాబాద్‌చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి రోహిత్‌శర్మ ముందురాగా తర్వాత హార్దిక్‌పాండ్య, సూర్యకుమార్‌యాదవ్, కుల్దీప్ యాదవ్, విరాట్‌కోహ్లీ వస్తున్న విడియోను నెట్టింట వైరల్‌చేసారు. భారత క్రికెటర్లు పార్క్ హయత్‌హోటల్‌లోబసచేసారు. కాగా సూర్యకుమార్‌యాదవ్ చాహల్, గిల్ తదితరులు జూనియర్ ఎన్టీఆర్‌తో కలిసి దిగినఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. సూర్య ఆతడిభార్య కలిసి ఎన్టీఆర్‌తోప్రత్యేకంగాఫొటోదిగారు. ఈఫోటోను సూర్య ఇన్‌స్టాలోపోస్టుచేసారు. నిన్ను కలవడం సంతోషంగా ఉందిబ్రదర్, ట్రిపుల్ ఆర్ మూవీ గోల్డెన్‌గ్లోబ్ అవార్డు గెలుచుకున్నందుకు మరోసారి అభినందనలు అని సూర్య తన ఇన్‌స్టాలోపోస్టుచేసాడు. ఇక వన్డేల్లో అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్‌నుంచి భారత్‌కు తీవ్ర ప్రతిఘటన ఉండవచ్చు. పాకిస్థాన్ గడ్డపై వన్డేసిరీస్‌గెలిచిన ఉత్సాహంలో ఆజట్టు భారత్‌లో అడుగుపెట్టింది. టీ20 ప్రపంచకప్ అయ్యాకభారత జట్టు అంటునుంచి అటే కివీస్‌పర్యటనకు వెళ్లింది. ఆపర్యటనకు వర్షం ఆటంకం కలిగించింది. టి20ల్లో టీమిండియా 1:0తేడాతో గెలిస్తే వన్డేసిరీస్‌ను కివీస్‌గెలిచింది. ఇపుడు హైదరాబాద్ వన్డేలో గెలవడంద్వారా పట్టుసాధించేందుకు భారత్ భావిస్తోంది.ఇరుజట్లమధ్య రెండో వన్డే రాయ్‌పూర్‌లోను, మూడో మ్యాచ్ ఇండోర్‌లోను జరగనున్నాయి. తర్వాత మూడు టి20ల సిరీస్ ఉంటుంది. ఉప్పల్‌స్టేడియంలో ఇప్పటికే ప్రాక్టీస్‌లో టీమిండియా తలమునకలవుతోంది. కివీస్‌జట్టుకు టామ్ లాథమ్ నాయకత్వం వహిస్తున్నాడు.

## బలమైన టీమ్‌తో ఉన్నాం..


### శక్తినంతా ఉపయోగిస్తాం: రోహిత్‌శర్మ



**హైదరాబాద్:** టీమిండియా న్యూజిలాండ్ జట్లమధ్య బుధవాం ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగనున్నసంగతి తెలిసిందే. మ్యాచ్‌కుముందునిర్వహించిన మీడియా సమావేశంలో టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ గేమ్‌ప్లాన్ వ్యూహాలు తెలిపాడు. బలమైన టీమ్‌తో ఆడుతున్నామని, మాశక్తిసామర్థ్యాలుపరీక్షించుకోడానికి ఇదేమాకు మంచి అవకాశం అని గత సీరీస్ ఆడని ఇషాన్‌కిషన్‌కు ఈసారిమిడిల్ ఆర్డర్‌లో అవకాశం ఇస్తాం. వన్డే వరల్డ్‌కప్‌వరకూ బలమైన జట్టును తయారుచేయడమే లక్ష్యంగా ఉందని, ఇక మహ్మద్‌సిరాజ్‌కు ఉప్పల్‌స్టేడియం హోంగ్రౌండ్ తొలిసారి హోమ్‌గ్రౌండ్‌లో వన్డే మాచ్ ఆడుతున్న సిరాజ్‌కు ఆల్‌దిబెస్ట్ అని చెప్పాడు. గడచిన రెండేళ్లుగా సూపర్‌గ్రాఫ్‌తో ఉన్న సిరాజ్ అంతకంతకూ గ్రాఫ్ పెంచుకుంటూనే ఉన్నాడు. కొత్తబంతితో వికెట్లుతీస్తూ టీమిండియాకు బూస్టప్ ఇచ్చాడు. వరల్డ్‌కప్ దగ్గరపడుతుండటంతో ఆతనిపై వర్క్‌లోడ్‌కాస్త ఎక్కువగా ఉంది. బుమ్రా గైర్హాజరీతో సిరాజ్ జట్టులో ప్రధాన బౌలర్‌గా ఉన్నాడు. కచ్చితంగా రానున్న వన్డేవరల్డ్‌కప్‌లో అతడు కీలకం అవుతాడు. బుధవారం వన్డేలో జట్టు ఎలా ఆడాలనే అంశంపై ఫోకస్‌పెట్టామని, ప్రత్యర్థి జట్టు ఎంత బలంగా ఉందన్న అంశం ఆలోచించడంలేదని, మాశక్తియుక్తులపైనే మ్యాచ్ విజయం ఆధారపడి ఉటుందని అన్నాడు.


# ఆసియా దేశాల్లో భారీగా వేతనాలు..

**న్యూఢిల్లీ, జనవరి 17:** ఒక పక్క పెరుగుతున్న ద్రవ్యోల్బణం చాలా ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. దీంతో అమెరికా, యూరప్ వంటి దేశాలు కూడా అతలాకుతలం అవుతున్నాయి. అయితే ఈ సమయంలో ఉద్యోగులకు జీతాల పెంపు అనే వార్త వినడానికి ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది. ఆసియా ప్రాంతంలోని దేశాల్లో జీతాల పెరుగుదల ఎలా ఉంటుందనేది అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రస్తుత మాంద్యం సమయంలో ప్రపంచంలోని కేవలం 37 శాతం దేశాల్లో మాత్రమే ఉద్యోగులకు జీతాల పెరుగుదల ఉంటుందని ఒక సర్వేలో వెల్లడైంది. కానీ చాలా దేశాల్లో ఉన్న జీతాలను తగ్గించడం వంటి చర్యలకు కంపెనీలు ప్లాన్ చేస్తున్నాయి. దీనికి అంతర్జాతీయంగా ఉన్న అనేక పరిస్థితులు ప్రధానంగా నిలుస్తున్నాయి. వర్క్‌ఫోర్స్ కన్సల్టెన్సీ ఇసిఎ ఇంటర్నేషనల్ ప్రకారం అత్యంత నష్టపోయిన ప్రాంతం యూరప్‌లో ఉండే అవకాశం ఉందని వెల్లడైంది. ఈ ప్రాంతాల్లో నామమాత్రపు వేతన పెంపులు ఉంటాయని తెలుస్తోంది. యూకేలోని ప్రజలు ఈ యేడాది అత్యంత ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటారని తెలుస్తోంది. 2వేల సంవత్సరం తర్వాత ఇది అత్యంత స్వల్పమని తెలుస్తోంది. సగటు నామమాత్రపు వేతన పెంపు 3.5శాతంగా ఉంటుందని పేర్కొంది. రియల్ టైం జీతాల పెరుగుదలను గమనించినట్లయితే ఆసియా ప్రాంతాల్లో టాప్-10 దేశాల్లో ఎనిమిదింటిలో మాత్రమే వేతనాల పెంపు ఉంటుందని వెల్లడైంది. భారతదేశంలో 4.6శాతం, వియత్నాంలో 4శాతం, చైనాలో 3.8శాతం మేర జీతాలు పెరుగుదతాయని నివేదిక చెబుతోంది. దీని తర్వాత బ్రెజిల్‌లో 3.4శాతం, సౌదీ అరేబియాలో 2.3 శాతం మేర పెరుగుతాయని తాజా సర్వేలో వెల్లడైంది. ఇక జీతాలు పెరిగే ఇతర దేశాల జాబితాను గమనించినట్లయితే మలేసియా 2.2 శాతం, కంబోడియా 2.2 శాతం, థాయిలాండ్ 2.2 శాతం, ఒమన్2శాతం,రష్యా 1.9శాతం జీతాలను పెంచే టాప్ దేశాల జాబితాలో నిలిచాయి. ఇక దిగువన ఉన్న దేశాల జాబితాను గమనిస్తే పాకిస్థాన్, ఘనా, టర్కీ, శ్రీలకం, అర్జెంటీనా వంటి దేశాలు దిగువన ఉన్నాయి. మొత్తానికి 2023లో జీతాలు అత్యధికంగా పెరిగే దేశాల జాబితాలో ఇండియా మొదటి స్థానంలో నిలిచింది.





## రియాల్టీలో హైదరాబాద్ రికార్డ్: అనరాక్

**హైదరాబాద్, జనవరి 17:** దేశంలోని రియాల్టీ రంగంలో హైదరాబాద్ ప్రస్తుతం సంచలనంగా మారింది. దేశంలో ఢిల్లీ, ముంబై, గురుగావ్ వంటి నగరాలకు ఏ మాత్రం తీసిపోకుండా ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో గతంలో ఎన్నడూ చూడని రికార్డులను మూటకట్టుకుంటోంది. 2022 సంవత్సరంలో హైదరాబాద్‌తో పాటు ఏడు నగరాల్లో రికార్డుస్థాయిలో హౌసింగ్ అమ్మకాలు, కొత్త లాంచ్‌లు జరిగాయని తాజా నివేదికలు చెబుతున్నాయి. గడచిన ఐదేళ్లుగా నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసే విషయంలోనూ హైదరాబాద్ అగ్రస్థానంలో ఉన్నట్లు అనరాక్ తన తాజా నివేదికలో వెల్లడించింది. 2022లో ఏకంగా 4.02 లక్షల గృహాలు ఈ మహానగరంలో అమ్ముడయ్యాయి. దీనికి ముందు 2021లో పూర్తయిన 2.79 లక్షల ఇళ్లతో పోలిస్తే ఇది దాదాపుగా 44శాతం ఎక్కువని తేలింది. 2022లో పూర్తయిన ఇళ్లలో అత్యధికంగా ముంబైలో సుమారు 1.26 లక్షలయూనిట్ల నిర్మాణంపూర్తైంది. ఇది 2021లోని 70,500 యూనిట్ల కంటే దాదాపు 80శాతం ఎక్కువని అనరాక్ వెల్లడించింది. ఇక ఎన్‌సిఆర్‌లో 2022లో దాదాపు 86,300 యూనిట్లు పూర్తయ్యాయి. 2021లో కూడా దాదాపు అదేస్థాయిలో ఉంది. బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాల్లో మొత్తంగా 2022లో 81,580 యూనిట్లు పూర్తయ్యాయి. 2021లో 63,870 యూనిట్లు పూర్తయ్యాయి. పుణెలో 2022లో 84,200 యూనిట్లు పూర్తవగా, 2021లో 46,080 యూనిట్ల నిర్మాణం జరిగింది. ఇక 2022లో కోల్‌కతాలో 23,16,020 యూనిట్లు పూర్తయ్యాయి. 2022లో భారత రియాల్టీ రంగంలో భారీగానే క్రయవిక్రయాలు జరిగాయి. ఇదే స్థాయిలో డెవలపర్లు కూడా కొత్త ప్రాజెక్టులను పూర్తి చేయడంపై దృష్టిపెట్టాయి.




## వెకేషన్ పాలసీని సడలించిన మైక్రోసాఫ్ట్

**వాషింగ్టన్, జనవరి 17:** మారుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా తమ వెకేషన్ పాలసీని మరింత సరళీకరించినట్లు మైక్రోసాఫ్ట్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ కాథ్లీన్ హొగన్ తెలిపారు. అమెరికాకు చెందిన తమ ఉద్యోగులకు అపరిమిత సెలవుల పాలసీ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఇప్పటికే కంపెనీ తన ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా విషయం తెలియచేసింది. ఎలా, ఎప్పుడు, ఎక్కడ ఉద్యోగం చేయాలి అనే విషయం మన విచక్షణకు సంబంధించిన విషయం. అందుకనుగుణంగా మా వెకేషన్ పాలసీని ఆధునీకరించినట్లు చెప్పారు. కొత్త ఉద్యోగులు కూడా వెకేషన్ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు. 10 కార్పొరేట్ సెలవులు, అనారోగ్యం, మానసిక ఆరోగ్య సమస్యలు, ఇతర అవసరాల కోసం అపరిమిత సెలవులను అందించడానికి నిర్ణయించాం. వినియోగించుకోని వెకేషన్ లీవ్ బ్యాలెన్స్‌కు ప్రతిగా ఏప్రిల్‌లో ఒక పర్యాయం చెల్లింపును పొందవచ్చు. అయితే ఈ కొత్త విధానం కేవలం జీతాలు తీసుకునే ఉద్యోగులకు మాత్రమే, కాంట్రాక్టు కార్మికులకు వర్తించదు అని వెర్జ్ నివేదిక పేర్కొంది. ఉద్యోగులు శాశ్వతంగా ఇంటి నుంచి పనిచేయడానికి 2020లో మైక్రోసాఫ్ట్ అనుమతించింది. వారంలో సగభాగం స్వేచ్ఛగా ఇంటి నుంచి పని చేసుకోవడానికి అవకాశం కల్పించింది. మైక్రోసాఫ్ట్ మాత్రమే కాకుండా నెట్‌ప్లిక్స్, ఒరాకిల్, సేల్స్‌ఫోర్స్, లింక్డ్‌ఇన్ కూడా ఇదే తరహా పాలసీలను అందించనున్నట్లు సమాచారం.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 17:** సానుకూల అంతర్జాతీయ సంకేతాల మధ్య దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ట్రేడింగ్‌ను స్తబ్దుగా ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే లాభాల్లోకి మళ్లాయి. అదేధోరణి రోజంతా కనబరచాయి. చివరికిసెన్సెక్స్ 562.75 పాయింట్లు పుంజుకొని 60,655.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 158.45 పాయింట్లు పెరిగి 18,053.30 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, టిసిఎస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.75 వద్ద నిలిచింది. గత కొన్ని రోజులుగా ర్యాలీ అవుతున్న ఫెడరల్ బ్యాంకు షేర్లలో మంగళవారం లాభాల స్వీకరణ కనిపించింది. దీంతో ఈ షేరు 1.10 శాతం క్షీణించి రూ.138.75 వద్ద నిలిచింది.



## 12% తగ్గిన ఎగుమతులు

**న్యూఢిల్లీ, జనవరి 17:** గతేడాది డిసెంబర్‌తో పోలిస్తే భారత్ ఎగుమతులు క్షీణించాయి. 2022 డిసెంబర్‌లో రూ.2.81 లక్షల కోట్ల విలువైన ఎగుమతులు నమోదయ్యాయి. అంతకుముందు యేడాది ఇదే నెలలో రూ.3.20 లక్షల కోట్లతో పోలిస్తే ఈసారి 12.22 శాతం పడిపోయాయి. అంతర్జాతీయంగా భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఇతర కారణాలతో ఎగుమతులపై ప్రభావం కనబడిందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. సమీక్షించిన నెలలో దిగుమతులు స్వల్పంగా 3శాతంతగ్గి రూ.4.77 లక్షల కోట్లకు చేరాయి. 2021, డిసెంబర్‌లో దిగుమతులు రూ.4.92 లక్షల కోట్లుగా ఉన్నాయి. దీంతో గత నెలలో వాణిజ్య లోటు రూ.1.95 లక్షల కోట్లకు చేరాయి. అంతకుముందు యేడాది ఇదే నెలలో వాణిజ్య లోటు రూ.1.72 లక్షల కోట్లుగా ఉన్నాయి. నవంబర్, డిసెంబర్ నెలల్లో వాణిజ్య లోటులో పెద్దగా మార్పేమీ లేదు. ఇక ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-డిసెంబర్ మధ్య కాలంలో భారత్ ఎగుమతులు 9శాతం పెరిగి రూ.27.16 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతులు 24.96 శాతం ఎక్కువగా రూ.45 లక్షల కోలుగా నమోదయ్యాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల మధ్య భారత్ ఎగుమతులు మెరుగ్గా నమోదయ్యాయని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ అన్నారు.

## వాణిజ్యం

## 60వేలకు చేరువగా పసిడి

**ముంబై, జనవరి 17:** రోజురోజుకు పెరుగుతున్న బంగారం ధరలు పసిడి ప్రియులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి బంగారం ధరలు పెరుగుతున్న తీరు పసిడి ప్రేమికులకు షాక్ అనే చెప్పాలి. 60వేలకు చేరువగా వెళ్తున్న బంగారం ధరలు కొనుగోలుదారులకు ఆందోళన కలిగిస్తున్నాయి. అంతర్జాతీయంగా ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. అంతర్జాతీయంగా స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1917 డాలర్లపైన ట్రేడ్ అవుతోంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్స్‌కు 24.36డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని తాజా పరిణామాలతో నిపుణులు అంచనా వేస్తున్నారు. త్వరలో బంగారం ధర 60వేలకు చేరుతుందని భావిస్తున్నారు. మంగళవారం 22 క్యారెట్ల ధర రూ.190 పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.210 మేర పెరిగి రూ.56,950గా ఉంది. గత నెలతో పోలిస్తే ఇప్పటివరకు ఏకంగా రూ.3450లుగా పెరిగింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో కూడా బంగారం ధరలు చుక్కలను తాకుతున్నాయి. ఢిల్లీలో22 క్యారెట్ల ధర రూ.52,350గా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,100గా ఉంది. అదేవిధంగా ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.52,200లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.56,950గా నమోదైంది. మొత్తంగా చూస్తే అమెరికాలో ద్రవ్యోల్బణ పరిస్థితుల కారణంగా బంగారం ధరలలో విపరీతమైన మార్పు కనిపిస్తుంది. బంగారంధరల దూకుడు ముందు ముందు మరింత కొనసాగే అవకాశమున్నట్లుగా తెలుస్తోంది.



## 70%నికి 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్!

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రస్తుత యేడాది చివరి నాటికి దేశ వ్యాప్తంగా 5జి స్మార్ట్‌ఫోన్ మార్కెట్ 70శాతానికి పెరగనుందని ఓ నివేదిక తెలిపింది. అలాగే 2020 ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 5జి స్మార్ట్‌ఫోన్‌ల అమ్మకాలు 13 రెట్లు పెరిగాయని వెల్లడించింది. ప్రముఖ సైబర్‌మీడియా రీసెర్చ్ (సిఎంఆర్)కు చెందిన మేనకా కుమారి అన్నారు. 2020లో కేవలం 4శాతంగా ఉన్న 5జి మార్కెట్ వాటా ఈ యేడాది చివర్లో 45శాతం కంటే ఎక్కువగా ఉండనుందని సిఎంఆర్ నివేదిక అభిప్రాయపడింది. గతేడాది దాదాపు 100 వరకు 5జి స్మార్ట్‌ఫోన్ మోడళ్లు దేశీయ మార్కెట్లో విడుదలయ్యాయి. ఇదే క్రమంలో 2023లో విడుదల కానున్న కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సుమారు 75శాతం 5జి సామర్థ్యం కలిగినవే ఉంటాయని నివేదిక అంచనా వేస్తోంది. గతేడాది విడుదలైన వాటిలో అత్యధికంగా శాంసంగ్, వన్‌ప్లస్, వివో బ్రాండ్లు ఉండగా, సరసమైన ధరల విభాగంలో షావోమీ, రియల్‌మీ బ్రాండ్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్, టెలికం కంపెనీల దూకుడుతో 5జి స్మార్ట్‌ఫోన్ వాటా గణనీయంగా పెరుగుతుందని సిఎంఆర్‌కు చెందిన శిప్రా సిన్హా అన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.